M.V.V BUILDERS
VISAKHAPATNAM
MVV GV THE GRAND
Sai Priya Layout, Madhurawada, VIZAG
For sales: 98489 16600, 99129 36600, 90713 32233, 90713 30033

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

MVV GV THE GRAND
Sai Priya Layout, Madhurawada, VIZAG
GRAND LIFESTYLE GRAND OFFERS
OWN IT WITH ONLY ₹25,000* FOR BLOCKING
For sales: 98489 16600, 99129 36600, 90713 32233, 90713 30033

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
5-10-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 246, పేజీలు : 10+6 వెల : 6.50

M.V.V BUILDERS
VISAKHAPATNAM

25 SUCCESSFUL YEARS

FROM THE MAKERS OF **MVV CITY.**

After delivering the most talked about and successful mega gated community of Vizag with 1428 units, 'MVV City', MVV Builders with the credential of 100 projects, is arriving with one of the grandest mega venture with even grander offers.

MVV GV THE GRAND
Sai Priya Layout, Madhurawada
VIZAG




25 Floors Each Block | 1390 TO 2090 Sft. | 35 Sports Amenities | 315 Seaters Auditorium | CLUBHOUSE Lavish & loaded | 9.15 Acres | 5 Blocks | 3 BHK

GRAND LIFESTYLE
GRAND OFFERS
OWN IT WITH ONLY ₹25,000* FOR BLOCKING

PLAN 24M
~~₹5999~~ is ₹4999*
With zero bank interest
No pre EMI for 24 months
Company will pay your bank interest for 24 months
10 % IN 30 DAYS | FOLLOWED BY LOAN DISBURSEMENT | NO PRE EMI FOR 24 MONTHS... | PAY 10% AFTER 12 MONTHS....

PLAN GOLD
~~₹5999~~ is ₹4499*
PAY YOUR OWN / BANK FUND / YOUR EMI

ICON BLOCK (Block-I) at fixed price of ₹ 5999*
GOLDEN PROFIT UPTO 25LACS*
Sell your unit after 2 years without registration & still enjoy upto 25 lacs of market appreciation.

PLAN PLATINUM
~~₹5999~~ is ₹3999*
For 100% up-front payment in 30days

All prices are price per Sft. *Terms and Conditions apply.
www.hitha.com

For sales: 98489 16600, 99129 36600, 90713 32233, 90713 30033

HOME IS
WHERE THE
STORY BEGINS...



# MVV GV THE GRAND

**Sai Priya Layout, Madhurawada, VIZAG**

Madhurawada is an amazing neighbourhood spruced with development and design. Marked as the buzzing IT hub full of opportunities for software professionals, it is located on the stretch of NH 16. What makes this place special is its strong connectivity to the city centre, best proximity to schools, hospitals, malls and leisure zones all around. With the appreciation value growing exponentially each year, investing in MVV GV -The Grand is not just about living in the most happening community but also a great value for money.

## GRAND LIFESTYLE AWAITS YOU!

















322 Seat - Theatre-cum-Auditorium




### PROJECT HIGHLIGHTS

GVMC-Approved Gated community
Super Deluxe Construction
100% Vaastu compliant
Clubhouse (5 Floors)- 65,725 sft
Fully Furnished 3-Star rated Luxury Guest suites
Balaji Temple
Indoor & Outdoor games
Children's Play Area
Terrace Swimming Pool at Clubhouse
Ultra-modern Gym (Separate for Ladies & Gents)
Supermarket
322 Seat Mini - Theatre /Auditorium
Multi-cuisine Food courts & Restaurant
Walking Track & Jogging Track
Clinics
Spa /Saloon /Beauty Parlour
Designer Landscaped lawns with Sit-outs
CCTV & Security Intelligence
Sewage Treatment Plant (STP)
Open air recreation lawn for small gatherings
ATM
Facility Management Initiative-Life membership
Estate maintenance crew for each block
100% Power Back-up
24x7 Water & Security
MyGate
Wi-Fi Enabled Community
On-Site Management
Sewage Treatment Plant
Valet Trash
Round-the-clock Maintenance
Outdoor Mosquito Trap
Premium Lift Lobbies
Emergency Assembly Point
Individual Digital Water Meters
Service /Cargo Lifts
Fire Protection System

Hitha Designs (+91-40-2330 6819) www.hitha.com

BUILDERS
**M.V.V BUILDERS**
VISAKHAPATNAM

25 SUCCESSFUL YEARS

**Corporate Office**
1st Floor, D.No.4-62-1, Plot No. 21
MVV Builders, Near Post office
Lawsons Bay Colony
Visakhapatnam - 530017
**www.mvvbuilders.com**

**Site Office**
Plot No. 27, L.P No-2/91,
Madhurawada (Post)
Visakhapatnam - 530048
mvvgvthegrand.sales@gmail.com
**www.mvvgvthegrand.com**

**For sales:**
**98489 16600, 99129 36600**
**90713 32233, 90713 30033**

epaper.vaartha.com WWW.VAARTHA.COM fb.com/vaartha

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం

PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

5-10-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 246, పేజీలు : 10+6 వెల : 6.50


5లో మరింతగా అంతరిక్ష పరిశోధనలు

దేశ వ్యాప్తంగా సిబిఐ 'ఆపరేషన్ చక్ర'






# ఇక పట్టణాలకు కొత్తరూపు



## ప్రభుత్వం కీలకనిర్ణయం

### స్థానిక సంస్థల ఆదాయం అక్కడే వినియోగం

### ఆదాయవనరుల అభివృద్ధికి చర్యలు

**విజయవాడ,అక్టోబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజారోగ్యాన్ని పరిరక్షిస్తూ రాష్ట్రంలోని పల్లెలు,పట్టణాలు,నగరాలను తీర్చిదిద్దే దిశలో ఏపీ ప్రభుత్వం ప్రణాళికాయుతంగా చర్యలు చేపట్టింది. పారిశుద్ధ్యం,మురుగునీటి పారుదల వ్యవస్థల మెరుగుదలకు చర్యలు చేపట్టింది.పల్లెల్లో సైతం అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ వ్యవస్థను తీసుకుని వచ్చేందుకు కార్యచరణ చేపట్టింది. రాష్ట్రంలో పట్టణ,నగర ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం పరంగా పలు సంస్కరణలను చేపట్టాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలు వినియోగించారు.పల్లె,పట్టణాలు,నగరాలను అత్యంతర ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు నిధులకు కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.అందులో భాగంగానే కొన్ని చర్యలు తీసుకుంది.ఇప్పటికే వీటిలో పలు కార్యక్రమాలు అమలులోకి వచ్చాయి.సమాచారశాఖ యంత్రాంగం అందించిన సమాచారాన్ని అనుసరించి స్ధానిక పరిపాలన సంస్ధల నిధుల వినియోగానికి సంబంధించి పలు కీలక సంస్కరణలను అమలులోకి తీసుకుని వచ్చింది.నగరపంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లుకు సంబంధించిన ఆదాయాన్ని స్ధానికంగానే అభివృద్ధి చేయాలని నిర్ణయించింది.ఇప్పటికే పారిశుద్ధ్యం మెరుగదల కోసం క్లీన్ ఆంధ్రప్రదేశ్(క్లాప్)- స్వచ్ఛ సంకల్పం కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చింది.ఆయా కార్యక్రమాలకు సంబంధించి సీఎం జగన్ సంబంధిత శాఖాధికారులతో ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని కోరుతున్నారు.ఆదాయ వనరుల అభివృద్ధిపై ఆరా తీసుకున్నారు.ఈ సందర్భంగా సీఎం జగన్మోహనరెడ్డి అధికారులకు స్ధానిక సంస్ధల ఆదాయం వృద్ధి కావాలని సూచిస్తున్నారు.ఆయా నగరాల విశిష్టప్రాధాన్యతలను అనుసరించి పర్యాటక ప్రదేశాలుగా అభివృద్ధి చేయాలను కుంటుంది. పర్యాటకులను ఆకర్షించే దిశలో పలు చర్యలు చేపట్టింది,ఆ ఆదాయంతో పాటు వివిధ రూపాల్లో లభించే నిధులను ఎక్కువగా స్ధానికంగా వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయిం చినట్లు చెబుతున్నారు.అంతేకాకుండా ఆ ఆదాయాన్ని అక్కడే వ్యయం చేసుకునే అంశంపై మార్గదర్శనం చేస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారుల నుంచి ఎప్పటికప్పుడు సమాచార నివేదికలు తీసుకుంటున్నారు.అందుకు అనుగుణంగా ప్రభుత్వం మున్సిపాలిటీలకు,నగరపాలకసంస్థలకు వీలును కల్పిస్తుం దన్నారు. పట్టణాలు,నగరాల్లో ప్రజల సౌకర్యం కోసం అనేక మెరుగైనచర్యలను ఈపాలనా సంస్థలు తీసుకోవాల్సి వుంద ≫12

## శుభాకాంక్షలు

**విజయదశమి పర్వదినం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు**

**-డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ**
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

**నేడు సెలవు**

దసరా పండుగ సందర్భంగా బుధవారం 'వార్త' కార్యాలయానికి సెలవు. గురువారం సంచిక వెలువడదు. పునర్దర్శనం ఏడవ తేదీ శుక్రవారం.

# 'భారత్ జోడో'కు కదలిరండి

## పిలుపు నిచ్చిన కాంగ్రెస్ అగ్రనేతలు

### సమావేశంలో పాల్గొన్న దిగ్విజయ్‌సింగ్, ఊమెన్‌చాందీ, జైరాంరమేష్, శైలజానాథ్ ప్రభృతులు



మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఏఐసీసీ నాయకులైన ఉమెన్ చాందీ, దిగ్విజయ్ సింగ్, శైలజానాథ్ తదితరులు

**కర్నూలు ,అక్టోబర్,4,ప్రభాతవార్త బ్యూరో :** కర్నూలు పట్టణములో జరిగిన జోడో యాత్ర సన్నాహక సమావేశంలో నంద్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు జై.లక్ష్మీనరసింహా యాదవ్ ఆధ్వర్యంలో తయారు చేసిన జూడో యాత్రకు సంబంధించిన పాటల సిడిని ఆవిష్కరించిన ఏఐసిసి నాయకులు మంగళవారం కర్నూలు పట్టణములో శ్రీలక్ష్మి నరసింహా ఫంక్షన్ హాల్‌లో కర్నూలు జిల్లా డిసిసి అధ్యక్షులు ఎం.సుధాకర్ బాబు నంద్యాల జిల్లా అధ్యక్షులు జంగింటి లక్ష్మీనరసింహా యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర రథ సారథి పిసిసి అధ్యక్షులు సాకే శైలజనాథ్ అధ్యక్షతన జరిగిన భారత్ జోడో యాత్ర సన్నాహక సమావేశంలో ఏఐసీసీ నాయకులైన ఉమెన్ చాందీ దిగ్విజయ్ సింగ్ జైరాం రమేష్ ఉత్తమ కుమార్ రెడ్డి మెయప్పన్ కొప్పుల రాజు తులసీ రెడ్డి షేక్ మస్తాన్ వలిల చేతుల మీదుగా నంద్యాల జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసింహా యాదవ్ భారత్ జోడో యాత్ర పై రూపొందించిన పాటల సిడి ని ఆవిష్కరించారు.వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాలు 2 కేంద్ర పాలిత ప్రాంతాలు దాదాపు 3572 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేపట్టడం జరుగుతుంది.ఈ పాదయాత్ర మన ఆంధ్రప్రదేశ్ లో అనంతపురం జిల్లా ఒబులాపురం నుంచి కర్ణాటకలోని బళ్లారి మీదుగా కర్నూలు జిల్లాలోని ఆలూరు ఆదోని ఎమ్మిగనూరు మంత్రాలయం మాధవరం వరకు దాదాపు నాలుగు రోజులు పాదయాద్ర చేపట్టడం జరుగుతుంది.తరువాత రాయచూర్ లో ప్రవేశిస్తుంది కావున ప్రతి ఒక్కరు ఈ నెల 17వ తేది నుంచి 21 వరకు జరిగే భారత్ జోడో యాత్రను జయద్రం చేయాలని వారు కోరారు.అందుకు ప్రతి కార్యకర్త రాహుల్ గాంధీ అడుగులో అడుగు వేస్తూ ఈ దేశంలో ఉన్న ఆర్థిక సామాజిక మతపరమైన రాజకీయ వ్యత్యాసాలను ≫12

# హిమపాతానికి 10మంది పర్వతారోహకులు బలి

## 40మంది ఆచూకీ గల్లంతు



**డెహ్రాడూన్, అక్టోబరు 4:** ఉత్తరాఖండ్‌లోని హిమాలయాల్లో ఊహించని విషాదం చోటుచేసుకుంది. అకస్మాత్తుగా సంభవించిన హిమపాతంలో 10 మంది పర్వతారోహకులు ప్రాణాలు కోల్పోయారు. మొత్తం 40 మందికిపైగా పర్వతారోహణకు వెళ్లినట్లు సమాచారం. ఇందులో ఇప్పటివరకు ఎనిమిది మందిని సురక్షితంగా కాపాడగా 10 మంది మృతిచెందినట్లు గుర్తించారు. ఆచూకీ లభించని వారికోసం గాలింపు ≫12


Azadi Ka Amrit Mahotsav

# అందరికీ నమ్మకమైన సులభ సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ



ఆరోగ్యవంతమైన భారతదేశం కోసం స్వాతంత్రోత్సవ అమృత కాలంలో అందరికీ అత్యుత్తమ చికిత్సపై భరోసా కల్పించాలన్నది దేశ సంకల్పం. అందుకే నేటి భారత ప్రభుత్వ ఆరోగ్య నినాదం అందరికీ ఆరోగ్యం.

– నరేంద్ర మోదీ

**అందరికీ ఆధునిక ఆరోగ్య సదుపాయాలు**

- ఎనిమిదేళ్లలో 'ఎయిమ్స్'ల సంఖ్య 8 నుంచి 23కి పెరిగింది; వైద్య కళాశాలలు 387 నుంచి 648కి పెరిగాయి; వైద్య విద్య సీట్లు 82 వేల నుంచి 1.5 లక్షలకు పెరిగాయి.
- జాతీయ వైద్య కమిషన్ ఏర్పాటుతో వైద్యరంగానికి ఎంతో ప్రయోజనం కలిగింది.
- గ్రామాలు, పట్టణాల్లో లక్షలాది ఆరోగ్య-శ్రేయో కేంద్రాల ప్రారంభంతో పౌరులకు ఆరోగ్య సంరక్షణ సౌలభ్యం కలిగింది.

**అందరికీ సులభతర చికిత్స-అందుబాటు ధరలలో మందులు**

- ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జనారోగ్య యోజన ద్వారా ఏటా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల దాకా ఉచిత చికిత్సతో 50 కోట్ల మందికి పైగా పేదలు లబ్ధి పొందుతున్నారు.
- దేశంలో 8700లకు పైగా జనౌషధి కేంద్రాల నుంచి ప్రజలకు అందుబాటు ధరలలో నాణ్యమైన మందులు; కొన్నేళ్లుగా ఆపన్నులకు రూ.15000 కోట్ల దాకా ఆదా

**వ్యాధి నిరోధక, సంపూర్ణ ఆరోగ్య సంరక్షణపై దృష్టి**

- సంప్రదాయ చికిత్స పద్ధతులు, యోగా ద్వారా ఆరోగ్యకర జీవనశైలికి ప్రోత్సాహం; పరిశోధన-ఆవిష్కరణలకు ఈ రంగంలో సమగ్ర పెట్టుబడులు
- కొళాయి నీటి కనెక్షన్లు, వంటగ్యాస్, మరుగుదొడ్లు, పరిశుభ్రతలకి ప్రాధాన్యతనిస్తూ వ్యాధుల భారం తగ్గింపు; లక్షల మందికి ప్రాణరక్షణ

**దేవభూమి హిమాచల్‌లో ప్రపంచస్థాయి మౌలిక ఆరోగ్య సౌకర్యాల కల్పన**

**బిలాస్‌పూర్‌లోని 'ఎయిమ్స్'ను జాతికి అంకితం చేయనున్న ప్రధాని నరేంద్ర మోదీ**

హిమాచల్‌ప్రదేశ్‌లోని బిలాస్‌పూర్‌లో 2022 అక్టోబరు 5న 11:30 గంటల నుంచి



CBC 22201/13/0127/2223

5-10Pg4 :Layout 1 10/5/22 12:15 AM Page 1



వార్త


జీవితంలోని బరువు బాధ్యతల్ని ఆనందంతో సహించడం నేర్చుకోవాలి.

–రోస్‌పాల్

# దేవుళ్ల సొమ్ముకే కన్నాలు!


భారతీయ సంస్కృతికి మారుపేరుగా భక్తివిశ్వాసాలకు నిలయాలుగా ప్రజాదరణ పొంది ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొందిన దేవాలయాలు రానురాను దీనావస్థకు చేరుకుంటున్నాయి. అన్నీఉన్నా అల్లుడినోట్లో శని అన్నట్లు ఎంతో విలువైన ఆస్తిపాస్తులున్నా నిత్యపూజలకు నోచుకోక, దీపంపెట్టే దిక్కులేక కలాహీనంగా మిగిలిపోతున్నాయి. జీర్ణావస్థకు చేరుకుంటున్నాయి. మరొకపక్క ఆదాయం ఉన్న దేవాలయాల్లో అవినీతి, అవకతవకలు రాజ్యమేలుతున్నాయి. రాజకీయ అవసరాల కోసం దేవుడిని, దేవాలయాలను, దైవభక్తిని దుర్వినియోగం చేసే దుష్ట సంప్రదాయం ఆరంభమైనప్పటి నుండి దేవాలయ వ్యవస్థ పతనం మొదలైందని చెప్పొచ్చు. పవిత్రమైన హిందూ దేవాలయ వ్యవస్థలో రాజకీయ జోక్యం రోజురోజుకు పెరిగిపోతున్నదని, దీనిని నియంత్రించాల్సిన అవసరం ఉందని గతంలో హైదరాబాద్‌లో జరిగిన హిందూ ధర్మాచార్యుల సభ తీవ్రఆందోళన వ్యక్తం చేసింది. దేవాలయాలపై వచ్చే ఆదాయం దైవప్రచారానికి, ధార్మిక కార్యక్రమాలకు వినియోగించాలని పలువురు మఠాధిపతులు ఎంతోకాలంగా డిమాండ్ చేస్తూనే ఉన్నారు. దేవాలయ ఆస్తులు కాపాడడానికి ఒక ఉద్యమం చేపట్టాల్సిన అవసరం ఉందని కూడా ప్రజాస్వామ్యవాదులు అభిప్రాయపడుతున్నారు. మొన్న హైదరాబాద్ నడిబొడ్డులో కూకట్‌పల్లి వైజంక్షన్ వద్ద ఉన్న దాదాపు రూ.15వేలకోట్ల విలువ చేసే భూమి రాష్ట్ర దేవాదాయశాఖ పరిధిలోని ఉదాసీన్ మఠానికి చెందిందేనని గత నెల పధ్నాలుగున దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పు వెల్లడించింది. ఇక తెలుగురాష్ట్రాల్లో ఎన్నో దేవాలయాలకు చెందిన వేలాది ఎకరాల భూములు నేటికీ ఇతరుల ఆధీనంలోనే ఉన్నాయి. గతంలో ఎన్నోవిదేశీ దాడులు ఎదుర్కొని మరెన్నో ఆటుపోట్లను తట్టుకున్న దేవుళ్లు ఇప్పుడు స్వజనుల దోపిడీని నివారించలేకపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో కోట్లాది రూపాయల విలువైన ఆస్తులున్నా నిత్యపూజలు అందుకోలేని దేవుళ్లు ఎందరో ఉన్నారు. తెలుగు రాష్ట్రాల్లో దాదాపు ముప్పైఆరువేలకు పైగా ఉన్న దేవాలయాల్లో పది శాతం తప్ప ప్రతిరోజూ పూజలు జరిగే ఆలయాలు లేవని చెప్పొచ్చు. ఆస్తులను స్వాహాచేయడమే కాదు వందలాది సంవత్సరాల చరిత్రగల అపురూప శిల్పకళాఖండాలున్న దేవాలయ ప్రాంగణాల్లో విగ్రహాలను పెకిలించుకుపోతున్నారు. గుప్తనిధుల కోసం మరొకపక్క తవ్వకాలు జరిగిపోతున్నాయి. ఈ ముఠాలు అప్పుడప్పుడు పోలీసులకు పట్టుబడినా నామమాత్రపు చర్యలు తీసుకొని చేతులు దులుపుకోవడంతో అవి నిరాటంకంగా సాగిపోతున్నాయి. ఇంత జరుగుతున్నా దేవుళ్లను, దేవుళ్ల ఆస్తులను కాపాడాల్సిన దేవాదాయశాఖ పట్టించుకోకపోవడం బాధాకరం. వారికి జీతభత్యాలపై ఉన్న శ్రద్ధ దేవుళ్ల ఆస్తులపై ఉండడం లేదు. తెలుగు రాష్ట్రాల్లో దేవాలయాల భూములు ఎన్ని? వాటిపై రావాల్సిన ఆదాయం ఎంత? ఎంత వస్తున్నది? ఎవరి ఆధీనంలో ఉన్నాయి? తదితర వివరాలు స్పష్టంగా ఇంత వరకు దేవాదాయ శాఖ వద్దలేవనే చెప్పొచ్చు. దేవాలయాల ఆస్తులను ఆక్రమించుకొని అనుభవిస్తున్న వారిని ఎందుకు తొలగించలేకపోతున్నారు? న్యాయపరంగా ఎందుకు దశాబ్దాల తరబడి జాప్యం జరుగుతున్నది? తదితర అంశాలు పరిశీలిస్తే విస్తుపోయే విషయాలు వెలుగులోకి వస్తాయి. ఇదేకాదు భక్తులు సమర్పించుకునే కోట్లాది రూపాయల కానుకలు కూడా కొన్నిచోట్ల పక్కదారి పడుతున్నాయనే ఆరోపణలున్నాయి. దేవుళ్ల హుండీలకు కూడా కన్నాలు పెడుతున్నారు. ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్న తిరపతి వెంకన్న కూడా ఈ అవినీతిపరుల నుంచి తప్పించుకోలేకపోతున్నారు. పేరుకే అది స్వతంత్ర ప్రతిపత్తి సంస్థ. వాస్తవంగా అధికారంలో ఉన్న నాయకులు ఏది ఆదేశిస్తే అది జరగాల్సిందే. అధికారులతో ఇలా ఈ ప్రమాదం ఉంటుందని, దేవుని ఆస్తులు కాపాడేందుకు భక్తులు సమర్పించుకునే ప్రతిపైసా సద్వినియోగం చేసేందుకు ఎంతో ముందుచూపుతో మనపెద్దలు ధర్మకర్తల వ్యవస్థను ఏనాడో ఏర్పాటు చేశారు. ఎలాంటి జీతభత్యాలు లేకుండా లాభాపేక్ష లేకుండా దేవుని సేవలో తరించాలనుకునే ఆశయాలు ఉన్నవారిని భూవిరాళాలు సమర్పించుకున్నవారిని ధర్మకర్తలుగా నియమించారు. భక్తివిశ్వాసాలతో సత్ప్రవర్తనతో ప్రజలకు ఎంతో ఆదర్శంగా అనుకరణీయంగా ఉండేవారు. పంచాయతీరాజ్ వ్యవస్థ వచ్చిన తర్వాత గ్రామ రాజకీయాలు చోటుచేసుకోవడంతో ఆప్రభావం దేవాలయ వ్యవస్థపైపడింది. ధర్మకర్తల మండళ్లు రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారిపోయాయి. వ్యక్తిగత గుణగణాలు, దైవచింతన వంటి ఉత్తమగుణాలను పరిగణనలోకి తీసుకోకుండా తమ అనుయాయులను పార్టీ కార్యకర్తలను, ధర్మకర్తల మండలిలో నింపడమే పనిగా నిర్ణయాలు తీసుకోవడం ప్రారంభమైనప్పటి నుంచి ఆలయ వ్యవస్థ భ్రష్టుపట్టింది. పదవులు ఉపయోగించుకొని దేవుళ్ల సొమ్మును స్వాహా చేసిన పెద్దలు ఎందరో ఉన్నారు. ఇప్పటికైనా పాలకులు విజ్ఞతతో ఆలోచించాలి. దేవాలయాలకు ధర్మకర్తలను నియమించేటప్పుడు వ్యక్తిగత చరిత్రను, సేవాధర్మనిరతిని పరిగణనలోకి తీసుకోవాలి. ఆలయ ఆస్తులను పరిరక్షించే ఉద్యమంలో భాగస్వాములు అవుతారన్న విశ్వాసం ఉన్నవారిని ధర్మకర్తలుగా నియమిస్తే కొంతలో కొంతవరకైనా దేవుళ్లకు, దేవాలయాలకు, ఆస్తులకు రక్షణ ఏర్పడుతుంది. ఇదే పరిస్థితి కొనసాగితే తాము భక్తితో సమర్పించుకుంటున్న కానుకలు సద్వినియోగం కావడం లేదని ప్రజల్లో అనుమానాలు ఏర్పడితే ఎటువైపు దారితీస్తుందో పెద్దలు ఒక్కసారి మనసుపెట్టి ఆలోచించాలి.

> బలహీనులు అదృష్టాన్ని నమ్ముకుంటే బలవంతులు కృషిని నమ్ముకుంటారు.



ఎమర్సన్

> సహనం కోల్పోవడం అన్నది యుద్ధంలో ఓడిపోవడమే అవుతుంది.



మహాత్మాగాంధీ

# మెదళ్లను ఇగ్నైట్ చేసే 5-జి

**ప్రపంచం గర్వించదగ్గ ఈ టెక్నాలజీ ప్రదర్శనకు విద్యార్థులు, ఔత్సాహికులు, స్టార్టప్ గ్రూపులు తిలకించి స్ఫూర్తిపొంది తమదైన ముద్రతో సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని ప్రధాని ఆకాంక్షించారు. చరిత్రలో అత్యంత కీలకమైన ఈ ఘట్టం ఆరంభంతో ఆకాశమేహద్దుగా సరిహద్దుల్ని చెరిపేస్తూ సాహసం చేసే స్వాప్నికులకు 5-జిసరికొత్త టూల్‌గా ఉబికి వచ్చింది. ఇదికేవలం వినోదవాహిక, ఆనందాన్ని ఆస్వాదించేందుకు ఉపకరించేది కాదని, అందరి మెదళ్లను ఇగ్నైట్ చేసే సరికొత్త సర్వీసుగా స్వీకరించాలి. అ విద్య, అజ్ఞానం, అనారోగ్యాన్ని తరిమేసేందుకు ఉపయోగపడే వజ్రాయుధంగా భావించాలి. అప్పుడేదాని ప్రయోజనం నెరవేరుతుంది. మానవాళి మరింతముందుకు కదులుతుంది.**



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

దేశంలో సరికొత్త విప్లవాత్మక సన్నివేశం ఆవిష్కృతమైంది. 5-జి మొబైల్ సర్వీసుల శకం ఆరంభమైంది. ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల దేశ రాజధానిలో 6వ ఇండియన్ మొబైల్ కాంగ్రెస్-22 సమ్మేళనంలో భాగంగా చారిత్రాత్మకమైన ఈ స్వదేశీ పరిజ్ఞాన 5-జి సర్వీసులను లాంఛనంగా ప్రారంభించారు. తొలుత హైదరాబాద్‌తోసహా 13 ప్రధాన నగరాల్లో వెంటనే సర్వీసులు ప్రారంభం కాగా, వచ్చే ఏడాది చివరి నాటికి విడుతల వారీగా దేశం నలుమూలలకు సేవలు విస్తరించనున్నాయి. అనంత అవకాశాలు, అద్భుత మార్గాలు, అత్యాధునిక పద్ధతులకు మాధ్యమంగా నిలచిన 5-జి మన మెదళ్లను ఇగ్నైట్ చేసే సరికొత్త ఆయుధం. మరో డిజిటల్ విప్లవం అంటే అతిశయోక్తి అవదు. 4వ పారిశ్రామిక విప్లవం ఇప్పుడు ఓ కీలక దశకు చేరింది. అనేకానేక ఎమర్జింగ్ టెక్నాలజీలకు ఇది ఊతం కానున్నది. కృత్రిమ మేధ, రోబోటిక్స్, మెషన్ లెర్నింగ్, బ్లాక్‌చైన్, డ్రోన్లు, ఐఓటి లాంటి సమస్త ఆధునిక ఆవిష్కరణల గతిని మార్చబోతోంది. ఇక సామాన్యుడి సాధికారత సురక్షితం కానున్నది. విద్య, వైద్యం, వ్యవసాయం, కుటీర పరిశ్రమలు, రవాణా, లాజిస్టిక్ ఒకటేమిటి గ్రామీణ, పట్టణ, నగరమన్న తేడా లేకుండా దేశ ప్రజలందరి జీవితాలు ఉజ్వలంగా వెలుగొందడానికి ఉపకరించే జ్ఞాన దివిటీ ఇది. ఈ దివిటీ జ్వాజ్వల్యమానంగా వెలిగేందుకు స్టార్టప్‌లు, అనేక స్వదేశీ సంస్థలు అహోరాత్రులు శ్రమించాయి. విదేశాలపై ఆధారపడకుండా సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్‌కు రూపకల్పన చేసి, ఆవిష్కరించిన ఘనత మన వారిదే. దీనితో భారత సత్తువ-సత్తా ఏమిటో మరోసారి ప్రపంచానికి తెలిసింది. భారత ఆర్థిక శక్తి ద్విగుణీకృతం కావడానికి దోహదపడనున్న 5-జి అందరిలో ఆశలు రేపుతోంది. స్వావలంబన దిశగా దేశం అడుగులు వేసేందుకు మార్గం మరింత సుగమం అయింది. ఆత్మనిర్భర్ భారత్ నినాదమిప్పుడు తారక మంత్రంలా పనిచేస్తోంది. ఉత్ప్రేరకంగా నిలుస్తోంది. 5-జి ఆవిష్కరణ సందర్భంగా పాల్గొన్న ప్రముఖ పారిశ్రామికవేత్తలు ముకేశ్ అంబానీ, సునీల్ మిత్తల్, కెఎం బిర్లా తదితరులు ఈ నినాద ప్రాశస్త్యాన్ని ప్రశంసించారు. శ్లాఘించారు. తదనుగుణంగా తమ కార్యాచరణ ఉంటుందని పేర్కొన్నారు. ఈ వాతావరణమిప్పుడు దేశం నలుమూలలకు విస్తరిస్తోంది. 5-జి ప్రభావం భూమిపైనే కాక అంతరిక్షంలోనూ ప్రభావం చూపనున్నది. ఇస్రో కార్యక్రమాలకు, ఉపగ్రహాల ప్రయోగానికి, వాటి నియంత్రణకు, నిరంతర పర్యవేక్షణకు ఈ రంగంలో సరికొత్త




ఆవిష్కరణలకు సైతం 'ఇంధనం'లా ఇది ఉపకరించనున్నది. జీవనాడిగా పనిచేయనున్నది. అందుకే ఈ శతాబ్దం మనదేనని నిపుణులు విజ్ఞులు నినదిస్తున్నారు. 2-జి, 3-జి, 4-జి టెక్నాలజీ ప్రారంభ రోజుల్లోభారత్ కొంత వెనుకబడినా 5-జిలోమాత్రం ముందున్నామని సగర్వంగా చెబుతున్నారు. డిజిటల్ ఇండియా అన్న పథకం కేవలం ప్రభుత్వ పథకంగా కాక అందరి పథకంగా భావించి పని చేస్తుండటంతో ఈ విజయపరంపర కొనసాగుతోంది. మొబైల్ ఫోన్ల తయారీలో దేశం ఇప్పుడు ప్రపంచంలో రెండవ స్థానానికి చేరుకుంది. దశాబ్దం క్రితం దేశంలో కేవలం రెండు మొబైల్ తయారీ సంస్థలుండగా, వర్తమానంలో ఆ సంఖ్య రెండు వందలకుపైగా ఉంది. గణనీయంగా ఎగుమతులు సైతం జరుగుతున్నాయి. ఈ పరిశ్రమకు సంబంధించిన 'ఎకోసిస్టమ్' బలపడింది. సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్‌లోనూ కొత్త తరాలు స్టార్టప్స్ అద్భుతాలను ఆవిష్కరిస్తున్నాయి. ఈ 'దృశ్యం' ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. దీని ఆనవాలు మొబైల్‌కాంగ్రెస్ -22 సందర్భంగా ఏర్పాటు చేసిన టెక్నాలజీ ప్రదర్శనంలో దర్శనమిచ్చింది. ప్రధాని మోడీ ఈ ప్రదర్శనను ప్రారంభించి ఆయా సాంకేతిక అద్భుతాలను, విశేషాలను తిలకించారు. ఈ ప్రదర్శన ట్యాగ్‌లైన్ 'న్యూ డిజిటల్ యూనివర్స్' అనిపెట్టారు. అంటే కొత్త ప్రపంచం విశ్వం అందుబాటులోకి వచ్చిందన్నమాట. సమాజంలో గుణాత్మక మార్పు తీసుకొచ్చే నిశ్శబ్దవిప్లవమని చెప్పకనే చెప్పినట్టుగా సాంకేతికత అక్కడ పరచుకుంది. 5-జి సర్వీసు ప్రొవైడర్లలో ఒకటైన జియోస్టాల్‌లో పాఠశాల విద్యను5-జి ఎలా విప్లవీకరించనున్నదో ప్రధాని చూశారు. అలాగే జియోగ్లాస్ ద్వారా 5-జి అనుభూతిని ఆస్వాదించారు. ప్రముఖ ఆలోచనాపరులు, పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు అధికారులు ఒక చోట చేరి 5-జి వల్ల ఒనగూరే ప్రయోజనాలు విశాల ప్రజానీకానికి వివరించాలన్న అభిప్రాయాన్ని ప్రధానివ్యక్తం చేశారు. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ వేళ సువర్ణక్షరాలతో లిఖించదగ్గ ఈ సందర్భంలో దేశంలో 85 కోట్ల ఇంటర్నెట్ కనెక్షన్లు ఉన్నాయని తెలుస్తోంది. అలాగేప్రతి పల్లెకు ఫైబర్ ఆప్టిక్ కేబుల్ వేసి ప్రపంచంతో అనుసంధానం చేస్తున్నారు. బ్రాడ్‌బ్యాండ్ విస్తృతి పెరగడంతో కొత్త తరాల అంతరంగం సైతం విస్తృతమవుతోంది. లోకల్ టు గ్లోబల్ అన్ననినాదం వాస్తవ రూపం దాలుస్తోంది. ప్రతివ్యక్తికి డిజిటల్ సర్వీసులు అందేలా చూడడమే లక్ష్యంగా కృషి జరుగుతోంది. ఈ బృహత్ ప్రణాళికకు 5-జి సాంకేతికత వెన్నుదన్నుగా నిలుస్తోంది. ప్రపంచం గర్వించదగ్గ ఈ టెక్నాలజీ ప్రదర్శనకు విద్యార్థులు, ఔత్సాహికులు, స్టార్టప్ గ్రూపులు తిల కించి స్ఫూర్తిపొంది తమదైన ముద్రతో సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని ప్రధాని ఆకాంక్షించారు. చరిత్రలో అత్యంత కీలకమైన ఈ ఘట్టం ఆరంభంతో ఆకాశమేహద్దుగా సరిహద్దుల్ని చెరిపేస్తూ సాహసం చేసే స్వాప్నికులకు 5-జిసరికొత్త టూల్‌గా ఉబికి వచ్చింది. ఇదికేవలం వినోదవాహిక, ఆనందాన్ని ఆస్వాదించేందుకు ఉపకరించేది కాదని, అందరి మెదళ్లను ఇగ్నైట్ చేసే సరికొత్త సర్వీసుగా స్వీకరించాలి. అవిద్య, అజ్ఞానం, అనారోగ్యాన్ని తరిమేసేందుకు ఉపయోగపడే వజ్రాయుధంగా భావించాలి. అప్పుడేదాని ప్రయోజనం నెరవేరుతుంది. మానవాళి మరింతముందుకు కదులుతుంది. ●

# ప్రమాణాలు క్షీణిస్తున్న ఉపాధ్యాయ విద్య

అంకం నరేష్

రాష్ట్రంలో ఉపాధ్యాయ విద్య పతనం అంచుకు చేరింది. అధ్యాపకులు లేక ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలు కునారిల్లుతున్నాయి. మౌలిక వసతులు, వనరుల కొరతతో కనీస వసతులు కొరవడి భూత గృహాలను తలపిస్తున్నాయి. లక్ష్యాలు ఆదర్శాలు కాగితాలకే పరిమితమై క్షేత్రస్థాయి పరిస్థితులు నానాటికీ దిగజారుతున్నాయి. రేపటి ఉపాధ్యాయులను తయారు చేయుట, పరిశోధనలకు మద్దతు, ప్రాథమిక విద్యవ్యాప్తి, వయోజన విద్య, జాతీయ సాక్షరత్ మిషన్, మొదలైన కార్యక్రమాల అమలు సరిగా జరగకపోవడం వల్ల జిల్లా విద్యాశిక్షణ సంస్థల ప్రమాణాలు అంతకంతకు పతనమవుతున్నాయి. తక్షణ దిద్దుబాటు చర్యలు చేపట్టి సంస్కరణలకు శ్రీకారం చుట్టకపోతే కోల్పోయేది ఉపాధ్యాయ విద్యమాత్రమే కాదు. మన రాష్ట్ర భవిష్యత్తు కూడా. పతనం అంచులో ఉన్న ఉపాధ్యాయ విద్యపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలంటున్నది. పాఠశాల విద్యలో విద్యాప్రమాణాలు మెరుగుదలకు వివిధ పథకాలు, కార్యక్రమాలకు సంబంధించి సలహాలు సూచనలు ఇవ్వడానికి కేంద్రప్రభుత్వం జాతీయ విద్యాశిక్షణ పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో 1989 లో జిల్లాస్థాయిలో జిల్లా విద్యాశిక్షణ సంస్థలను ప్రారంభించినది. దేశంలో ప్రతి జిల్లాకు ఒకటి చొప్పున డైట్ కళాశాలలను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి జిల్లాల పరిధిలో 10 డైట్ కళాశాలలు ఉన్నాయి. చాత్రోపాధ్యాయులకు నిరంతర శిక్షణ, మూల్యాంకనం, పరిశోధన, ప్రాథమిక స్థాయిలో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు మొదలైన విధులతో ఏర్పడిన డైట్ కళాశాలల్లో ప్రస్తుతం అధ్యాపకులు లేక ఉపాధ్యాయ విద్యాశిక్షణ శిథిలమవుతున్నది. రాష్ట్రంలో నల్గొండ, ఖమ్మంజిల్లా డైట్‌లలో తెలుగు ఆంగ్ల మాధ్యమాలు ఉండగా మిగిలిన డైట్‌లలో వీటితోపాటు ఉర్దూ మాధ్యమం కూడా ఉంది. రాష్ట్రంలో నల్గొండ, ఖమ్మం డైట్‌లలో ఒక ప్రిన్సిపాల్‌తోపాటు 23మంది చొప్పున అధ్యాపకులు ఉండాలి.



నేడు ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం

మిగిలిన 8 విద్యాశిక్షణ సంస్థల్లో ఒక ప్రిన్సిపాల్, 28 మంది అధ్యాపకులు ఉండాలి. రాష్ట్రంలో 10డైట్ కళాశాలలో మొత్తం 280అధ్యాపక పోస్టులు ఉండగా ప్రస్తుతం 17మంది అధ్యాపకులు మాత్రమే పనిచేస్తున్నారు. ఆయా కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీలు రిటైర్డ్అధ్యాపకులతో పాఠాలు బోధిస్తున్నప్పటికీ సరైన శిక్షణ అందక ఉపాధ్యాయ విద్యపడకేస్తున్నది. అలాగే ఉమ్మడి జిల్లాల పరిధిలో ఉన్న పదిడైట్ కళాశాలలో ఉపాధ్యాయ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సరైన వసతులు లేక అవస్థలు పడుతున్నారు. సరిపడినంత సంఖ్యలో మూత్రశాలలు మరుగుదొడ్లు లేవు. కొన్నిచోట్ల ఉన్న వసతి గృహాలను బోధనేతర సిబ్బంది లేక మూసివేశారు. ఏకీకృత సర్వీస్ రూల్స్‌కు మోక్షం లభించక పోవడంతో డైట్‌కళాశాలల్లో ఈ పరిస్థితి దాపురించింది. ప్రస్తుతం ఈ సమస్య హైకోర్టు పరిధిలో పెండింగ్‌లోఉంది. దీన్ని సాధ్యమైనంత త్వరగా రాష్ట్రప్రభుత్వం పరిష్కరించాలి. అలాగే ప్రైవేట్ ఉపాధ్యాయ శిక్షణ సంస్థల్లో బోధన సిబ్బంది తక్కువగా ఉంటే వాటి గుర్తింపురద్దుచేసే యస్‌సిఇఆర్‌టి డైట్ కళాశాలల దుస్థితిని మాత్రం పట్టించుకోవడం లేదు. ఎన్‌సిటిఇ నిబంధనల ప్రకారం బోధన సిబ్బందిని నియమించాలి. అర్హులైన అభ్యర్థులు దొరకనట్లయితే పదవి విరమణ చేసినవారి సేవలను ఉపయోగించుకోవాలి. కానీ చాలాచోట్ల అలా జరగడం లేదు. డైట్లలో అధ్యాపకులు లేక జిల్లాస్థాయిలో శిక్షణ పరిశోధన మందగించినది. గత పదిఏళ్లలో డైట్ కళాశాలలు ఎస్సిఆర్టికి సమర్పించిన పరిశోధక అంశాలు చాలాతక్కువ. పరిశోధనలు పక్కనపెడితే గత 10ఏళ్లలో డైట్లలో అధ్యాపకులు లేక చదవిన ఛాత్రోపాధ్యాయులు ఏలా శిక్షణ పూర్తి చేశారన్న ప్రశ్నలకు సరైన సమాధానం లభించదు. ప్రాథమిక విద్య ప్రాధాన్యత ఎనలేనిది. జాతి పురోగతికి అది ఆయువుపట్టు. ఇంతటి కీలకరంగంలో ఉపాధ్యాయులనుతయారు చేసే జిల్లా విద్యాశిక్షణలలో నాణ్యత ప్రమాణాలు మెరుగుపడాలంటే పూర్తిస్థాయిలో బోధనా సిబ్బంది నియామకం అవసరం. తగిన మౌలిక వసతులు వనరులను సమకూర్చాలి. ఆ దిశగా అడుగులు వేయడం రాష్ట్ర ప్రభుత్వం తక్షణ కర్తవ్యం. అప్పుడే ప్రాథమిక స్థాయిలో విద్యాప్రమాణాలు మెరుగుపడతాయి. ●

# రూపాయి విలువ పతనం ఆగదా!



డాక్టర్ తిరునహరి శేషు

భారతదేశం స్వతంత్ర వజ్రోత్సవాలు జరుపుకుంటున్నవేళ ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించినందుకు సంతోషించాలో లేక ఎన్నడూ లేనంతగా రూపాయి విలువ పడిపోవడం ద్రవ్యోల్బణం అదుపులోకి రాకపోవడం, నిరుద్యోగం గరిష్టస్థాయికి పెరగడం తీవ్ర ఆందోళన కలిగించే విషయాలే. గత కొంతకాలంగా భారతదేశంలో డాలర్‌తో రూపాయి విలువ పడిపోవడంతో దేశీయంగా ధరలు పెరిగి ద్రవ్యోల్బణానికి దారితీయడమే కాదు అంతర్జాతీయ వ్యాపారంపై ఎగుమతులు, దిగుమతులపై కూడా ప్రతికూల ప్రభావం చూపెడుతుంది. 1947లో డాలర్‌తో రూపాయి మారకం విలువ మూడు రూపాయలుగా ఉంటే ప్రస్తుతం డాలర్‌తో రూపాయి మారకం విలువ 81.9 రూపాయలుగా ఉన్నదంటే ఈ 75 సంవత్సరాల కాలంలో రూపాయి విలువ ఏస్థాయిలో పడిపోయిందో అర్థమవుతుంది. దేశీయంగాను అంతర్జాతీయంగానూ ప్రతికూల పరిస్థితులు ఏర్పడినప్పుడు దిగుమతులపై ఆధారపడిన మనలాంటి దేశాలలో వ్యాపారచక్రాల ప్రభావంతో రూపాయివిలువ పడిపోవడం సహజమే. కొన్నిసార్లు విదేశీ వ్యాపార చెల్లింపుల శేష లోటుని అధిగమించడానికి ఎగుమతులను ప్రోత్సహించడానికి ప్రభుత్వమే స్వచ్ఛందంగా రూపాయి విలువను తగ్గిస్తుంది. (మూల్యన్యూనీకరణ) కానీ ఆర్థికవ్యవస్థలో వచ్చే ఒడిదుడుకుల వలన రూపాయి విలువ పడిపోవడం మూల్యహీనకరణ అంటారు. ప్రస్తుతం భారతదేశంలో కూడా వివిధ జాతీయ అంతర్జాతీయ కారణాలవలన మూల్యాహీనీకరణ జరుగుతుంది. ప్రొఫెసర్ ఇర్వింగ్ ఫిషర్ కేంబ్రిడ్జ్ ద్రవ్యరాశి సిద్ధాంతాలు చెప్పినట్లు ద్రవ్యసప్లయ్ ద్రవ్య డిమాండ్లు ఆధారంగానే ద్రవ్యం విలువ నిర్ణయించబడుతుంది. భారతదేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల ద్రవ్యసప్లయ్ ద్రవ్య డిమాండ్లలో హెచ్చుతగ్గులురావడంవలనే ఆయా దేశాల రూపాయి విలువలు పెద్దఎత్తున పడిపోతున్నాయి. రూపాయి విలువ తగ్గటం వలన దేశంలో అనేక ఆర్థిక సమస్యలు ఉత్పన్నమ వుతున్నాయి. ఒక దేశ ఆర్థికవ్యవస్థబలం ఆ దేశం రూపాయి విలువపైనే ఆధారపడి ఉంటుంది. రూపాయి విలువపతనం అవటంవలన దేశీయంగా ధరలు పెరిగి ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. ఫలితంగా ప్రజల కొనుగోలుశక్తి తగ్గిపోవడం వలన పెట్టుబడులు ఉద్యోగాలు కూడా తగ్గి ఆర్థికవ్యవస్థ మందగమనంలోకి జారుకునే అవకాశం ఉంటుంది. అలాగేఅంతర్జాతీయంగా దేశంలోకి దిగుమతి అయ్యే వస్తువుల ధరలకు కూడా రెక్కలు వస్తాయి. 85 శాతం దిగుమతులపై ఆధారపడే భారతదేశంలాంటి దేశంలో రూపాయి విలువపతనం ఆర్థిక వ్యవస్థపై తీవ్రప్రభావాన్ని చూపెడుతుంది. దిగుమతి అయ్యే గ్యాస్, పెట్రోలియం ఉత్పత్తులు ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతాయి. విదేశీ రుణాలు వాటిపై చెల్లించే వడ్డీ రేట్లు భారంగా పరిణమిస్తాయి. ఒక్కమాటలో చెప్పాలంటే రూపాయి పతనం ఆర్థిక వ్యవస్థని పూర్తిస్థాయిలో దెబ్బతీస్తుంది. రూపాయి విలువ పడిపోవడం కొన్నివర్గాలకు మాత్రం ఊరట కలిగిస్తుంది. కానీ దాని వలన ఆర్థిక వ్యవస్థకు ఏవిధమైన మేలు జరగదు. రూపాయి విలువ పడిపోవడం వలన ఎగుమతులు మార్కెట్లో అంతర్జాతీయ మార్కెట్లో మన ఎగుమతులు చౌకగా లభ్యమవుతాయి. కాబట్టి ఎగుమతి దారులకు కొంత అనుకూలం కానీ భారతదేశ ఎగుమతులలో ఎక్కువ భాగం ప్రాథమికరంగానికి



మైక్రో చిన్నతరహా పరిశ్రమలకు చెందిన వస్తువులే కాబట్టి రూపాయి విలువపతనం వలన భారత దేశానికి పెద్దగా ఉపయోగం ఉండదు. డాలర్ రూపంలో ఆదాయం ఆర్జించి భారతదేశంలోని కుటుంబ సభ్యులకు పంపేవారికి కూడా ఉపయోగంగా ఉంటుంది. రూపాయి విలువ పతనం మేలుకంటే నష్టమే ఎక్కువగా చేస్తుందనేది వాస్తవం. అందుకే భారతదేశంలో రూపాయి విలువ కనిష్ట స్థాయికి పడిపోవడంతో ఆందోళన వ్యక్తంఅవుతుంది. భారతదేశంతోపాటు అనేక దేశాల్లో రూపాయి విలువ పతనం కావడానికి ప్రధానకారణం కరోనాతోపాటురష్యా-ఉక్రెయిన్ పై దాడిచేయడం భారతదేశం గ్యాస్ క్రూడ్‌ఆయిల్ నూనెలులాంటి వస్తువులు రష్యా ఉక్రెయిన్‌ల నుండి దిగుమతి చేసుకోవడం, రష్యా పై అంతర్జాతీయ ఆంక్షలునేపథ్యంలో భారత్‌లోరూపాయి విలువపతనం అవుతుంది. అమెరికాలోకూడా ఎన్నడూ లేనంతగా ద్రవ్యోల్బణం పెరగడం దాని నియంత్రణ చర్యలలో భాగంగా అమెరికా ఫెడరల్‌బ్యాంకు వడ్డీరేట్లు పెంచడం వలన పెట్టుబడిదారులు మదుపుదారులు తమ పెట్టుబడులను డాలర్‌వైపు మళ్లించడం వలన డాలర్ డిమాండ్ పెరిగిరూపాయి విలువ పడిపోతుంది. డాలర్ డిమాండ్‌కి రూపాయి విలువకు మధ్య విలోమ సంబంధం ఉంటుందనే విషయాన్ని గమనించాలి. 2021-22 సంవత్సరంలో భారత ఎగుమతుల విలువ 418 బిలియన్ డాలర్లుగా ఉంటే దిగుమతులు విలువ 620 బిలియన్ డాలర్లుగా ఉంది. భారత్ 632 బిలియన్ డాలర్ల విదేశీమారక నిల్వలను ఆర్జించినా రూపాయి విలువ పతనం అవ్వటం వలన ఫారెక్స్ నిలువలలో భారతదేశం ఇబ్బందికరమైన పరిస్థితులను ఎదుర్కొంటుంది. రూపాయి విలువ పడిపోవడంవలన విదేశీమారక నిల్వలు కూడా హరించుకుపోతున్నాయి. రూపాయి విలువ డాలర్ విలువ పతనాన్ని అడ్డుకోవడానికి భారత్ అమెరికాలు సంప్రదాయ పద్ధతిఅయిన వడ్డీరేట్ల పెంపుపైనే ఆధారపడుతున్నాయి. రూపాయి విలువ పతనాన్ని అడ్డుకోవడానికి భారత ప్రభుత్వం ఈ ఒక్క సంవత్సరంలోనే నాలుగు పర్యాయాలు బ్యాంకు రేట్ రెపోరేట్‌ని పెంచింది. ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచడానికి రూపాయి విలువ పతనాన్ని అడ్డుకోవడానికి భారతీయ రిజర్వు బ్యాంకు రెపోరేట్‌ని 5.4 శాతంనుండి 5.9 శాతానికి పెంచింది. రెపోరేట్‌ని పెంచడం ద్వారా రూపాయి విలువ పతనాన్ని తాత్కాలికంగా అడ్డుకోగలుగుతాం. కానీ ఈచర్య సమస్యకి శాశ్వతమైన పరిష్కారం చూపించలేదు. సరళీకరణ విధానాలు ప్రారంభమైన తర్వాత ఆర్థిక వ్యవస్థలు సేవల ఆధారిత వ్యవస్థలుగా మారి సేవల రంగం నుండి వచ్చే ఆదాయాలపైనే ఆధారపడి ఉండటం వలన ఆర్థికవ్యవస్థలు సంక్షోభాలను దీటుగా ఎదుర్కోలేకపోతున్నాయి. రూపాయి విలువ పతనం అవ్వటంవలన భారత స్టాక్ మార్కెట్‌లలో ఒక్కరోజులో ఐదులక్షల రూపాయల ఆవిరి అయిపోయినాయి. అందుకే ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి రూపాయి విలువ పతనాన్ని అడ్డుకోవడానికి ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడానికి సప్లయ్ వైపు ఆర్థికవ్యవస్థని బలోపేతం చేయాలి. తయారీ ఉత్పత్తిరంగాలను బలోపేతం చేస్తే ప్రస్తుతం ఆర్థికవ్యవస్థలు ఎదుర్కొంటున్న సమస్యలకి కొంతైనా పరిష్కారం దొరుకుతుంది. కరోనా సంక్షోభ కాలంలో భారత ఆర్థికవ్యవస్థ మరింత దిగజారకుండా ఉత్పత్తి ప్రధానమైన వ్యవసాయ రంగమే కాపాడిందనేది వాస్తవం. కాబట్టి కమోడిటీ మ్యానుఫ్యాక్చరింగ్ రంగాలనుబలోపేతం చేయడం ద్వారా ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి బలమైన పునాదులు వేయగలుగుతాం. ప్రపంచ వ్యాప్తంగా దేశాల ఆర్థికవ్యవస్థలు, ఆర్థిక మాంద్యంవైపు పయని స్తుంటే ప్రపంచంలో అత్యంత వేగంగా వృద్ధిరేటు సాధిస్తున్న దేశంగా ఇతర దేశాల రూపాయి విలువతో పోల్చినప్పుడు భారత్ రూపాయివిలువ పతనం తక్కువగా ఉండటం ఆహ్వానించదగిన పరిణామాలే. కరోనా వలన భారత ఆర్థిక వ్యవస్థకు రూ.52లక్షల కోట్ల ఉత్పత్తి నష్టం జరిగిందని భారతీయ రిజర్వుబ్యాంకు అంచనా వేసింది. ఈ నష్టాన్ని అధిగమించాలంటే దరిదాపు 12 సంవత్సరాలు పడుతుందని ఆర్‌బిఐ భావిస్తుంది. భారత ప్రభుత్వ లక్ష్యమైన ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదగాలంటే రూపాయి పతనాన్ని అడ్డుకొని తీరాల్సిందే. ●

# ప్రజావాక్కు



## వ్యవసాయరంగాన్ని ప్రోత్సహించాలి

**కరోనాతో** ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుదేలైంది. పుండు మీద కారం చల్లినట్లు రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వల్ల ఎరువులు, ఇంధన ధరలు పెరిగాయి. వాతావరణ మార్పులు, అధిక జనాభా, భూసారం తగ్గిపోవడం, సాగుభూమి తగ్గడం, నదులు ఎండిపోవడం తదితర కారణాలవల్ల ప్రపంచం ఆహార సంక్షోభ కోరల్లో చిక్కుకున్నది. వ్యవసాయాన్ని ప్రోత్సహించి అధిక దిగుబడులు సాధించడమే దీనికి పరిష్కారం. ప్రపంచంలో అమెరికాతర్వాత ఇండియాలోనే అధికంగాసాగు భూమి ఉన్నది. అయితే వ్యవసాయరంగాన్నివసతుల కొరత వెంటాడుతూనే ఉన్నది. ఆహార సంక్షోభ ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో వ్యవసాయాన్ని ప్రభుత్వం లాభసాటిగా మార్చాలి. రాయితీ ధరలకువిత్తనాలు, ఎరువులు, విద్యుత్, వ్యవసాయ పనిముట్లు, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తేవాలి. విత్తనాలు, ఎరువుల్లో నకిలీల బెడదను తొలగించాలి. పంట మార్పిడి విధానాన్ని ప్రోత్సహించాలి. యువత వ్యవసాయాన్ని వృత్తిగా ఎంచుకునేలా ప్రోత్సహించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## అమ్మఒడితో ఏమి సాధించారు?

**పిల్లలందరూ** బడికివస్తారు. నిరక్ష్యరాస్యత రూపుమాపవచ్చునన్న ఆశయంతో అమ్మఒడి పథకం తీసుకువచ్చి ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి పథకం వర్తిస్తుందని నమ్మబలికి అధికారంలోకి వచ్చాక అది ఒకరికే పరిమితం చేశారు. రకరాల ఆంక్షలు పెట్టి చాలా మందిని అనర్హులుగా చేశారు. మరోవైపు తగినంత మంది ఉపాధ్యాయులను నియమించకుండా ఏవేవో సాకులతో చాలా బడులను మూసివేశారు. ఆంగ్లంలో బోధన నిర్బంధంచేయడం మరో తప్పిదం. ఫలితంగా లక్షలాది మంది విద్యార్థులు బడికి రావడం మానేశారు. ఇక అమ్మఒడి పథకంతో ప్రభుత్వం సాధించిందేమిటి?

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## రోడ్డు ప్రమాదాలకు సెల్‌ఫోన్ కారణం

**రాష్ట్ర వ్యాప్తంగా** ఇటీవల కాలంలో జరుగుతూ ఉన్న అనేక రోడ్డు ప్రమాదాలకు కారణం అధికంగా సెల్‌ఫోన్ వాడుతూ వాహనాలునడపడం ప్రమాదాలకు కారణాలుగా సర్వేలు చెబుతున్నాయి. సంబంధిత అధికారులు పెనాల్టీలు విధించకపోవడం, ట్రాఫికు సిగ్నల్ వద్ద కూడా ఫోన్ మాట్లాడినా జరిమానా విధించకపోవడం అలాగే రోడ్లమీద నడిచే పాదచారులు కూడా సెల్‌ఫోన్ మాట్లాడుతూ కూడా ప్రమాదాలకు గురవుతున్నారు.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## అలంకారప్రాయంగా బస్టాండ్లు

**రాష్ట్రంలో** పలు ఆర్టీసీబస్టాండ్లు బస్సులు రాక అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి. లక్షలాది రూపాయల వ్యయం చేసిబస్టాండ్ల నిర్మాణంచేపట్టినా అక్కడికి బస్సులు నడపకపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. తగినన్ని ప్లాట్‌ఫారాలు, కూర్చునేందుకు కుర్చీలు, మరుగుదొడ్లు ఉన్నప్పటికీ బస్సులులోపలికి రావడంలేదు. దీంతో దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు ముఖ్యంగా మహిళలు, వృద్ధులు బస్సుల కొరకురోడ్లపైనేనిరీక్షిస్తూఅవస్థలుపడాల్సి వస్తుంది. మధ్యాహ్నం, రాత్రివేళల్లో లగేజీలతో బస్సుల కొరకు గంటల సమయం వేచి ఉంటూ ఇబ్బందిపడుతున్నారు. అన్ని వసతులు ఉన్నప్పటికీ బస్సులు మాత్రం బస్టాండ్లలోకి ఎందుకు నడపడం లేదో ఎవరికీ అర్థంకావడం కాదు. ఆర్టీసీ అధికారులు అన్ని బస్టాండ్లలోకి బస్సులు నడిపే విధంగా చర్యలు తీసుకోవాలి.

- చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## విష సంస్కృతిని అంతం చేయాలి

**మాదకద్రవ్యాల** సమస్య నేడు దేశవ్యాప్తంగా విస్తరించి ఉంది. ఈ సమస్య రోజురోజుకూ తీవ్రతరమై యువతరాన్ని నిర్వీర్యం చేస్తోంది. విద్యార్థులుసైతం ఈ మాదకద్రవ్యాల ఊబిలో చిక్కుకొని జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఈ మహమ్మారిని అరికట్టలేకపోతే కరోనాలా విజృంభించి మానవజాతి పతనానికి దారితీస్తుంది. మత్తుపదార్థాలను వ్యాపారులు సొమ్ము చేసుకుంటుంటే దీన్ని వాడుతున్నవారు మాత్రంజీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. ముందు స్వర్గంలాంటి తియ్యటి అనుభవాన్ని కలగచేసిచివరికి నరకకూపీలోకి దిగబడిపోవడం జరుగుతుంది. మనిషిని నిస్సత్తువ ఆవహిస్తుంది. అర్థంకాని ఆందోళన, భయంచోటుచేసుకుంటాయి. అస్థిరమైన ఆలోచనలు, పిచ్చిపిచ్చి ఊహాలు, ఉన్మాదం ప్రకోపించినవికృత చేష్టలు సర్వసాధారణమై చివరికి మరణానికి చేరువ చేస్తుంది. ఇప్పటికైనాప్రభుత్వాలు స్పందించి మాదకద్రవ్యాల సమస్య గురించి విద్యార్థులు, ప్రజలలో అవగాహన కలిగించాలి.

-కాయలనాగేంద్ర, హైదరాబాద్

## పార్టీలు మారడం సమంజసంకాదు

**ఇందిరాగాంధీ**, రాజీవ్‌గాంధీల హయాంనుంచి కాంగ్రెస్ పార్టీని అంటిపెట్టుకుని ఉండి కుడి భుజాలుగా వ్యవహరించి పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలబడి సేవ చేసిన గులాంనబీ ఆజాద్, కెప్టెన్ అమరీందర్‌సింగ్, కపిల్ సిబాల్ వంటి వారు పార్టీమారటం, సొంత పార్టీ పెట్టుకోవడం సమంజసంగా లేదు. ఈ వయసులో వారు సాధించేది ఏదీ ఉండదు.

-బి.పెంటయ్య, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

5-10Pg5:Layout 1 10/5/22 12:17 AM Page 1






# మరింతగా అంతరిక్ష పరిశోధనలు

- విజ్ఞాన ఫలాలను ఇంకా అందుకోవాలి
- తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవి
- శ్రీహరికోటలో ఘనంగా అంతరిక్ష వారోత్సవాలు ప్రారంభం

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 4 ప్రభాతవార్త:** అంతరిక్ష విజయాలు ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలని, అవి ఎప్పటికీ ఆగిపోనివని తమిళనాడు రాష్ట్ర గవర్నర్ ఆర్‌ఎన్ రవి తెలిపారు. మంగళవారం శ్రీహరికోటలోని సతీష్‌థవన్ స్పేస్ సెంటర్ (షార్)లో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరిక్షం స్థిరత్వం అనే నినాదంతో ఈ సారి ప్రపంచ వ్యాప్తంగా అంతరిక్ష వారోత్సవాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పరిశోధనలు ఎప్పటికప్పుడు భావితరాలకు అందించాలన్నదే శాస్త్రవేత్తల ఉద్దేశ్యమన్నారు. గతానికి ఇప్పటికి ఉన్న పరిశోధనల లక్ష్యాలను వివరించారు. ప్రపంచం అభివృద్ధి సాధించాలంటే ఎప్పటికప్పుడు ఉపగ్రహాలు ఉపయోగపడుతున్నాయని అన్నారు. అంతరిక్షం నుంచే ఉపగ్రహాలు సేవలు అందిస్తున్నాయని, ఈ పరిశోధనలు ఎప్పుడూ ఆగిపోకుండా కొనసాగాలని ఆకాంక్షించారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ మాట్లాడుతూ శ్రీహరికోట ఆధ్వర్యంలో ఈ సారి జరుగుతున్న ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను గురించి వివరించారు. షార్ కంట్రోలర్ ఎం.శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ డైరెక్టర్, కార్యక్రమాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ ఆర్.సెంథిల్‌కుమార్, మరో డిప్యూటీ డైరెక్టర్, స్థానిక కార్యక్రమాల నిర్వాహకులు ఎస్.రఘురామ్ తదితరులు మాట్లాడారు. షార్‌లోని పలువురు సీనియర్ శాస్త్రవేత్తలు, ఉద్యోగులు, ఎస్‌ఎంసీ సభ్యులు, జేసీఎం లీడర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రష్యా చట్టసభల్లో ఆక్రమిత ప్రాంతాల విలీనం ఆమోదం



**మాస్కో, అక్టోబరు 4:** రష్యా పార్లమెంటు ఎగువసభలో నాలుగు ఉక్రెయిన్‌ప్రాంతాలను రష్యాలో విలీనంచేసుకోవడాన్ని ఆమోదించింది. ఉక్రెయిన్‌నుంచి స్వాదీనంచేసుకున్న ఈ ప్రాంతాలను రష్యా భూభాగంకిందపరిగణించేందుకు పార్లమెంటు ఎగువసభ ఆమోదం తెలిపింది. ఫెడరేషన్ మండలి ఏకగ్రీవంగా డోనెట్స్క్, లుహాన్స్క్, ఖెర్సన్; జపోరిఝిజియా ప్రాంతాలను రష్యా పరిధిలోకి వస్తున్నట్లు ప్రకటించింది. రష్యా దిగువసభ డ్యూమాలో కూడా ఇదే తరహా ఓటింగ్‌జరిగి ఆమోదం పొందినసంగతి తెలిసిందే. ఈ ఆమోదం పత్రాలు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌కు వెళతాయి. రెండుసభల ఆమోదాన్ని రష్యా అధ్యక్షుడు ఆమోదించి తుది సంతకం చేస్తారు. దీనితో నాలుగు ప్రాంతాలను ఉక్రెయిన్‌నుంచి రష్యాలో విలీనంచేసుకున్నట్లు అవుతుంది. ఈ నాలుగుప్రాంతాలు ఉక్రెయిన్‌ను అంతర్జాతీయంగా గుర్తించిన భౌగోళిక ప్రాంతంలో 18శాతంవరకూ ఉన్నాయి. రష్యా ఆక్రమిత ప్రాంతాల్లో రిఫరెండమ్ నిర్వహించినట్లు ప్రకటించింది. ఈ అభిప్రాయసేకరణలో ప్రజలు రష్యాలో విలీనం అయ్యేందుకే ఆసక్తిచూపించినట్లు రష్యా ప్రకటించింది. అయితే పశ్చిమదేశాలు, ఉక్రెయిన్ దేశాలు మాత్రం అంతర్జాతీయ చట్టాలను రష్యా ఉల్లంఘించిందని, ఎంతమాత్రం ఆచరణీయం, ఆమోదయోగ్యం కానేకాదని ప్రకటించాయి. ఆక్రమిత ప్రాంతాల విలీనాన్ని ఎప్పటికీ గుర్తించబోమని యూరోపియన్ యూనియన్‌దేశాలు, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ వంటి దేశాలు ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే.

# జెఇఇ మెయిన్స్‌లో 820 మంది అక్రమ మార్గాల్లో హాజరు

## ఢిల్లీ కోర్టుకు వెల్లడించిన సిబిఐ

**న్యూఢిల్లీ, అక్టోబరు 4:** దేశ ప్రతిష్టాత్మక విద్యాసంస్థలు ఐఐటిల్లో ప్రవేశానికి నిర్వహించే ప్రవేశ పరీక్షల్లో పలువురు అభ్యర్థులు రష్యన్ హ్యాకర్ సహకారంతో పరీక్ష రాశారు. ఈ ప్రవేశ పరీక్షలో 820 మంది అనుచిత మార్గంలో హాజరయ్యారని ప్రాథమికంగా తెలిసింది. ఈ విషయాన్ని కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ ఢిల్లీ కోర్టుకు వెల్లడించింది. అయితే ఈ సంఖ్య ఇంకా ఎక్కువగా ఉండ వచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం ఆ హ్యాకర్ మిఖాయిల్ షార్గిన్‌కు కోర్టు రెండు రోజుల కస్టడీ విధించింది. గత యేడాది సెప్టెంబర్‌లో ఆన్‌లైన్ వేదికగా జరిగిన జెఇఇ మెయిన్స్‌కు 9 లక్షల మంది హాజరయ్యారు. ఆ పరీక్షను నిర్దేశిత కేంద్రాల్లో నిర్వహించారు. కానీ మిఖాయిల్ పరీక్షా కేంద్రంలోని కంప్యూటర్లను హ్యాక్ చేయడం ద్వారా విద్యార్థుల అసోసియేట్స్ వాటిని వాడటానికి వీలు కలిగింది. దాంతో ఆ అసోసియేట్స్ వేరే ప్రాంతంలో ఉండి ప్రశ్నలను పరిష్కరించేలా అవకాశం ఏర్పడిందని సిబిఐ దర్యాప్తులో తేలింది. ఈ కేసులో ఇప్పటివరకు 24 మంది అరెస్టయ్యారు. ఈ రష్యన్ హ్యాకర్‌ను నిన్న ఢిల్లీలో అరెస్టు చేశారు. అతడు విచారణకు సహకరించడంలేదని దర్యాప్తు సంస్థ కోర్టుకు వెల్లడించింది. అతడు ప్రొఫెషనల్ హ్యాకర్. అతడు ఇలియోన్ సాఫ్ట్‌వేర్‌లోకి చొచ్చుకొచ్చాడు అని తెలిపింది. సిబిఐ తన ఎలక్ట్రానిక్ పరికరాలను తెరవాలని కోరుకుంటే అది తన సమక్షంలోనే జరగాలని మిఖాయిల్ కోర్టును కోరాడు. మరోపక్క అతడు తన యూజన్‌నేమ్, పాస్‌వర్డ్‌లు వెల్లడించేలా ఆదేశాలు ఇవ్వాలని సిబిఐ కోరింది. హర్యానాలోని సోనెపట్‌కు చెందిన పరీక్షా కేంద్రంలో జరిగిన పరీక్షలో హ్యాకింగ్ జరిగినట్లు విచారణను బట్టి తెలుస్తోంది. ప్రాథమికంగా 20 మంది విద్యార్థులపై చర్యలు తీసుకున్నట్లు సమాచారం. వారు మూడేళ్లపాటు ఈ ప్రవేశపరీక్షకు హాజరుకాకుండా నిషేధం విధించారు. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు సంస్థ పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. అలాగే ఇందులో అనేక మంది విదేశాయుల పాత్ర ఉన్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.



# క్రిటికల్‌కేర్ యూనిట్‌లో ములాయంసింగ్

**గురుగ్రామ్, అక్టోబరు 4:** కేంద్ర మాజీ మంత్రి, యుపి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్ ఆరోగ్యపరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉంది. ఆయన్ను గురుగ్రామ్‌మెదాంత ఆసుపత్రిలో క్రిటికల్‌కేర్ యూనిట్ లోనే ఉంచి చికిత్సలు అందిస్తున్నారు. 82 ఏళ్ల యాదవ్ మరో నాలుగురోజులపాటు క్రిటికల్‌కేర్ యూనిట్‌లోనే ఉంటారని చెపుతున్నారు. సీనియర్ వైద్యనిపుణుల పర్యవేక్షణలో ములాయంకు చికిత్సలు అందుతున్నాయని మెదాంత వెల్లడించింది. ఆయన ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు ఆసుపత్రి యాజమాన్యం బులిటెన్ వెలువరిస్తోందని సమాజ్ వాదీపార్టీ తన అధికారిక సోషల్‌మీడియాలో పోస్టుచేసింది. ఆయన సత్వరమే కోలుకోవాలని పార్టీ ఆకాంక్షించింది.

# దేశవ్యాప్తంగా 105 కేంద్రాల్లో సిబిఐ ఆపరేషన్ చక్ర

**న్యూఢిల్లీ, అక్టోబరు 4:** కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐ దేశవ్యాప్తంగా 105 కేంద్రాల్లో ఏకకాలంలో దాడులు సోదాలునిర్వహించింది. ఆపరేషన్ చక్రపేరిట సైబర్ నేరగాళ్లపై నిఘా పెంచిన దర్యాప్తుసంస్థ దేశవ్యాప్తంగా మొత్తం 105 కేంద్రాల్లో దాడులు సోదాలుచేసినట్లు తేలింది. ఆయా రాష్ట్రాల పోలీసుల సహకారంతోను, కేంద్రపాలితప్రాంతాల్లో కూడా ఈ దాడులునిర్వహించింది. సిబిఐ ఆధ్వర్యంలో 87 ప్రాంతాల్లో సోదాలునిర్వహిస్తే 18 ప్రాంతాల్లో రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాల పోలీసులు ఆధ్వర్యంలో సోదాలు జరిగాయి. ఈ దాడులు సోదాల తర్వాత 300 మంది అనుమానితులపై నిఘా పెంచారు. అండమాన్ నికోబార్‌ప్రాంతంలో నాలుగు కేంద్రాలు, ఢిల్లీలో ఐదు, ఛండీఘర్‌లో మూడు, పంజాబ్; కర్ణాటక, అస్సాంలలో రెండేసి కేంద్రాల్లో సోదాలు నిర్వహించినట్లు స్థానికఅ ధికారులు తెలిపారు. పూణె, అహ్మదాబాద్ నగరాల్లోని రెండు కాల్‌సెంటర్లు అమెరికా పౌరులను టార్గెట్‌గాచేసుకుని సైబర్‌నేరాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. అంతేకాకుండా సిబిఐ అమెరికా దర్యాప్తుసంస్థ ఎఫ్‌బిఐకి కూడా చర్యలకు ఆదేశించింది. రాజస్థాన్‌లో ఒక స్థావరంపై దాడిచేసి సోదాలునిర్వమించిన సిబిఐ 1.5 కోట్లనగదు, కిలోన్నర బంగారాన్ని స్వాధీనంచేసుకున్నట్లు తేల్చింది. ఇంటర్‌పోల్, ఎఫ్‌బిఐ, రాయల్ కెనడియన్ మౌంటెన్‌పోలీస్, ఆస్ట్రేలియన్ ఫెడరల్‌పోలీస్‌లనుంచి వచ్చిన నిర్దిష్టమైన సమాచారంమేరకే ఈ దాడులునిర్వహించినట్లు సిబిఐ దికారులు తెలిపారు.

# ఆటోపైకి దూసుకువెళ్లిన ట్రక్కు పదిమంది మృతి, మరో ఏడుగురికి గాయాలు

**అహ్మదాబాద్, అక్టోబరు 4:** గుజరాత్‌లో ని వదోదరలో జరిగిన రోడ్డుప్రమాదంలో పది మంది మృతిచెందారు. రోడ్డుపైనే ప్రయాణిస్తున్న ఆటోపైకి ట్రక్కు దూసుకుపోవడంతో అక్కడికక్కడే పదిమంది చనిపోయారు. మరో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వారందరినీ సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వదోదర నగరంలోని ఎయిర్‌ఫోర్స్ దర్జీపుర సమీపంలో ఒక ట్రక్కు, ఆటో ఢీకొన్నాయి. ట్రక్కు ఆటోను ఢీకొట్టిన తర్వాత ట్రైలర్ ఎయిర్‌ఫోర్స్ కాంపౌడ్ గోడను ఢీకొట్టింది. జాతీయ రహదారి నంబరు 48పై దర్జీపురా ఎయిర్‌ఫోర్స్ కాంప్లెక్స్ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో పదిమంది చనిపోయారు. మరో ఏడుగురు గాయపడ్డారు. ట్రక్కుఢీకొనడంతో ఆటో తక్కుతుక్కు అయిపోయింది. ఈ ప్రమాదం తెలిసిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బందిస్థానికప్రజలు అక్కడకు చేరుకుని సహాయక చర్యలుచేపట్టారు. అగ్నిమాపక దళం, ఎయిర్‌ఫోర్స్ బృందంట్రైలర్‌ను కట్‌చేసి మృతదేహాలు వెలికితీసారు. ఈప్రమాదంతో హైవేపై ఎక్కువ సేపు ట్రాఫిక్ జామ్ అయింది.



ప్రమాదంపై ప్రధానిమోడీ విచారం వ్యక్తంచేసారు. మృతుల కుటుంబాలకు క్షతగాత్రులకు ప్రధాని మోడీ సానుభూతి ప్రకటించారు. వడోదర జిల్లాలోజరిగినప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులు సత్వరమే కోలుకోవాలని ప్రధానిమోడీ తన ట్వీట్‌లో ఆకాంక్షించారు.

# మహారాష్ట్ర, బీహార్ రాజకీయనేతలకు ఉప ఎన్నికల సవాళ్లు




**రాయ్‌పూర్, అక్టోబరు 4:** దేశవ్యాప్తంగా ఆరు రాష్ట్రాల్లోని ఏడు అసెంబ్లీ స్థానాలకు నిర్వహించనున్న ఉప ఎన్నికలు ఆరాష్ట్రాల్లోని అదికార పార్టీలకు సవాల్‌గా మారుతున్నాయి. ఒకటి, రెండునియోజకవర్గాలకేపరిమితం అయినా కూడా ఈ ఉప ఎన్నికలు ఆ రాష్ట్రాల్లోని అదికార నేతలకు ప్రతిష్టాత్మకమే అవుతుంది. ఇటీవలే అధికార మార్పిడితో ముఖ్యమంత్రి పదవులు చేపట్టిన మహారాష్ట్రలోని ఏకనాథ్‌షిండే, బీహార్‌ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌లకు ఈ ఉప ఎన్నికలు అత్యంత కీలకమేనని చెప్పాలి. ఎందుకంటే బిజెపికి గుడ్‌బై చెప్పి మహాకూటమి సాయంతో బీహార్‌లో నితీష్‌కుమార్ ముఖ్యమంత్రి పదవిని చేపడితే మహారాష్ట్రలో ఎంవిఎ కూటమిని చీల్చి శివసేన వర్గాన్ని విభజించి తన వర్గాన్ని బిజెపికి మద్దతుతో అధికారం చేపట్టి ముఖ్యమంత్రిగా ఏక్‌నాథ్‌షిండే పదవిలోకి వచ్చారు. పేరుకే ఆయన సిఎం అయినా పాలన పగ్గాలు మొత్తం బిజెపిచేతుల్లోనే ఉంటాయన్నది తెలిసిందే. అందువల్ల ఇపుడు రాష్ట్రంలో ఏకైక స్థానానికి ఉప ఎన్నిక జరుగుతోంది. ఈ ఎన్నికకూడా అటు ఉద్ధవ్‌థాకరే, ఇటు షిండే వర్గాలకు కీలకం. ఎటూ అధికారం అండ ఉన్నందున ఎన్నికల్లో గెలవడం పెద్ద మార్పేమీ కాకపోయినా రాజకీయ పక్షాలకు ఈ ఎన్నికలు కీలకం అవుతున్నాయి. ఉప ఎన్నికలను నవంబరు 3 న నిర్వహిస్తోంది. బీహార్, మహారాష్ట్రతో పాటు ఉత్తర ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలు, అదేవిధంగా తెలంగాణలోని మునుగోడు, నల్లగొండ స్థానాలకు, ఒడిశాలోని ఎస్సీ సీటు ధామ్‌నగర్, హర్యానాలోని ఆదంపూర్ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగనున్నాయి. బీహార్, మహారాష్ట్రల్లో రెండు, ఒక స్థానానికి ఉప ఎన్నికల జరగనుంది. జెడియు నేత బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ బిజెపికి బ్రేకప్ చెప్పినతర్వాత అక్కడి మొకమ్మ, గోపాల్‌గంజ్ స్థానాలకు ఉప ఎన్నికలకు వెళ్లనున్నాయి. ఇక మహారాష్ట్రలో శివసేనపై తిరుగుబాటు చేసి ముఖ్యమంత్రి పదవిని అధిష్టించిన ఏక్‌నాథ్‌షిండే నియోజకవర్గం తూర్పు అంధేరి స్థానం ఖాళీ అయింది. బీహార్‌లో జెడియు, ఆర్జేడి మరోవైపు కాంగ్రెస్, ఇతర పార్టీలు కలిసి మహాకూటమిగా వెలిశాయి. దాంతో ఇక్కడ రెండు స్థానాల్లో ఉప ఎన్నిక నిర్వహించాల్సి ఉంది. ఉప ఎన్నికలకు గాను ఎన్నికల కమిషన్ నామినేషన్‌ల పర్వం అక్టోబర్ 7 ను ప్రారంభమవుతుంది. అభ్యర్థులు నామినేషన్ ఉపసంహారించుకునేందుకు అక్టోబర్ 17వరకు గడువు ఉంటుంది. నవంబర్ 3న ఉప ఎన్నికలు జరగనుండగా నవంబర్ 6న ఫలితాలు ప్రకటిస్తారు. ఆర్జేడి ఎమ్మెల్యే అనంత్‌సింగ్‌పై క్రిమినల్ కేసు నమోదు కావడంతో పార్టీ ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయడంతో మొకమ్మా సీటు ఖాళీ అయింది. ఇక గోపాల్‌గంజ్ బిజెపి సిట్టింగ్ ఎమ్మెల్యే సుభాష్ సింగ్ మరణంతో అక్కడి స్థానానికి కూడా ఉప ఎన్నికల అవసరమయింది. మొకమ్మా ఆర్జేడికి పెట్టనికోట. అదేవిధంగా బిజెపి గోపాల్‌గంజ్‌సీటును వరుసగా నాలుగు సార్లు గెలుచుకుంది.

ఇక తూర్పు అంధేరి నియోజకవర్గం శివసేన ఎమ్మెల్యే రమేష్ లట్కే ఈ యేడాది మే నెలలో దుబాయ్‌లో గుండెపోటుతో కన్నుమూసారు. దాంతో అక్కడి స్థానం భర్తీ చేయాల్సి ఉంది. రమేష్ లట్కే ప్రాతినిథ్యం వహించిన స్థానానికి ఆయన భార్య రుతుజను ఉప ఎన్నిల్లో పోటీ చేయిం చాలని శివసేన అనుకుంటుండగా మాజీ కార్పొ రేటర్ ముర్జీ పటేల్‌ను పోటీకి నిటబెట్టాలని బిజెపి ప్రయత్నిస్తున్నది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1960, మృతులు 7

## దేశంలో మొత్తం కరోనా బాధితులు4,45,99,466

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్4:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1960 కేసులు నమోదయ్యాయి. 7 మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,45,99,466కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,36,152 మంది కోలుకోగా 34,598 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,716కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.74 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,22,432కి చేరగా,79,71,346మంది వరకు కోలుకున్నారు.1,48,347మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,08,617కి చేరింది.

# వైరస్ అలికిడితో ప్రజల్లో అలజడి

## ప్రపంచంలో 62.38 కోట్లకు బాధితులు

## 65.55 లక్షలమంది మృతులు

**జెనీవా, అక్టోబరు 4:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. కొత్తకేసులతోపాటు సీరియస్ కేసులు కూడా కొంతమేర కలవరం పుట్టిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా మంగళవారం నాటికి మొత్తం 62.38 కోట్లమందికి కరోనాసోకి వారిలో 65.55 లక్షలమంది చనిపోయారు. మరో 39,345 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 60.40 కోట్లమందివరకూ ఉంటే మరో 1.32 కోట్లమందికిపైగా ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్‌దేశాల్లో మొత్తం 22.78 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.21 లక్షలమంది చనిపోయారు. మరో 9323 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.13 కోట్లకుపైగా నమోదుకాగా మరో 45.70 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.65 కోట్లమంది వైరస్‌బారినపడి 15.40 లక్షలమంది చనిపోయారు. 7978 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.15 కోట్లకుపైగా నమోదుకాగా మరో 34.63 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 19.02 కోట్లకుపైగా నమోదుకాగా మరో 14.80 లక్షలమంది చనిపోయారు. 10703 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# ఆర్మీలో చేరిన రెండు లక్షలమంది పౌరులు

## అందరికీ ఆరుశిక్షణా కేంద్రాల్లో తర్ఫీదు

## రష్యా రక్షణమంత్రి సెర్గేయి షోయిగు

**మాస్కో, అక్టోబరు 4:** రష్యాపౌరులనుంచి కుటుంబానికి ఇద్దరుచొప్పున సైనికులుగా రావాలని అద్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ ఇచ్చిన పిలుపుమేరకు ఇప్పటివరకూ రెండులక్షలమందికిపైగా పౌరులు సైన్యంలో చేరారని రక్షణ మంత్రి సెర్గెయి షోయిగు తెలిపారు. గతనెల 21వ తేదీ అధ్యక్షుడు పుతిన్ ఇచ్చిన పిలుపుమేరకు ఈరోజువరకూ రెండులక్షలమంది పౌరులు ఆర్మీలోప్రవేశించారని ఆయన తెలిపారు. ఉక్రెయిన్‌లో మాస్కోదళాలను మరింతపెంచడంకోసమే రష్యా పౌరులనుంచి ఆర్మీలోకి రావాలని పుతిన్ ఆంక్షలు ప్రకటించారు. ఈ సమీకరణ పాక్షికమేనని, మూడులక్షలమందికిపైగా ఆర్మీలో నియమించుకునే లక్ష్యంతో ఉన్నట్లు రష్యా రక్షణరంగం ప్రకటించింది. కొత్తగా సైన్యంలోచేరినవారికి 80 శిక్షణ మైదానాల్లో ఆరు శిక్షణా కేంద్రాల్లో తర్ఫీదునిస్తున్నట్లు తెలిపారు. సైనికసమీకరణపై రష్యాలో తీవ్రస్థాయిలో నిరసనలు వ్యక్తం అయ్యాయి.

# తిరుమల బ్రహ్మోత్సవాలు



## అశ్వంపై శ్రీనివాసుడి కల్కిఅవతారం

**తిరుమల,అక్టోబర్4 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వెంకన్న సాలకట్ల వార్షికబ్రహ్మోత్సవాల్లో చివరివాహనం మంగళవారంరాత్రి అశ్వవాహనంపై కల్కిఅలంకారంలోభక్తులను కటాక్షించాడు. కలియుగాంతంలో స్వామి కల్కిమూర్తియై గుర్రంపై పయనిస్తూ ,ఖడ్గధారియై దుష్టశిక్షణం, శిష్టరక్షణం చేస్తాడని పురాణాలు పేర్కొన్నాయి. ఈ అశ్వవాహనత్వం, కల్కి అవతారాన్ని గుర్తుచేస్తుంది. శ్రీహరి శ్రీనివాసుడై ఈ లోకంలో వేంకటాచలం చేరి అక్కడ నుంచి పద్మావతిదేవిని పెళ్ళాడటానికి మొట్టమొదట వేటనెపంతో గుర్రంపైనే వచ్చాడట. దేవుడి రథాన్ని లాగేవి గుర్రాలే. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి,టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, బోర్డుసభ్యులు ,టిటిడి అధికారులు పాల్గొన్నారు.

## మోక్షప్రదాయకం దేవదేవుని దివ్యరథం గోవిందనామస్మరణలతో మార్మోగిన సప్తగిరులు



**తిరుమల,అక్టోబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** రథస్థం కేశవం దృష్ట్వా పునర్జన్మవిద్యతే” ఆర్షవాక్కులు రథోత్సవం మోక్షప్రదాయకమని వివరిస్తూ దేవదేవుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరుడు మంగళవారం ఉదయం రథంపై అధిరోహించి భక్తకోటిని కటాక్షించాడు. భక్తులే అశ్వాలుగా గోవింద నామస్మరణల మధ్య అత్యంత భక్తివిశ్వాసాలతో లాగిన ఈ రథోత్సవం మాఢవీధుల్లో కన్నులపండువగా సాగింది.

కలియుగవైకుంఠం తిరుమల సప్తగిరుల్లో శ్రీనివాసుడికి స్వయంగా బ్రహ్మదేవుడే దగ్గరుండి తొమ్మిదిరోజులపాటు నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాలలో ఎనిమిదవరోజు మంగళవారం ఉదయం నిత్యకైంకర్యాలు పూర్తిచేసుకు న్న తరువాత ఆలయం నుంచి భూదేవిశ్రీదేవిసమేత మలయప్పస్వామి వెలుపలకు వచ్చి విశేషఅలంకృతులై దివ్యరథంపై కొలువుదీరారు. ఆలయం ముందు ఈశాన్యభాగంలో కొలువైన రథంలో వేదమంత్రోచ్చరణల నడుమ స్వామివారిని బంగారుగొడుగు అమర్చిన మహోన్నరథంపై అధిరోహింపజేశారు. అర్చకులు కర్పూరహారతులిచ్చి ఆలయమాఢవీధుల్లో ప్రదక్షణగా బయలుదేరింది. స్వామివారి రథంముందు భక్తులు ఏడుకొండలవాడా గోవిందా...వేంకటరమణ గోవిందా అంటూ నామస్మరణలతో స్వయంగా ఈ రథాన్నిలాగి భక్తిపారవశ్యంతో పునీతులయ్యారు. తిరుమాఢవీధులలో అడుగడుగునా భక్తులు కర్పూరనీరాజనాలు సమర్పించారు. గోవిందనామసంకీర్తనలు, పలురకాల భజనల నినాదాలు మిన్నుముట్టాయి. తిరుమలలో రథోత్సవం అన్నివిధాలా శ్రేష్టమైంది. ఆత్మరథికుడు, శరీరమే రథం. బుద్ధి సారథి, మనస్సు పగ్గం.ఇంద్రియాలే గుర్రాలు. విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంలో పోల్చడంతో స్థూలశరీరం వేరని, సూక్ష్మశరీరం వేరని,ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. తిరుమాఢవీధులలో రథోత్సవంలో ఎలాంటి అపశృతులు, అవాంఛనీయసంఘటనలు జరగకుండా టిటిడి ఇంజనీరింగ్ అధికారులు, భద్రత సిబ్బంది చర్యలు తీసుకున్నారు. ఈ రథోత్సవంలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి, రాష్ట్రమంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, బోర్డుసభ్యులు పోకల అశోక్‌కుమార్, రామేశ్వరరావు, మధుసూదన్‌యాదవ్, ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, తిరుపతి సిఇలు పి.జగన్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, ఆలయ పేష్కార్ శ్రీహరి, విజిఓలు బాలిరెడ్డి,మనోహర్ అర్చకులు పాల్గొన్నారు.

## స్వామి వారి సేవలో ఆడిపాడిన కళాకారులు



**తిరుమల,అక్టోబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంలోని కలియుగవైకుంఠం తిరుమల సప్తగిరులపై శ్రీవేంకటేశ్వరునికి అత్యంత రమణీయంగా తొమ్మిదిరోజులు జరిగిన సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో పలురాష్ట్రాలకు చెందిన కళాకారులు దేవదేవుని ముందు భక్తితో ఆడిపాడి పరవశులయ్యారు. రెండేళ్ళ తరువాత ఆలయ మాఢవీధుల్లో అశేషభక్తుల మధ్య జరిగిన బ్రహ్మోత్సవ వాహనసేవల ముందు ఆధ్యాత్మిక భక్తిభావం కలిగించేందుకు వివిధ కళారూపాలు అద్భుతంగా ప్రదర్శనలిచ్చారు. ఈ కళా రూపాల కళాకారులు ఈ ఏడాది 7 రాష్ట్రాలు, 91బృందాలులో 1906మంది కళాకారులుకు టిటిడి ధార్మిక ప్రాజెక్టు భాగస్వామ్యం కల్పించింది. దక్షిణాది, ఉత్తరాధిరాష్ట్రాల నుంచి కళాకారుల కళా రూపాలకు ప్రాధాన్యతనిచ్చారు.తొమ్మిదిరోజులు ఏడుకొండల్లో స్వామివారి చెంత మేమూ సేవకుల మేనంటూ ఆనందపరవశులయ్యారు. ఒకరేమిటి వేలసంఖ్యలో నిష్ణాతులైన కళాకారులు కేరళ, కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడు,తెలంగాణా, ఆంధ్రప్రదేశ్,గుజరాత్, మధ్యప్రదేశ్,ఒరిస్సా తదితర రాష్ట్రాలనుంచి విచ్చేసి రోజువారీగా జరిగే ఆయా వాహనసేవలకు అనుగుణంగా తమతమ నైపుణ్యాలను భక్తులనుఆకట్టుకునేలా అద్భుతంగా భక్తిపారవశ్యంతో ప్రదర్శనలిచ్చారు. ఈ అద్భుతమైన కళాకారుల రూపాలు శ్రీమ హావిష్ణువుగా, శ్రీసీతారా మలక్ష్మణులుగా, నాగకన్యలుగా, దేవలోకంలో శ్రీమహావిష్ణువు అవతారంలో ఇలా ఒకటేమిటి భక్తులు భక్తిభావంతో తన్మయత్వం చెందేలా ఏడుకొండలవాడా వేంకటరమణా గోవిందా...గోవింద అంటూ ఈ కళారూపాలు అద్భుతంగా ప్రదర్శించారు. భక్తిభావంతో స్వామివారి చెంత ఆడిపాడుతూ నృత్యాలు చేస్తూ..ఈ జన్మకు ఇది చాలు స్వామీ అంటూ తన్మయులయ్యారు.

# నేడు రోజంతా భక్తులకు పుణ్యస్నానంటిటిడి ఇఓ ధర్మారెడ్డి

**తిరుమల,అక్టోబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** పరమపవిత్రమైన తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి పుష్కరిణిలో బ్రహ్మోత్సవాల ఆఖరుఘట్టంగా(నేటి)బుధవారం ఉదయం జరిగే చక్రస్నానమహోత్సవానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లుచేపట్టామని టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. పరమపవిత్రంగా భావించే ఎన్నో వేలకోట్లతీర్థాలు కలిసే పుష్కరిణిలో భక్తులు చక్రస్నానమహోత్సవ సమయంలోనేగాక రోజంతా పుణ్యస్నానాలాచరించవచ్చని తెలిపారు. తిరుమల దేవునికి జరుగుతున్న తొమ్మిదిరోజుల సాలకట్లవార్షిక బ్రహ్మోత్సవ వైభవంబుధవారం ఉదయంతో ముగింపుకు చేరుకుంటుంది.బ్రహ్మోత్సవాల్లో చివరివాహనంగా అశ్వవాహనంకాగా ,చివరిఘట్టంగా చక్రస్నానమహోత్సవం నిర్వహిస్తారు. చక్రత్తాళ్వార్‌కు జరిగే ఈ పవిత్ర కార్యక్రమం ఆలయానికి పక్కనేవున్న శ్రీవరాహస్వామి ఆలయంకు ఆనుకుని ఉన్న పుష్కరిణిలో జరుగుతుంది. నేటి ఉదయం 6గంటల నుంచి 9గంటల మధ్య ఈ కార్య క్రమం నిర్వహిస్తారు. భక్తులు పుష్క రిణి లోనికి ప్రవేశిం చేందుకు, ా ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు ఏర్పాటుచేయడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
నెం.83/2022-23, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు తేది: 28.09.2022
విశాఖపట్నం జిల్లా, పద్మనాభం మండలంలో 2 పనులకు గాను అంచనా విలువ: రూ.12.50 లక్షలతో ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ షెడ్యూల్ లభ్యత: 06.10.2022 ఉ.11.00 గం. నుండి. ఇతర వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ http://www.apeprocurement.gov.in లో చూడవచ్చును. ఫోన్.9100120809.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుధ్యం, విశాఖపట్నం
DIPR.No.6150/CL/Advt/1/1/2022-23, తేది: 04.10.2022

# శతాబ్దాల చరిత్ర చెడీ తాలింఖానా!

## అమలాపురంలో దసరా ఉత్సవాల్లో ప్రత్యేక కళా ప్రదర్శన

### బ్రిటీష్ కాలం నుంచి కొనసాగింపు..

**అమలాపురం, అక్టోబర్ 04 (ప్రభాతవార్త);** నిప్పుకనికలు రగిల్చే పట్టా కత్తులు.. తరుముకొచ్చే లేడి కొమ్ములు.. దూసుకొచ్చే అగ్గిబరాటాలతో ఒళ్లు ఝలదరించే దృశ్యాలకు పెట్టింది పేరు చెడీ తాలింఖానా.. దసరా ఉత్సవాల్లో భాగంగా జరిగే ఈ చెడీ తాలింఖానాకు శతాబ్దాల చరిత్ర ఉంది. ఈ ఉత్సవాలకు రాష్ట్ర, దేశ స్థాయిలోనే కాక విదేశాల్లో సైతం పేరెన్నిక ఉంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం వేదికగా నిలుస్తోంది. రోడ్లను వేదికలుగా సాహసోపేత విన్యాసాలను ప్రదర్శిస్తూ ఉంటారు. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమ పోరాట స్ఫూర్తితో 1835లో చెడీ తాలింఖానా ప్రదర్శనను అమలాపురంలో ప్రారంభించారు. 1856లో అబ్బిరెడ్డి రామదాసు చెడీ తాలింఖానా ను మహిపాల వీధిలో ప్రారంభించగా నేటికీ వంశపారంపర్యంగా అ కుటుంబికులు ప్రతీ ఏటా ఈ ఉత్సవాలను చేపడుతుంటారు. అబ్బిరెడ్డి రామదాసు మునివనువడు అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా చేస్తూ అబ్బిరెడ్డి మల్లేష్ నేటికీ ఈ ఉత్సవాలకు ప్రతీఏటా తరలివస్తుంటారు. నాలుగో తరానికి చెందిన మల్లేష్, నరేష , సురేష్‌ల అధ్వర్యంలో ప్రతీ ఏటా ఈ ఉత్సవాలకు 20 రోజుల ముందు నుంచి యువకులకు శిక్షణ ఇస్తుంటారు. విజయదశమి మహోత్సవాలను పురస్కరించుకుని జరుపుకునే ఈ చెడీతాలింఖానాలో కత్తిసాము, కర్రసాము, పట్టాకత్తులు, అగ్గిబరాటాలు, లేడి కొమ్ములు, నేతబాణా, మార్వాడీ కొమ్ములు, రింగుల తాళ్లు, బల్లెం, డాలు, బంతు తాళ్లతో చేసే చెడీ తాలింఖానా ప్రదర్శనలు ఎంతో ఉత్కంఠకు గురిచేస్తుంటాయి. కళ్లకు గంతలు కట్టుకుని మనిషి కడుపుపై, కంఠంపై కొబ్బరి, అనబ, అరటి, బీరకాయలు నరికే దృశ్యాలు గగుర్పాటుకు గురిచేస్తాయి. యుద్ధాన్ని తలపించే రాజుల రాజ్యాల్లో జరిగే రణరంగాన్ని గుర్తుచేస్తూ సాహసోపేత విన్యాసాలకు వేదికగా నిలిచే గడ్డగా అమలాపురం పట్టణం పేరొందింది. దసరా రోజున జరిగే ఈఉత్సవాల్లో కొంకాపల్లి, మహిపాలవీధి, గండువీధి, నల్లా వీధి, శ్రీరామపురం, రవణం వీధి, రవణం మల్లయ్య వీధి, ఉత్సవ కమిటీల అధ్వర్యంలో జరిగే ఈ ఉత్సవాలు ఎంతో ప్రత్యేకతను సంతరించుకున్నాయి. ఏ వీధికావీధి వాహనాలకు ప్రత్యేక పేర్లతో ఊరేగింపులను నిర్వహిస్తుంటారు. ఈ వీర విద్యను తిలకించేందుకు వేలాదిగా అభిమానులు తరలివస్తుంటారు. దసరా వస్తుందంటే 20 రోజుల మందు నుంచే కోలాహాలంగా ఉంటుంది. గత రెండేళ్లుగా కోవిడ్ నిభంధనలతో ఊరేగింపులకు అనుమతులు లేకపోగా ఈ సంవత్సరం యధావిధిగా ప్రదర్శనలు భారీ పోలీసు బందోబస్తు నడుమ నిర్వహించనున్నారు. ఏడు వీధులకు చెందిన యువకులు, పెద్దలు తమ అయుధ సామాగ్రికి పూజలు నిర్వహించి సాధన చేస్తున్నారు. దసరా సందర్భంగా ఈ నెల 5వ తేదీన జరిగే ఈ ఉత్సవాలకు విశేష అదరణ ఉండగా అందరూ అసక్తిగా ఎదురు చూస్తున్నారు. రాత్రి ఏడు గంటల నుంచి మరుసటి రోజు ఉదయం వరకు ఈ వేడుక కన్నుల పండువగా జరుపుతారు.

# బెజవాడ దుర్గమ్మకు టిటిడి నుండి సారె



నదిలో తెప్పోత్సవ ఏర్పాట్లు పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 4, ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బెజవాడ దుర్గమ్మకు వైవి సుబ్బారెడ్డి దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు. ముందుగా వారికి పూర్ణకుంభ స్వాగతం పలికి దుర్గమ్మను మహిషాసురమర్ధిని అవతారంలో దర్శించుకున్న అనంతరం వారికి వేద పండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ ఇవో అమ్మవారి చిత్రపటము, ప్రసాదము అందచేశారు. - నవరాత్రులలో 9వ రోజున అర్చక మహాసభ : నవరాత్రులలో 9వ రోజున దుర్గమ్మ మహిషాసుర మర్ధిని అవతారములో దర్శినమిచ్చింది. సాయంకాలం ఆలయ 6వ అంతస్థులో అర్చక మహాసభ నిర్వహించడమైనది. కార్యక్రమములో అర్చక స్వాములకు పారితోషికాన్ని అందచేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, ఇవో డి.భ్రమరాంబ, దేవదాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. -దుర్గమ్మ సేవలో విఐపిలు: నవరాత్రులలో 9వ రోజున దుర్గమ్మను మంగళవారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, బిసి సంక్షేమం, సినిమాటోగ్రఫీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఎంపి జివిసి నరసింహారావు, శాసనమండలి సభ్యులు ఎమ్.హనుమంతరావు (ఏపి), (తెలంగాణ) సమీపూర్ రాజు, ఎమ్మెల్యేలు కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని), వసంతకృష్ణ ప్రసాద్, కిలారి వెంకట రోశయ్య, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, హైకోర్టు జడ్జీలు జస్టిస్ డి.వెంకటరమణ, జస్టిస్ బిఎస్ భానుమతి, జస్టిస్ వి.రాదాకృష్ణ కృపాసాగర్, జిల్లా పరిషత్ చైర్మన్ హారిక అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శ్రీ అమ్మవారి దర్శనం, వేదపండితుల ఆశీర్వచనం అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటము అందించారు. - తెప్పోత్సవం ఏర్పాట్లు చేయండి.. జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు : కృష్ణా నదిలో నీటిని ఉధృతిని బట్టి శ్రీ దుర్గామల్లిఖార్జున స్వామివార్లు గంగా సమేతంగా ప్రతి సంవత్సరం ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందని, ఈ సంవత్సరం ఎగువ నాగార్జునసాగర్, శ్రీశైలం పులిచింతల ప్రాజెక్టుల నుండి సుమారు 1లక్షా 50వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరినందున, దసరాలో చివరి రోజున నిర్వహించే తెప్పోత్సవంలో తెప్పపై స్వామిఅమ్మవారలు జల విహారం చేయడానికి ఆటంకముగా నీటి ఉధృతి ఉన్నందున ఇరిగేషన్ శాఖ కన్జర్వేటర్ తెలిపిన ప్రకారం నదిలో నిలకడగా నిలిచియున్న తెప్పపై స్వామి అమ్మవారలు దర్శనభాగ్యం కలిగించనున్నారని మంగళవారం జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు ఇంద్రకీలాద్రి ఆలయ వేదికపై మీడియా సమావేశంలో తెలిపారు.

# ఏడవతేదీలోగా ఓటుహక్కు నమోదు

### కలెక్టర్ - జిల్లా ఎన్నికల అధికారి కెవిఎన్‌చక్రధర్‌బాబు

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 4 ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఈనెల 7వ తేదీలోగా తమ ఓటుహక్కును నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్-జిల్లా ఎన్నికల అధికారి కేవీఎన్‌చక్రధర్‌బాబు సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ తూర్పు రాయలసీమ (నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం) పట్టభద్రులు-ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ ఈనెల 1న ఎన్నికల సంఘం విడుదల చేసిందన్నారు. ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకొనేందుకు పట్టభద్రులు-ఉపాధ్యాయులు ఓటర్లుగా నమోదు కావాల్సివుందన్నారు. ఓటర్లుగా నమోదు చేసుకోవాలనుకొనే ఉపాధ్యాయులు-పట్టభద్రులు జిల్లాలో సాధారణ నివాసులై వుండాలన్న చక్రధర్‌బాబు పట్టభద్రులకు సంబంధించి 2019 అక్టోబరు 31 నాటికి డిగ్రీ పూర్తయివుండాలని..టీచర్లకు సంబంధించి 2016 నవంబరు 1 నుండి 2022 అక్టోబరు 31 వరకు (ఆరు సంవత్సరాల కాలంలో) 3 సంవత్సరాలపాటు ఉపాధ్యాయులుగా పనిచేసివుండాలన్నారు. అర్హులైన అభ్యర్ధులు ఈనెల 7వ తేదీలోగా పట్టభద్రులయితే ఫారమ్-18, టీచర్లయితే ఫారమ్-19ను పూర్తిచేసి సమీప తహసీల్దార్, ఎంఈఓ, ఎంపీడీఓ కార్యాలయాలలో అందజేయాలన్నారు. డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.సీఈఓ ఆంధ్ర. ఎన్ఐసీ.ఇన్ అనే వెబ్‌సైట్‌లో కూడా ఓటరుగా నమోదు చేసుకోవచ్చన్న కలెక్టర్ అన్ని అభ్యంతరాలు, క్లెయిమ్‌లు పరిశీలించిన తర్వాత డిసెంబరు 30న తుది ఓటర్ల జాబితా ప్రచురిస్తామన్నారు.

# నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించిన కేంద్రం

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** అసలే పండుగ రోజులు, ఆపై పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో సతమతమవుతున్న సామాన్యులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. తాజాగా వంట నూనెల దగ్గర నుండి ఉల్లిపాయల వరకూ 11 రకాల నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించింది. ఈ నిత్యావసర వస్తువులు 2 నుండి 11 శాతం మేర తగ్గాయి. ఏ ఏ వస్తువుల ధరలు ఎంత మేరకు తగ్గాయనేది వివరిస్తూ కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేశారు. సెప్టెంబర్ నెలలో ఉన్న రేటు, ఇప్పుడు ఉన్న రేటు, తగ్గింపు శాతాన్ని అందులో వివరించారు. పామాయిల్ 11 శాతం తగ్గించడంతో 132 రూపాయల నుండి 118 రూపాయలు, వనస్పతి నెయ్యి 6 శాతం మేర 152 రూపాయల నుండి 143 రూపాయలకు, సన్‌ఫ్లవర్ ఆయిల్ 6 శాతంగా 176 రూపాయల నుండి 165 రూపాయలు తగ్గింది.

# కుమార్తెపై తండ్రి అత్యాచారం కేసులో తల్లిదండ్రులకు జీవిత ఖైదు



బాలికపై అత్యాచారం కేసులో శిక్షపడేలా చేసిన స్పెషల్ పిపి, దిశా పోలీస్ స్టేషన్ సిబ్బందిని అభినందిస్తున్న ఎస్పీ రిశాంత్‌రెడ్డి

**చిత్తూరు, అక్టోబర్ 4 ప్రభాతవార్త:** కుమార్తెపై తండ్రి అత్యాచారం చేసిన కేసులో తండ్రితో పాటు సహకరించిన తల్లికి ఫ్యాక్సో స్పెషల్ కోర్టు ఇద్దరికి జీవిత ఖైదు విధించడంతో పాటు వెయ్యి రూపాయల జరిమానా విధించింది. అలాగే అత్యాచారానికి గురైన మైనర్ బాలిక(13)కు 3 లక్షల రూపాయల పరిహారంను ఫ్యాక్సో స్పెషల్ కోర్టు మంజూరు చేసింది. వివరాలిలా వున్నాయి. చిత్తూరు జిల్లా పలమనేరుకు చెందిన మైనర్ బాలిక(13)పై తండ్రి కృష్ణమూర్తి అలియాస్ కృష్ణప్ప అత్యాచారంకు పాల్పడ్డాడు. ఈ విషయంను బాలిక తన తల్లి జి.ధనమ్మకు చెప్పగా ఆమెసైతం తండ్రికి సహకరించాలని బాలికను ప్రోద్భలం చేసింది. ఈ మేరకు 2018 నవంబర్ 3వ తేదీ అత్యాచారంకు గురైన బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి పలమనేరు అర్బన్ ఇన్స్‌పెక్టర్ ఈదుర్‌భాష కేసు నమోదు చేశారు. అప్పటి పలమనేరు డిఎస్పీ ఇన్‌ఛార్జీ డిఎస్పీ ఎన్‌టివి రామ్‌కుమార్ ఈ కేసులో సాక్షులను విచారించి నిందితులైన కృష్ణప్ప, ధనమ్మలను 2018 నవంబర్ 4వ తేదీ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అనంతరం పోలీసులు అత్యాచారానికి గురైన బాలిక తల్లిదండ్రులపై ఛార్జ్‌షీట్ రూపొందించి 2019 ఫిబ్రవరి 2వ తేదీ కోర్టుకు సమర్పించారు. ఈ కేసులో బాధితురాలు మైనర్ బాలిక కావడం నిందితులు ఆమె తల్లిదండ్రులే కావడంతో కేసు తీవ్రత గుర్తించి బాధిత బాలికకు సత్వర న్యాయం చేయాలని అప్పటి రాష్ట్ర డిజిపి రాజేంద్రనాధరెడ్డి ఆదేశాల మేరకు ఎస్పీ రిశాంత్‌రెడ్డి ఈ కేసును ప్రాధాన్యతల జాబితాలో చేర్చి కోర్టు విచారణ పర్యవేక్షణను జిల్లా దిశా పోలీస్ స్టేషన్ టీమ్‌కు అప్పగించారు. దిశా పోలీస్ స్టేషన్ మహిళా ఎస్ఐ నాగసౌజన్య కేసు రోజువారి విచారణకు హాజరవుతూ ఫ్యాక్సో కోర్టు స్పెషల్ పిపి లీలావతికి సహకరించారు. కోర్టులో సాక్షుల విచారణ జాప్యం జరుగకుండా కేసులో ముఖ్యమైన ఆధారాలను ప్రవేశపెట్టి స్పెషల్ పిపి లీలావతి, కేసు కో-ఆర్డినేటర్ మహిళా ఎస్ఐ నాగసౌజన్య, పలమనేరు కోర్టు కానిస్టేబుల్ హరిబాబులు ప్రాసిక్యూషన్ తరపున సమర్ధవంతంగా సాక్షులను ప్రవేశపెట్టారు. ఫ్యాక్సో కోర్టు అదనపు జిల్లా జడ్జి ఎన్.శాంతి ఈ కేసు నిర్ధారణ కావడంతో నిందితులైన అత్యాచారానికి గురైన మైనర్ బాలిక తల్లిదండ్రులు ధనమ్మ, కృష్ణప్పలకు జీవిత ఖైదుతో పాటు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ సెప్టెంబర్ 30వ తేదీ తీర్పు వెలువరించారు. అలాగే బాధిత బాలికకు 3 లక్షల రూపాయల పరిహారం మంజూరు చేశారు. ఈ కేసులో నేరస్తులకు శిక్షపడేందుకు కృషి చేసిన స్పెషల్ పిపి లీలావతి, కేసు విచారణను పర్యవేక్షించిన దిశా పోలీస్ స్టేషన్ ఎస్ఐ నాగసౌజన్య, సిబ్బంది, పలమనేరు కోర్టు పిసి పిహరిబాబును ఎస్పీ రిశాంత్‌రెడ్డి అభినందించారు.

# ఉత్తరాంధ్రను చూసి రాయలసీమ వాసులు సిగ్గుపడాలి

### - చేవచచ్చిన రాయలసీమ పౌరుషం

### - అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కెవి.రమణ

**అనంతపురం, అక్టోబర్ 4 ప్రభాతవార్త బ్యూరో** పరిపాలన రాజధాని విశాఖలో వద్దు అమరావతిలోనే ముద్దు అని కొంత మంది అమరావతి పెట్టుబడి దారులు, పెత్తందారులు, నకిలీ రైతుల ముసుగులో పాదయాత్ర చేస్తుంటే, ఉత్తరాంధ్ర ప్రజలు అభివృద్ధి వికేంద్రీకరణ, 29 గ్రామాల కోస్తా ప్రజల గుత్త సొత్తు కాదు, మా ప్రాంతంలో అడుగు పెట్టడం అంటే ఉత్తరాంధ్ర అభివృద్ధిని అడ్డుకోవడమే, మా అభివృద్ధిని అడ్డుకునే హక్కు మీకు ఎవరు ఇచ్చారు, అదే జరిగితే ఈ ప్రాతంలో అడుగుపెట్టనివ్వమని తెగేసి చెబుతూ, ఆ ప్రాంత వాసులందరూ సమైక్యంగా పోరాటం చేస్తున్నారని అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కెవి.రమణ పేర్కొన్నారు. మంగళవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. ఇది వరకే రాయలసీమలో అదే నకిలీ రైతులు న్యాయ స్థానం నుంచి దేవస్థానం వరకు అని పాదయాత్ర చేస్తే రాయలసీమ గడ్డమీద పుట్టి, అక్కడి గాలి పీల్చి, తిండి తిని వారికి వత్తాసుగా కుల పిచ్చి తలకెక్కి, విరాళాలు ఇచ్చి, మద్దతు పలికిన సందర్భం చూశాము. అనాదిగా అన్ని విధాలుగా నష్టపోయింది రాయలసీమ. రాయలసీమది త్యాగా చరిత్ర. శ్రీభాగ్ లాంటి పెద్ద మనుషులు ఒప్పందాలను సైతం పక్కన పెట్టి సమగ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం సహకరించిన సహనశీలురు రాయలసీమ వాసులు. సాగు కైనా, తాగడానికైనా, సీమకు ఉపయోగ పడకపోయినా మిగిలిన ప్రాతం సస్యశ్యామలమ వుతుందనే విశాల దృక్పథంతో శ్రీశైలం ప్రాజెక్టుకు భూములు త్యాగం చేసిన త్యాగధనులు రాయలసీమ వాసులు. వచ్చిన రాజధానిని తృణప్రాయంగా ఎంచి హైదరాబాద్‌కు తరలిస్తుంటే అది కూడా మా ప్రాంతమే కదా అని నిమ్మ కసాయివాని వెంట పోయిన బలి పశువులు రాయలసీమ వాసులు. తమిళనాడు నుంచి విడిపోయి ఆంధ్రలో కలిస్తే కృష్ణా పెన్నార్ ప్రాజెక్టు నిర్మాణం చేసుకోవచ్చు. తద్వారా రాయలసీమను సస్యశ్యామలం చేసుకోవచ్చు అని చెప్పిన మాటలకు కట్టుబడిన క్రమ శిక్షణ కలిగిన వాసులు రాయలసీమ వాసులు. పై వన్నీ నీటి మూటలుగా మారి ప్రతి ఏటా పచ్చి కరువు ఒట్టి కడుపులతో కొట్టుమిట్టాడుతూ ఆడపిల్లను అంగట్లో సంతలో అమ్ముకుంటూ, వలస జీవులుగా మారిపోయి



ఆత్మహత్యలు చేసుకుంటున్న అనాధలు రాయలసీమ వాసులు. ఆశ్చర్యం ఏమిటంటే రాష్ట్రాన్ని ఏలించిన ముఖ్యమంత్రులు అందరూ ఇక్కడి వారే కావడం. అభివృద్ధి అంతా హైదరాబాద్‌కు చేర్చి ఉన్న ఫలంగా ఈ రాష్ట్రాన్ని నిట్టనిలువుగా చీల్చి, కట్టుబట్టలతో బయటికి పంపితే, చీకటిలో చిరు దీపంలా శివరామకృష్ణ కమిటీ సిఫారసుల మేరకైనా వచ్చే ప్రభుత్వాలు నడుచుకుంటాయని, విభజన చట్టాన్ని యధాతధంగా అమలు చేస్తారని, నమ్మిన ర ఆయలసీమ వాసులకు నిరాసే మిగిల్చింది. నవ్యాంధ్ర ప్రదేశ్‌కు మొట్టమొదటి ముఖ్యమంత్రిగా అనుభవం కలిగిన వాడని నమ్మి ఓట్లేస్తే, చంద్రబాబునాయుడు తాను తన పరివారాన్ని కోటీశ్వరులను చేయడంలో భాగంగా శివరామకృష్ణన్ కమిటీ సిఫార్సులను బేఖాతర్ చేసి 29 గ్రామల అమరావతి పేరు మీదుగా మరోసారి రాయలసీమకు దగా చేశాడన్నారు. శ్రీభాగ్ ఒప్పందం మేరకు రాజధాని రాయలసీమలో ఏర్పాటు చేయాలి, అలా చేయకపోగా, న్యాయ రాజధాని కూడా రాయలసీమకు ఇచ్చేది లేదని అన్ని వ్యవస్థలు అమరావతిలోనే ఉండాలని నిస్సిగ్గుగా చంద్రబాబు మాట్లాడుతున్నాడు. అటు కేంద్రంతో లాలూచీపడి కేంద్రం నిర్మించాల్సిన పోలవరం, మనకు రావాల్సిన ప్రత్యేక హోదా, వెనుకబడిన రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీని సైతం తాకట్టు పెట్టారన్నారు.

# టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన ఎర్రచందనం స్మగ్లర్లు

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** ఎపిలోని కడప జిల్లాకు చెందిన ఎర్ర చందనం స్మగ్లర్లు సిటీ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు పట్టుబడ్డారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 75 లక్షల రూపాయల విలువ చేసే 500 కిలోల ఎర్ర చందనం దుంగలను జప్తు చేశారు. నగర సాయుధ బలగం (సిఎఆర్) జాయింట్ సిపి కార్తికేయ దీనికి సంబంధించిన వివరాలను మంగళవారం మీడియాకు వెల్లడించారు. కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన షేక్ అబ్దుల్లా (42) ఎర్ర చందనం స్మగ్లర్ల ముఠాకు నాయకుడు. కొన్నేళ్ల క్రితం ఇతను ఐస్ క్రీం వ్యాపారం చేసి భారీగా నష్టపోయాడు. దీని తరువాత రియల్ ఎస్టేట్ వ్యాపారంలో దిగినా పెద్దగా ప్రయోజనం లేకుండా పోయింది. దీ ంతో ఎర్ర చందనం దుంగల స్మగ్లింగ్‌లో దిగి దండిగా సంపాదించాల ని అనుకున్నాడు.

ఇలా అనుకున్నదే తడవుగా కడప జిల్లా మైదుకూరుకు చెందిన రవిచంద్రతో మా ట్లాడి తనకు ఎర్ర చందనం దుంగలను సమకూర్చాలని కోరాడు. రవిచంద్ర రైతుగా వుండడంతో పాటు ఎర్ర చందనం స్మగ్లర్‌గానూ వున్నాడు. షేక్ అబ్దుల్లా కోరిన వెం టనే రవిచంద్ర అతనికి 500 కిలోల ఎర్ర చందనం దుంగలను సమకూర్చాడు. దీని తరువాత షేక్ అబ్దుల్లా ప్రొద్దుటూరుకు చెందిన ముజహిద్దీన్ (41)తో మాట్లాడి తన వద్ద వున్న ఎర్ర చందనం దుంగలను ఎక్కడైన భద్ర పరిచేందుకు స్థలం చూపాలని కోరాడు. ఇందుకు కమీషన్ ఇస్తానని హామీ ఇచ్చాడు. దీని తరువాత ముజహిద్దీన్ షేక్ అబ్దుల్లా వద్ద వున్న 500 కిలోల ఎర్ర చందనం దుంగలను కల్వకుర్తిలో వున్న ఇనాయత్ ఖాన్ (44) వద్ద నిలువ వుంచాడు. దీంతో పాటు ఈ సరుకును మంచి



స్మగ్లర్ల వద్ద పట్టుబడిన ఎర్ర చందనం దుంగలను పరిశీలిస్తున్న సిఎఆర్ హెడ్ క్వార్టర్స్ జాయింట్ సిపి కార్తికేయ, టాస్క్‌ఫోర్స్ డిసిపి గుమ్మి చక్రవర్తి తదితరులు

ధరకు అమ్మేందుకు కస్టమర్లను చూడాలని కోరాడు. ఈ క్రమంలోనే ఇనాయత్ ఖాన్ స్నేహితుడు నాగర్ కర్నూలుకు చెందఇన అబ్దుల్ ఖాదర్ (42) రంగంలో దిగాడు. వాస్తవానికి ఈ ఎర్ర చందనం దుంగలను రవిచంద్ర కడపలోని లంకమల్ల రిజర్వ్ ఫారెస్ట్ నుంచి కొందరు స్మగ్లర్ల నుంచి ఖరీదు చేశాడు. కాగా అబ్దుల్ ఖాదర్, ఇనాయత్ ఖాన్‌లు నగరంలోని కంచన్‌బాగ్ పోలీసు స్టేషన్ పరిధిలో ఈ దుంగల విక్రయం కోసం కొందరితో బేరాలు చేయసాగారు. దీనిపై సమాచారం అందుకున్న దక్షిణ మం డల టాస్క్‌ఫోర్స్ పోలీసులు, అటవీ శాఖ అధికారులతో కలిసి మొదట అబ్దుల్ ఖాదర్, ఇనాయత్ ఖాన్‌లను అదుపులోకి తీసుకుని విచారించగా మొత్తం బండారం ర ట్టయ్యింది. ఈ క్రమంలో రవిచంద్ర మినహా మిగతా అందరు అరెస్టయ్యారు. వీరి వద్ద నుంచి కల్వకుర్తిలో దాచి వుంచిన 500 కిలోల ఎర్ర చందనం దుంగలను జప్తు చేశారు.

వీటి విలువ 75 లక్షల రూపాయలు వుంటుంది. నిందితు లను తదుపరి విచారణ నిమిత్తం కంచన్‌బాగ్ పోలీసులకు అప్పగించారు. ఈ సమావేశంలో టాస్క్‌ఫోర్స్ డిసిపి గుమ్మి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# గుజ్జర్లు, బకర్వాల్‌లు, పహారీలకు ఎస్‌టి హోదా

### త్వరలో కల్పిస్తామన్న అమిత్‌షా జమ్మూకాశ్మీర్‌లో పర్యటిస్తున్న కేంద్ర హోంమంత్రి

**రాజౌరి, అక్టోబరు 4:** జమ్మూకాశ్మీర్ పర్యటనలో భాగంగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కీలక ప్రకటన చేశారు. గుజ్జర్లు, బకర్వాల్‌లతోపాటు పహారీ సామాజిక వర్గానికి త్వరలోనే ఎస్‌టి హోదా కల్పిస్తామని అమిత్‌షా హామీ ఇచ్చారు. ఈ వర్గాలవారికి విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పిస్తామని స్పష్టం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ ఏర్పాటు చేసిన జస్టిస్ శర్మ కమిషన్ సిఫారసులమేరకు ఈ కోటా అమలు చేస్తామని తెలిపారు. ఈ మూడు వర్గాలవారు ఎవరి వాటా ను వారు పొందుతారని తెలిపారు. మంగళవారం రాజౌరిలో ఏర్పాటు చేసిన బహారంగసభలో అమిత్‌షా ప్రసంగించారు.

2019లో అధికరణం 370ని రద్దు చేయడంతో జమ్మూకాశ్మీర్‌లోని అణగారిన వర్గాలకు రిజర్వేషన్లు అందించేందుకు మార్గం సుగమమైందన్నారు. చట్టపరమైన ప్రక్రియ పూర్తి కాగానే ఆయా వర్గాల ప్రజలు రిజర్వేషన్లు పొందుతారన్నారు. పహారీలకు రిజర్వేషన్ అమలైతే..ఒక భాష మాట్లాడే వర్గానికి దేశంలో రిజర్వేషన్లు కల్పించడం ఇదే మొదటి సంఘటన అవుతుంది. అందుకోసం కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో రిజర్వేషన్ల చట్టాన్ని సవరించాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా అమిత్‌షా తన ప్రసంగంలో స్థానిక పార్టీల నేతలకు పరోక్షంగా చురకలంటించారు. గతంలో జమ్మూకాశ్మీర్ రాష్ట్రంగా ఉన్నపుడు కేవలం మూడు రాజకీయ కుటుంబాలే పాలించేవని విమర్శించారు. ఇప్పుడు పంచాయతీలు, కౌన్సిళ్లకు ఎన్నికలు జరుపుతున్నందున 30 వేలమంది వద్దకు అధికారం చేరిందన్నారు. ఇంతకుముందు జమ్మూకాశ్మీర్‌కు పంపిన డబ్బంతా కొందరే దోచుకున్నారు. కానీ,ఇప్పుడు ప్రజల సంక్షేమం కోసం ఆ నిధులు ఖర్చవుతున్నాయన్నారు. ప్రధాని మోడీ తీసుకుంటున్న పటిష్ట చర్యల వల్ల ఉగ్రవాదుల దాడులు తగ్గుముఖం పట్టాయన్నారు. గతంలో ఏడాదికి సగటున 1200 మంది భద్రతా సిబ్బంది చనిపోయేవారని, ఇప్పుడు ఆ సంఖ్య 136కు తగ్గిందన్నారు. స్వాతంత్ర్యానంతరం జమ్మూకాశ్మీర్‌కు 2019 వరకు రూ.15000 కోట్ల పెట్టుబడులు మాత్రమే రాగా, ఈ మూడేళ్ల కాలంలో పారిశ్రామిక పెట్టుబడులు రూ.56,000 కోట్లు వచ్చాయని అమిత్‌షా తెలిపారు. రాజౌరి బహిరంగసభలో పాల్గొనడానికి ముందు వైష్ణోదేవి ఆలయాన్ని అమిత్‌షా సందర్శించారు. బుధవారం బారాముల్లాలో నిర్వహించే ర్యాలీలో పాల్గొననున్నారు.

# ఇద్దరు సిఐల ప్రేమాయణం

### రెడ్‌హ్యాండెండ్‌గా పట్టుకున్న భర్త సిఐ

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** సమాజంలో చెడు మార్గంలో దారి తప్పిన యువతను చక్కదిద్దాల్సిన బాధ్యత గల హోదాలో ఉన్న పోలీస్ డిపార్ట్ మెంట్‌కు చెందిన మహిళా సిఐ మరో సిఐతో ప్రేమాయణం నడిపిన సంఘ టన హన్మకొండ జిల్లాలో సంచలనం సృషించింది. ధర్మాన్ని న్యాయాన్ని రక్షించాల్సిన పోలీసులు వారు. భర్త సైతం సిఐగా విధులు నిర్వహి స్తున్నారు. గత కొంతకాలంగా పోలీస్ శాఖలోని సిఐడి విభాగంలో పని చేస్తున్న ఒక మహిళా సిఐ ఇంటికి అదే విభాగంలో పనిచేస్తున్న సిఐ వెళ్లగా లేడి సిఐగా భర్త కూడా సిఐగానే విధులు నిర్వహిస్తున్నారు. మంగళవారం రోజు విషయం తెలుసుకున లేడి సిఐ భర్త ఇద్దరిని రెడ్‌హ్యాండెండ్‌గా పట్టుకొని పోలీసులకు అప్పచెప్పిన సంఘటన హన్మకొండ నగరంలోని రాం నగర్‌లో జరిగింది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు సుబేదారి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం హన్మకొండ రాంనగర్‌కు చెందని ఓ మహిళా సీఐ వరంగల్ సిఐడి కార్యాలయంలో విధులు నిర్వహిస్తుంది. అక్కడే బలబద్ర రవి అనే మరో ఇన్‌స్పెక్టర్ అదే సిఐడి విభాగంలో పనిచేస్తున్నారు. వీరిద్దరి మధ్య గత కొంతకాలంగా స్నేహం పెరిగి ప్రేమగా మారి ఒకరింటికి మరొకరు వెళుతూ బహిరంగంగానే ప్రేమాయణాన్ని కొనసాగిస్తున్నారు. కాగా అనుమానం వచ్చిన లేడి సిఐ భర్త మహబూబాబాద్ జిల్లాలో రూరల్ సిఐగా విధులు నిర్వహిస్తున్నారు. కాగా భర్త సిఐకి అనుమానం వచ్చి వారి పద్దతిని మార్చుకోవాలని చెప్పినప్పటికి వారిరువురు పద్దతి మార్చుకోపోగా వారి వివాహేతర సంబంధాన్ని అలాగే కొనసాగిస్తుం డటంతో వారి ఇరువురిపైన నిఘా పెట్టిన సీఐ రవి మంగళ వారం విషయం తెలుసుకొని వారి ఇరువురిని పట్టుకొని సుబేదారి పోలీసులకు అప్పగించారు. మహిళా సిఐ భర్త రవి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సుబేదారి సిఐ పేర్కొన్నారు. తన ఇంటికి అనుమతి లేకుండా తరుచూ వస్తూ తన భార్యను వలలో వేసు కొన్నట్లు ఫిర్యాదులో సదరు సిఐ పేర్కొన్నారు. కాగా ఈ మేరకు 448, 506 సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసినట్లు సుబేదారి పోలీసులు తెలిపారు.

# మహాలక్ష్మీ అలంకరణలో శ్రీకనకమహాలక్ష్మీ



అల్లిపురం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

నగరంలో శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం శ్రీ అమ్మవారు శ్రీ మహాలక్ష్మి శాకంబరీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తదుపరిశ్రీ అమ్మవారికి లక్ష గాజుల పూజ నిర్వహించారు. శ్రీచక్రనవవర్ణార్చన లక్ష్మీహోమం జరిగింది. అలంకరణ దాత ఓ నరేష్, శ్రీఅమ్మవారికి అలంకరించిన పట్టుచీరలు దాత లక్కీ షాపింగ్ మాల్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ సమర్పించారు. అనంతరం శ్రీ అమ్మవారికి అతి సుందరంగా అలంకరించారు. శరన్నవరాత్రులు సందర్భంగా ఉదయం 9 నుంచి సాయంత్రం 5వరకు రోజుకోక అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చేదరు ఈ సమయంలో భక్తులకు గర్భాలాయ ప్రవేశం లేదు, శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారు బుధవారం స్వర్ణాభరణ అలంకరణలో దర్శనమిస్తారని శ్రీ అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి ఫలాలు స్వర్ణపుష్పార్చన నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారిణి కె శిరీష, ధర్మకర్తల మండలి చైర్మన్ కె సింహాచలం, ధర్మకర్తలు ఏం ధనలత, బి వెంకటరత్నం, బి అనురాధ, ఎస్ సతీష్, వి.మారుతిప్రసాద్, ఎన్ఎస్ఎస్ సుబ్రహ్మణ్యం, ప్రత్యేక ఆహ్వానితులు జి ప్రకాష్, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి వి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# రహదారులు, నౌకాయానం, పౌరవిమానయానం, పర్యాటక, సాంస్కృతిక పార్లమెంటరీ కమిటీ చైర్మన్‌గా విజయసాయిరెడ్డి

## నియామక ఉత్తర్వులు జారీచేసిన రాజ్యసభ సచివాలయం



విశాఖపట్నం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

కేంద్ర రహదారులు, నౌకాయానం, పౌరవిమానయానం, పర్యాటక, సాంస్కృతిక పార్ల మెంటరీ కమిటీ చైర్మన్‌గా వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత వి.విజయసాయిరెడ్డి నియమితులయ్యారు. రాజ్యసభ సచివాలయం మంగళవారం ఈమేరకు అధికారకంగా ఆదేశాలు జారీచేసింది. ఈ నియామకంపై విజయసాయిరెడ్డి స్పందిస్తూ... రవాణా, పర్యాటక, సాంస్కృతిక మంత్రిత్వ శాఖల పార్ల మెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా నియమించినందుకు ఉపరాష్ట్రపతి జగ్దీప్ దంఖడ్‌కు హృదయపూర్వక దన్యవాదాలు తెలిపారు. ఈ రోజు తాను ఈ స్థాయికి చేరడానికి కారకులైన సీఎం జగన్మోహన్‌రెడ్డికి సదా రుణపడి వుంటానని పేర్కొన్నారు. తనపై అపార విశ్వాసం చూపిన ప్రధాని నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్‌షా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రల్హాద్ జోషికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా తన బాధ్యతలను మరింత సమర్ధవంతంగా నిర్వహించి దేశ పురోగతికి పార్లమెంట్ చేసే కృషిలో భాగస్వామిని అవుతానని వివరించారు. చిత్తశుద్ధి, అంకితభావంతో బాధ్యతలను నెరవేరుస్తానని ఈ సందర్భంగా ఉద్ఘాటించారు.



# 'గ్రేటర్'కు దసరా శోభ

## కిక్కిరిసిన రోడ్లు, మార్కెట్లు, వస్త్ర దుకాణాలు

## ప్రత్యేక ఆఫర్లతో ఆకర్షించిన వ్యాపారులు

## ప్రయాణీకులతో రైల్వే, బస్‌స్టేషన్ల కిటకిట



(ప్రభాతవార్త-విశాఖపట్నం)

నగరంలో దసరా సందడి నెలకొంది. మార్కెట్లు, దుకాణాలు, రోడ్లు జనంతో కిక్కిరిసిపోయాయి. బుధవారం దసరా నేపథ్యంలో.. ప్రజల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. ఇంటిల్లిపాది పండుగను జరుపుకునేందుకు సన్నద్ధమవుతున్నారు. దసరా సంబరాలను పురస్కరించుకుని కొనుగోళ్ళ కోలాహలం ప్రారంభమైంది. వ్యాపార సంస్థల్లో దసరాను విశేషంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ప్రజలు, వ్యాపార వర్గాలు షాపింగ్ పనుల్లో బిజీ బిజీగానే వుంటుంటారు. పండుగను పురస్కరించుకొని మహిళలు వస్త్ర, బంగారు ఆభరణాల కొనుగోళ్ళపై ఆసక్తి చూపుతుంటారు. దీంతో ఆయా దుకాణదారులు కూడా ప్రత్యేక ఆఫర్లతో ప్రజలను ఆకర్షిస్తుండడం జరుగుతోంది. దీంతో ఏ దుకాణం చూసినా.. జనంతో కిక్కిరిస్తుండడం కనిపిస్తోంది. నగరంలోని జగదాంబ, ఆర్టీసీ కాంప్లెక్స్, డాబాగార్డెన్స్, ద్వారకానగర్, గోపాలపట్నం, గాజువాక, పెందుర్తి ప్రాంతాల్లోని దుణాలతో పాటు రోడ్లన్నీ జనంతో కిక్కిరిసిపోయాయి. పూజా సామాగ్రి తదితరులు కొనుగోళ్ళతో మార్కెట్లు సైతం కిటకిటలాడాయి.

### నూతన వస్తు సామాగ్రి కొనుగోళ్ళతో బిజీబిజీ

దసరా వచ్చిందంటే.. నూతన సామాగ్రిని కొనుగోలుచేయడం పరిపాటిగా వస్తోంది. కొత్త వాహనాలతో పాటు గృహాలంకరణ సామాగ్రి, గృహోపకరణాలు తదితర వాటిని కొనుగోళ్ళు చేస్తూ వుంటారు. దసరా పండుగను పురస్కరించుకొని కొత్త వస్తు సామాగ్రిని ఇంటికి తీసుకొనివెళ్ళడం సం ప్రదాయంగా వస్తోంది. ఈ నేపథ్యంలో గత ఏడాదితో పోల్చుతే ఈ ఏడాది పెద్దఎత్తున వాహనాలు, గృహపకరణ వస్తు సామగ్రిని కొనుగోళ్ళ చేయడం అధికంగానే జరిగినట్టు తెలుస్తోంది.

### ప్రయాణికులతో కిటకిట

రైల్వే, బస్‌స్టేషన్లు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. దసరాను పురస్కరించుకొని అత్యధికులు సొంతూళ్ళకు వెళ్తూంటారు. నగరంలో వలస ప్రాంతీయులు మిగతా11లో

## డిసెంబర్ 21నాటికి 1.50 లక్షల

# టిడ్కో గృహాలు పంపిణీ లక్ష్యం

## టిడ్కో చైర్మన్ ప్రసన్న కుమార్



ప్రభాతవార్త, విశాఖపట్నం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసే పనిలో భాగంగా రాష్ట వ్యాప్తంగా లక్షా యాభై వేల టిడ్కో గృహాలను డిసెంబర్ 21 నాటికి లబ్ధిదారులకు అందించాలని, అందుకు అవసరమైన చర్యలు అధికారులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ ఆదేశించారు. మంగళవారం ఆయన వుడా కార్యాలయం నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల టిడ్కో అధికారులతో అక్టోబర్, డిసెంబర్ నెలాఖరు నాటికి వివిధ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలో టిడ్కో గృహ ప్రవేశాలకు సంబంధించి ముందస్తు కార్యాచరణపై టిడ్కో మేనేజింగ్ డైరెక్టర్ సిహెచ్ శ్రీధర్‌తో కలిసి జూమ్ మీటింగ్ నిర్వహించారు. టిడ్కో హౌసింగ్ ప్రాజెక్టు పనుల పురోగతిపై సంబందిత ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ ఏజెన్సీ సిబ్బందితో కలిసి సంయుక్తంగా చర్చించడంతో పాటుగా ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణీత కాలవ్యవధిలోపల ఇళ్ళ నిర్మాణాలను పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేసేందుకు సమిష్టిగా కృషి చేయాలన్నారు. జీవీఎంసీ పరిధిలోని రాజీవ్ కాలనీ, గౌరినగర్, ముత్యమాంబ కాలనీ, పైడిమాంబ కాలనీ, చిలకపేట, సీహార్స్ పరవాడ రాతి చెరువు, సత్యనారాయణపురం, పరవాడ ఆదర్శగ్రామం ప్రాజెక్టు లోకేషన్స్‌లలో చేయవలసి ఉన్నటువంటి పనులను త్వరితంగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించే ప్రణాళిక తయారు చేసి ప్రాతిపదికన అక్టోబర్ నెలలో మూడు వేలు, డిసెంబర్ 22 నాటికి మరో నాలుగు వేల గృహాలను లబ్ధిదారులకు అందించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గత మూడు నెలల్లో విజయనగరం, ఉమ్మడి తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, నెల్లూరు, కర్నూల్ ఇప్పటికే యాభై వేల గృహాలు అందించామన్నారు. అక్టోబర్ నెలలో శ్రీకాకుళం జీవీఎంసీ, మండపేట, మంగళగిరి, తెనాలి, చిలకలూరిపేట, పొన్నూరు, నంద్యాలలో మరో 25000 గృహాలను లబ్ధిదారులకు అందించేందుకు సిద్ధం చేసుకోవాలని, మిగిలిన 75000 వేల గృహాలను డిసెంబర్ నెలల్లో హౌసింగ్ మురుగు నీటి శుద్ధి, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మెప్మా అధికారులు, టిడ్కో అధికారులు సమన్వయంతో పనిచేసి లక్ష్య సాధనలో ముందుండాలన్నారు. కార్యక్రమంలో టిడ్కో చీఫ్ ఇంజనీర్ గోపాలకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గవర్నర్‌ను కలిసిన జీవీఎల్

## విశాఖలో జరగనున్న ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమానికి ఆహ్వానం

ప్రభాతవార్త, విశాఖపట్నం

త్వరలో విశాఖలో నిర్వహించనున్న ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో పాల్గొనాలని రాష్ట్ర గవర్నర్ దంపతులను ఆహ్వానించే కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు దంపతులు మంగళవారం గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ కలిశారు. ఈ సందర్భంగా ఆయన గవర్నర్ దంపతులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. జీవీఎల్ ఆహ్వానంపై గవర్నర్ సానుకూలంగా స్పందించారు. విశాఖలో ఒడిశా రాష్ట్రానికి చెందిన ఒరియా భాషీయులు పెద్ద సంఖ్యలో ఉన్నారని, ఆజాదీకా మిగతా11లో

# చంద్రబాబుకు మతిమరుపు గాని రాలేదు కదా?

## - 2012 నాటి పాదయాత్రపై టీడీపీ నేత వింత వివరణలు - రాజధాని లేదా? పరిశ్రమలు రావడం లేదా? పత్రికలైనా చదవండయ్యా!- గ్రామాలకు స్పెషలిస్ట్ వైద్యులు - ఏపీలో 5జీ సేవలు ప్రారంభం వేగవంతం చేయాలి : ఎంపీ విజయసాయి రెడ్డి



విశాఖపట్నం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు 2012 నాటి పాదయాత్ర ప్రారంభానికి పదేళ్లు నిండిన సందర్భంగా చెప్పిన మాటలు ఆయన మతిమరుపునకు అద్దంపడుతున్నాయని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి వ్యాఖ్యానించారు. ఉమ్మడి ఏపీని నాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి ఆర్థికంగా, రాజకీయంగా చిన్నాభిన్నం చేయడంతో ప్రజలకు భరోసా ఇవ్వడానికి నేను పాదయాత్ర చేశాను అని టీడీపీ అధినేత అన్న మాటలు ఆయన జ్ఞాపకశక్తిపై అనుమానాలు రేకెత్తిస్తున్నాయన్నారు. దివంగత జననేత రాజన్న 2009 సెప్టెంబర్ మొదటల్లో కన్నుమూశారు, ఆయన తర్వాత ఇద్దరు కాంగ్రెస్ సీఎంలు మూడేళ్లు ముచ్చటైన పాలన సాగిందన్నారు. తన ఐదేళ్ల జనరంజక పాలనతో రాజశేఖర్ రెడ్డి 2009 ఎన్నికల్లో ఘనవిజయం సాధించి మరోసారి సీఎం అయ్యా రన్నారు. వైఎస్ తర్వాత వచ్చిన ఇద్దరు కాంగ్రెస్ సీఎం హయాం సంగతి మాట్లాడకుండా చంద్రబాబు తన మానసిక బలహీనతను బయటపెట్టు కున్నారన్నారు. తన పాదయాత్ర మొదలయ్యే నాటికి మూడేళ్ల క్రితమే ముగిసిన రాజన్న పాలనపై ఇప్పుడు చంద్రబాబు అవాక్కులు చెవాక్కులు పేలడం ఆయన రాజకీయ పెద్దరికానికి శోభనివ్వదన్నారు. అంతే కాకుండా 72 ఏళ్లకే హైటెక్ మాజీ సీఎం మెదడు అంత చురుగ్గా లేదేంటిని అనుమానం టీడీపీ కార్యకర్తలకే కలుగు తుందన్నారు. ప్రజా సమస్యలు తెలుసు కోవడానికి అనే పేరుతో చంద్రబాబు హిందూపురం అనే పరుతో 208 రోజులు కాలినడకన చేసిన రాజకీయ యాత్ర ప్రారంభించి పదేళ్లు పూర్తయిన సందర్భంగా పొరుగు తెలుగు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో ఆయన పండుగ చేసుకోవడం చూడడానికి ఏమీ బాగాలేదన్నారు. రామదండు మాదిరిగా ఆయన మిగతా 11లో

# రీ- సర్వే పనులు వేగవంతం చేయాలి

## జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాథన్



విశాఖపట్నం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా చేపట్టిన రీ సర్వే పనులు వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాథన్ తహశీల్దార్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి తహశీల్ధార్లుతో జగనన్న శాశ్వత భూహక్కు పట్టాలు, రీ సర్వే స్పందన అర్జీలు, మ్యూటేషన్లపై జాయింట్ కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర వ్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. మండల సర్వేయర్లు, రీసర్వేపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెండింగ్‌లో ఉన్న సర్వే పనులు రెండు, మూడు రోజుల్లో పూర్తి చేసి రిపోర్టు అందజేయాలని ఆదేశించారు. ఆర్డీఓలు పూర్తిస్థాయిలో పరిశీలించి, నివేదిక అందజేయాలన్నారు. రీసర్వేకు సంబంధించి ఫోటోలు ఆప్‌లోడ్ చేయాలన్నారు. మండలాల్లో మ్యూటేషన్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని వీలైంత త్వరగా పరిష్కరించేలా చూడాలని తహశీల్ధార్లును ఆదేశించారు. డేటా ఎంట్రీ చేసినప్పుడు ఆథార్, మొబైల్ నెంబర్లు తప్పులు లేకుండా డేటా ఎంట్రీ చేయాలన్నారు. పక్కాగా సర్వే నెంబర్లు, ఫోటోలు, పేర్లు, గ్రామాల పేర్లు తదితర పూర్తి వివరాలు జాగ్రత్తగా పరిశీలించి తర్వాత ప్రింటింగ్‌కు పంపాలని ఆదేశించారు. తహశీల్ధార్లు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని జాగ్రత్తగా వహించాలన్నారు. ఎటువంటి తప్పిదాల జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ఆర్జీలను తహశీల్ధార్లు వెంటనే పూర్తి చేసి స్పందన పోర్టల్‌లో ఫోటో అప్‌లోడ్ చేయాలన్నారు. ఈ వీడియా కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాసమూర్తి, ఆర్డీఓలు భాస్కర్ రెడ్డి, హుస్సేన్ సాహెబ్, సర్వే ఎడి విజయ్‌కుమార్, రెవిన్యూ సిబ్బంది హాజరయ్యారు.




## అంధత్వ నివారణే ధ్యేయంగా మజ్జి సేవలు

### ప్రస్తుత వాతావరణంలో కంటిపట్ల తస్మాత్ జాగ్రత్త : ఆప్తాల్మిక్ ఆఫీసర్ మజ్జి గణపతిరావు




నక్కపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త

సర్వేంద్రియాణాం నయనం ప్రధానం అన్న వాస్థవాలను దృష్టిలో ఉంచుకుని అంధత్వనివారణేధ్యేయంగా మారుమూల ప్రాంతాలకు సైతం గత27ఏళ్ళుగా సేవే పరమావధిగా సేవాదృక్పదంతో ఆపా_ల్మిక్ ఆఫీసర్ మజ్జిగణపతిరావు ప్రభుత్వపరంగా తమసేవలను నేటికీ నిరాటంకంగా కొనసాగిస్తున్నారు.3లక్షలమందికి పైగా నేత్రవైద్యసేవలు అవసరార్దులకు కంటాఅద్దాలు అందచేసారు. 25వేలకు పైగా వృద్దులకు ఉచితంగా కంటిఆఫరేషన్లు చేయించారు. ప్రస్తుత వాతావరణపరిస్థితులలో కంటిపట్లతస్మాత్‌జాగ్రత్త అని మజ్జి అంటున్నారు. పాయకరావుపేట నియోజకవర్గం పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్‌రాయవరం, కోటఉరట్ల, కశింకోట తదితర 10మండలాలతోపాటు ఇంకా అనేకప్రాంతాలలో అనునిత్యం మజ్జిసేవలు అందిస్తునే ఉన్నారు. మంగళవారం మజ్జిగణపతిరావు ఈసంధర్భంగా మాట్లాడారు. శరీరఅవయవాల్లో అతిప్రాధాన్యతగల కంటివిషయంలోఏమరుపాటు వహించరాదంటున్నారు. నేడు ప్రభుత్వం వైఎస్సార్ కంటివెలుగు పేరిట అందులకు సేవలు అందించేలక్ష్యంతో ఉందన్నారు. అత్యాధునిక పరికరాలతో అందులకు అంధత్వం నివారణ చేస్తున్నట్లుచెప్పారు. కంటివ్యాదితో సతమతమవుతున్న వారికి వారి వ్యాధితీవ్రతను బట్టి కళ్ళజోడు అవసరమైతే ఆఫరేషన్లు నిర్వహించే విధంగా సహకరిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత సీజన్‌లో కంటివిషయంలోప్రత్యేకశ్రద్ద కనపరచాలని అన్నారు. వాతావరణం చల్లగా ఉండటం వల్ల ముఖ్యంగా బాక్టీరియల్,ఇన్ఫెక్షన్ వలక కళ్ళకలక, కంటావాపు, కంటివెంట నీరుకారడం వంటి సమస్యలతో పాటుగాసాధారణ జలుబుతో పాటు వచ్చే అలర్జిక్, వైరల్ కంజెక్టివైటిస్, తదితర కంటి రుగ్మతలు ఎక్కువగా కనిపించే అవకాశాలు ఉన్నట్లు చెప్పారు. ఇదే సీజన్‌లో ఆస్తావ్యాధిగ్రస్తులకుకూడా కంటి దురద, కళ్ళనుండి నీరుకారడం, మంటలతో బాదపడుతుంటారన్నారు. చెరుకుతోటల్లో పనిచేసేటప్పుడు గడ్డికోసేటప్పుడు కంటికి గాయాలైతే పంగల్‌అల్సర్‌లు వచ్చేఅవకాశం ఉంటుందన్నారు. ఇతరహా లక్షణాలు కనిపిస్తే సొంతవైద్యం కాకుండా వైద్యనిపుణుడినిసంప్రదించి అవసరమైన పరీక్షలు చేయించుకుని సూచించిన మందులు వాడాలన్నారు.దగ్గు, జలుబు, కంటి ఇన్ఫెక్షన్‌తో బాదపడేవారు ఇతరులను కలసినప్పుడు మాస్కువంటిజాగ్రత్తలు పాటించాలన్నారు. కంటివిషయంలో అజాగ్రత్తగా కాకు ఒడా అప్రమత్తంగవ్యవహరించాలని ఆపా_ల్మిక్ ఆఫీసర్ మజ్జిగణపతిరావు ఈసంధర్భంగా తెలియచేసారు.

## సొసైటీ భూములకు నష్టపరిహారం చెల్లించాలి

నక్కపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త



నక్కపల్లి మండలంలో ప్రభుత్వం ఎపిఐఐసి ద్వారా చెన్నై ఇండస్ట్రీల్ కారిడార్ పేరుతో భూములు ఎకరిస్తున్నారు. ఈభూసేకరణలో భాగంగా ప్రభుత్వం వేంపాడు రెవెన్యూ అమలాపురం శ్రీకనకమహాలక్ష్మి ఫిషర్‌మేన్ సొసైటీకి చెందిన సర్వేనెంబర్లు 410/4, 417, 418లలోగల 43-15ఎకరాలు భూములు కూడా సేకరిస్తున్నారు. ఈసొసైటీభూములపై ఆధారపడిజీవిస్తున్నఅమలాపురం మత్స్యకారులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని ఈభూసేకరణ సంధర్భంగాఉపాధికోల్పోతున్నట్లు తెలిపారు. 2013భూసేకరణ చట్టం ప్రకారం ప్యాకేజీ ఇవ్వాలని కోరుతూమంగళవారం నక్కపల్లి డిటి నీరజకు వినతిపత్రం అందచేసారు. దీనిపై స్పందించిన డిటి నీరజఈవిషయాన్ని అనకాపల్లి జిల్లాకలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలోౖతుసంఘం జిల్లాకార్యదర్శి ఎంఅప్పలరాజు, అమలాపురం నాయకులు పారాతాతారావు, ఎరుపిల్లిఅప్పలరాజు, ఎంజగన్నాధం, వంకాసూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



## సిద్దిదాత్రి అవతారంలో అమ్మవారు

పాయకరావుపేట, అక్టోబర్ 4 ప్రభాతవార్త

దశమీశరన్నవరా త్రులలో శ్రీకనకదుర్గఅమ్మవారి 9వఅవతారం సిద్దిదాత్రిగా మంగళవారం భక్తులుభ వానీమాలాదీక్షాపరులు ప్రత్యేకపూజలు ఆచరించారు. నవరాత్రులలో ఆఖరిరోజు అమ్మవారుసిద్దిదాత్రి అవతారంలో భక్తులు దర్శించనున్నట్లు గురు ఊటాభవానీ ఈసంధర్భంగా తెలియచేసారు. ఈఅవతారంలో మాత భక్తులు కోరిన కోర్కెలను సిద్దింపచేయనున్నట్లుచెప్పారు. సకలదేవతాస్వరూపాలన్నీ సిద్దిదాత్రి అమ్మవారిలో అంతర్లీనమై ఉండటంతో అమ్మవారిని సకలదేవతలు సైతం ఆరాధిస్తారన్నారు. సిద్దపురుషులు అత్యంతభక్తిశ్రద్దలతో ఉపాశిస్థారన్నారు. దేవీనవరాత్రి ఈ9రోజులలో భవానీమాలాధారణతభక్తులు కఠోరదీక్ష, శుచిశుభ్రతలు పాటించి పూజి ంచినట్లు గురు ఊటాభవానీ తెలియచేసారు.

## పిచ్చికుక్క స్వైరవిహారం-20మందికిపైగా గాయాలు

పాయకరావుపేట, అక్టోబర్ 4 ప్రభాతవార్త



పాయకరావుపేటలో మంగళవారం పిచ్చికుక్క స్వైరవిహారం చేసిన సంఘటనలలో20మందికిపైగా గాయపడ్డారు. చిత్రమందిర్ వెనుకప్రాంతంవాళ్ళు అలాగే బృందావనం తదితరనివాసప్రాంతాలలో పిచ్చికుక్క అందరినీ గాయపరచింది. వాహనాలపై వెళ్ళేవారిని సైతంతనపంటిగాట్లతో గాయపరచడంతో ప్రాంతప్రజలు భయభ్రాంతులకు గుర య్యారు. ఒకవీధినుండి మరొక వీధిలోనికి వెళ్లిన నల్లరంగుగల పిచ్చికుక్క అదేపనిగా దాడిచేస్తున్నట్లు బాధితులు బావురుమంటున్నారు. ఎట్టకేలకు పిచ్చికుక్క ఇంకెవరిని గాయపరచకుండా చర్యలు చేపట్టారు. 15మంది ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స పొందగా5గురుకుపైగా ప్రవేటువైద్యశాలలకు పరుగులు తీశారు. బాధితులకు టిటి, డాగ్‌బైట్ వల్లన పిహెచ్‌సి వైద్యశిబ్బంది వేసారు. వరుసగా 4తేదీలలో వైద్యుల సూచనల మేరకు డాగ్ బైట్ తప్పక వేసుకోవాలనితెలిపారు. వ్యాక్సిన్‌కొరకు బాధితులను నక్కపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## చెరువుల్లా తలపిస్తున్న రహదారి

చోడవరం, అక్టోబరు 4, ప్రభాతవార్త



రహదారులన్నీ చెరువులను తలపించే విధంగా వున్నాయని చోడవరం మాజీ ఎమ్మెల్యే రాజు ఎద్దేవా చేశారు. చోడవరం నియోజకవర్గం చోడవరం మండ లం గాంధీ గ్రామ పంచాయతీలో బీఎన్‌రోడ్డుపై టీడీపీ కార్యకర్తలతో ఆయన చేపలవేట ప్రారంభించారు. రోడ్లన్నీ ఎటు చూసినా గుంతలు చెరువు లుగా తలపిస్తున్నాయని ద్విచక్ర వాహనదారులు పాద చారులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనకాపల్లి జిల్లాలో ఇద్దరు మంత్రులు, ఒక విప్, డిప్యూటీ ముఖ్యమంత్రి వున్నారని వారికి చీమకుట్టినట్టుగా కూడా లేదని అదే విధంగా రోడ్లపై వాహనాలు తిరుగుతున్న రోడ్ల అధ్వాన్న పరిస్థితి గుర్తుకు రావడం లేదా అని ప్రశ్నించారు. ద్విచక్ర వాహనదారులు గుంతలలో పడి ప్రమాదాలకు గురవుతున్నారని అధికారంలో వున్న ఎమ్మెల్యే పట్టి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని చిరు వ్యాపారుల పొట్ట కొట్టడం తప్ప అభివృద్ధికి ఆమడ దూరంలో వున్నారని తెలియజేస్తూ అభివృద్ధి చేయల్సిన బాధ్యత మీద ప్రతి వ్యక్తి మీద వుంది అలాగే చేసేందుకు వెనుకడుగు వేసినట్లయితే ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మల్లు నాయుడు, పెద అప్పిబాబు, దేవరపల్లి వెంకట అప్పారావు, డీకే శ్రీనివాస్, అద్దూరు గోపీ, సింగంపల్లి శ్రీనువాసరావు, నాగ అప్పారావు, రూపాదేవి చిన్న, పట్నాల సంతోష్, దేవర రవికుమార్, వైభవ్ శివ, ముడుసు గోవింద, ఎలక మల్లిబాబు, కందిపల్లి అప్పలరాజు, కానిశెట్టి అప్పిరాజు, బాబీబోయిన దేముడు, జోగా కొల్లన్న, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమహిషాసురమర్దిని దేవి అవతారంలో దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ

చోడవరం, అక్టోబరు 4, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా చోడవరంలో ప్రఖ్యాతి గాంచిన శ్రీ విజయ కనకదుర్గమ్మ వారి ఆలయంలో శరన్నవరాత్రి 9వ రోజు సందర్భంగా మంగళవారం అమ్మవారు శ్రీ మహిషాసుర మర్దిని దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వేకువ జాము నుండి అమ్మవారికి పంచామృతములు, శ్రీ సూక్త సహిత సహస్ర దళ్లల పూజ మహిషాసుర మర్దిని హోమం నిర్వహించినట్లు దేవస్థానం ప్రధాన అర్చకులు పి.శివకుమార్ శర్మ తెలిపారు. నవరాత్రులలో భాగంగా తొమ్మిదో అవతారమైన శ్రీ మహిషాసురమర్దిని దేవి మనోభీష్టాలు నెరవేరుస్తుందని దుర్గాదేవిని తేజస్సుకు ప్రతీక అని ఆలయ అర్చకులు తెలియజేశారు. మోటారు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సుమారు 75ఏళ్లకు పైబడి పాత బస్టాండ్ ఆవరణలో స్థాపించిన శ్రీ విజయ కనకదుర్గాదేవి ఆలయంలో నిర్వహించే ఉత్సవాల్లో దైవిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు చోడవరం, మాడుగుల, మట్టుకుల్లు అనేక గ్రామాల నుండి భక్తులు ఇక్కడకు విశేషంగా తరలివస్తారని ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

## చెక్కపై దుర్గమ్మ తల్లి కళాత్మకరూపం

నక్కపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త



విజయదశమి సందర్భంగా చెక్కపై దుర్గమ్మఅమ్మవారి కళాత్మక రూపాన్ని నక్కపల్లి మండలంచినదొడ్డిగొల్లకు చెందిన శిల్పకళాకారుడు దార్లరవి అద్భుతమైన ప్రతిభతో చెక్కారు. ఈశిల్పాన్ని చెక్కెందుకు 2గంటలు సమయం పట్టిందన్నారు. దసరానవరాత్రి ఉత్సవాలలోభాగంగా దుర్గమ్మతల్లి రూపకాన్ని చెక్కడం జరిగిందని శిల్పకళాకారుడు దార్లరవి తెలియచేసారు.

## పరిపాలన వికేంద్రీకరణతోనే అభివృద్ధి సాధ్యం

### -మూడు రాజధానులు సాధించి తీరుతాం : దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి



అల్లిపురం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

పరిపాలనా రాజధానిగా విశాఖను తీర్చిదిద్దాలని కాంక్షాస్తూ, వద్ద విశాఖ దక్షిణ నియోజకవర్గం వార్డు కార్పొరేటర్లు, వార్డు వైసీపీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, వైస్సార్సీపీ అభిమానులు ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 35వ వార్డు పరిధి శ్రీదుర్గాలమ్మ అమ్మవారి గుడి ఎదుట వెయ్యి కొబ్బరికాయలు కొట్టి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా దక్షిణ నియోజకరవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి కి తోడ్పడే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిపాదించిన మూడు రాజధానులను సాధించి తీరుతామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి చెందాలన్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా మూడు రాజధానులు ఏర్పాటు చేయాలన్న సంకల్పానికి దేవుడి ఆశీర్వాదం తోడవ్వాలని కోరుతూ, మరోపక్క ఒక ప్రాంతం అభివృద్ధిని మాత్రమే కోరుకునే వాఇ మనసులు మార్చాలని శ్రీ అమ్మవారకి వేడుకున్నామని విజయాలకు నెలవైన విజయదశమి రోజున వికేంద్రీకరణకు మద్దతుగా ఈకార్యక్రమం నిర్వహించామన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతం ప్రజల అభివృద్ధి విశాఖ రాజధానితో ముడిపడి వుందన్నారు. దీన్ని సాధిస్తేనే ఈ ప్రాంతం అభివృద్ధి జరిగి యువతకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఛైర్మన్ కొల్లి సింహాచలం, స్టేట్ రెల్లి క్యాస్ట్ ఛైర్మన్ వడ్డాది మధుసూదనరెడ్డిరావు, స్టేట్ వివిధ శాఖల డైరెక్టర్‌లు, స్టేట్ జిల్లా నాయకులు, వార్డు కార్పొరేటర్లు, వార్డు వైసీపీ అధ్యక్షులు , ఎస్‌కెఎంఎల్ ఆలయ ఛైర్మన్ పాలక వర్గసభ్యులు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయ ఛైర్మన్‌ధర్మకర్తలు ఆలయ ఛైర్మన్ పార్టీ నాయకులు, వైస్సార్సీపీ అభిమానులు, పార్టీ శ్రేణులు, మహిళలు అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నగర ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన మేయర్, కమిషనర్

విశాఖపట్నం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, కమిషనర్ రాజాబాబు నగర ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. తొమ్మిది రోజులు పూజలందుకున్న దుర్గాదేవి, ప్రజలను చల్లగా చూడాలని తల్లి అనుగ్రహం ప్రజలందరూపైనా వుండాలని వివరించారు.

## చోడవరంలో ఉద్రిక్తత పరిస్థితి

చోడవరం, అక్టోబరు 4, ప్రభాతవార్త



స్వయంభూ విఘ్నేశ్వర స్వామి ఆలయానికి ఆనుకుని వున్న దేవాదాయ షాపులను మరియు నివాసం వుంటున్న కుటుంబాలను ఎండోమెంట్ అధికారులు పోలీసులు కలిసి మంగళవారం తొలగించారు. ఇక్కడున్న బాధితులు 70 సంవత్సరాల నుంచి ఇక్కడ వుంటున్నామని మాకు ప్రత్యామ్నాయ చూపకుండా ఇప్పుడు తొలగించడం ఏమిటని ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఆగమేఘాల మీద తొలగించడం చాలా దారుణమని వాపోయారు. ఇంట్లో షాపుల్లో వున్న సామాన్లను తీసుకోకుండా దారుణంగా కూలగొట్టడం ఏమిటని ప్రశ్నించారు. స్థానిక చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ విలేకర్లతో మాట్లాడుతూ అభివృద్ధికి ఎవరు ఆటంకం కలిగించినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చోడవరంలో అక్రమాలు తొలగిస్తామని తొలగించిన వాటిలో వారికి ప్రాముఖ్యత ఇస్తామని చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పేర్కొన్నారు. స్వయంభూ విఘ్నేశ్వర స్వామికి నాలుగు వైపులా గాలిగోపురాలు వుంటే ఆలయ అభివృద్ధి చెందుతుందని అభివృద్ధికి సన్నాహాలు చేస్తున్నామని కేంద్రానికి నివేదించి 5కోట్ల 50లక్షల రూపాయలు నిధులు మంజూరుకు ప్రతిపాదనలు పంపించామని తెలిపారు. దేవాదాయ సంస్థలో కొన్ని దుకాణాలు వున్నాయని వాటిని తొలగిస్తున్నామంటే టీడీపీ వారు రాజకీయం చేస్తున్నారని అభివృద్ధి చేస్తుంటే చూడలేక పోతున్నారని వ్యాఖ్యానించారు. చోడవరం పట్టణంలో వున్న గవరవరం, మరియు పీఎస్‌పేట రోడ్లు పోయిన వారికి ఎండోమెంట్ స్థలాల్లో కాలేజీ పశువులు ఆసుపత్రి దగ్గర వున్నటువంటి స్థలాల్లో 102షాపులు నిర్మించాలని చూస్తున్నామని ఆ షాపులకు పదివేల రూపాయల అద్దెకు ఇస్తామన్నారు. మిగిలిన షాపులు ఈ నెల 16వ తేదీన బహిరంగ ప్రకటన చేస్తామని చోడవరం పట్టణాన్ని మోడల్‌గా తీర్చదిద్దుతామని చెప్పారు. టీడీపీ నాయకులు అక్రమార్కులను రెచ్చగొట్టి అభివృద్ధిని ఆడ్డుకోవాలని చూస్తూ వారు చేసే పనులు చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

## శారదాపీఠాన్ని సందర్శించిన అరకు ఎంపి దంపతులు

కొయ్యూరు, అక్టోబర్ 4, ప్రభాతవార్త



అరకుపార్లమెంటు సభ్యురాలు గొడ్డేటిమాధవి, భర్త కె.శివప్రసాద్ మంగళవారం విశాఖపట్నంలోని శారదాపీఠాన్ని సందర్శించారు. దసరా సంధర్భంగా శారదాపీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతిమహాస్వామిని కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేసి, ఆయన ఆశీస్సులు పొందారు. అనంతరం రాజాశ్యామల అమ్మవారికి ప్రత్యేకపూజలు జరిపి, ప్రాంగణంలో ఉన్న ఇతర దేవతామూర్తుల ఆలయాలను సందర్శించారు. అటుపై ఎంపి గొడ్డేటిమాధవి దంపతులు మాట్లాడుతూ-ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేసారు. పండగ పర్వదినాన్ని ప్రజలంతా సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## పాడేరు మెయిన్ రోడ్డులో భారీ అన్నసమారాధన

### హాజరైన పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, డా.నరసింగరావు

పాడేరు,అక్టోబర్ 4,ప్రభాతవార్త



పాడేరు మెయిన్ రోడ్డులో దసరా నవరాత్రి మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి .దుర్గాదేవి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం భారీ అన్నసమరాధన కార్యక్రమం ఏర్పాటు చేసారు.ఈ భారీ అన్నసమరాధన కార్యక్రమాన్ని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి,ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్బ నరసింగరావు ముఖ్యఅతిధులుగా హాజరై అన్నసమరాధన కార్యక్రమాన్ని ప్రారింభించారు. అన్నసమరాధనకు హాజరైన భక్తులకు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి,డా.నరసింగరావు మాజీ మంత్రి బాలరాజు అన్నప్రసాదాన్ని వడ్డించారు.అలాగే ఈ కార్యక్రమంలో నవరాత్రులు ఉత్సవ కమిటీ అధ్యక్షులు వెయ్యాకుల సత్యనారాయణ,ప్రధానకార్యదర్శి యాదగిరి శ్రీనివాస్,ఉత్సవ కమిటీ కోశాధికారి,పాడేరు పంచాయితీ ఉప సర్పంచ్ బూరెడ్డి రామునాయుడు, ఉపాధ్యక్షుడు గంగపూజారి శివకుమార్,సహయకార్యదర్శి కూడి రామ్‌నాయుడు,బొజ్జనాగు,పచ్చరవీంధ్ర,పచ్చా బుజ్జి,వైసిపి బిసిసెల్ అధ్యక్షులు శివరాత్రినాగేశ్వరరావు,శివరాత్రి శ్రీనివాస్‌కుమార్,బోనంగి రమణ,తూటంగి సూరిబాబు,మినుములు కన్నాపాత్రుడు అధిక సంఖ్యలో భవానీ భక్తులు,పట్టణ ప్రజలు వేలాదిగా హాజరై ప్రసాదాన్ని స్వీకరించారు.

## శ్రీకామాక్షి దుర్గాదేవికి విశ్వబ్రహ్మణ సంఘం ప్రత్యేక పూజలు

పాడేరు,అక్టోబర్ 4,ప్రభాతవార్త



విశ్వబ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కామాక్షిదుర్గాదేవికి ప్రత్యేక పూజలు:దసరా మహోత్సవాల్లో భాగంగా పాడేరు పట్టణం గుడివాడ సావిటి వద్ద నిర్వహిస్తున్న శ్రీ కామాక్షి దుర్గాదేవి మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మంగళవారం శ్రీ కామాక్షి దుర్గాదేవికి విశ్వబ్రహ్మణి సంఘం అధ్యక్షులు నవర గోవింద్,దంపతులు ఆధ్వర్యంలో దుర్గాదేవి పేటిర ప్రత్యేక అభిషేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రహ్మణి సంఘం సభ్యులు కెజియారాణినానాజీ,సంతోష్ మరియు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ విజయాలు చేకూరాలి

### గిరిజన ప్రాంత ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలి

### ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు : పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

పాడేరు,అక్టోబర్ 4,ప్రభాతవార్త



గిరిజన ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆయురారోగ్యాలతో ఉంటూ ఏ పని తలపెట్టినా విజయాలు చేకూరాలంటూ అన్ని వర్గాల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలను పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి తెలియజేసారు.విజయదశమి పండుగ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రాముడు రావణునిపై విజయం సాధించిన సందర్భంగా అశ్వయుజ మాసం దశమి రోజున దసరా పండుగను జరుపుకోవడం అనవాయితీగా వస్తుందని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు.పాండవులు వనవాసం వెళ్తూ జిమ్మిచెట్టు పై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు కావునా ఆయుధపూజగా ప్రజలు వాహనాలకు, ఆయుధాలకు సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహిస్తుంటారిని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పేర్కొన్నారు.దసరా పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఏ కార్యం తలపెట్టినా విజయాలు మనందరికీ చేకూరాలని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఆకాంక్షించారు.

## ఘనంగా ముత్యాలమ్మపాలెంలో అన్నదానం

పరవాడ, అక్టోబర్ 4, ప్రభాతవార్త



అన్నిధానాల్లో కన్న అన్నదానం మిన్న అని జెడ్‌పిటిసి పైల సన్యాసిరాజు అన్నారు. దుర్గాదేవి నవరాత్రులు సందర్భంగా ముత్యాలమ్మపాలెంలో శ్రీ మాధవస్వామి యూత్ ఆద్వర్యంలో దేవి విగ్రహం ఏర్పాటు చేసారు. నవరాత్రుల్లో భాగంగా మంగళవారం ముత్యాలమ్మపాలెంలో భారీ అన్నధాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ అన్నదానంలో ఎస్ఐలు తేజేశ్వరరావు, మల్లేశ్వరరావు,ఎంపిటిసి ఆర్జిల్లి దేవి,వైసిపి నాయకులు సురాడ మషేను,దూడ అప్పారావు, లు పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలను పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో మాధవస్వామి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సౌకర్యార్థం వాటర్ కూలర్ ప్రారంభం

పరవాడ, ఆక్టోబర్ 4, ప్రభాతవార్త



ఎన్టీపిసి దీపాంజలినగర్ గేటు వద్ద ప్రజల సౌకర్యార్థం వాటర్ కూలర్ ఏర్పాటు చేసామని దీపికా లేడిస్ క్లబ్ ఆద్యక్షులు రష్మీ చౌక్ అన్నారు. మంగళవారం ఎన్టీపిసి అధికారులు, దీపికా లేడిస్ క్లబ్ సభ్యులతో కలసి దీపికా లేడిస్ క్లబ్ ఆద్యక్షులు రష్మీ చౌక్ దీపాంజలినగర్ గేటు వద్ద వాటర్ కూలర్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా దీపికా లేడిస్ క్లబ్ ఆద్యక్షులు రష్మీ చౌక్ మాట్లాడుతు గేటు వద్ద ఉన్న షాపుల్లో పనిచేసే వారి కోసం, సమీపంలో ఉంటున్న ప్రజలకు సురక్షిత మంచినీటిని అందించెందుకు ఈ కూలర్ ఏర్పాటు చేసామని తెలిపారు.ఈకార్యక్రమంలో డిఎల్‌సి ప్రెశిడెంట్ రూపా డి శర్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనూకాంభిక అమ్మవారి సారె ఊరేగింపు

గాజువాక, అక్టోబర్4, ప్రభాతవార్త



జీవీఎంసీ 59వ వార్డు పాత చెక్ పోస్టు గ్రామంలో ఉన్న శ్రీనూకాంభిక అమ్మవారికి దసరా నవరాత్రి సందర్భంగా గ్రామ ప్రజలు సారె ఊరేగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి వార్డు వైసీపీ అధ్యక్షులు పుర్రె సురేష్‌యాదవ్ ముఖ్య అతిధిగా విచ్చేసి అమ్మవారికి సారె సమర్పించి కోలాటంను, ఊరేగింపును ప్రారంభించారు. కార్యక్రమంలో ధర్మకర్త పుర్రె అప్పారావు, ఎదురు వెంకటరమణ, దేవర రమేష్, లోపింటి రమణ, వేమల రాము, త్రినాధ్, కృష్ణ, నాగమణి, పావని, గౌరి, వరలక్ష్మి, విజయ, సంధ్య, లావణ్య, వర, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## ఎ.ఎ.సి మెంబర్ కెఎన్ఆర్‌కు అభినందనల వెల్లువ

గాజువాక, అక్టోబర్4, ప్రభాతవార్త



గాజువాక బీజెపి పార్టీ కార్యాలయంలో ఎయిర్ పోర్టు అడ్వైజరీ బోర్డు మెంబర్‌గా నియమితులైన బీజెపి గాజువాక నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావుకి సిరసపల్లి నూకరాజు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ తనకు పదవి ఇప్పించిన రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహరావుకి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రోహిణి, గూటూరు శంకర్‌రావు, బాటా శ్రీను, సోంబాబు, జిలకర్ర భువనేశ్వరి, పుష్పలత, గీతాసింగ్, అప్పలరాజు, తూట సోమశేఖర్, ముసలయ్య, తాతారావు, పేర్ల అప్పారావు, వెంకటరావు, గురప్ప కృష్ణంరాజు, రమణ, నాగేశ్వరరావు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా శరన్నవరాత్రి మహోత్సవాల్లో పాల్గొన్న మాలినాయుడు

గాజువాక, అక్టోబర్4, ప్రభాతవార్త



శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మంగళవారం గుడివాడ అప్పన్నకాలనీ రవి ఆధ్వర్యంలో యంగ్ వండర్స్ సహకారంతో 9వ రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిధిగా 62వ వార్డు టీడీపీ అధ్యక్షులు మజ్జి మాలినాయుడు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం అన్నసమారాధనను ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ సభ్యులు, యూత్ కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ద్రోణంరాజు శ్రీనివాస్‌కు ఘననివాళులు

గాజువాక, అక్టోబర్4, ప్రభాతవార్త.



టీఎన్ఆర్ ఫంక్షన్‌హాల్ వద్ద వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి మార్టుపూడి మాజీ వీఎంఆర్డీ ఛైర్మన్ స్వర్గీయ ద్రోణంరాజు శ్రీనివాస్ 2వ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి విచ్చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ద్రోణంరాజు శ్రీనివాస్ మాజీ ఎమ్మెల్యేగా, మాజీ వీఎంఆర్డీ ఛైర్మన్‌గా తండ్రికి తగ్గ తనయుడిగా విశాఖ ప్రజల మన్ననలు పొందుతూ అతి చిన్న వయసులోనే మన మధ్య నుండి దూరమయ్యారన్నారు. కార్యక్రమంలో నాయకులు పల్లా చినతల్లి, రాజాన వెంకటరావు, కొయ్యి భారతి, గొందేశి వెంకటరమణారెడ్డి, రోజారాణి, మస్తానప్ప, వెంకటేష్, రమణ, ఈశ్వరరావు, రాము, బొడ్డ గోవింద్, అప్పారావు, జ్యోతిలక్ష్మి, ఎండీ గౌస్, అన్నవరం, కుమార్, చిరంజీవి, ఉమా, లోకనాధం తదితరులు పాల్గొన్నారు.

## కుంచమాంబ అమ్మవారి ఆలయం వద్ద నేడు ప్రత్యేక పూజలు : నాగిరెడ్డి

గాజువాక, అక్టోబర్4, ప్రభాతవార్త

ఆంధ్రరాష్ట్రానికి మూడు రాజధానులకు మద్దతుగా బుధవారం గాజువాక ఇలవేల్పు అయిన కుంచమాంభ అమ్మవారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి 101 కొబ్బరికాయలు కొట్టి తమ మద్దతు తెలుపుతామని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి వార్డు కార్పొరేటర్లు, వార్డు ఇంచార్జిలు, వార్డు అధ్యక్షులు, మహిళ నాయకులు, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ పెద్ద ఎత్తున హాజరయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మూడు రాజధానుల పేరుతో వైసీపీ ఆడుతున్న డ్రామాను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలి

గాజువాక, అక్టోబర్4, ప్రభాతవార్త.



మూడు రాజధానుల పేరుతో వైసీపీ ఆడుతున్న డ్రామాని ప్రజా క్షేత్రంలో ఎండగట్టాలని మూడు సంవత్సరాల్లో ఎగ్జిక్యూటీవ్ క్యాపిటల్ అని ప్రకటించి డ్రామాలాడుతున్న వైసీపీ ప్రభుత్వాన్ని కాలక్షేపం చేస్తూ భూకబ్జాలుకి పాల్పడుతూ, రాష్ట్రంలో రాక్షస పాలన ప్రజలకు తెలియపరచాలనే ఉద్దేశ్యంతో ముఖ్య నాయకులతో సమావేశమయినట్లు గాజువాక తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో చెరుకూరి నాగేశ్వరరావు, నామాల పెంటయ్య, సోమినాయుడు, జగదీశ్, శివప్రసాద్, అప్పారావు, రెట్టి వాసు, రెట్టి సంతోష్, మెల్లి సోమినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సభ్యులకు మిఠాయిల పంపిణీ

గాజువాక, అక్టోబర్4, ప్రభాతవార్త



స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం షీలానగర్ ఎస్బీఐఎల్ వద్ద దశరా పండగ సందర్భంగా సభ్యులకు మిఠాయిల పంపిణీ కార్యక్రమం అధ్యక్షులు బంగారు అశోక్‌బాబు సూచనల మేరకు చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా 88వ వార్డు వైసీపీ వార్డు ఇంచార్జి గెదేల మహేష్ పాల్గొని సభ్యులకు మిఠాయిలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలేకర్ల సంక్షేమానికి కృషి చేస్తున్న అసోసియేషన్ ప్రతినిధులను ఆయన అభినందించారు. ఐక్యంగా ఉంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో పార్వతీశం, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# వికేంద్రీకరణతోనే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి

## -మూడు రాజధానులకు మద్దతుగా జింక్ ఆంజనేయస్వామికి మొక్కులు

## -పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్



అల్లిపురం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

58వ వార్డు కార్పొరేటర్ గులిగిందల లావణ్య ఆధ్వర్యంలో వికేంద్రీకరణకు, మూడు రాజధానులకు మద్దతుగా జింక్ ఆంజనేయస్వామి గుడిలో ప్రత్యేక పూజలు చేసి వికేంద్రీకరణ వ్యతిరేకించే శక్తులకు జ్ఞానోదయం కలిగించి రాజధాని వికేంద్రీకరణకు రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి దోహదపడేలా ప్రతిపక్షాల మనస్సు మారాలని 101 కొబ్బరికాయలు కొట్టి ఆంజనేయస్వామిని వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక ప్రాంత కార్పొరేటర్లు గులిగిందల లావణ్య పివి సురేష్, స్టాండింగ్ కమిటీ సభ్యులు, 61వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధాగన్మోహనరావు, 62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు, 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు, ట్రేడ్ యూనియన్ నాయకులు కలిదిండి బద్రినాథ్ 58వ వార్డు అధ్యక్షులు గులిగిందల కృష్ణ, 59వ వార్డు అధ్యక్షులు పుర్రె సురేష్, వార్డు ఇంచార్జి పిలకా రామ్మోహన్‌రెడ్డి, మహిళా నాయకులు, యువత, పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలి

## -విశాఖకు పరిపాలన రాజధాని ఉత్తరాంధ్ర ప్రజల హక్కు

## -ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు

అల్లిపురం, అక్టోబర్ 4, ప్రభాతవార్త



రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి చెందాలంటే అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా మూడు రాజధానులు ఏర్పాటు చేయాలన్న సంకల్పానికి దేవుడి ఆశీర్వాదం కూడా తోడవ్వాలని కోరుతూ విజయదశమి రోజున ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు అన్నారు. మంగళవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కె కె రాజు మాట్లాడుతూ గతంలో అభివృద్ధి అంతా హైదరాబాద్‌లోనే జరగడం వల్ల రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్‌ని కోల్పోయి చాలా నష్టపోయింది మరొకసారి అలాంటి తప్పు పునరావృత్తం కాకూడదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్ని ప్రాంతాల్ని అభివృద్ధి చేయాలని లక్ష్యంతో మూడు రాజధానులు ఏర్పాటు చేశారు. కానీ చంద్రబాబునాయుడు తన స్వార్థం కోసం తన రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం అమరావతి రాజధాని అంటూ వికేంద్రీకరణకు అడ్డుపడ్డుపడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ బానాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర అల్లు శవకరరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ బర్కత్ అలి, కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్‌రాజు, సాడి పద్మారెడ్డి, అళ్ళ లీలావతి శ్రీనివాస్, కెవి యన్ శశికళ, కోఆప్షన్ మెంబర్ సేనాపతి అప్పారావు, మాజీ కార్పొరేటర్లుకె వెంగలరావు, పోతు సత్యనారాయణ, వార్డు అధ్యక్షులు నీలి రవి, పైడి రమణ, పీలా వెంకటలక్ష్మీ, కె పి రత్నాకర్, సీనియర్ నాయకులు చిరంజీవి, బోడ్డేటి కిరణ్, షేఖ్ బాబ్జి, కె చిన్నా, జక్కంపూడి సత్య నారాయణ, ప్రసాద్ పాల్గొన్నారు.



# ఫిషింగ్ హార్బర్‌లో ఘనంగా అన్నదాన కార్యక్రమం



అల్లిపురం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

దసరా మహోత్సవ సందర్భంగా విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్‌లో ఉన్న గంగమ్మ ఆలయ ప్రాంగణంలో ఏపీ మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వాసుపల్లి జానకిరామ్ ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సోమవారం 6వేల మంది మత్స్యకారులు, భక్తులు హాజరయ్యి అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. మత్స్యపరిశ్రమపై ఆధారపడిన అన్నివర్గాలు సంఘాలవారు సమిష్టిగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని గంగమ్మ తల్లి ప్రసాదాన్ని స్వీకరించారు. 30 సంవత్సరాల తర్వాత నూతన పాలకవర్గం ఏర్పడిన సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రులు ప్రారంభమైన దగ్గర నుంచి ఫిషింగ్ హార్బర్‌లో గంగమ్మ తల్లికి చండీయాగంతో పాటు నిత్యపూజ, నైవేద్య, కైకర్యాలతో అమ్మవారికి విశేషంగా పూజలు జరుగుతున్నట్టు వేలాదిగా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నట్టు జానకిరామ్ మీడియాకు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు పోలీస్ డిపార్ట్మెంట్, మెపార్మెంట్ వారు మెరైన్ పోలీస్, పోర్టు ట్రస్ట్ డిపార్ట్మెంట్ ఆఫ్ కాఫ్, హెచ్ పిసి ఎల్ తదితర మత్స్య పరిశ్రమతో సంబంధం ఉన్న అన్ని ముఖ్య శాఖల వారు ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అసోసియేషన్ పాలకవర్గ సభ్యులు మైలపల్లి లక్ష్మణరావు, మైలపల్లి నరసింహులు గంటు దానయ్య, దూడ పోలయ్య పుక్కళ్ళ ఈశ్వర్, ఆకుల ఆజార్, సూరాడ అనిల్, వాసుపల్లిరాజు, బడే ఎల్లాజీ, గనగళ్ళ రాజేశ్, గంటు సత్తయ్య తదితరులు ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సాంప్రదాయరీతిలో కొలువుతీరిన బొమ్మల కొలువు



అల్లిపురం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

విశాఖ ఆర్కేబీచ్ దరి నౌరాజి ప్రాంతంలో నివసిస్తున్న ప్రముఖ చర్మ వైద్య నిపుణులు డాక్టర్ జి.రఘు రామారావు ధర్మపత్ని శాంతిరావు గత 15 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఆనవాయితీగా శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా బొమ్మల కొలువును ఏర్పాటు చేస్తున్నారు. ఏర్పాటు చేయడమే కాకుండా దసరాలో బొమ్మల కొలువు ప్రాముఖ్యతను ప్రాధాన్యతను మహిళలకు వివరిస్తున్నారు. ఈ సందర్భంగా శాంతిరావు మాట్లాడుతూ మన భారతీయ సనాతన సాంప్రదాయంలో భాగమైన ప్రాముఖ్యత కలిగిపుంటువంటి దేవి నవరాత్రులలో బొమ్మల కొలువును ఏర్పాటుచేసి పుణ్యస్త్రీలకు మహిళలకు తాంబూలాలు వాయినాలు ఇస్తే అమ్మవారి అనుగ్రహం పొందడమే కాకుండా ఆ ఇంట సకల శుభాలు కలుగుతాయని పేర్కొన్నారు.


వార్త

# రిపోర్టర్లు కావలెను

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

— 35 ఏళ్ళ లోపు వయస్సు — స్థానికంగా నివాసం — డిగ్రీ

**రిపోర్టర్లు కావలెను**

విశాఖపట్నం సిటీ, పెందుర్తి, కశింకోట, హుకుంపేట రిపోర్టర్లు కావలెను. అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 06-10-2022 గురువారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్లు 9848306312


# విశాఖ పరిపాలనా రాజధాని లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలి

## ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు



అల్లిపురం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కె కె రాజు మాట్లాడుతూ పరిపాలన వికేంద్రీకరణకు మద్దతుగా బుధవారం 11 గంటలకు ఎన్ఏడీ-16 బాటిల్‌పెట్టెపాలెం ఆంజనేయస్వామి ఆలయంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేసే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. త్వరలో జరగబోయే ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సంబంధించి ఓట్లు నమోదు చేసే ప్రక్రియలో కూడా ప్రతి ఒక్కరూ పాలుపంచుకుని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ని గెలుపునకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బానాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ బర్కత్ అలీ, కార్పొరేటర్లు, కె.అనిల్‌కుమార్‌రాజు, సాడి పద్మారెడ్డి, ఆళ్ల లీలావతి, శ్రీనివాస్ కె వి ఎన్ శశికళ, మాజీ కార్పొరేటర్లు పోతు సత్యనారాయణ, వార్డు అధ్యక్షులు పీలా వెంకటలక్ష్మీ, కె పి రత్నాకర్, సీనియర్ నాయకులు క్రరి రామారెడ్డి, బొడ్డేటి కిరణ్, కె చిన్నా తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర రాజకీయాలకు పెద్దదిక్కు 'ద్రోణంరాజు'

## మేయర్ గొలగాని హరి వెంకటకుమారి

విశాఖపట్నం, అక్టోబర్ 4, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర రాజకీయాలకు స్వర్గీయ ద్రోణంరాజు శ్రీనివాస్ పెద్ద దిక్కుగా ఉండేవారని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే, స్వర్గీయ ద్రోణంరాజు శ్రీనివాసరావు రెండవ వర్ధంతి సందర్భంగా మంగళవారం పెదవాల్తేరు, డాక్టర్స్ కాలనీలోని ఆయన స్వగృహాన్ని సందర్శించి పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు ద్రోణంరాజు శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ గొలగాని మాట్లాడుతూ ద్రోణంరాజు శ్రీనివాస్ ఎవరినైనా అప్యాయంగా పిలిచే మనసున్న వ్యక్తి అని కొనియాడారు. ద్రోణంరాజు కుటుంబాన్ని చూసి తాను రాజకీయ పాఠాలు నేర్చుకున్నానన్నారు. అటువంటి వ్యక్తి లేకపోవడం రాజకీయాలకు తీరని లోటని తెలిపారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ మాట్లాడుతూ తాను టీడీపీలో ఉన్నప్పుడు రాజకీయ ప్రత్యర్థిగా, శ్రీనివాస్‌తో ఉండే వాడినని గుర్తుచేసుకున్నారు. రాజకీయాల వరకే తామిద్దరం ప్రత్యర్థుల్లాగా వ్యవహరించినా.. తమ మధ్య స్నేహపూరిత వాతావరణ వుండేదన్నారు. గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ ద్రోణంరాజు నిగర్వి అని.. అందర్ని అప్యాయంగా పిలిచేవారని పేర్కొన్నారు. వీఎంఆర్‌డిఏ ఛైర్మన్ అక్కరమాని విజయనిర్మల, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, మాజీ ఎమ్మెల్యేలు పంచకర్ల రమేష్‌బాబు, ఎస్ రెహమాన్, గురుమూర్తిరెడ్డి, వుడా మాజీ వీసీ రవి, సీపీఐ నాయకులు జేవీ సత్యనారాయణమూర్తి, లీడర్ పత్రిక అధినేత వివి రమణమూర్తి, శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం ఛైర్మన్ కొల్లి సింహాచలం, కార్పొరేటర్లు బానాల శ్రీనివాసరావు, విల్లూరి భాస్కరరావు, కందుల నాగరాజు, బీపిన్‌కుమార్ జైన్, వైసీపీ నాయకులు కాళ్ళ సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# లంకవానిపాలెం పీహెచ్సీలో అభివృద్ధి కమిటీ సమావేశం



కె.కోటపాడు, అక్టోబర్ 4, ప్రభాతవార్త

కె.కోటపాడులో లంకవానిపాలెం పీహెచ్సీలో అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ రెడ్డి మోహన్ ఆ గ్రామ సర్పంచి వేచలపు దొరబాబు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ హాజరై ఆసుపత్రిలో జరుగుతున్న వివిధ పనులను పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్యం తదితర అంశాలపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో నూతన భవనం నిర్మాణం కొరకు నాడు నేడులో మంజూరు అయినప్పటికీ సదరు కాంట్రాక్టర్ పనులను ప్రారంభించి మధ్యలో నిలిపి వేయగా ఆ పనులు చేపట్టుటకు మరల రీ టెండర్ పిలుచుట జరిగిందని ఆయన తెలిపారు. ఆసుపత్రిలో రోగులకు సకాలంలో వైద్యశాల అందించుటకు వైద్యులు ప్రత్యేక శ్రద్ధ వహించాని అభివృద్ధికి ఎంపీపీ నిధుల నుంచి ఎంపీపీ 50వేల రూపాయలు నిధులు మంజూరు చేస్తున్నట్టు ఎంపీపీ మోహన్ తెలిపారు. ఆసుపత్రిలో రోగులకు అవసరమగు మౌలిక వసతులు కల్పించుటకు అభివృద్ధి కమిటీ ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా కమిటీ తెలిపింది. ప్రభుత్వ ఆసుప్రతులను కార్పోరేట్ ఆసుపరతులకు ధీటుగా వైద్య సేవలు అందించుటకు నాడు నేడు నిధులు మంజూరు చేసి ఆసుపత్రి రూపురేఖలు మార్చుటకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చర్యలు తీసుకున్నట్లు అభివృద్ధి కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి ఆవుగడ్డ సోంబాబు, గోరుపోటు రాము, వైఎస్ ఆర్‌సిపి మండల యూత్ ప్రెసిడెంట్ గోరు పోటు వెంకట్రావు, వైద్యాధికారులు డాక్టర్ శైలజ, జాహ్నవి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ



అగనంపూడి, ప్రభాతవార్త

అగనంపూడి స్టీల్‌ప్లాంట్ కమ్యూనిటీ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో దసరా నవరాత్రుల వేడుకలు పురస్కరించుకొని అగనంపూడి నిర్వాసిత కాలనీలో ఉన్న నిరుపేదలకు వికలాంగులకు అగనంపూడి సిడబ్ల్యుసి సహకారంలో నిత్యావసర సరుకులు 25 కుటుంబాలకు కమ్యూనిటీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఎం జయరాజు చేతుల మీదుగా రేషన్ సరుకులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ గతంలో సిడబ్ల్యుసి సెక్రటరీ వంకరరాము సభా అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అన్ని యూనియన్ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి నాయకులు కరణం సత్యారావు, బలిరెడ్డి సత్యనారాయణ, ఏఐటియుసి నాయకులు అలమండ శ్రీను, గంతకోరు అప్పారావు, పైడిరాజు, ఐఎన్‌టియుసి నాయకులు మాడుగుల నరసిం గరావు, మోటూరు వెంకటరమణ, వి.నారాయమణరావు, ఎస్.గోవిందరావు, సిఐటియు నాయకులు మరిడయ్య, సిహెచ్ అబ్బాయి, కె.ఎర్రయ్య సిడబ్ల్యుసి కమిటీ సభ్యులు ఎస్ శ్రీనివాసరావు, కొల్లిపాక అప్పారావు, టి రాము, కరణం పెంటారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆప్ కీ ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా గంట్ల

## -ఉత్తర్వులు అందజేసిన కార్యవర్గం

## - ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం


అల్లిపురం, అక్టోబర్ 4, ప్రభాతవార్త



ఆప్ కీ ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా నగరానికి చెందిన గంట్ల శ్రీనుబాబును నియమిస్తూ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు పివిజి విశ్వనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందుకు సంబడంధించిన ఉత్తర్వులను మంగళవారం దాబాగార్డెన్స్ వైజాగ్ జర్నలిస్టుల ఫోరం కార్యాలయంలో శ్రీనుబాబుకు ఈ ఉత్తర్వులు అందజేయడం జరిగింది. అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యుడిగా జాతీయ జర్నలిస్టుల సంఘం సభ్యుడిగా, జాతీయి జర్యలిస్టుల ఫోరం అధ్యక్షుడుగా నేవల్ డాక్‌యార్డు ఉద్యోగుల సంఘం (కిటిబి) విశేష సేవలందిస్తున్నారు. ఈమేరకు ఆయన సేవలను పరిగణలోకి తీసుకుని తమ కార్యవర్గంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా నియమించడం జరిగిందని రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు విశ్వనాథ్ తెలిపారు. తమ సంస్థ ప్రజలకు ఆయా రంగాల్లో ఉచితంగా సేవలందిస్తుందన్నారు. ప్రధానంగా వినియోగదారుల హక్కులు మానవు హక్కులు ఉమెన్ ఎన్‌పవర్‌మెంట్ యూత్ వెల్ఫేర్, రైట్ టూ ఇన్ఫర్‌మేషన్ వంటి అనేక రకాల సేవలను అందస్తున్నామన్నారు. తమ న్యాయవాదుల ద్వారా అనేక సమస్యలను ఇప్పటికే పరిష్కరించగలిగామన్నారు. తమ న్యాయవాదుల ద్వారా అనేక సమస్యనలు ఇప్పటికే పరిస్కరించగలిగామన్నారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ తనకు కీలకమైన బాధ్యతలు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు శక్తివంచన లేకుండా తనవంతు సేవలు అందిస్తామన్నారు. ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా పనిచేస్తున్న ఈ సంస్థ ద్వారా ఎంతోమంది తగిన సహాయం పొందడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ శ్రీధర్, ఉపాధ్యక్షుడు ఎన్పి రాజు తదితరులు పాల్గొన్నారు.

# రెండు సీట్లు నుంచి పోటీ విషయంలో ఎన్టీఆర్ దారిలో చంద్రబాబు

## ఊహాగానాలు ఊపందుకున్నాయి : ఎంపీ విజయసాయి రెడ్డి



విశాఖపట్నం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

సీఎం స్థాయి నాయకులు ఎన్నికల్లో ఒకటి కన్నా ఎక్కువ స్థానాల నుంచి పోటీ చేయడం తెలుగునాట రాజకీయాల్లో కొత్త ఏమీ కాదు. తెలుగుదేశం స్థాపకుడు ఎన్టీఆర్ ఇలా ప్రతిసారీ రెండు, మూడు అసెంబ్లీ సీట్ల నుంచి పోటీ చేసి చరిత్ర సృష్టించారని రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయి రెడ్డి వ్యాఖ్యానించారు. సీఎం జగన్, శాసనసభలో ప్రతిపక్షనేత ఎన్.చంద్రబాబు నాయుడు వరుస పర్యటనలతో కుప్పం నియోజకవర్గానికి ఈ మధ్య విపరీత ప్రచారం వచ్చిందని మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. 2024 ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ కుప్పం మీద దృష్టి కేంద్రీకరిస్తుందనే ప్రచారం టీడీపీ నేతలు ఇప్పుడు బాగా చేస్తున్నారన్నారు. చంద్రబాబు కుప్పంతో పాటు మరో సురక్షిత స్థానం నుంచి పోటీ చేస్తారనే ఊహాగానాన్ని ఒక ప్రముఖ ఇంగ్లిష్ దినపత్రిక ప్రచురించిందన్నారు. సీఎం పదవికి లేదా ప్రధాని పదవికి పోటీ పడే బడా నేతలు రెండు, మూడు సీట్లు నుంచి పోటీ చేయడం తప్పేమీ కాదన్నారు. రెండు కంటే ఎక్కువ సీట్లు నుంచి పోటీ చేయడం ప్రజాప్రాతినిధ్య చట్టాన్ని 1996లో కేంద్ర సర్కార్ సవరించిందన్నారు. ఇప్పుడు రెండు సీట్లకే పోటీని పరిమితం చేయడంతో పెద్ద నాయకులు పోటీ చేసే రెండో సీటు గురించి పత్రికల్లో ఊహాగానాలు చేయడం కూడా సబబే అన్నారు. ఎన్టీఆర్ వరుసగా నాలుగు అసెంబ్లీ ఎన్నికల్లో ఒకటి కంటే ఎక్కువ సీట్ల నుంచి పోటీ చేశారన్నారు. ఎన్టీఆర్ తన మొదటి ఎన్నికల యుద్ధంలో 1983లో గుడివాడ, తిరుపతి నుంచి అసెంబ్లీకి పోటీ చేయగానే, రెండూ గెలిచాక తిరుపతికి రాజీనామా చేశారన్నారు. 1985 మధ్యంతర ఎన్నికల్లో ఆయన మూడు నల్గొండ, గుడివాడ, హిందూపూర్ నుంచి పోటీ చేసి అన్నింటిలో గెలిచారన్నారు. హిందూపూర్, కల్వకుర్తిలో ఎన్టీఆర్ ఓడిపోయారని, చివరిసారిగా పోటీ చేసిన 1994 ఎన్నికల్లో కూడా టెక్కలి, హిందూపూర్ నుంచి పోటీ చేసి రెండింటిలో గెలిచారన్నారు. టెక్కలికి రాజీనామా చేసి, ఇప్పుడు రెండు సీట్లకు పోటీ చేసే నేతలు రెండు చోట్ల గెలిచిన నేతలు రాజీనామా వల్ల ఒక సీటులో ఉప ఎన్నిక వస్తున్నందు వల్ల ఎన్నికల కమిషన్ ఈ ఏడాది జూన్‌లో కేంద్రానికి ఒక ప్రతిపాదన చేసిందన్నారు. రెండు చోట్ల నుంచి పోటీని నిషేధించాలని లేదా రాజీనామా చేసే ఉప ఎన్నిక జరిపే కారకులయ్యే నేతలపై జరిమానా విధించాలని ఈసీ సూచించిందన్నారు. రెండు సీట్ల నుంచి పోటీ చేసే వెసులుబాటు ఉండబట్టే కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ 2019లో అమేథీలో ఓడిపోయినా, కేరళలోని వాయనాడ్ నుంచి గెలిచి లోక్‌సభలోకి అడుగుపెట్టగలిగారన్నారు. మళ్లీ కుప్పం విషయానికి వస్తే టీడీపీ అగ్రనేత చంద్రబాబు తనకు గెలుపు ఖాయమనిపించే మరో సీటు నుంచి పోటీ చేస్తారనే రాజకీయ పండితుల అంచనా నిజం అవ్వవచ్చు, కాకపోవచ్చునన్నారు. మీడియాలో మాత్రం ఈ మేరకు ఊహాగానాలు ఊపందుకుంటున్నాయన్నారు. కేంద్రం కూడా ఇప్పట్లో ఒక అభ్యర్థి ఒక సీటు నుంచే పోటీ చేయాలనే విధంగా చట్ట సవరణ కూడా అవకాశాలు కనిపించడం లేదన్నారు. ఊహాగానాలు నిజమైతే ఎన్టీఆర్ బాటలో రెండు సీట్ల నుంచి అసెంబ్లీకి పోటీ చేసిన టీడీపీ నేతగా చంద్రబాబు రికార్డుల్లోకి ఎక్కుతారని ఆయన వ్యాఖ్యానించారు.

# శ్రీమహాకామేశ్వరి పీఠంలో శివలింగాకారంలో సహస్ర దీపాలంకరణ



అల్లిపురం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

పెందుర్తి రాంపురంలో పరమవధ్యానులు మహర్షి యద్దనపూడి అయ్యన్న పంతులు ఏర్పాటు చేసిన శ్రీ మహాకామేశ్వరి పీఠంలో శ్రీదేవి శరన్నవ రాత్రి మహోత్సవాల సందర్భంగా మంగళ ధ్వని వేద మంత్రాలతో శ్రీ మహాకామేశ్వరి అమ్మవారికి కుంకుమ మార్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం శివలింగాకారంలో సహస్ర దీపాలంకరణ చేశారు. దీపాలంకరణ ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో పీఠాధిపతి శ్రీమహాశక్తి దేవి కార్యదర్శి వై.విజయ పీఠం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గాలమ్మ అమ్మవారు మహిషాశురమర్ధినిగా దర్శనం



అల్లిపురం, అక్టోబర్ 4, ప్రభాతవార్త

శ్రీ దేవి శరన్నవరాత్రులు సందర్భంగా పూర్ణామార్కెట్ సమీపంలోని శ్రీ దుర్గాలమ్మ అమ్మవారు మంగళవారం మహిషాశురమర్ధినిగా అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ చైర్మన్ నాయన మల్లిబాబు, ఈఓ కీర్తి శ్రీనివాసరావు, ధర్మకర్తలు ఉత్సవ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. అధిక సంఖ్యలో భక్తులు శ్రీ అమ్మవారిని దర్శించుకుని వారి మొక్కులను చెల్లించుకున్నారు.


## అమ్మకం యొక్క ప్రొక్లమేషన్ - కమ్ - ఇ-వేలం అమ్మకపు ప్రకటన

(ఆదాయపుపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూల్ రూల్ 52(2) చూడుము)

**భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ**

**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్**

**31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020**

**ఓ.ఎ.నెం.2014 యొక్క 106 లోని ఆర్.పి.నెం.2017 యొక్క 387**

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం** మరియు **శ్రీ మెస్సర్స్ సాయి కృష్ణ ఎంటర్‌ప్రైజెస్ మరియు ఇతరుల** మధ్యనున్న **ఓ.ఎ.నెం.2014 యొక్క 106** నకు సంబంధించి బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ సంస్థల ఋణ బకాయిల వసూలు చట్టం 1993 యొక్క సెక్షన్ 19(22)కు విభాగం పరిధిలో మహారాజశ్రీ ప్రిసీడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారిచే రికవరీ సర్టిఫికేట్ **తేది.23.06.2017** జారీచేయబడినది మరియు దానిని అమలుపరచు నిమిత్తం పంపబడినది.

రికవరీ సర్టిఫికేట్‌లో సూచించిన **రూ.5,84,79,540/-(రూ.3,49,32,799/- మినహాయించవలెను)(బ్యాంక్ ద్వారా వసూలు చేయబడింది)**తోపాటు వడ్డీ, ఖర్చులు వగైరాలు ఈ క్రింది సర్టిఫికేట్ డెటార్స్ (బకాయిదారులు) నుండి వసూలు చేయుటకు **ఆర్.పి.నెం.2017 యొక్క 387**నందలి తీర్మానములు అమలుపరచుటకు క్రింది సంతకందారు చర్యలు చేపట్టినారు.

**1) మెస్సర్స్ సాయి కృష్ణ ఎంటర్‌ప్రైజెస్,** ప్లాటు నెం.234, డి.నెం.1-73-6, ధర్మశక్తి నగర్, లిటిల్ ఏంజిల్స్ వెనుక, సెక్టార్-3, ఎంవిపి కాలనీ, విశాఖపట్నం-17 ... **సిడి-1**

**2) శ్రీ పావులూరి గంగాధర్ తిలక్,** తండ్రి: కృష్ణ మూర్తి, ప్లాటు నెం.234, డి.నెం.1-73-6, సెక్టార్-3, ఎంవిపి కాలనీ, విశాఖపట్నం-17.... **సిడి-2**

**3) శ్రీమతి పావులూరి రమ శైలజ,** భర్త: పి.బి.జి.తిలక్, ప్లాటు నెం.234, డి.నెం.1-73-6, సెక్టార్-3, ఎంవిపి కాలనీ, విశాఖపట్నం-17. ... **సిడి-3**

**4) పావులూరి శ్రీపల్లవి,** తండ్రి: పి.బి.జి.తిలక్, ప్లాటు నెం.234, డి.నెం.1-73-6, సెక్టార్-3, ఎంవిపి కాలనీ, విశాఖపట్నం-17. ... **సిడి-4**

**5) శ్రీ మల్లెల దేవేంద్రరావు,** తండ్రి: రామకృష్ణ, డి.నెం.50-96-8/10, ఎంఐజి-39, వుడా లేఅవుట్, నార్త్ ఎక్స్‌టెన్షన్, సీతమ్మధార, విశాఖపట్నం-13 ... **సిడి-5**

**3. రూ.5,50,65,582.93 పై. (తేది.31-03-2021 వరకు వడ్డీ లెక్కించబడినది) + తేది:01-04-2021 నుండి 12%** నెలవారీ వడ్డీలతో కలిపి + రికవరీ ప్రొసిడింగ్స్‌లోని అన్ని రకాల భవిష్య వడ్డీ, వర్తించు ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించవలసియున్నది. తదుపరి వడ్డీ కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు నుండి రికవరీ ప్రొసీడింగ్స్ కొరకు మినహాయించి సంతృప్తి భాగంలో ప్రకారం చెల్లించవలసియున్నది.

4. సర్టిఫికెట్ డెటార్స్ షెడ్యూల్డ్ ఆస్తులు క్రింద తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ ఏర్పరిచిన వెబ్‌సైట్: https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంచే రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు విక్రయించుటకు నిర్ణయించటమైనది. వేలం సమయం ఆటో ఎక్స్‌టెన్షన్ క్లాజు నందు 5 నిముషాలు పొడిగింపుతో సూచించబడినది అనగా వేలం ముగిసే లోగా బిడ్ వేసినట్లయితే ఇ-వేలం ముగింపు సమయం 5 నిమిషాలు పొడిగించబడును. **ఇ-వేలం తేదీ, బిడ్ ఫామ్ దాఖలు చేయు ఆఖరు తేదీ, రిజర్వు ధర, బయానా, బిడ్ పెంచు మొత్తం వేలం సమయం ప్రతి ఐటమ్/షెడ్యూలు దిగువ సూచించటమైనది.**

**ఇ-వేలం తేది.11-11-2022 బిడ్లు దాఖలకు ఆఖరు తేది.09-11-2022 (సా॥4.00 గం॥వరకు)**

| షెడ్యూల్-సి/ ఐటెమ్ | ఫ్లాట్ నెం. | రిజర్వు ధర రూ.లలో | బయానా రూ.లలో | బిడ్డుపెంచవలసిన మొత్తం రూ.లలో | వేలం సమయం |
|---|---|---|---|---|---|
| I | 1/1B** | 30,00,000 | 3,00,000 | 10,000 | ఉ॥11.00 గం॥ల నుండి మ॥12.00 గం॥ల వరకు |
| II | 4/4B | 30,00,000 | 3,00,000 | 10,000 | |
| III | 4/4D** | 20,00,000 | 2,00,000 | 10,000 | |

**వేలం యొక్క సమయం:** వేలం సమయం ఆటో ఎక్స్‌టెన్షన్ క్లాజు నందు 5 నిముషాలు పొడిగింపుతో సూచించబడినది అనగా వేలం ముగిసే లోగా బిడ్‌వేసినట్లయితే ఇ-వేలం ముగింపు సమయం 5 నిమిషాలు పొడిగించబడును.

** **గౌరవనీయమైన అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి కోర్టు, ఏలూరు ముందు ఓ.ఎస్.నెం.15/2014 పెండింగ్‌లో ఉన్న ఫలితాలకు లోబడి ఉంటుంది.**

5. సర్వీసు ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం నందు పాల్గొనవలసిందిగా ప్రజలను ఆహ్వానించడమైనది. సర్వీసు ప్రొవైడర్ వివరములు: **మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఉద్యోగ విహార్, ఫేజ్-2, గల్ఫ్ పెట్రోకెమ్ భవనం, బిల్డింగ్ నెం.301, గుర్గావ్, హర్యానా-122015, ల్యాండ్ లైన్ సపోర్ట్: +91-124-4302000/21/22/23/24,** సంప్రదించవలసిన **వ్యక్తి: పి.ధరణీకృష్ణ,** మొబైల్:**99481 82222,** ఇ-మెయిల్: **andhra@c1india.com.**

6. ఆసక్తి గల బిడ్డర్లు/పాల్గొనువారు ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన నియమ నిబంధనలు పూర్తి వివరాలు కొరకు వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా పరిశీలించవలసినదిగా తెలియజేయడమైనది మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సహాయం, విధానం, ఆన్‌లైన్ శిక్షణ మొదలగు వాటి కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించవలసిందిగా సలహానీయడమైనది.

7. ఆసక్తి గల బిడ్డర్లు/పాల్గొనువారు ఇ.ఎమ్.డి సొమ్మును **ఆర్.టి.జి.యస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా ఇ-ఆక్షన్ కలెక్షన్ అకౌంట్ నెం.31313605026, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB బ్రాంచ్ IFSC Code SBIN0006846**నకు జమ చేయవలెను మరియు బిడ్ ఫారంలను పైన తెలిపిన టేబుల్ నందు గల ఆఖరుతేదీ లోపల ఆన్‌లైన్‌లో పూర్తిచేసిన బిడ్ ఫారమ్సును పాన్‌కార్డు, చిరునామా & ఐడి ప్రూఫ్ మరియు ఇ.ఎమ్.డి డిపాజిట్ ప్రూఫ్ మొదలగునవి దిగువ సంతకం దారునకు రిజిస్టర్డ్ పోస్ట్/స్పీడ్ పోస్ట్/కొరియర్ ద్వారా **తేది.10-11-2022 సా॥4.00 గం॥లలోపు** అందేటట్లు పంపవలెను. పోస్టల్ ఆలస్యమునకు భాధ్యత వహించబడదు. **క్రింది పేర్కొన్న ఆస్తులకు విడివిడిగా బిడ్డు ఫామ్‌తో సహా ఇ.ఎం.డి జమచేసిన రసీదు సమర్పించవలెను.**

8. వేలంలో పాల్గొనుటకు ఆసక్తి గల వారు వేలం నియమ నిబంధనలు, విచారణలు, షెడ్యూలు ఆస్తి తనిఖీ, దస్తావేజులు మరియు ఎన్‌కంబ్రెన్స్ సర్టిఫికేట్స్ పరిశీలించుటకు, షెడ్యూల్ ఆస్తి వివరాలు తెలుసుకొనుటకు **శ్రీ డి.జి.ఎస్.ఆత్రేయ, చీఫ్ మేనేజర్, మొబైల్ నెం.9440201771, 98660 27578, ల్యాండ్ లైన్ నెం.0891-2739126,** బ్రాంచి ఇ-మెయిల్ ఐడి: **sbi.10077@sbi.co.in** వారిని సంప్రదించవలెను.

**షెడ్యూల్**

**ఐటమ్ నెం.1:** 1) పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు, శనివారపుపేట, గవరవరం గ్రామం, న్యూ అశోక్ నగర్ దగ్గర, సమీప డి.నెం.8-133, ఆర్ యస్ నెం.4/1 & 2, ఎల్‌పి నెం.460/1984 యొక్క ప్లాటు నెం.64 & 63 లోని 45 చ॥గ॥ల అవిభాజ్య మరియు అనిర్ధేశపు వాటాతో గల స్థలం అందు శ్రీ రాజ్ ఎన్‌క్లేవ్, మొదటి అంతస్తులో 1640 చ॥అ॥లు (కామన్ ఏరియా మరియు పార్కింగ్ ఏరియాతో కలిపి) పరిధిలో గల ఫ్లాట్ నెం.1బి. **డాక్యుమెంట్ నెం.956/2010, తేది:25-03-2010 ప్రకారం).**

**ఐటమ్ నెం.2:** 4) పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు, శనివారపుపేట, గవరవరం గ్రామం, న్యూ అశోక్ నగర్ దగ్గర, సమీప డి.నెం.8-133, ఆర్ యస్ నెం.4/1 & 2, ఎల్‌పి నెం.460/1984 యొక్క ప్లాటు నెం.64 & 63 లోని 45 చ॥గ॥ల అవిభాజ్య మరియు అనిర్ధేశపు వాటాతో గల స్థలం అందు శ్రీ రాజ్ ఎన్‌క్లేవ్, నాల్గవ అంతస్తులో 1640 చ॥అ॥లు (కామన్ ఏరియా మరియు పార్కింగ్ ఏరియాతో కలిపి) పరిధిలో గల ఫ్లాట్ నెం.4బి. **డాక్యుమెంట్ నెం. 959/2010, తేది:25-03-2010 ప్రకారం).**

**ఐటమ్ నెం.3:** 5) పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు, శనివారపుపేట, గవరవరం గ్రామం, న్యూ అశోక్ నగర్ దగ్గర, సమీప డి.నెం.8-133, ఆర్ యస్ నెం.4/1 & 2, ఎల్‌పి నెం.460/1984 యొక్క ప్లాటు నెం.64 & 63 లోని 25 చ॥గ॥ల అవిభాజ్య మరియు అనిర్ధేశపు వాటాతో గల స్థలం అందు శ్రీ రాజ్ ఎన్‌క్లేవ్, నాల్గవ అంతస్తులో 1110 చ॥అ॥లు (కామన్ ఏరియా మరియు పార్కింగ్ ఏరియాతో కూడిన) పరిధిలో గల ఫ్లాట్ నెం.4డి. **డాక్యుమెంట్ నెం.961/2010, తేది:25-03-2010 ప్రకారం).**

**మొత్తం అపార్ట్‌మెంట్‌కు హద్దులు: తూర్పు:** మెయిన్ రోడ్డు-90 అ॥లు, **దక్షిణం:** రుద్రరాజు లచ్చిరాజు గారి ప్లాటు నెం.65లోని భవనం-72 అ॥లు, **పడమర:** వంకదారు సుకన్య గారి ప్లాటు నెం.53 స్థలం-90 అ॥లు, **ఉత్తరం:** పి.పృథ్వీరాజు గారి ప్లాటు నెం.62లోని స్థలం-70 అ॥లు.

**ప్రతి ఫ్లాట్‌నకు హద్దులు: తూర్పు:** కామన్ కారిడార్, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.

**(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద 30 సెప్టెంబర్, 2022న జారీచేయబడినది).**

సం/- (జి.వాసుదేవరావు)

రికవరీ ఆఫీసర్-I

## గడప గడపకు మన ప్రభుత్వం

**గొలుగొండ, అక్టోబర్ 4 ప్రభాతవార్త**



రావణాపల్లి గ్రామపంచాయితీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విచ్చేసిన నర్సీపట్నం శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర్ గణేష్ ప్రతి ఇంటికి తిరిగి అక్క చెల్లెమ్మలను పలకరించి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు అందరికి అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. మళ్లీ జగనన్న రావాలి ముఖ్యమంత్రిగా పరిపాలన సాగించాలని గణేష్‌తో చెప్పారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ ఎంపీపీ గజ్జలపు మణికుమారి, పార్టీ ప్రెసిడెంట్ లెక్కల సత్యనారాయణ, చోద్యం పిఎసిఎస్ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు, సర్పంచ్ కొల్లు సత్యనారాయణ, గుండుపాల సర్పంచ్ జోగా రామకృష్ణ, కొమిర సర్పంచ్ అల్లు రాజుబాబు, ఎఎల్‌పురం సర్పంచ్ లోచల సుజాత, పుత్తడి గైరం పేట సర్పంచ్ పత్తి రమణ, మండల అధికార ప్రతినిధి జక్కు నాయుడు, సేవాదళ్ సేనాపతి రమేష్, మాజీ పీఎసిఎస్ అధ్యక్షులు కొల్లు అప్పలనాయుడు, గొలుగొండ సర్పంచ్ కసిపల్లి అప్పారావు, కొల్లు బైరాగి, మడగల పైడియ్య, కొల్లు రాము, కొల్లు గంగునాయుడు, కొల్లు చిన తాతలు, కొల్లు లోవరాజు, స్కూల్ చైర్మన్ మురుకుట్టి చిరంజీవి, కొల్లు లోవరాజు చుక్కల దేవా, కొల్లు చిన్నబ్బాయి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు.

## జోగంపేటలో గ్రామసభ

**గొలుగొండ, అక్టోబర్ 4 ప్రభాతవార్త**



జోగంపేట గ్రామపంచాయితీలో సర్పంచ్ జువ్వల లక్ష్మి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామ పంచాయితీలో మౌళిక వసతులు పంచాయితీలో గతంలో చేసిన పనులు ఇప్పుడు చేయవలసిన పనులు అభివృద్ధి పనులపై సమీక్షించారు. అలాగే గ్రామస్తులు గ్రామంలో ఉన్న సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాభివృద్ధిలో గ్రామస్తులు సహకారం తప్పనిసరిగా ఉండాలని ఆమె కోరారు. అలాగే వైస్ ఎంపీపీ జక్కు నాగమణి మాట్లాడుతూ గ్రామంలోని ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు. సచివాలయం సెక్రటరీ జగదీశ్వరి దేవి అగ్రికల్చర్ ఆఫీసర్ సత్యవేణి సచివాలయం వీఆర్వో గోవర్ధన్ టెక్నికల్ అసిస్టెంట్ ప్రసాదు విఆర్‌పి పార్వతి వెల్ఫేర్ అసిస్టెంట్ శేఖరు వైసిపి నాయకులు చిటికెల వరహాలు బాబు జువ్వలదేముడు వైస్ సర్పంచ్ లాలం స్వామి నాయుడు గొలగాన అప్పారావు పంచాడ నాగరాజు, చిట్ల చలపతి సచివాలయ సిబ్బంది వార్డు మెంబర్స్ గ్రామ వాలంటీర్స్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జగన్ మోహన్ రెడ్డే ముఖ్యమంత్రిగా కొనసాగాలి

**జోలాపుట్ దుర్గమ్మకు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్**

**జల్లిపల్లి సుభద్ర పూజలు -వైసీపీ విజయం సాధించాలని ప్రార్థనలు**

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 4 ప్రభాతవార్త**



వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరో 25 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా కొనసాగాలని, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గతానికి మించిన మెజార్టీతో గెలిపొంది అత్యంత ప్రజాదరణ గల సీఎంగా పదవీ బాధ్యతలు చేపట్టాలని కోరుతూ ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరాను పురస్కరించుకొని ఆంధ్ర-ఒడిశా బోర్డర్ జోలాపుట్‌లో మంగళవారం మహిమాన్విత, మహాశక్తి రూపిణి దుర్గమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. చెడుపై విజయం సాధించిన సందర్భంగా దసరాను నిర్వహించుకుంటామని ఆ సందర్భంగా తన విజయంతో దుష్ట పాలనకు చరమగీతం పాడి ప్రజా సంక్షేమ పాలనను తీసుకొచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఓ తరం కాలం పాటు సీఎంగా కొనసాగాలని ఆశించారు. ఈ సారి 175కి 175 స్థానాల్లోనూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించాలని దుర్గమ్మను జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ చూడని ఈ ప్రజా సంక్షేమ పాలనకు దేశ వ్యాప్తంగా ప్రశంసలు లభించడం నిజంగా చాలా సంతోషంగా ఉందని సుభద్ర పేర్కొన్నారు. పేదల మోములో చిరునవ్వులు కనిపించినప్పుడే నిజమైన పాలన అందించినట్టు అవుతుందని మహానేత స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి చెప్పిన మాటకు కట్టుబడి ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నేడు అర్హులైన ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వులు చిందిస్తున్నారని సుభద్ర చెప్పారు. ప్రతి గడపలో పసివాళ్ల దగ్గర నుంచి ముసలివారి వరకూ అందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆమె కొనియాడారు. జగన్‌మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నారని, అసలు మేనిఫెస్టో ఒక భగవద్గీతగా భావించిన ఏకైక వ్యక్తి జగన్‌మోహన్ రెడ్డిని ఆమె తెలిపారు. ప్రజా శ్రేయస్సును కోరుకునే ఇటువంటి ముఖ్యమంత్రి 30 ఏళ్లపాటు అదే పదవిలో ఉంటూ ప్రజలకు సేవలందించాలని ఆశ కోరుకుంటున్నారని సుభద్ర చెప్పారు. జోలాపుట్ సర్పంచ్ నీలా శాంతం, సుజన కోట ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, బీసీ డైరెక్టర్ మణి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం.డి. సులేమాన్, జగబందు, దామోదరం, జయదేవ్, పద్మారెడ్డి, మూర్తి, ప్రసాద్, రాజా, గౌరీ పాల్గొన్నారు.

## నాల్గవ ఏపీ కప్ తైక్వాండో పోటీల్లో పట్టణానికి 7 పతకాలు

**యలమంచిలి, అక్టోబర్ 4 ప్రభాతవార్త**



నెల్లూరులో సెప్టెంబర్ 29 నుంచి అక్టోబర్ రెండో తేదీ వరకు నాలుగు రోజుల పాటు జరిగిన నాల్గవ ఏపీ కప్ తైక్వాండో పోటీల్లో పట్టణ క్రీడాకారులు 7 బంగారు పతకాలు, రెండు రజిత పతకాలు, మరో రెండు కాంస్య పతకాలు సాధించారు. సబ్ జూనియర్ బాలికల విభాగంలో ఎం.హారిత, జూనియర్ విభాగంలో తుంపాల శ్వేత, రొట్ట పల్లవి, ఉండా జయశ్రీ, ఉండ మౌనిక, బాలుర విభాగంలో నరిడ్డి మోహిత్, ఆర్.విష్ణువర్ధన్ బంగారు పతకాలు సాధించగా, ఎల్.లహరి వి.నందకిషోర్ రజిత పతకాలు, ఏ.జస్వంత్, వి.సాయి కాంస్య పతకాలు సాధించారు. మొత్తం ఈ పోటీల్లో 14 మంది క్రీడాకారులు పాల్గొనగా 11 మంది పతకాలు సాధించి యలమంచిలి పేరును రాష్ట్రస్థాయిలో ఇనుమడింపజేశారు. యలమంచిలి సత్య స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన క్రీడాకారులు పతకాలు విజయం సాధించడం పట్ల న్యూ ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.అచ్యుత రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అచ్చెంనాయుడు, ఎంపిపి బోదెపు గోవిందు, మున్సిపల్ వైస్ చైర్మన్లు తోట కూర్మ గుప్త, బెజవాడ నాగేశ్వరరావు, వైసిపి పట్టణ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్య దొరలు క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ 2022లో మున్సిపాలిటీకి 13వ ర్యాంకు

**యలమంచిలి, అక్టోబర్ 4 ప్రభాతవార్త**

యలమంచిలి మున్సిపాలిటీకి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షన్ 2022 మున్సిపాలిటీకి రాష్ట్ర స్థాయిలో 13వ ర్యాంకు, సౌత్ జోన్‌147వ ర్యాంకు పొందిందని శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్ల శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ అవార్డులను 25000-50000 జనాభా గల విభాగంలో అవార్డులు పొందినట్టు తెలియజేశారు. ఈ సందర్భంగా వచ్చే సంవత్సరంలో ఈ ర్యాంకును మరింత మెరుగుపరుచుకోవాలని మొదటి ఐదు స్థానాల్లో యలమంచిలి మున్సిపాలిటీ సంపాదించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి, వైస్‌చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు గుప్త, మున్సిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి తెలియజేశారు. మున్సిపల్ కార్యాలయం సిబ్బంది ప్రజా ఆరోగ్యశాఖ విభాగం శానిటరీ సెక్రటరీలను అభినందించారు.

## శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు

**పీఎం పాలెం, అక్టోబర్ 4 ప్రభాతవార్త**



శిల్పారామం విశాఖపట్నం నందు దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సిద్ధేంద్ర యోగి నాట్యాలయం విశాఖపట్నం వారిచే ప్రత్యేక శాస్త్రీయ, జానపద నృత్యాలు ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. బుధవారం 5 అక్టోబర్న విజయదశమి సందర్భంగా జోష్ డాన్స్ అకాడమీ విశాఖపట్నం వారిచే ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడునని తెలిపారు.

## జంపపాలెంలో కబడ్డీ పోటీలు

**యలమంచిలి, అక్టోబర్ 4 ప్రభాతవార్త**

జంపపాలెం గ్రామంలో ఈ నెల 6న గ్రామ దేవత మరిడిమాంబ అమ్మవారి పండుగ సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలలో మొదటి రోజు సోమవరం, గణపర్తి, ఏనుగుతుని, గ్రామాలకు చెందిన జట్లులు పాల్గొనగా గణపర్తి జట్టు లీడ్ సాధించినట్లు తెలిపారు. ఈ పోటీల్లో వివిధ గ్రామాలకు చెందిన జట్లు పాల్గొననున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శిలపరశెట్టి దేవకీ నాయుడు, మాజీ సర్పంచ్ యల్లపు శ్రీరాములు, జనసేన పార్టీ నాయకులు టెక్కలి తాతారావు, శిలపరశెట్టి శ్రీను, పొలమరశెట్టి వెంకట్ పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో మండల కమిటీ సమావేశం

**యలమంచిలి, అక్టోబర్ 4 ప్రభాతవార్త**



మండల కేంద్రంలో స్థానిక తుఫాన్ బిల్డింగ్ వద్ద సిఐటియు మండల అధ్యక్షుడు బద్ది భాస్కరరావు అధ్యక్షతన మంగళవారం నాడు మండల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి దేముడు నాయుడు మాట్లాడుతూ నేవల్ బేస్ నిర్మాణంలో వేలాది మంది కార్మికులు నిర్మాణ పనులు చేస్తున్నారని వారికి పండుగ సందర్భంగా 20 వేలు బోనస్ నగదును ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కార్మికులతో 12 గం.లు పనిచేయించుకుని 8 గం.లు జీతం మాత్రమే యాజమాన్యాలు చెలిస్తున్నాయన్నారు. కనీసం దసరా, దీపావళి పండుగలకు కార్మికులు యాజమాన్యాలుపై ఒత్తిడి తెచ్చి బోనస్ సాధించుకోవాలని విజ్ఞప్తి చేశారు. బోనస్, కనీస వేతనం, అదనపు పనికి అదనపు జీతం ఇవ్వకపోతే యూనియన్ లేబర్ అధికారులకు తెలియజేస్తామని దేముడునాయుడు అన్నారు. సిఐటియు నాయకులు సిహెచ్. గంగరాజు, బి.నానాజీ, వరహాలరావు. సిహెచ్.నూకన్న,రాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**పిఎం పాలెం, అక్టోబర్ 4 ప్రభాతవార్త**



గాంధీ జయంతి సందర్భంగా బిజెపి జీ.వీ.ఎం.సీ 42,43,44 బిజెపి మండల అధ్యక్షులు మోకిన సత్తి బాబు ఆధ్వర్యంలో అక్కయ్యపాలెం సంగం ఆఫీస్ జంక్షన్‌లో గల, ఎస్వి మెడికల్ షాప్‌లో జరిగిన వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ముందుగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఇందులో స్త్రీ వైద్య నిపుణులు లూసీ, జనరల్ వైద్య నిపుణులు సామాజిక ప్రజా వైద్యులు డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ లక్ష్మి రేష్మా, డాక్టర్ విజయ కుమారి, డాక్టర్ గ్రీహిత తదితర వైద్యులు అధిక సంఖ్యలో వచ్చిన ప్రజలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వచ్చిన వైద్యులకు మోకిన సత్తి బాబు, పరుశురాం శాలువాతో సత్కరించారు. ఈ వైద్య శిబిరానికి ఎస్‌విఎన్ మెడికల్ అధినేత శ్రీనివాసరావు తగిన సహాయ సహకారాలు అందించారు.

## టీడీపీ సెక్రటరీగా నాగోతి సూర్యప్రకాష్

**పిఎం పాలెం, అక్టోబర్ 4 ప్రభాతవార్త**



మధురవాడ సీనియర్ టీడీపీ లీడర్ నాగోతి సూర్య ప్రకాష్‌ని విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గానికి టీడీపీ సెక్రటరీగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ లీడర్లు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సూర్య ప్రకాష్ తెలుగు దేశం పార్టీకి విశేష సేవలందించారని తెలిపారు.

## ఘనంగా భారీ అన్నసమారాధన

**భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం -వివిధ రకాల వంటకాలతో భక్తులకు ప్రసాదం -శ్రీ దుర్గాదేవి అవతారంలో దర్శనమిచ్చిన విజయదుర్గాదేవి అమ్మవారు**

**పీఎం పాలెం అక్టోబర్ 4 ప్రభాతవార్త**



శ్రీ విజయదుర్గా దేవి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఆలయ ధర్మకర్తలు బంగారు సుబ్బారావు, లక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో జరుగుతున్న వేడుకల్లో భాగంగా సోమవారం భారీ అన్న సమారాధన నిర్వహించారు. తొలుత శ్రీ దుర్గాదేవి అవతారంలో ఉన్న అమ్మవారికి పూజలు నిర్వహించి మహానివేదన సమర్పించారు. అనంతరం భారీ అన్నసమారాధనకు పోటెత్తిన భక్తులకు వివిధ రకాల వంటకాలను వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు బంగారు ప్రకాష్, బంగారు అశోక్ కుమార్, తెంటు అజయ్ కుమార్, తెంటు మాధవి, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు వట్టికుల నాగమ్మ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కోరాడ, పల్లాను కలిసిన టీడీపీ కార్యకర్తలు

**పిఎం పాలెం, అక్టోబర్ 4 ప్రభాతవార్త**



విశాఖ పార్లమెంటరీ కార్యవర్గంలో వైస్ ప్రెసిడెంట్, సెక్రటరీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ, స్పోక్స్ పర్సన్‌లుగా వివిధ పదవులు స్వీకరించిన సందర్భంగా మర్యాద పూర్వకంగా భీమునిపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబుని, విశాఖ పార్లమెంటరీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుని కలిసి బోయి వెంకట రమణ, పిట్ట సురేష్, దొరబాబు, చిలకా నర్సింగరావు, నాగోతి సూర్యప్రకాష్, జోగ ముత్యాలరావు, చోడిపిల్లి నారాయణరావు తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం అధినేత ఆదేశాలు పాటిస్తూ పార్టీ అభివృద్ధికి తమ శాయశక్తులా కృషి చేస్తామని తెలియజేశారు.

## వేములపూడి జూనియర్ కళాశాలలో నాడు నేడు పనులు

**నర్సీపట్నం, అక్టోబర్ 4 ప్రభాతవార్త**



నర్సీపట్నం మండలం వేములపూడి జూనియర్ కళాశాలలో నాడు నేడు పనులు చేపట్టడం కోసం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ శంకు స్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్సార్ క్లినిక్ పట్ల అప్రమత్తంగా ఉండండి : ప్రోగ్రాం అధికారి అచ్యుత్ కుమారి

**మాడుగుల అక్టోబర్ 4 ప్రభాతవార్త**



గ్రామీణ ప్రాంత ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించేందుకు ఈనెల 15వ తేదీ నుంచి ట్రైలరన్‌గా ప్రారంభం కానున్న వైయస్సార్ హెల్త్ క్లినికల్ పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారిని డాక్టర్ అచ్యుత్ కుమారి ఆదేశించారు. మంగళవారం మాడుగుల మండలం కేజే పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించినమే ఆరోగ్య కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేజీ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 8 హెల్త్ క్లినిక్లు ఏర్పాటు అవుతున్నాయని చెప్పారు. వీటి నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు ఎదురవకొండ సిబ్బంది అంతా అప్రమత్తం అవ్వాలని సూచించారు. అలాగే సీజనల్ వ్యాధులు పట్ల కూడా ఆరోగ్య ఆశ కార్యకర్తలు మరింతగా ఉండాలని, ఎప్పటికప్పుడు ప్రజల ఆరోగ్యం గురించి తెలుసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పీహెచ్సీ పరిధిలో అమలవుతున్న సిడిఎన్‌సిడి, ఆర్‌సిహెచ్ పోర్టల్, ఏఎంబి, కోవిడ్ వాక్సినేషన్, పాఠశాల ఆరోగ్య కార్యక్రమం, కుటుంబ ఆరోగ్య కార్యక్రమం, హెచ్‌బిఎంసి వంటి వాటిపై సమీక్ష జరిపారు. ముఖ్యంగా ఆరోగ్య ఆశా కార్యకర్తలు మరింత అభివృద్ధి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ప్రసాద్ పాత్రుడు, పి హెచ్ సి హెచ్ ఎస్ పి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బకాయి సొమ్ము వెంటనే చెల్లించాలి : సిఐటియు

**చింతపల్లి(నర్సీపట్నం) అక్టోబర్ 4 ప్రభాతవార్త**



ఆశ, సిహెచ్‌డబ్ల్యూలకు రెండేళ్లుగా బకాయి పడ్డ సొమ్ము వెంటనే చెల్లించాలని సిఐటియు నాయకులు పాంగి ధనుంజయ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆశ డే సందర్భంగా మండలంలోని లమ్మసింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆయన సి హెచ్ డబ్ల్యూ,ఆశ వర్కర్ల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రెండేళ్లుగా బకాయిపడ్డ పల్స్ పోలియో డబ్బులు ఇప్పటివరకు ఇవ్వలేదని తెలియజేశారు. సిఐటియు ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రం ఎదురుగా ఆశ, సిహెచ్ డబ్ల్యులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు నెలల నుంచి స్థానిక లంబసింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి మారెమ్మను ఈ విషయంపై సంప్రదించగా డబ్బులు ఉన్నాయి.కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల ఇవ్వలేకపోతున్నామని, తొందరలోనే చెల్లిస్తామని చెప్పి మూడు నెలల తర్వాత ఆ డబ్బులు వెనక్కి వెళ్లిపోయాయని, మరోసారి ప్రభుత్వం నిధులు విడుదల చేస్తే తప్ప ఇవ్వలేమని చెప్పడంతో అనుమానం కలుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడా పల్స్ పోలియో డబ్బులు ఆగలేదన్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లా లంబసింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాత్రమే ఎందుకు డబ్బులు వెనక్కి వెళ్తాయని ఆయన ప్రశ్నించారు.వైద్య ఆరోగ్య ఉన్నతాధికారులు స్పందించి లంబసింగి ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి మారెమ్మపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.పల్స్ పోలియో డబ్బులు నిజంగా ప్రభుత్వం వెనక్కి తీసుకున్నదా? దుర్వినియోగం జరిగిందా? విచారణ చేపట్టి కష్టపడినటువంటి ఆశ, సిహెచ్ డబ్ల్యులకు రావలసిన సుమారు లక్ష రూపాయల సొమ్మును చెల్లించాలని లేనిపక్షంలో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఆశ, సిహెచ్‌డబ్ల్యూల యూనియన్ నాయకులు లక్ష్మి, కాకి భానుమతి, విజయ, సుభద్ర, తులసి తదితర ఆశ, సిహెచ్‌డబ్ల్యూలు పాల్గొన్నారు.

## సంక్షేమ సంస్కరణలతోనే పేదల ఆర్థిక పురోభివృద్ధి

**ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి**

**పాడేరు, అక్టోబర్4, ప్రభాతవార్త**





సంక్షేమ సంస్కరణలతోనే పేదల ఆర్థిక పురోభివృద్ధి సాధ్యమవుతుందని పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమ పాలనతో విప్లవం వచ్చిందని అది కేవలం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డితోనే సాధ్యమైందని భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. పాడేరు మండలం లగిశపల్లి గ్రామ సచివాలయం పరిధిలోని కాడెలి, వర్తనాపల్లి గ్రామాలలో మంగళవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రతి గడపకూ తిరుగుతూ ఈ మూడేళ్ల కాలం ప్రభుత్వం అందించి సంక్షేమ పథకాల గురించి వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశ చరిత్రలోనే రాష్ట్రంల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనకు ప్రశంసలు లభిస్తున్నాయని ఆమె తెలిపారు. మొత్తంగా 218 గడపలను భాగ్యలక్ష్మి సందర్శిం చారు. సమస్యలను తెలుసుకుంటూ అవ్వతాతలతో మాట్లాడుతూ ముందుకు సాగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రజ లంతా సిద్ధంగా ఉన్నారని భాగ్యలక్ష్మి స్పష్టం చేశారు. ఎంపీపీ సొన్నరి రత్న కుమారి, స్థానిక సర్పంచ్ వనుగు బసవన్న దొర, వైస్ సర్పంచ్ పి.బుల్లేశ్వరి, లగిశపల్లి సర్పంచ్ లకే పార్వతమ్మ, మాజీ సర్పంచ్ దశమూర్తి, వ్యవసాయ సలహా మండల చైర్మన్ ఎం.సరస్వతి, వార్డు మెంబర్లు భారతి, కె. ప్రభావతి ఎంపీటీసీ లకే రామకృష్ణ పాత్రుడు, నాయకులు లక్ష్మి కొండమ్మ, ఊర్వశి రాణి, కూడా సుశీల, లకే వేమలింగంపాత్రుడు, సుదర్శన్, గబ్బడ రాజారావు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ విజయాలు చేకూరాలి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**పాడేరు, అక్టోబర్ 4 ప్రభాతవార్త**



జిల్లాలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, వారు చేపట్టిన పనులన్నిటిలో విజయాలు చేకూరాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆకాంక్షించారు. బుధవారం విజయ దశమి సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. రాముడు రావణుని పై గెలిచిన సందర్భాన్ని పురష్కరించుకొని ఆశ్వయుజ మాసం దశమి రోజున దశరా పండుగ జరుపుకోవటం ఆనవాయితీగా వస్తోందన్నారు. అదేవిధంగా, పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు. కావున ఆయుధ పూజగా ప్రజలు వాహనాలకు పూజలు నిర్వహించటం జరుగుతోందని కలెక్టర్ వివరించారు.

## కనకదుర్గ అవతారంలో వాసవి మాత

**మాడుగుల అక్టోబర్ 4 ప్రభాతవార్త**



విజయదశమి ఉత్సవంలో భాగంగా మాడుగుల వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలలో 9వ రోజున మంగళవారం అమ్మవారు శ్రీ కనకదుర్గ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని గాజులతో అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు కుంకుమ పూజలు నిర్వహిం చారు. అనేకమంది భక్తులు పాల్గొని దర్శించుకుని తీర్థప్రసా దాలు స్వీకరించారు. విజయదశమి సందర్భంగా బుధవారం ఉదయం వాసవి మాత ఆలయంలో హోమాధి కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ తెలిపింది.

## మాడుగుల మండలంలో 6 వేలు పశువులకు వ్యాధి నిరోధక టీకాలు


**మాడుగుల అక్టోబర్ 4 ప్రభాతవార్త**



మాడుగుల మండలంలో ఇప్పటి వరకు వివిధ గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో పశువులకు 6050 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేసినట్టు మాడుగుల ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ వి.చిట్టినాయుడు తెలిపారు. మంగళవారం మాడుగుల మండలంలో జరుగుతున్న లంపి స్కిన్ వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని వివిధ గ్రామాల్లో ఆయన ఆకస్మిక పరిశీలన జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపాడి రైతు తమ పశువులకు లంపి స్కిన్ వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని సూచించారు. అలాగే పశువులకు జ్వరం కానీ దద్దుర్లు వంటివి గాని వస్తే దగ్గర్లో గల పశు వైద్య కేంద్రాన్ని గాని, పశుసంవర్ధక శాఖ సహాయకులను గాని సంప్రదించాలని రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన చెప్పారు అలాగే కొన్నాళ్లపాటు సంతలలో పశు క్రయవిక్రయాలు జరపరాదన్నారు. ఈ సందర్భంగా ఆయన ఎల్ పొన్నవోలు, జేడీపేట, డి గోతికాడ, చింతలూరు గ్రామంలో జరుగుతున్న లంపి స్కిన్ వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని పరిశీలించారు. అలాగే మండలంలో జాలంపల్లి, పెద్ద గోర్రిగెడ్డ, సంగ్యం గ్రామాల్లో కూడా మంగళవారం వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని నిర్వహించారు. మొత్తం ఏడు గ్రామాల్లో 500 పశువులకు వ్యాధి నిరోధకలు వేసినట్టు ఏది చెప్పారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారి సిహెచ్ సత్యం, పశుసంవర్ధక శాఖ సహాయకులు శ్రీను, చంద్ర, శివ, గోపాల్ మిత్ర కన్నయ్య పడాల్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విజయదశమి ఏర్పాట్లు పూర్తి

**మాడుగుల అక్టోబర్ 4 ప్రభాతవార్త**



విజయదశమి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. మాడుగుల బస్టాండ్ ఆవరణలో గల దేవి ఆడిటోరియంలో మాడుగుల మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 26వ తేదీ నుంచి దేవీ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు కూడా ఆలయంలో వివిధ రకాల పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆలయ అర్చకుడు నున్న శ్రీనివాస చార్యులు ఆధ్వర్యంలో పూజాది కార్యక్రమాలు చేపడుతున్నారు. అలాగే ప్రతిరోజు రాత్రి సమయంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. గత రెండేళ్లుగా కరోనా మూలంగా దసరా ఉత్సవాలు నామమాత్రంగా నిర్వహిస్తుండగా ఈ ఏడాది మాత్రం కాస్త ఘనంగా నిర్వహిస్తున్నారు. బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో విద్యుదీకరణ చేపట్టారు. బుధవారం విజయదశమి సందర్భంగా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఉదయం ఐదు గంటలకు కమిటీ గౌరవ అధ్యక్షుడు ఎస్ శ్రీనివాసరావు దంపతుల తొలిపూజ కార్యక్రమం ద్వారా ఉత్సవ ప్రారంభిస్తారు. భక్తులకు ఎటువంటి ఆ సౌకర్యం కలగకుండా తగు చర్యలు చేపట్టారు. ఈ ఉత్సవాలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, ఐటీ మంత్రి గుడివాడ అమర్నాథ్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు బి సెట్టి సత్యవతి తదితరులు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని కమిటీ తెలిపింది. ఉత్సవాలు సందర్భంగా ఇటువంటి ఇబ్బందులు ఎదురవకుండా పోలీస్ బందోబస్తు కూడా ఏర్పాటు చేశారు. గ్రామంలో పలుచోట్ల వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. మొత్తం మీద దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు అని ఏర్పాటు చేశారు.

## ఎఎన్ఎం ఆశా వర్కర్ స్పెన్షన్‌ను రద్దు చేయాలి



పాడేరు, అక్టోబర్4, ప్రభాతవార్త

మినుములూరు పి.హెచ్.సిలో పనిచేస్తున్న ఎఎన్ఎం ఆశా వర్కర్ స్పెన్షన్‌ను రద్దు చేస్తూ విధుల్లోక తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మినుములూరు పిహెచ్‌సి వద్ద ఆశాడేను బహిష్కరించిన ఆశా కార్మికులు ఆందోళన చేపట్టారు. మంగళవారం ఈ ధర్నా ఉద్దేశించి సిటు జిల్లా కార్యదర్శి ఎల్.సుందరరావు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం, మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గిరిజన గర్భిణీ మహిళ కిల్లో దివ్య రాణి భర్త వినోద్ కుమార్ 9 సెప్టెంబర్ న పాడేరు జిల్లా ఆస్పత్రిలో వైద్యం అందించి విశాఖపట్నం కెజిహెచ్‌కు తరలించి ఈ క్రమంలో మార్గమధ్యంలో మృతి చెందింది. గర్భిణి మృతికి బాధ్యులను చేస్తూ స్థానిక ఎఎన్ఎం మండి బుజ్జి, ఆశ కార్యకర్త పూజారి అనూషను తేదీ 30 సెప్టెంబర్ న సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. మృతి చెందిన గర్భిణీ కీల్లో దివ్య రాణి సబ్ సెంటర్ స్థాయిలో సంపూర్ణమైన వైద్యము సిబ్బంది అందించారు. ఏడవ నెల గర్భిణిగా ఉన్నప్పుడు తేదీ 9 సెప్టెంబర్‌ను మినుములూరు పిహెచ్సి వద్ద వైద్యం నిమిత్తం వెళ్లగా హైరిస్క్ ప్రెగ్నెన్సీగా నిర్ధారణ అయింది. హైబీపీ నివారణకు వైద్యం డాక్టర్ చెయ్యకుండా కేవలం ఐరన్ మందులు మాత్రమే ఇచ్చి గర్భిణీ ఇంటికి పంపించారు. హైరిస్క్ ప్రెగ్నెన్సీ విషయంలో మినుములూరు పిహెచ్సి డాక్టర్, సిబ్బంది నుండి కొత్త పాడేరు సబ్ సెంటర్‌కు ఎటువంటి సమాచారం అందించలేదు. కిలో దివ్య రాణి పురిటి నొప్పులు రావడంతో 8 సెప్టెంబర్ రాత్రి 12 గం.లకు పాడేరు జిల్లా ఆస్పత్రిలో ఆశ కార్యకర్త అడ్మిట్ చేశారు. అడ్మిట్ విషయం తెలుసుకున్న ఏఎన్ఎం మండి బుజ్జి సెప్టెంబర్ 9 ఉదయం 2 గం.లకు ఆసుపత్రిలో వెళ్లి వైద్యం నిమిత్తం సిబ్బందితో చర్చించారు. వైద్యం అందించడానికి ఉదయం నాలుగు గంటల వరకు డాక్టర్ అందుబాటులో లేకపోవడంతో మెరుగైన వైద్యం ఆలస్యం అయింది. హైరిస్కు కావడంతో విశాఖపట్నం కెజిహెచ్‌కు పాడేరు జిల్లా ఆసుపత్రి నుండి తరలించగా మార్గ మధ్యలో మరణించింది. మృతి బాధ్యులు చేస్తూ ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు 14 సెప్టెంబర్ వైద్య ఆరోగ్య జారీచేసిన మెమోపై వ్రత పూర్వకంగా సమాధానం సమర్పించిన అనంతరం 14 సెప్టెంబర్‌న సస్పెండ్ చేశారు. ఏఎన్ఎం మండి బుజ్జి మినుములూరు డాక్టర్ వద్ద 7 సెప్టెంబర్‌న సెలవు మంజూరు చేయించుకుని 8 సెప్టెంబర్ నుండి 9 సెప్టెంబర్ వరకు సెలవులో ఉన్నారు. ఏఎన్ఎం విధులకు లుక్ ఆఫ్టర్‌గా స్థానిక సచివాలయం ఎఎన్ఎంకు అప్పగించడమైనది. సబ్ సెంటర్ పరిధిలో స్థానికులకు వైద్యం అందించడానికి ఎంఎల్‌హెచ్‌పి సచివాలయం ఏఎన్ఎ, హెల్త్ అసిస్టెంట్‌లు ఉన్నారు. గర్భిణీ కిలో దివ్య రాణి మృతిపై సమగ్ర విచారణ నిర్వహించకుండా ఏఎన్ఎం, ఆశా కార్యకర్తను సస్పెండ్ చేయడం కక్ష సాధింపు చర్యగా భావిస్తున్నామని అన్నారు. కావున తక్షణమే సస్పెన్షన్ రద్దు చేసి ఏఎన్ఎం, ఆశను విధుల్లోకి తీసుకోవాలి.అనంతరం ఆశా కార్యకర్తలు అందరూ ఆశాడేను బహిష్కరించడం జరిగింది. సమస్య పరిష్కారం చెయ్యకపోతే ఆశా ఇతర కార్మికులందరూ కలిసి ఏడవ తారీకు ఐటిడిఏ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి ఆశ రాష్ట్ర అధ్యక్షులు, వై.మంగమ్మ, పార్వతి, కాంతమ్మ, శివ రత్నం, కార్మికులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో లోపాలుంటే వేటు తప్పదు

మాడుగుల అక్టోబర్ 4 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమం కోరి ప్రజలు చెంతకే పాలన సాగించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటుచేసిన వాలంటరీ వ్యవస్థ ఆదర్శంగా పనిచేస్తుందని, అలాంటి వ్యవస్థలో పనిచేస్తున్న వాలంటీర్లు వీధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదని ఎండిఓ పి మీనా కుమారి హెచ్చరించారు. మంగళవారం మాడుగుల మండలం శంకరం పంచాయతీలో ఉల్లి కమలావతి అనే యువతిని వాలంటరీగా నియమిస్తూ గ్రామ సర్పంచ్ రమేష్ సమక్షంలో నియామక పత్రాలు అందజేశారు. సందర్భంగా మాట్లాడుతూ పిలిచి ఉద్యోగాలు ఇస్తున్న ఈ ప్రభుత్వంలో వచ్చిన అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని లోపాలు చేసుకుంటే వేటు తప్పదన్నారు. ఇప్పటికే పలు తోటల నుంచి వాలంటీర్ల పై ఫిర్యాదు నేపథ్యంలో విధులు సక్రమంగా నిర్వహించుకోవాలని సూచించారు. వివిధ కారణాలతో వాలంటరీ ఉద్యోగాలు వదిలిపెడుతున్న వారి స్థానంలో కొత్తవారిని నియమిస్తున్నట్లు తెలిపారు.

## డా.కుప్పిలి సురేష్ బాబుకు మహాత్మా గాంధీ నేషనల్ అవార్డ్

పిఎం పాలెం, అక్టోబర్ 4 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లాకు చెందిన ప్రముఖ సామాజిక వైద్యులు డా.కుప్పిలి సురేష్‌బాబు నిర్వహించిన అనేక ఉచిత వైద్య శిబిరాలు, వృద్ధాశ్రమ వైద్య సేవలు, గిరిజన ప్రాంతాల వైద్యం, కోవిడ్ సమయంలో అందించిన ప్రత్యేక వైద్య సేవలు గుర్తించి ప్రకాశం జిల్లా మార్కాపురం నకు చెందిన కేంద్రంగా పని చేస్తున్న ఆదరణ వెల్ఫేర్ సొసైటీ వారు డాక్టర్ సురేష్‌కు మహాత్మా గాంధీ నేషనల్ అవార్డ్ 2022 ఇచ్చి ఘనంగా సత్కరించారు.

## యండపల్లివలసలో ఘనంగా అన్న సమారాధన

అరకులోయ అక్టోబర్ 4 ప్రభాతవార్త



అరకులోయ మండలంలోని యండపల్లి వలస గ్రామంలో రైల్వే కార్మికులు ఆధ్వర్యంలో శ్రీదుర్గా దేవి శరన్నవరాత్రి పూజ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా మంగళవారం ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో సుమారు 15 వందల మంది భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఇదిలా ఉండగా శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి ప్రతిరోజు ప్రత్యేక పూజలు జరుగుతున్నాయి.

## భక్తి పేరుతో మూఢనమ్మకాల జోలికి వెళ్ళకండి : గురుభవానీ రాంబాబు



నక్కపల్లి, అక్టోబరు 4 ప్రభాతవార్త

అయ్యప్ప, శివ, భవాని దీక్షలు చేపట్టే భక్తులు హిందూ ధర్మ పరిరక్షణ ప్రచారంలో ప్రధాన భూమిక పోషిస్తున్నారని, దీక్షా పరులు ఎంతో సగర్వంగా చెప్పుకోవచ్చునని సీనియర్ గురుభవానీ దవరసింగి రాంబాబు అన్నారు. సోమవారం రాత్రి నక్కపల్లి మండలం చిన దొడ్డిగల్లు గ్రామంలో నిర్వహించిన దుర్గామాత అంబలం పూజకు విశేషంగా భక్తులు దీక్షా పరులు హాజరయ్యారు. సందర్భంగా గురు భవాని రాంబాబు మాట్లాడుతూ భక్తి వేరు మూఢనమ్మకం వేరన్నారు. దీక్షలు వల్ల మనిషికి సత్వ గుణం అలవడుతుందని, ప్రశాంతత లభిస్తుందని దీక్షల వెనుక ఎన్నో ఆరోగ్య సూత్రాలు దాగి ఉన్నాయని చెప్పారు. దీక్షా పరులు మూఢనమ్మకాలను వీడాలని, దీక్ష చేసిన (విస్తర్లను) ఎంగిలి ఆకులను చెరువులు కాలువలు నదుల్లో కలపడం దోషమని, దీనివల్ల పుణ్య జలాలు కలుషితమవుతాయని చెప్పారు. అదేవిధంగా దీక్షలు చేసేటప్పుడు, పూజలు చేసేటప్పుడు తడి వస్త్రాలు ధరించకూడదన్నారు. ప్రతిరోజు పరిమితమైన స్థాయిలోనే సాత్వికాహారం దీక్షపరులు తీసుకోవాలన్నారు. దీక్ష అంటే అరిషడ్వర్గాలను జయించడం, ఇంద్రియాలను అదుపులో పెట్టుకోగలగాలన్నారు. ఆ మేరకు గురువుల పర్యవేక్షణలో నిరంతరం సాధన చేయాలని సూచించారు. కేవలం మొక్కుబడిగా పూజా కార్యక్రమాలు చేయడం వల్ల ఫలితం ఉండదు అన్నారు. యదార్థం తెలుసుకోగలిగే ప్రయత్నం సాధన ద్వారా సాధ్యమవుతుందన్నారు. అమ్మవారి పూజకు ఉపయోగించే పూజా ద్రవ్యాల్లో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని ,అందుచేత అమ్మవారి భక్తులకు కరోనా ఎటువంటి నష్టం జరగలేదు అనడానికి అదొక నిదర్శనం అన్నారు.

## గజ వాహనంపై స్వామి వారి రాత్రి తిరువీధి సేవ

### ఘనంగా జరిగిన మృగవేట ఉత్సవం

నక్కపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో స్వయం వ్యక్తంగా వేంచేసి ఉన్న శ్రీకల్కి వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవ మహోత్సవాలలో భాగంగా తొమ్మిదవ రోజు మంగళవారం సాయంత్రం మృగవేట ఉత్సవంలో భాగంగా గజ వాహనంపై స్వామి వారి గ్రామ తిరువీధి సేవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆలయంలో ఉదయం నిత్య కార్యక్రమాలు పూర్తి చేసిన తర్వాత బాలభోగ నివేదనలు విశేష హోమములు నిర్వహించిన తర్వాత సుదర్శన పెరుమాళ్లను చిన్న పల్లకిలో వేంచేపు చేసి తిరువీధి సేవతో ఆలయంలోనూ గ్రామంలోనూ అష్టదిక్పాలకులకు బలిహరణలు పూర్తి చేశారు. శాత్తుమొరై, తీర్థ గోష్టి, ప్రసాద వినియోగం జరిగింది. తరువాత ద్రవిడ వేద దివ్య ప్రబంధ పారాయణ, రాజభోగం నివేదన తీర్థ గోష్టి నిర్వహించారు. సాయంత్రం నిత్య కార్యక్రమాలు పూర్తి చేసి విశేష ప్రసాద నివేదనలు చేసిన తర్వాత తాత్కాలిక యాగశాలలో ప్రత్యేక హోమం నిర్వహించారు. తరువాత శ్రీ సుదర్శన్ పెరుమాళ్లను పల్లకీలో వేంచేపు చేసి తిరువీధి సేవతో ఆలయంలోనూ గ్రామంలోనూ అష్టదిక్పాలకులకు బలిహరణలు నిర్వహించారు. గోదావరి అమ్మవారి సన్నిధిలో లక్ష్మి సహస్రనామ కుంకుమార్చన ప్రసాద నివేదనలు తీర్థ గోష్టి ప్రసాద వినియోగం నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి వారిని గజ వాహనంపై అధిష్టింప చేసి బంధుర సరస్సు (పుష్కరిణి) వద్ద గల లంక వారి మండపంలో స్వామి వారి ఉత్సవమూర్తులను ఆలయ అర్చకులు వేంచేపు చేసి విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, స్వామి వారు వేటకు వెళ్ళు ఉత్సవాన్ని నిర్వహించారు. తరువాత గజవాహనంపై గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు, అర్చకులు సంకర్షణపల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు, పీసపాటి వేంకట శేషాచార్యులు, నవీన్, మహేష్ గ్రామానికి చెందిన నండూరి రాజగోపాలాచార్యులు, శివాలయం చైర్మన్ చెరుకూరి వేంకటేశ్వర రావు, యు.వి.శ్రీనివాసరావు, రేజేటి శింగరాచార్యులు, దవరశింగి సన్యాశిరావు, సిద్దబత్తుల కృష్ణ పలువురు భక్తులు పాల్గొన్నారు. ఆలయంలో ఉదయం పురాణ ప్రవచనం సాయంత్రం అన్నమయ్య ప్రాజెక్టు, హిందూ ధర్మ ప్రచార పరిషత్తు వారి సంయుక్త ఆధ్వర్యంలో హరికథలు, భజనలు, కోలాటాలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం సాయంత్రం మృగవేట కార్యక్రమం అనంతరం గజవాహనసేవ నిర్వహించడం జరుగుతుందని అర్చకులు వరప్రసాదాచార్యులు చెప్పారు.

## చినదొడ్డిగల్లులో వైభవంగా దుర్గమ్మ అంబలం పూజ

నక్కపల్లి, అక్టోబరు4 ప్రభాతవార్త

నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు గ్రామంలో సోమవారం రాత్రి దుర్గా భవానీ అంబలం పూజ కన్నుల పండువగా జరిగింది. డప్పులతో ప్రత్యేకంగా నిర్మించినటువంటి అంబలం భక్తులను విశేషంగా ఆకర్షించింది. ఉపమాక గ్రామానికి చెందిన సీనియర్ గురుభవాని దవరసింగి రాంబాబు శాస్త్రోక్తంగా అమ్మవారి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.గణపతి, పరమేశ్వరుడు, దుర్గా మాత అష్టోత్తర శతనామావళి చేశారు.గురు భవానీ చెప్పినఅమ్మవారి శరణు ఘోష భక్తులను తన్మయత్వానికి గురిచేసింది. ఈ సందర్భంగా దుర్గామాత దీక్షలు, ఆధ్యాత్మిక భావాల వల్ల కలిగే ప్రయోజనాల గురించి రాంబాబు వివరించారు. భక్తి మార్గంలో మూఢనమ్మకాల జోలికి వెళ్లకూడదని సూచించారు. భవానీ,అయ్యప్ప, శివ దీక్షాపరులు భిక్ష చేసిన తరువాత విస్తర్లను గంగలో కలపకూడదని దానివల్ల నీటి కాలుష్యం పెరుగుతుందని నీరు పాడైపోతుందని చెప్పారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో తన వంతు సహకారం అందిస్తున్న ఇదే గ్రామానికి చెందిన పాలూరి శ్రీనివాసరావును గురు భవాని రాంబాబు సత్కరించారు. చినదొడ్డిగల్లు గ్రామం, అదేవిధంగా భవానీ దీక్షా పరులు తరఫున గురు భవానీ రాంబాబును దుశ్శాలువతో సత్కరించారు. రాంబాబు గురు భవానీ పలువురికి రుద్రాక్షలు పంపిణీ చేశారు.



## మహిషాసుర మర్ధిని అలంకరణలో దుర్గమ్మ

మాధవధార, అక్టోబర్ 4 ప్రభాతవార్త

మాధవధార సీతన్న గార్డెన్స్‌లో సర్జీయ సనపల సేతా రామాంజనేయులు నిర్మించిన దుర్గా గాయత్రి సహిత శ్రీ కనక మహాలక్ష్మి అమ్మ వారి ఆలయంలో మంగళవారం మహిషాసుర మర్ధిని అలం కరణలో పూజలు అందుకున్నారు. దుర్గమ్మ సాక్షాత్ ఇంద్ర కీలాద్రినీ తలపించే రీతిలో ఇక్కడ నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి. ప్రతీ రోజూ భక్తులకు మంచి మధురానుభూతి కలిగే విధంగా అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రశంసలు పొందుతున్నారు. ఆలయ ధర్మ కర్త కీర్తి, ఎంతో చిత్తశుద్ధితో త్రికరణ శుద్ధిగా తన తండ్రి ఆశయ సాధనలో భాగంగా ఆలయ నిర్వహణ బాధ్యతలు చేపట్టిన యువకుడు కీర్తి, నవరాత్రి ఉత్సవాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించి గ్రామస్థులు మన్ననలు పొందారు. ఎంతో మంది ప్రము ఖులు మరోవైపు భక్తులరాకతో ఈ ప్రాంతంలో సందడి నెలకొంది. ఉత్సవాలు సమర్థవంతంగా జరగడానికి తమవంతు సహకారం అందిస్తున్న ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

## శ్రీ దుర్గాదేవిగా శ్రీ దుర్గాలమ్మ అమ్మవారు

పి.ఎం.పాలెం, అక్టోబర్ 4 ప్రభాతవార్త

చంద్రంపాలెం జాతర గట్టుపై కొలువైయున్న శ్రీ పంచముఖ ఆంజనేయ శ్రీ షిర్డీ సాయినాధ సహిత శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో నవరాత్రి 8వ రోజు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారికి సుప్రభాత సేవతో ప్రారంభమై అమ్మవారికి పంచామృత సుగంధ జలాభిషేకములు ఆలయ అర్చకులు పట్నాల సుబ్బారావు శర్మ ఆధ్వర్యంలో పట్నాల హరి ప్రసాద్ శర్మ, మూర్తి శర్మ శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారిని సాక్షాత్తులి దుర్గాదేవిగా అలంకరించడం జరిగింది. అనంతరం సూర్య నమస్కారాలు, ప్రత్యేకంగా రుద్రాభిషేకం జరిపించడం జరిగింది. సహస్ర కుంకుమార్చనలు జరిపించి అనంతరం హెూమం జరిపించడం జరిగింది. నీరాజన మంత్ర పుష్పం, ప్రసాద వితరణ చేయడం జరిగింది. కారుషెడ్ జంక్షన్ వాస్తవ్యులు జోగ ఆచ్యుతరావు, అనురాధ దంపతులు ఆర్థిక సహాయంతో ఆలయంలో అమ్మవారికి బూరి పులిహోర నైవేద్యం ఏర్పాటుచేసి సుమారు రెండు వేల మంది భక్తులకు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా సాయంత్రం సహస్ర కుంకుమార్చనలు నీరాజన మంత్ర పుష్పం, పురాణ ఇతిహాసల వివరణ పూజా కార్యక్రమాలు జరిపించడం జరిగింది. ఆలయ ధర్మకర్త పిల్లా కృష్ణంనాయుడు, ఆలయ కమిటీ అధ్యక్షులు పిల్లా సూరిబాబు, ఉపాధ్యక్షులు ఎస్.ఎన్.మూర్తి, పి.వి.జి.అప్పారావు, సెక్రటరీ నాగోతి తాతారావు, కోశాధికారి పిల్లా శ్రీనివాసరావు, ఉప కోశాధికారి దుక్కవరం, ఆర్గనైజింగ్ సెక్రటరీ పీస మణి, కమిటీ సభ్యులు పిల్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు, పాట్నూరి హరికృష్ణ, దుర్గాశి శోభన్ బాబు, ఎస్.ఆర్.బాబు, గూడేల రాజు, కేనవకుర్తి అప్పారావు, గ్రామ పెద్దలు బావిశెట్టి సత్యనారాయణ, పీస రామారావు, జగుపిల్లి నాని, పిల్లా సత్యన్నారాయణ, ముఖ్య సభ్యులు సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు, జగు పిల్లి అప్పారావు, పిల్లా పోతరాజు, పోతిన వెంకటరమణ, పిల్లా అప్పన్న, పిల్లా వెంకటరమణ, ఎం.వెంకటరావు, ఎస్. శ్రీను, ఎస్.రమేష్, గూడేల కామేశ్వరరావు, గరే రామారావు, టి.అప్పన్న, ఆలయ అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

## బంగారం మహోత్సవాలు ప్రారంభం

పద్మనాభం అక్టోబర్ 4 ప్రభాతవార్త

పద్మనాభం మండలంలో తునివలస గ్రామపంచాయితీలో ఉన్న నర్సాపురం గ్రామంలో ఈనెల 6న బంగారమ్మ ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఉత్సవానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను కమిటీ పూర్తి చేసినది అదే రోజు శతకం పట్టు వద్ద అమ్మవారి పూజలు నిర్వహిస్తారు. అనంతరం పూజారి కెల్లా ఆదెమ్మతో సహా గ్రామస్తులు బంగారమ్మ గుడి వద్దకు వెళ్లి పూజలు నిర్వహిస్తారు. గ్రామమంతటా విద్యుత్ దీపాలతో పండుగ వాతావరణం తలపించింది. అమ్మవారి గుడి నీ రంగ రంగ వైభవంగా ముస్తాబు చేసి పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తారు. గ్రామస్తులు అందరూ 18 సంవత్సరాలకు తర్వాత వచ్చిన పండగ సందర్భంగా బంధువులకు చుట్టాలకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు పండుగ గురించి తెలియపరిచి ఆహ్వానాలు అందించి ఉన్నారు. అందువలన ఈ అమ్మవారి పండగ ప్రాధాన్యతను సంతరించుకుంది.


## హెచ్ఐవి, ఎయిడ్స్‌పై ఆశ కార్యకర్తలకు అవగాహన



పద్మనాభం, అక్టోబర్ 4 ప్రభాతవార్త

ఆశాడే సందర్భంగా రెవిడి ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్ఐవి, ఎయిడ్స్‌పై ఆశ కార్యకర్తలకు అవగాహన కల్పించినట్లు భీమునిపట్నం ఐసీటీసీ కౌన్సిలర్ రావి వెంకట రాజు విలేఖర్లకు చెప్పారు. ప్రతి గర్భవతి తప్పని సరిగా హెచ్ఐవి పరీక్ష చేయించుకోవాలని వీలైతే భర్త కూడా చేయించుకుంటే మంచిదని ఒకవేళ గర్భిణి పోజిటివ్ అయితే బిడ్డకు రాకుండా ముందు ఉందని చెప్పారు. అలాగే హెచ్ఐవి ఉన్నవారు ఎఆర్టీ మందులు వాడితే జీవితకాలం పెంచుకోవచ్చని చెప్పారు. ఈ వ్యాధిని నివారించాలంటే నిరోధ్ వాడాలని ఐసీటీసీ కేంద్రంలో హెచ్ఐవి పరీక్ష చేయించుకునే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని క్షయ ఉన్నవారు కూడా తప్పకుండా హెచ్ఐవి పరీక్ష చేయించుకోవాలని చెప్పారు. ఆరోగ్య సిబ్బంది కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, హెల్త్ విసిటర్, లాబ్ టెక్నిషన్స్ పాల్గొన్నారు.

## అన్నదానంకు ఉప సర్పంచ్ నవీన్ 25 వేలు విరాళం



ఆనందపురం, అక్టోబర్ 4 ప్రభాతవార్త

దుర్గమ్మ తల్లి వారోత్సవాలలో భాగంగా లోడగల వాణిపాలెంలో అన్నదాన కార్యక్రమం సోమ వారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భీమిలి మాజీ ఏఎంసి చైర్మన్ కోరాడ నాగభూషణరావు వేములవలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ రూ. 25000 అన్న దాన కార్యక్రమం కోసం విరాళం అందజేశారు. నవీన్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవుని సేవ చేయడం వల్ల ఆయురారోగ్యాలతో పాటు ధన సంపదలు కలుగుతాయని దేవుడు సేవ మహా యజ్ఞము లాంటిదిని సేవ చేయడం వల్ల మానసిక శాంతి కలుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ వి పాలెం సర్పంచ్ రాజేశ్వరి మాజీ ఎంపీటీసీ వెంకటరావు మాజీ సర్పంచ్ సూర్యారావు లోడగల అప్పారావు జి అప్పారావు ఉత్సవ కమిటీ పాల్గొన్నారు.

## వివాహితుడు అదృశ్యం

తగరపువలస, అక్టోబర్ 4ప్రభాతవార్త

వివాహితుడు అదృశ్యం అయినట్లు భీమిలి పోలీసులు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. తగరపు వలస, గాంధీబొమ్మ వద్ద నివాసం ఉంటున్న ఇలిపిల్లి రమణబాబుకు టి.నగరపాలెంకు చెందిన సుకన్యతో నాలుగేళ్ళక్రితం వివాహం జరిగింది. అయితే సుకన్య డెలివరీ నిమిత్తం తన పుట్టింటికి వెళ్ళింది. అయితే సోమవారం సుకన్య తన పుట్టింటి నుంచి రమణబాబుకు చేస్తే స్విచ్ఛాఫ్ వచ్చింది. అయితే చుట్టుపక్కల వాళ్లకు ఫోన్ చేస్తే మధ్యాహ్నం బండి ఇంటిముందు పెట్టి వెళ్ళినట్లు చెప్పారు. దాంతో రాత్రి వరకు ఫోన్ చేసినా కూడా స్విచ్ఛాఫ్ రావడంతోమంగళవారం తన మామయ్య నుఇంట్లో చూడమని పంపించింది. దాంతో ఆయన ఇంట్లో చూడగా తాళం వేసి ఉండడంతో తాళం తీసి లోపల చూడగా ఫోన్ స్విచ్ఛాఫ్, బండి తాళాలు ఉన్నాయి. దాంతో ఈ విషయం సుకన్యతో చెప్పారు. ఈ విషయంపై భీమిలి పోలీసులుకు ఫిర్యాదు చేశారు. సుకన్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడుస్తున్న ప్రభుత్వం..! : టిడిపి రాష్ట్ర కార్యదర్శి

బీమునిపట్నం, అక్టోబర్ 4 ప్రభాతవార్త

రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి రాష్ట్ర ప్రభుత్వం అపహాస్యం చేసేలా ప్రవర్తిస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. తెలుగుదేశం పార్టీ యువ నాయకులు చింతకాయల విజయ్ ఇంటికి వెళ్లి సిఐడి పోలీసులు వ్యవరించిన తీరుపై గంటా నూకరాజు స్పందించారు. ఇంట్లో పెద్ద వాళ్ళు లేనప్పుడు చింతకాయల విజయ్ ఇంటికి వెళ్లి పిల్లలతో సిఐడి పోలీసులు వ్యవరించిన తీరు రాజ్యాంగ విలువలకు తూట్లు పొడిచే విధంగా ఉందని గంటా నూకరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరి కోసం అయితే సిఐడి అధికారులు వచ్చారో అతను లేనప్పుడు ఇంట్లో ఉన్న మైనర్ పిల్లలతో ఈ విధంగా స్పందించడం ఎక్కడి ధర్మమని గంటా నూకరాజు ప్రశ్నించారు. చింతకాయల విజయ్ ఏమైనా దేశాలు దాటి వెళ్లిపోయారా..? ప్రజాధనాన్ని దోచుకొని అభియోగాలు ఏమైనా ఉన్నాయా..? ఎందుకు అంతలా విజయ్ లేనప్పుడు స్పందించవలసిన అవసరం వచ్చిందని, ముఖ్యంగా పిల్లలతో అధికారులు స్పందించిన తీరు నా మనసుని కలిసివేసిందని గంటా నూకరాజు అన్నారు. రాజ్యాంగానికి మీరిచ్చే గౌరవం ఇదేనా అని నిలదీశారు.

## 'గ్రేటర్'కు దసరా శోభ

7వపేజీ తరువాయి

అధికంగా నివాసముంటున్నారు. ఈ నేపధ్యంలో ఆయా ప్రజలు సొంతూళ్ళకు వెళ్లేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. దీంతో రైల్వే స్టేషన్, ఆర్టీసీ కాంప్లెక్స్‌లు ప్రయాణికులతో కిక్కిరిసిపోయాయి. పండుగ రద్దీని పురస్కరించుకొని ప్రయివేటు ట్రావల్స్ దందా అధికంగానే వున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. హైదరాబాదు, విజయవాడ తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రయివేటు ట్రావెల్స్ అధిక ఛార్జీలను వసూలు చేసినట్టు తెలుస్తోంది.

## గవర్నర్‌ను కలిసిన జీవీఎల్

7వపేజీ తరువాయి

అమృత్ వేడుకల్లో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ చెప్పిన ఒకే భారత్, శ్రేష్ఠ భారత్ నేపధ్యంలో నిర్వహించబోతున్న భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటే కార్యక్రమంలో పాల్గొనేందుకు విశాఖ రావాలని జీవీఎల్ గవర్నర్ దంపతులను కోరారు. అనంతరం ఆయన గవర్నర్ దంపతులను దుశ్శాలువాతో సత్కరించి విజయవాడ కనకదుర్గ అమ్మవారి ప్రసాదాన్ని అందించారు.

## చంద్రబాబుకు మతిమరుపు గాని రాలేదు కదా?

7వపేజీ తరువాయి

పెట్టుకున్న చంద్ర దండు ఆధ్వర్యంలో జరిగిన కేకు కోత కార్యక్రమంలో టీడీపీ అధినేత మాటలు అన్ని హద్దులు దాటిపోయాన్నారు. ఏపీ రాజధాని లేదు, పరి శ్రమలు కొత్తవి రావడంలేదని ఆయన ఈ సందర్భంగా వాపోయారని, విభజిత ఏపీ మొదటి సీఎంగా అయిదేళ్లు వెలగపెట్టిన నారా వారు మరి తన హయాంలో రాజధాని లేకుండా ఎలా పరిపాలించారని ఆయన ప్రశ్నించారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో ప్రజా సా వ్యామ్యం లేకపోతే ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యం లేకపోతే టీడీపీ కార్యకర్తలు, నాయకులు ఏవిధంగా ఉద్యమాలు పేరుతో ఊరేగింపులు, సభలు పెట్టుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. అమరావతిలో ఎలాగూ చంద్రబాబు కుదురుగా ప్రసంగాలు చేయరని, హైదరాబాద్ సొంతిట్లో అయినా ఆయన ప్రశాంతంగా, పద్ధతిగా మాట్లాడితే ఆయన సొమ్మేం పోతుందన్నారు. గ్రామీణ ప్రజలకు స్పెషలిస్టు వైద్యుల సేవలను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని ఎంపీ విజయసాయి రెడ్డి చెప్పారు. సిహెచ్సీలు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పీజీ, సూపర్ స్పెషాల్టీ కోర్సులు చేపట్టిందని ఆయన చెప్పారు. మూడేళ్లు తర్వాత అందుబాటులోకి 1849 మంది స్పెషలిస్టులు నియామకం చేసినట్టు ఆయన తెలిపారు. రాష్ట్రంలో 5జీ సేవలు విస్తరణ వేగవంతం చేయాలని కేంద్ర టెలికాం శాఖ మంత్రి ఆశ్విన్ వైష్ణవ్‌ని విజయసాయి రెడ్డి కోరారు. రాష్ట్రంలో విశాఖ, విజయవాడ, తిరుపతి పట్టణాలల్లోని లక్షలాది మంది వినియోగదార్లు ఎదురుచూస్తున్నారన్నారు. రాష్ట్రంలో 5జీ సేవలు విస్తరించడం ద్వారా సర్వీస్ ప్రొవైడర్‌లు కూడా ఎంతగానో లాభపడతారన్నారు. ఇండియాలో టీవీల్లో ఇతర డిజిటల్ మీడియాలో బెట్టింగ్ ప్రకటనలపై నిషేదం విధిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయం ఆహ్వానించదగ్గదని అన్నారు. బెట్టింగ్ కారణంగా అనేకమంది జీవితాలు నాశనమవు తున్నాయని కావున దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలనా న్నరు. బెట్టింగ్ నిర్వాహకులపై కఠినంగా వ్యవహరించి జైలుకు పంపాలన్నారు.

## నక్కపల్లి ఆస్పత్రికి ఇరువురు వైద్యులు నియామకం - విధుల్లో చేరిక

నక్కపల్లి, అక్టోబర్ 4, ప్రభాతవార్త





నక్కపల్లి 50 పడకల ఆస్పత్రికి ఇరువురు వైద్యులను వైద్యవిధాన పరిషత్ కమిషనర్ నియమించారు. ఈమేరకు మంగళవారం నియామకమైన వైద్యులు ఈశ్వరప్రసాద్ (ఇఎన్‌టి) విశాఖ కెజిహెచ్ నుంచి ఇక్కడకు బదిలీల్లో భాగంగా వచ్చారు. ఇదిలా వుండగా శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రి నుంచి బదిలీపై ఎముకల వైద్యులు డాక్టర్ వంశీకృష్ణ వచ్చారు. వీరిరువురు విధుల్లో చేరారు. మండలంలో ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యం అందిస్తామని ఇరువురు తెలిపారు.

## పేదల ప్రభుత్వం వైకాపా - ప్రజలు సంతోషంగా ఉన్నారు - వీసం నానాజీ



నక్కపల్లి, అక్టోబర్ 4, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని, దీనికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి రాజకీయాలకు అతీతంగా పరిపాలన అందించడమేనని మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ మంగళవారం అన్నారు. పార్టీ కార్యాలయం వద్ద నానాజీ మాట్లాడుతూ దసరా పండుగ సంతోషంగా ప్రజలు జరుపుకుంటున్నారని, సకాలంలో వర్షాలు పడటం, వరినాట్లు వేయడం, ఈ సంవత్సరాది మొదలుకొని వాతావరణం ప్రజలకు అనుకూలంగా ఉండడంతో ఇది సాధ్యమైనదన్నారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ నాయకత్వంలోని మండలంలో ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పథకాలు విస్తృతంగా ప్రచారం చేస్తామన్నారు. ఆయనతో పాటు ఉపసర్పంచ్ వీసం రాజు, మాజీ ఎంపిటిసి కొప్పిశెట్టి హరిబాబు, వార్డు సభ్యులు అల్లాడ కొండబాబు, సీనియర్ వైకాపా నాయకులు దేవవరపు వెంకటసత్తియ్య, వార్డు సభ్యులు బడుగుల బంగారాజు, కొల్నాటి దుర్గా ప్రసాద్, కొల్నాటి నానాజీ, వైకాపా నాయకులు ముద్దా శ్రీను, దేశెట్టి గంగా నాగేశ్వరరావు, కొల్నాటి తాతాజీలు ఉన్నారు.

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు

### మహిళ మృతి - ఒకరికి తీవ్ర గాయాలు

నక్కపల్లి, అక్టోబర్ 4, ప్రభాతవార్త





నక్కపల్లి మండలం ఉద్దండపురం, గొడిచెర్ల జాతీయ రహదారిలపై మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఒక మహిళ మృతి చెందగా, మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. వివరాలిలా వున్నాయి. ఉద్దండపురానికి చెందిన భవాని మాలధారణ ధరించిన పొడగట్ల లక్ష్మి (54) గ్రామ శివారుల్లో వున్న అమ్మవారి గుడిలో పూజలు చేసి వస్తుండగా తుని నుంచి విశాఖ వైపు వస్తుండగా అదే రహదారిలో వస్తున్న కారు బలంగా ఢీకొట్టడంతో డీవైడర్‌పై పడడంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడ మృతి చెందింది. గొడిచెర్ల వద్ద మోపెడ్‌తో వేంపాడు వైపు వస్తున్న గొడిచెర్లకు చెందిన పి.అప్పన్నను గుర్తు తెలియని లారీ ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. సంఘటన తెలిసిన వెంటనే హైవే పెట్రోల్ హెచ్‌సి నర్సింగరావు, ఎస్ఐ జి.శిరీషా, ఎన్‌హెచ్ సిబ్బంది చేరుకొని గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. మృతురాలు కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

## ఘనంగా దీపారాధన



అగనంపూడి ప్రభాతవార్త

అగనంపూడి గ్రామంలో దీపారాధన మరియు అమ్మవారికి దూపమ్ కార్యక్రమం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బోర సోమునాయుడు, ముప్వల మహేష్, సంఘం గౌరవ అధ్యక్షులు మామిడి నరసింగరావు గౌరవ సలహాదారుడు మామిడి నాయులు, అధ్యక్షలు సేనపతి రామకృష్ణ మరియు కమిటీ సభ్యులు అందరూ గ్రామ ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## డ్రాపవుట్స్‌ను బడిలో చేర్పించాల్సిందే.. లేకుంటే చర్యలు

### జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాల్లో సచివాలయ సిబ్బంది సర్వే



కొయ్యూరు, అక్టోబర్4, ప్రభాతవార్త

పాఠశాలలకు వెళ్లకుండా పనులబాటపట్టిన డ్రాపవుట్ విద్యార్థులను సంభంధిత సచివాలయసిబ్బంది, సర్పంచ్‌లు, ఉపాధ్యాయులు ప్రత్యేకశ్రద్ధ తీసుకుని దగ్గరలోని బడుల్లో చేర్పించాలని లేదంటే కఠినచర్యలు తప్పవన్న అల్లూరిజిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు గ్రామాల్లో సర్వే జరుగుతోంది. ఇప్పటికే విద్యాశాఖ ద్వారా గుర్తించబడిన విద్యార్థులు ఏఏ గ్రామాలకు చెందినవారు? ప్రస్తుతం వారు ఏంచేస్తున్నారు? అనే వివరాలను మండలంలోని అన్ని సచివాలయాల సిబ్బంది స్థానిక సర్పంచ్‌లతో కలిసి మంగళవారం సర్వే చేపట్టారు. ఇందులోభాగంగా మండలకేంద్రమైన రాజేంద్రపాలెం పంచాయితీలో రాజేంద్రపాలెంలో ముగ్గురు, జోగుంపేటలో ఇద్దరు విద్యార్థులను డ్రాపవుట్స్‌గా గుర్తించి ఆ ఇళ్లకు సర్పంచ్ పీటాసింహాచలం, విఆర్వో సత్యనారాయణ ఇతర సిబ్బందితో కలిసి వెల్ఫేర్‌అసిస్టెంటు రాజుబాబు, వాలంటీర్లు తనిఖీలు చేసారు. మైనర్లయిన కొంతమంది విద్యార్థులు పనులకు వెళ్లినట్టు గుర్తించారు. మైనర్లను పనిలో పెట్టుకున్న కాంట్రాక్టర్లపై కూడా చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు. కాగా దసరా శెలవుల అనంతరం డ్రాపవుట్ విద్యార్థులను బడిబాట పట్టించేందుకు చర్యలు చేపట్టారు.

## రైతులు విధిగా ఇకెవైసి నమోదు చేయించుకోవాలి

### రాజేంద్రపాలెం నమోదులో పాల్గొన్న తహశీల్దార్ తిరుమలరావు

కొయ్యూరు, అక్టోబర్4, ప్రభాతవార్త



ఇ-క్రాప్ నమోదుచేయించుకున్న రైతులంతా విధిగా ఇకెవైసి చేయించుకోవాలని, లేదంటే ప్రభుత్వంనుండి వచ్చే రాయితీలు కోల్పోవాల్సి ఉంటుందని తహశీల్దార్ తిరుమలరావు అనాన్నరు. మంగళవారం ఆయన స్థానిక రెవెన్యూ సిబ్బంది, విఆర్వో సత్యనారాయణతో కలిసి మండలంలోని రాజేంద్రపాలెంలో రైతులవద్దకు వెళ్లి ఇకెవైసి చేయించుకోవడంవలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఇకెవైసి చేయించుకోకపోతే రైతుభరోసా పథకం కోల్పోవడంతోపాటు పంటలు నష్టపోయినాసరే భీమా వర్తించదనీ, అలాగే సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు అందవని తెలిపారు. ఈనెల12లోపు విధిగా రైతులు ఇకెవైసి చేయించుకోవాలని కోరారు.



మంగళవారం ప్రభగిరి పట్టణంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

## వ్యవసాయ అభివృద్ధికి యాంత్రీకరణ, సాంకేతికత అవసరం

### మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు

**పొదలకూరు(నెల్లూరు) అక్టోబర్ 4 ప్రభాతవార్త:** వ్యవసాయరంగం త్వరితగతిన అభివృద్ధి సాధించాలంటే ఈరంగంలో యాంత్రీకరణ,సాంకేతికత వినియోగం మరింత పెరగాల్సిన అవసరం ఉందని మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు సాంకేతికతను ఉపయోగించుకునేలా దిగువ స్థాయి నుంచి పెంచాలని భారతదేశ మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా పొదలకూరు మండలంలోని ప్రభగిరి పట్టణం వద్ద ఉన్న కిసాన్ క్రాఫ్ట్ కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. వ్యవసాయ పనిముట్లు యంత్ర పరికరాల తయారీ విధానాన్ని పరిశీలించారు.అనంతరం వెంకయ్యనాయుడు మాట్లాడుతూ ఈ గ్రామీణప్రాంతాలలోవ్యవసాయ అనుబంధ సంస్థ కిసాన్ క్రాఫ్ట్ నెలకొల్పడం మనస్పూర్తిగా అభినందనీయమని అన్నారు. ఇందుకు కారణం గ్రామీణ ప్రాంతంలో స్థానికులకు ఉద్యోగం,ఉపాధి కల్పిస్తు ఇతర దేశాలకు యంత్రపరికరాలు ఎగుమతి చేయడం తీరు తనకు సంతోషకరంగా ఉందని అన్నారు.ముఖ్యంగా నెల్లూరు జిల్లాలో నెలకొల్పడం మరింత ఆనందకరమని అన్నారు.ఈ సంస్థ ఏర్పాటు చేసిన యజమాన్యాన్ని అభినందిస్తున్నానని సంస్థలో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగులకు తన శుభాకాంక్షలు అన్నారు. దేశ అభివృద్ధి చెందాలంటే పల్లెలే పట్టుకొమ్మలు అన్న విషయం గుర్తించాలని అందుకే తాను కేంద్ర పట్టణ మంత్రిగా పనిచేస్తున్న కాలంలో కూడా గ్రామీణ ప్రాంతాల రోడ్ల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత కల్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ క్రాఫ్ట్ చైర్మన్ రవీంద్ర అగర్వాల్,డైరక్టర్ సారిక అగర్వాల్,మేనేజింగ్ డైరెక్టర్ అంకిత్ బిజావ్య,నెల్లూరు ఆర్డీఓ. మల్హోల,జడ్పీ సిఈఓ. చిరంజీవి, జిల్లా వ్యవసాయ శాఖాధికారి సుధాకర్‌రాజు,పొదలకూరు తహసీల్దారు ప్రసాద్,ఎంపీడీఓ. నగేష్‌కుమారి, బిజెపి నాయకులు, వెంకయ్యనాయుడు అభిమానులు పాల్గొన్నారు.

## హిమపాతానికి 10మంది పర్వతారోహకులు బలి

≫ చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఎన్డీఆర్ఎఫ్‌తో రాష్ట్ర విపత్తు నిర్వహణ, ఐటిబిపి, సైనిక బృందాలు సహాయక కార్యక్రమాల్లో నిమగ్నమయ్యాయి. ఉత్తరకాశీలోని నెహ్రూ మౌంటెనీరింగ్ ఇన్స్టిట్యూట్‌కు చెందిన 40 మందికిపైగా పర్వతారోహకులు ద్రౌపది దండా 2 శిఖరాగ్రానికి బయలుదేరారు. అందులో 34 మంది ట్రెయినీలు ఉండగా ఏడుగురు శిక్షకులు ఉన్నట్టు సమాచారం. ద్రౌపది దండా 2శిఖరంలో సుమారు 14 వేల అడుగుల ఎత్తున చేరుకున్న సమయంలో హిమపాతం సంభవించినట్లు అంచనావేస్తున్నారు. మంగళవారం ఉదయం సుమారు తొమ్మిది గంటల ప్రాంతంలో జరిగిన ఈ ఘటనలో 10 మంది పర్వతారోహకులు ప్రాణాలు కోల్పోయినట్లు రాష్ట్ర డిజిపి అశోక్‌కుమార్ వెల్లడించారు. ఈ దుర్ఘటనపై కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామీతో మాట్లాడి సహాయక చర్యలు ముమ్మరం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా రెస్క్యూ ఆపరేషన్‌ను వేగవంతం చేసేందుకు సైన్యం సాయం కోరగా అందుకు పూర్తి సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఇప్పటికే ఎన్డీఆర్ఎఫ్‌తో పాటు రాష్ట్ర విపత్తు నిర్వహణ బృందాలు, ఐటిబిపి సిబ్బంది, జిల్లా యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమైనట్లు సిఎం వెల్లడించారు. వీరికి వాయుసేన హెలికాఫ్టర్లు కూడా సహాయం చేస్తున్నాయని ఉత్తరాఖండ్ పోలీస్ చీఫ్ అశోక్‌కుమార్ తెలిపారు. 13 వేల ఎత్తులో హెలిప్యాడ్ ఏర్పాటు చేసి గాయపడిన వారిని తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. శిఖరంపై ప్రతికూల వాతావరణం ఉన్నప్పటికీ సహాయ చర్యలు కొనసాగిస్తున్నామని చెప్పారు.

# ఇక పట్టణాలకు కొత్తరూపు

≫ న్నారు. ఆరోగ్యవంతమైన,పరిశుభ్రతతో కూడిన వాతావరణం పట్టణాలు,నగరాల్లో ఉండాలన్నారు. పట్టణ,నగరపాలక సంస్థల ఆదాయాన్ని అక్కడే ఖర్చు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించడమే కాకుండా సిబ్బంది వేతనాలను ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేసారు.కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు,సిఫార్సులకు అనుగుణంగా పట్టణ స్థానిక సంస్థలు(యూఎల్‌బీ) కార్పోరేషన్లు, మున్సిపాలిటీల్లో చేపట్టాల్సిన సంస్కరణలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలందించడంతో పాటు, నగరపాలకసంస్థలు,పురపాలకసంస్థలు మరింతగా అభివృద్ధి చెందే విధంగా ప్రణాళిక (ఎస్‌ఓపీ)ని రూపొందించాలన్నారు. మున్సిపాలిటీల ఆదాయాన్ని ప్రభుత్వం ముట్టుకోదని స్పష్టం చేసారు.మున్సిపాలిటీల ఆదాయాన్ని స్వతంత్రంగానే ఖర్చు చేస్తాయని స్పష్టం చేసారు.ఈ సంస్థలు అభివృద్ధి పనులు, కార్యక్రమాల కోసం ఈ మొత్తాన్ని వ్యయం చేయాలని అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీ ఉద్యోగుల జీత భత్యాలు 010 పద్దు ప్రకారం ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు.మున్సిపాలిటీలు స్వయం సమృద్ధిని సాధించాలన్నారు.ఆ దిశగా అడుగులు వేయాలన్నారు.శానిటేషన్,క్లీనింగ్ విషయంలో అత్యంత శ్రద్ధతో మున్సిపాలిటీలు,నగర పాలక సంస్థలు వ్యవహరించాలన్నారు.ప్రతీరోజు తప్పనిసరిగా చెత్తను తరలించాలన్నారు.వీధులను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.మురుగునీటి పారుదల వ్యవస్థను సక్రమంగా నిర్వహించాలన్నారు. డ్రైనేజీలను తరచు శుభ్రం చేయాలన్నారు., శానిటేషన్,వాటర్,సీవరేజీలకు సంబంధించి రోజువారీ నిర్వహణ వ్యయాన్ని(ఓ అండ్ ఎం) మాత్రమే ఛార్జీలుగా వసూలు చేయాలన్నారు. ఎస్‌ఓపీ రూపొందించాలని ఒకరు.మున్సిపాలిటీ ఆదాయ వివరాలపై అంచనా ఉండాలన్నారు. వ్యయం,ఆదాయంపై అవగాహన,అంచనా ఉండాలన్నారు.సిబ్బంది జీతభత్యాలకు ఎంత ఖర్చు చేస్తున్నారన్న విషయంపై అవగాహన ఉండాలన్నారు.అభివృద్ధి కార్యక్రమాలకు ఎంత ఖర్చు చేస్తున్నామన్న దానిపై అవగాహన అవసరమన్నారు.వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని పట్టణ,నగరాభివృద్ధికి ఇంకా ఏమి చేస్తే బాగుంటుందనే ఆలోచన అవసరమన్నారు.ఈ అంశంపై ఎస్‌ఓపీని రూపొందించాలని అధికారులను సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.ఎట్టి పరిస్థితుల్లోను మున్సిపాలిటీల ఆదాయాన్ని ప్రభుత్వం ఇతర త్రా వాడదని స్పష్టం చేసారు. ఆదాయపరంగా మునిసిపాలిటీలు,నగరపాలక సంస్థలు వనరులను పెంచుకోవాలన్నారు.దానితో పాటుగా అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు.చేపట్టే ప్రతిపనిలోను పారదర్శకత అత్యవసరమన్నారు. మున్సిపాలిటీలు స్వయం సమృద్ధిని సాధించే దిశలో ప్రభుత్వం తీసుకుని వస్తున్న సంస్కరణల గురించి ప్రజలకు తెలియాలన్నారు. సాధారణంగా పట్టణాల్లో,నగరాల్లో వచ్చే సమస్యల్లో అత్యధిక భాగం పారిశుద్ధ్యలోపం,మురుగునీటి పారుదల వ్యవస్థ సరిగ్గా లేకపోవడం.మంచినీటి సమస్య,అంతర్గతదారుల సరిగ్గాలేకపోవడం వంటివి అత్యధికంగా ఉంటాయన్నారు.ఈ దిశలో ఆలోచించినప్పుడు మున్సిపాలిటీలు కీలకంగా దారులు,డ్రైనేజ్ వ్యవస్థపై శ్రద్ధ పెట్టాలన్నారు.ఇవి పటిష్ఠంగా ఉంటే సమస్యలు ఉండవన్నారు.ప్రకృతి విపత్తులు,భారీ వానల సందర్భంలో పట్టణాలు, నగరాలు ఎటువంటి చెక్కుచెదరని స్థితిలో ఉండాలన్నారు.ఇందుకు అనుగుణంగా కార్యాచరణ ఒక ప్రణాళిక అవసరమన్నారు. రాబోయే రోజుల్లో పుర,నగర పాలక సంస్థల పరిధిలో గొప్ప సంస్కరణలు అమలులోకి వస్తున్నాయని తెలిపారు.ఇప్పటికే పనుల అమలు విషయంలో పురపాలక,నగర పాలక సంస్థల కమిషనర్లు నిరంతరం పర్యవేక్షణ కలిగివుండాలన్నారు.వార్డు సచివాలయాల్లో శానిటేషన్ వ్యవస్థ పర్యవేక్షణకు నిర్దేశించిన అధికారులు,సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ప్రస్తుత భారీవానలు,వరదలకు పట్టణ,నగర ప్రాంతాల్లో దెబ్బతిన్న రోడ్ల విషయంలో మున్సిపాలిటీలు, కార్పోరేషన్ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు.రాష్ట్రాన్ని సుందరీకరించి, ఆకర్షణీయంగా రూపుదిద్దాలని చెత్తను నిర్మూలించడం ఎంత ముఖ్యమో మున్సిపాలిటీ, కార్పోరేషన్ల పరిధిలో రహదారులు.ముఖ్యంగా అంతర్గతరోడ్ల నిర్వహణ బాగుండాలన్నారు. అతుకులు,గతుకులతో రోడ్లు అధ్వాన్నంగా ఉంటే,మురుగునీటి పారుదల అనేది అస్తవ్యస్తంగా ఉంటే ఏ పట్టణమైన,నగరమైన సుందరంగా ఉండబోదని అనే విషయం ఆలోచించాలన్నారు.ఈ పరిస్థితిని మెరుగుపర్చేందుకు కార్యాచరణ,ప్రణాళికలు తయారుకావాలని జరగాలన్నారు.ఇందుకు వీలుగా రోడ్ల మరమ్మత్తులు,అవసరమైతే కొత్తగా నిర్మాణం చేయాలన్నారు.దారుల విస్తరణ,ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ట్రాఫిక్ నియంత్రణ జరగాల్సిన అవసరం ఉందన్నారు.ఇందుకు అనుగుణంగా పుర, నగర పాలక అధికార యంత్రాంగం,పౌరుల వ్యవస్థ రోడ్ల భవనాలశాఖతో కలిసి కార్యాచరణ చేపట్టాలన్నారు.

### రహదారులు, నౌకాయానం, పౌరవిమానయానం, పర్యాటక, సాంస్కృతిక

## పార్లమెంటరీ కమిటీ చైర్మన్‌గా విజయసాయిరెడ్డి

### ఉత్తర్వులు జారీచేసిన రాజ్యసభ సచివాలయం

**విశాఖపట్నం, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** కేంద్ర రహదారులు, నౌకాయానం, పౌరవిమానయానం, పర్యాటక, సాంంస్కృతిక పార్లమెంటరీ కమిటీ చైర్మన్‌గా వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత వి.విజయసాయిరెడ్డి నియమితులయ్యారు.



రాజ్యసభ సచివాలయం మంగళవారం ఈమేరకు అధికారకంగా ఆదేశాలు జారీచేసింది. ఈ నియామకంపై విజయసాయిరెడ్డి స్పందిస్తూ రవాణా, పర్యాటక, సాంస్కృతిక మంత్రిత్వ శాఖల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా నియమించినందుకు ఉపరాష్ట్రపతి జగ్దీప్ దంఖడ్‌కు హృదయపూర్వక దన్యవాదాలు తెలిపారు. ఈ రోజు తాను ఈ స్థాయికి చేరడానికి కారకులైన సీఎం జగన్మోహన్‌రెడ్డికి సదా రుణపడి వుంటానని పేర్కొన్నారు. తనపై అపార విశ్వాసం చూపిన ప్రధాని నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్‌షా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రల్హాద్ జోషికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా తన బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వహించి దేశ పురోగతికి పార్లమెంట్ చేసే కృషిలో భాగస్వామిని అవుతానని వివరించారు. చిత్తశుద్ధి, అంకితభావంతో బాధ్యతలను నెరవేరుస్తానని ఈ సందర్భంగా ఉద్ఘాటించారు.

## 'భారత్ జోడో'కు కదలిరండి

≫ తొలగించి ఐక్యం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఆర్గనైజేషన్ రజీవ్ రతన్ పిసిసి ప్రదాన కార్యదర్శి చింతల మోహన్ రావు రాష్ట్రములో ని వివిధ జిల్లాల అధ్యక్షులు రాష్ట్ర ప్రతినిధులు మరియు నంద్యాల జిల్లాఉపాధ్యక్షులు బాలస్వామి స్పోక్స్ పర్సన్ ఉకోట్టు వాసు ప్రదాన కార్యదర్శి డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి కార్యదర్శి యుజి జనార్ధన్ ఆళ్ళగడ్డ పుల్లయ్య గంధం మల్లేశ్వర్ రెడ్డి రాజశేఖర్ రామ్ భూపాల్ లక్ష్మన్న లోకే నాథ్ మహేంద్ర నాగరాజ్ మబల్లికార్జున మరాయు కర్నూలు నంద్యాల జిల్లాల వివిధ అసెంబ్లీ నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

| | |
|---|---|
| **వారం - వర్జ్యం** | |
| 5-10-2022 బుధవారం | 6-10-2022 గురువారం |
| శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, ఆశ్వయుజ మాసం, శుక్ల పక్షం, కార్తి హస్త | శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, ఆశ్వయుజ మాసం, శుక్ల పక్షం, కార్తి హస్త |
| దశమి ఉ.10-47; శ్రవణం రా.09-07 | ఏకాదశి ఉ.08-28; ధనిష్ఠ రా.07-37 |
| వర్జ్యం రా.12-52 ల 02-22 | వర్జ్యం రా.2-26 ల 03-57 |
| రా.కా. మ.12-00 ల 1-30 | రా.కా.మ.1-30 ల 3-00 వ |
| యమగండం ఉ.7-30 ల 9-00 వ | యమగండం ఉ.6-00 ల 7-30 వ |
| దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ | దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ |
| | మ.2-48 ల 3-36 వ |

## వార్తాఫలం

**మేషం:** దేవాలయాలు సందర్శిస్తారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు. వాహన యోగం.

**వృషభం:** బాల్య మిత్రులను కలుసుకుంటారు. శుభ వార్తలు వింటారు.

**మిథునం:** సాహితీ చర్చలు ఫలిస్తాయి. నూతన వాహనం కొనుగోలు చేస్తారు.

**కర్కాటకం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం. క్రయ-విక్రయాలు బాగుంటాయి.

**సింహం:** చిరు వ్యాపారులకు లాభం. స్త్రీలకు శుభ యోగం.ఆకస్మిక ధన యోగం.

**కన్య:** ఎదురు చూస్తున్న శుభ వర్తమానం వింటారు. వ్యాపారులకు బాగుంటుంది.

**తుల:** ఉత్సాహంగా గడుస్తుంది. సాహితీ మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** వివాదాలకు దూరంగా వుండటం శ్రేయస్కరం. స్త్రీలకు శుభదాయకం.

**ధనుస్సు :** తీర్థ యాత్రలు చేస్తారు. విద్యార్థులకు బాగుంటుంది.

**మకరం:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం. చిరు వ్యాపారులకు లాభాలుంటాయి.

**కుంభం:** స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మీనం:** శుభ కార్యాలకు హాజరవుతారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## వార్తాఫలం

**మేషం:** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి. స్థిరాస్తులు కొనుగోలు.

**వృషభం:** బ్యాంకు రుణాలు మంజూరు. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మిథునం:** విద్యార్థులకు పరీక్షల్లో విజయం. భూ తగాదాలు తీరుతాయి.

**కర్కాటకం:** ఆకస్మిక సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు. గృహ ప్రాప్తి.

**సింహం:** చిరకాల కోరిక తీరుతుంది. బాల్య మిత్రులకు ఆర్థిక సహాయం చేస్తారు.

**కన్య:** వృద్ధాశ్రమాలకు శాయశక్తులా చేయూతనందిస్తారు. చర్చలు ఫలిస్తాయి.

**తుల:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. ఆకస్మిక ప్రయాణ సూచనలున్నాయి.

**వృశ్చికం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

**ధనుస్సు:** భూ తగాదాలు తీరుతాయి. అకారణంగా మానసిక ఆందోళన చెందుతారు.

**మకరం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. ధన లాభం.

**కుంభం:** ఉద్యోగులకు అదనపు బాధ్యతలు. తీర్థ యాత్రలు చేస్తారు.

**మీనం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యార్థులకు శుభ యోగం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# దుర్గమ్మకు టిటిడి పట్టు వస్త్ర సమర్పణ

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 4, ప్రభాతవార్త:** నవరాత్రి ఉత్సవాల సందర్భంగా విజయవాడ శ్రీ కనకదుర్గ అమ్మవారికి టిటిడి తరపున చైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు మంగళవారం పట్టు వస్త్ర సమర్పణ గావించారు. వారికి ఆలయ ఇవో దర్బముళ్ల భ్రమ రాంబ, జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు నగరమేయర్ రాయన భాగ్యలక్ష్మి ఆలయ మర్యాదలతో మంగళవాయిద్యాల నడుమ పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామి అమ్మవార్ల దర్శనానంతరం ఆలయ మీడియా వేదికపై ఆయన మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంలో స్వామివారి సాలికట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు సామాన్య భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందని, అలాగే విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గమ్మకు కూడా అదే మాదిరిగా సిఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు భక్తులకు ఎటువంటి ఆటంకములు ఏర్పడకుండా శీఘ్రదర్శనం కలిగేలా చేసిన ఏర్పాటును పాటిస్తున్నారని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు తెలియచేయడం జరిగిందని, రాష్ట్ర ప్రజలు ఎల్లవేళలా సుఖశాంతులతో ఉండాలని కలియుగ దైవం వెంకటేశ్వర స్వామిని, దుర్గమ్మ వారిని ప్రార్థించానన్నారు. అలాగే దాతల సహాయంతో ఆలయంలో అమ్మవారి ఎదురుగా వేంచేసియున్న క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి ఆలయం అభివృద్ధి చేసి స్వామి వారికి బంగారు తొడుగు చేయించడం జరుగుతుందని తెలిపారు. అలాగే కుమ్మరిపాలెం సెంటర్‌లో టిటిడి స్థలములో చౌల్ట్రీగాని, షెడ్డు గాని నిర్మించి ఇంద్రకీలాద్రి వినియోగార్థం తాత్కాలికంగా కేటాయించడం జరుగుతుందని, ఆ విషయమై డిప్యూటీ సిఎం మరియు దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణతో కార్యాచరణకు చర్చించామని తెలిపారు. కార క్రమంలో టిటిడి ఢిల్లీ స్థానిక సలహా మండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతి పాల్గొన్నారు.

| | |
|---|---|
| **కరోనా సమాచారం** | |
| **ప్రపంచంలో** | |
| మొత్తం బాధితులు | 62.38 కోట్లు |
| మరణాలు | 65.55 లక్షలు |
| **దేశంలో** | |
| తాజా కేసులు | 1960 |
| మరణాలు | 7 |
| **తెలంగాణలో** | |
| తాజా కేసులు | 74 |
| మృతులు | 0 |

## జమ్మూకాశ్మీర్ జైళ్ల డిజి హేమంత్ లోహియా దారుణ హత్య

### నిందితుడు యాసిర్ లోహార్ అరెస్ట్

**శ్రీనగర్ :** జమ్మూకాశ్మీర్ జైళ్లశాఖ డైరెక్టర్ జనరల్ హేమంత్ లోహియా సోమవారం రాత్రి దారుణ హత్యకు గురయ్యారు. ఇంట్లో పని చేసే వ్యక్తి ఆయన గొంతుకోసి హత్యగావించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అమిత్‌షా అక్కడ పర్యటిస్తున్న సమయంలో ఈ హత్య జరగడం సంచలనం సృష్టించింది. హేమంత్ లోహియా 1992 బ్యాచ్‌కి చెందిన ఐపిఎస్ అధికారి. సోమవారం రాత్రి ఆయన జమ్మూ శివారులోని తన నివాసంలోనే అనుమానాస్పదస్థితిలో మరణించారు. ఆయన ఇంట్లో పని చేస్తున్న యాసిర్ లోహార్ (36) ఈ దారుణానికి పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. హేమంత్ మృతదేహాన్ని పరిశీలించినపుడు గొంతు కోసిన ఆనవాళ్లతోపాటు ఒంటిపై కాలిన గాయాలున్నట్లు పోలీసులు గర్తించారు. గొంతు కోసిన తర్వాత ఆయన మృతదేహాన్ని మంటల్లో కాల్చేయాలని యత్నించినట్లు తెలుస్తోంది. మృతదేహాన్ని శవపరీక్ష కోసం పంపారు.

హేమంత్ హత్య కేసులో నిందితుడు యాసిర్‌ను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. సోమవారం రాత్రి నిర్వహించిన గాలింపులో అతణ్ని కన్హాచాక్ ప్రాంతంలో పట్టుకున్నామని తెలిపారు.

## తెప్పోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్ క్రాంతి రాణా టాటా

**విజయవాడ క్రైం,అక్టోబరు 4,ప్రభాతవార్త:**దసరా మహోత్సవాలలో భాగంగా మంగళవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు,నగర పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా,ఆలయ ఇఒ భ్రమరాంబల అధ్వర్యంలో దసరా చివరి రోజు అంకం అయిన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి తెప్పోత్సవం నిర్వహణకు సంబంధించి చేస్తున్న ఏర్పాట్లను మంగళవారం పరిశీలించారు. ఈ తెప్పోత్సవంలో శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్లను అత్యంత వైభవంగా పై నుండి ఊరేగించుకుంటూ దుర్గా ఘాట్‌కు తీసుకొచ్చి అనంతరం హంస వాహనంపై కృష్ణానదిలో తెప్పోత్సవం నిర్వహిస్తారు. ఈ సందర్భంగావారు దుర్గా ఘాట్‌కు చేరుకొని తెప్పోత్సవ కార్యక్రమాల ఏర్పాట్లను పరిశీలించి అన్ని శాఖల అధికారులు,సిబ్బందికి సూచనలు, సలహాలను అందించారు. కార్యక్రమంలో పశ్చిమఇన్‌ఛార్జి డిసిపి కొల్లి శ్రీనివాస్, ఎస్‌బి ఏడిసిపి సిహెచ్ లక్ష్మీపతి, ట్రాఫిక్ ఎడిసిపి టి.సర్కార్, పశ్చిమ ఏసిపిడాక్టర్ కె.హనుమంతరావు, దేవస్థానఅధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:04/10/22

DAY - SINGAM SERIES Dr No:155
1st Prize Rs.100000/- 239945
2nd Prize Rs.7000/- 61510
3rd Prize Rs.3500/-
03940 16673 21272 60790 67727
75472 78324 85385 95798 98596
4th Prize Rs.200/-
0464 0787 2654 2686 3419 6029 7489
7770 9452 9892
5th Prize Rs.100/-
0994 2767 4419 5986 6836 7207 7718
9154 9459 9894
6th Prize Rs.50/-
0000 1044 2201 4446 6102 7437 8960
0050 1070 2327 4464 6212 7438 9025
0149 1078 2379 4610 6346 7473 9131
0152 1260 2437 4724 6406 7501 9456
0227 1271 2441 4852 6423 7602 9474
0315 1342 2452 4887 6442 7779 9526
0322 1386 3192 5173 6479 7800 9624
0420 1612 3330 5241 6634 8012 9696
0427 1637 3347 5493 6966 8296 9749
0452 1656 3489 5517 7001 8471 9817
0459 1674 3539 5525 7188 8477
0701 1806 3610 5540 7189 8524
0829 1987 4165 5576 7217 8593
0983 2035 4279 5592 7300 8785
1006 2112 4293 6020 7431 8899

DAY - KUIL SERIES Dr No:155
1st Prize Rs.100000/- 158596
2nd Prize Rs.7000/- 33631
3rd Prize Rs.3500/-
05329 16873 44145 54378 60205
60839 66877 74144 75284 86213
4th Prize Rs.200/-
0989 1501 1582 2540 3372 4870 5261
5349 7533 7859
5th Prize Rs.100/-
1427 2613 6596 7263 7414 7825 8257
8390 8480 8519
6th Prize Rs.50/-
0165 1519 2745 3950 5689 6637 8477
0188 1592 2967 4068 5725 6668 8711
0257 1719 3089 4087 5726 6697 8901
0334 1758 3136 4359 5764 6779 9097
0553 1773 3218 4506 5778 6895 9303
0631 1857 3436 4643 5784 7146 9496
0653 1940 3452 4854 5822 7176 9560
0873 2059 3453 4955 5947 7391 9782
0955 2161 3494 5145 5963 7549 9895
0988 2236 3537 5165 6153 7892 9988
1065 2291 3603 5202 6193 8085
1124 2298 3851 5269 6262 8147
1335 2300 3862 5314 6359 8226
1386 2309 3947 5430 6413 8333
1516 2728 3948 5644 6489 8458

ROSA DEER SUPER TUESDAY
DrawDate on:04/10/22

DAY - ROSA SERIES Dr No:155
1st Prize Rs.100000/- 718120
2nd Prize Rs.7000/- 13703
3rd Prize Rs.3500/-
01181 03686 04892 24584 40010
55610 55917 73578 80143 98972
4th Prize Rs.200/-
0875 2295 3985 4809 5512 6223 6860
8353 9624 9892
5th Prize Rs.100/-
0956 3508 4037 4840 5521 5757 7231
8520 8582 9743
6th Prize Rs.50/-
0195 1320 2730 4627 6614 7724 9177
0443 1324 2787 4690 6660 7819 9247
0480 1611 2845 4758 6725 7927 9395
0546 1623 2850 4888 6727 8425 9606
0681 1751 3052 5184 6731 8449 9616
0787 1763 3082 5210 7012 8678 9697
0797 1876 3188 5447 7077 8706 9713
0887 1897 3376 5724 7200 8728 9852
0918 2111 3541 5765 7255 8774 9897
0975 2161 3601 5807 7396 8955 9920
1016 2393 3743 5896 7485 8979
1194 2394 3762 6049 7521 9080
1266 2437 3822 6068 7546 9119
1279 2441 4284 6361 7569 9156
1286 2602 4386 6559 7665 9172

DAY - DEER SERIES Dr No:155
1st Prize Rs.100000/- 966784
2nd Prize Rs.7000/- 73219
3rd Prize Rs.3500/-
00537 17738 31025 46689 49232
57972 64348 65967 92761 97944
4th Prize Rs.200/-
1822 3448 3927 4930 7246 7268 7631
8332 9058 9515
5th Prize Rs.100/-
2997 3178 3528 4675 5132 5150 5895
6439 7932 9172
6th Prize Rs.50/-
0017 1637 3495 5460 6483 7678 9359
0042 1769 3672 5473 6550 8013 9375
0313 1877 3736 5500 6654 8161 9576
0530 1898 3745 5573 6721 8236 9597
0535 2025 3784 5608 6809 8253 9629
0603 2285 3828 5668 6882 8294 9663
0623 2330 3961 5849 6936 8392 9829
0711 2493 4003 5868 6981 8399 9885
0838 2501 4099 5886 7082 8404 9986
0966 2629 4383 5887 7094 8524 9988
1196 2878 4521 5938 7221 8655
1298 3126 4790 5958 7234 9126
1429 3127 4944 6062 7393 9206
1449 3221 5101 6261 7402 9224
1570 3407 5384 6344 7561 9277

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:04/10/22

DAY - THANGAM SERIES Dr No:155
1st Prize Rs.100000/- 882238
2nd Prize Rs.7000/- 87348
3rd Prize Rs.3500/-
09395 48457 52335 62141 69301
73565 75542 79549 88715 95642
4th Prize Rs.200/-
0438 1158 1797 2527 3135 3416 4068
6228 6503 7475
5th Prize Rs.100/-
0988 1197 2506 3524 4150 5757 6828
8147 8314 8852
6th Prize Rs.50/-
0106 1195 2326 3886 6026 7877 9268
0194 1303 2347 3915 6067 7934 9275
0231 1484 2417 3922 6131 8040 9405
0320 1560 2529 4290 6324 8088 9514
0337 1751 2687 4922 6585 8323 9682
0368 1767 2759 5136 6682 8463 9754
0391 1772 2982 5273 6707 8485 9757
0596 1791 3066 5530 6715 8515 9827
0696 1956 3081 5554 6817 8519 9846
0698 1963 3171 5558 6928 8652 9983
0724 2047 3351 5728 7004 8832
0780 2151 3370 5760 7282 8869
0997 2254 3645 5953 7352 9071
1095 2279 3728 5963 7677 9215
1133 2313 3885 5968 7754 9221

DAY - VAIRAM SERIES Dr No:14
1st Prize Rs.50000/- 492417
2nd Prize Rs.7000/- 80795
3rd Prize Rs.3500/-
09085 17691 41511 42143 48794
51824 63145 74203 90228 92984
4th Prize Rs.200/-
1914 5249 6020 6686 7017 7382 7816
8109 8732 9725
5th Prize Rs.100/-
0013 1905 2995 3819 4067 4510 6079
7196 8875 9534
6th Prize Rs.50/-
0148 1689 3007 4533 5608 7206 8940
0164 1714 3264 4545 5634 7219 9115
0165 1769 3368 4648 5730 7457 9203
0238 1835 3491 4666 5754 7500 9249
0443 1907 3504 4746 6140 7651 9332
0561 1942 3551 4788 6272 7797 9447
0582 2053 3579 4824 6434 7887 9485
0679 2355 3597 4997 6516 7933 9588
0778 2376 3708 5235 6692 8050 9759
0803 2387 3772 5272 6805 8065 9837
0885 2591 3842 5321 6860 8172
1340 2668 3990 5550 6988 8461
1379 2798 4010 5573 6996 8636
1406 2828 4231 5589 7055 8643
1662 2952 4445 5606 7105 8818

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:04/10/22

DAY - NALLANERAM SERIES Dr No:155
1st Prize Rs.50000/- 523310
2nd Prize Rs.7000/- 01223
3rd Prize Rs.3500/-
00619 01104 23343 23681 37880
45914 47589 70493 89619 93647
4th Prize Rs.200/-
0823 2212 2277 2600 4582 7953 8436
9219 9301 9736
5th Prize Rs.100/-
1007 1091 1652 1737 3259 4326 4923
7720 7951 9517
6th Prize Rs.50/-
0030 1615 2994 4608 6411 7528 8993
0054 1709 3140 4615 6415 7571 9175
0219 1870 3370 4815 6473 7580 9186
0235 2177 3426 5064 6487 7669 9210
0394 2192 3522 5228 6692 7715 9429
0446 2243 3644 5265 6716 7932 9577
0523 2247 3667 5358 6730 7957 9745
0605 2336 3677 5365 6744 7984 9766
0750 2414 4019 5430 6753 8004 9808
0778 2482 4212 5444 6957 8021 9868
0822 2605 4312 5534 7028 8023
1159 2616 4377 5591 7070 8200
1225 2706 4448 5880 7262 8213
1318 2842 4527 5923 7341 8679
1519 2893 4585 6272 7446 8894

DAY - MANI SERIES Dr No:14
1st Prize Rs.50000/- 198333
2nd Prize Rs.7000/- 83306
3rd Prize Rs.3500/-
08880 19799 28193 30821 34962
40139 50050 53708 67864 90868
4th Prize Rs.200/-
0044 2515 3538 3584 4940 5186 6465
8133 9720 9729
5th Prize Rs.100/-
0208 0663 0974 1458 1982 3693 4150
4327 5024 7701
6th Prize Rs.50/-
0021 1375 2894 4571 5389 7102 8208
0024 1547 3222 4596 5394 7150 8235
0080 1599 3232 4627 5415 7414 8254
0143 1757 3308 4642 5635 7442 8743
0222 1808 3319 4825 5920 7455 8756
0223 1864 3434 4991 5921 7510 8848
0249 1878 3599 5004 5972 7532 8872
0270 2172 3711 5037 6135 7592 9155
0358 2207 3880 5049 6173 7700 9338
0359 2284 3957 5060 6301 7720 9985
0475 2293 4032 5136 6540 7727
0480 2400 4033 5274 6654 7773
0849 2409 4038 5283 6808 7822
1219 2486 4086 5306 6927 7862
1247 2759 4283 5320 7011 8203

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:04/10/22

DAY - KUMARAN SERIES Dr No:155
1st Prize Rs.50000/- 382821
2nd Prize Rs.7000/- 79325
3rd Prize Rs.3500/-
00302 00928 14803 30936 53191
57159 60665 62721 64505 90553
4th Prize Rs.200/-
0208 2700 2918 3870 5875 7240 8555
8864 8871 9468
5th Prize Rs.100/-
0321 0341 1813 3130 3443 5139 5243
6167 6938 8102
6th Prize Rs.50/-
0016 1831 2811 4372 5755 7313 9088
0143 1895 2818 4480 5796 7338 9147
0145 1944 2875 4502 5923 7387 9257
0190 1955 2999 4523 5981 7446 9420
0312 2020 3031 4668 6817 7599 9430
0583 2152 3175 4700 6835 7644 9463
0817 2172 3372 4801 6899 7651 9470
0859 2185 3803 4872 6939 7709 9521
0952 2200 3930 5149 7006 7795 9614
1048 2217 3974 5276 7016 7892 9984
1089 2338 4033 5336 7153 8086
1338 2490 4191 5544 7154 8183
1430 2509 4206 5601 7195 8215
1489 2579 4230 5666 7245 8316
1586 2618 4371 5736 7299 8330

DAY - VISHNU SERIES Dr No:155
1st Prize Rs.50000/- 836174
2nd Prize Rs.7000/- 43626
3rd Prize Rs.3500/-
12969 30790 34493 34747 36068
60603 65733 69634 70957 86054
4th Prize Rs.200/-
0226 0467 1603 1837 1897 2465 5584
5721 6548 8299
5th Prize Rs.100/-
0003 0689 2355 4604 5860 5899 7774
9289 9555 9625
6th Prize Rs.50/-
0068 1679 2590 4322 6348 7766 9062
0232 1719 2604 4328 6665 7815 9328
0295 1907 2605 4346 6751 7844 9426
0463 2053 2629 4795 6958 8054 9508
0855 2071 2636 4904 7048 8095 9598
0967 2122 2682 4906 7161 8195 9663
0969 2238 2825 4933 7222 8303 9775
1043 2274 2909 4968 7309 8364 9898
1057 2351 3106 5254 7377 8572 9915
1163 2419 3182 5408 7481 8588 9955
1218 2475 3453 5596 7509 8632
1389 2506 3549 5984 7543 8672
1442 2532 4017 6067 7566 8853
1538 2538 4090 6178 7569 8927
1628 2569 4301 6276 7674 9014

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:04/10/22

SWARNALAXMI SERIES Dr No:155
1st Prize Rs.50000/- 169604
2nd Prize Rs.7000/- 71754
3rd Prize Rs.3500/-
14536 25401 25824 36322 47711
58925 69122 71311 82600 93329
4th Prize Rs.200/-
1519 3846 4225 4444 4695 5082 6293
8762 8957 8994
5th Prize Rs.100/-
0898 1152 2207 4370 4542 4878 5544
8183 8188 9545
6th Prize Rs.50/-
0229 1796 3834 4715 5954 7712 8897
0280 1813 4021 4804 6173 7768 9173
0285 2083 4027 4850 6400 7857 9230
0403 2344 4157 4861 6700 7923 9315
0666 2606 4229 4965 6742 8038 9526
0669 2759 4274 5108 6947 8062 9674
0676 2916 4281 5124 7034 8207 9680
1077 2996 4285 5175 7068 8235 9863
1090 3042 4451 5342 7086 8295 9904
1221 3215 4457 5416 7259 8371 9916
1224 3231 4534 5542 7453 8499
1314 3330 4670 5677 7568 8518
1563 3349 4671 5732 7656 8568
1718 3444 4694 5843 7683 8645
1755 3471 4708 5917 7702 8847

DAY - LION SERIES Dr No:14
1st Prize Rs.50000/- 479504
2nd Prize Rs.7000/- 46965
3rd Prize Rs.3500/-
13666 24208 24927 35133 46365
57950 68254 79606 81569 92306
4th Prize Rs.200/-
0628 0966 1008 1708 4283 4522 5272
6101 7898 8138
5th Prize Rs.100/-
0219 1465 1854 2427 2550 2737 3173
4699 6460 9361
6th Prize Rs.50/-
0242 1167 2473 4082 5367 7247 9251
0314 1190 2502 4125 5466 7257 9347
0423 1323 2813 4179 5594 7547 9376
0635 1351 3112 4188 5762 7590 9485
0775 1388 3258 4189 5794 7724 9543
0777 1430 3405 4536 5945 7732 9702
0783 1437 3677 4654 6012 7931 9713
0824 1464 3710 4682 6065 8164 9911
0827 1599 3763 4749 6286 8447 9926
0842 1778 3772 4756 6379 8468 9975
0925 1971 3844 4783 6798 8494
0931 2079 3846 4799 6856 8497
0944 2268 3880 4884 6979 8594
0974 2288 4066 5108 7107 8838
1115 2442 4078 5135 7123 9071

## అమ్మవారి ఆశీస్సులు ఎప్పుడూ ఉండాలి



శృంగవరపుకోట, అక్టోబర్ 4 ప్రభాతవార్త

అమ్మవారి ఆశీస్సులే మనకు ఎప్పుడూ ఉండాలని, అందుకు అందరం భక్తి శ్రద్దలతో మెలగాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. మంగళవారం ఎస్.కోటలోని రైల్వే కాలనీలో రైల్వే ఎంప్లాయిస్, యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గాదేవి పంచరాత్రి మహోత్సవాల్లో ఎమ్మెల్సీ రఘురాజు దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఎమ్మెల్సీ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ రైల్వేకాలనీలో ఒక కుటుంబ సభ్యులుగా అందరూ ఒకే తాటిపై నిలబడి అమ్మవారి నవరాత్రులు మహోత్సవాలు నిర్వహించడం హర్షదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మద్యాహ్నం అననదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోమేశ్వరరావు, ఎస్.కోట సర్పంచ్ సంతోష్‌కుమార దంపతులు, ఎంపిటిసిలు మజ్జిదేవి, రాకోటి బంగారి, వార్డుమెంబర్లు దంపతులు, పలువురు రైల్వే ఉద్యోగులు, యూత్‌సభ్యులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు

గరివిడి, అక్టోబర్ 4 ప్రభాతవార్త



మహర్నవమి సందర్భంగా గరివిడి వాసవీ కన్యకాపరమేశ్వరి మాతకు వెండిచీర దరింపజేసి పసుపు కొమ్ములతో అలంకరించి ఆర్యవైశ్య భక్తకోటి ప్రత్యేక పూజలు నిర వ్రహించారు. స్థానిక వాసవి ఆలయంలో మంగళవారం కుంకుమ పూజలు నిర్వహించి మహిళలు భక్తి ప్రపత్తులను ప్రదర్శించుకున్నారు. మహిళల పెద్దసంఖ్యలో పాల్గొని భక్తి తత్వంతో పూజలు నిర్వహించారు. వాసవిమాత వెండి చీరతో అలంకరించడంతో కొత్త కాంతుల్లో అమ్మవారిని భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మహర్నవమి పూజల్లో ఆర్యవైశ్య సంఘ జిల్లా ఉపాధ్యక్షులు వి.వి.ఎస్ఎస్.ఎన్.గుప్తా, ఆర్యవైశ్యసంఘ స్థానిక నాయకులు ఎస్.వెంకటరాజు, జె.సత్యారావు, దుర్గ జగన్నాథరావు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు జాడ కన్నబాబు ఆదశ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. కాగా మండలంలో దుర్గానవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులు పెద్ద సంఖ్యలో కుంకుమ పూజలు నిర్వహించారు.

## దుర్గాదేవి ఉత్సవాలు సనాతన సాంప్రదాయం

### టిడిపి మండల కమిటీ అధ్యక్షుడు ఆనంద్‌కుమార్



నెల్లిమర్ల, అక్టోబరు 4 ప్రభాతవార్త

దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ సనాతన సాంప్రదాయమని ఎయిమ్ విద్యా సంస్థల చైర్మన్, తెలుగుదేశం పార్టీ నెల్లిమర్ల మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ అన్నారు. మండలంలోని బొప్పడాంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి నిర్వహించిన కార్యక్రమానికి ఆనంద్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ పోరాట కాలంలో కూడా బాలగంగాధర్ తిలక్ దుర్గా దేవి ఉత్సవాలకు పెద్ద పీట వేశారని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలని అన్నారు. దుర్గా దేవిని ఆరాధించడం వల్ల సకల కష్టాలు దూరమవుతాయని, మంచి మనస్సును సిద్దిస్తుందని ఆనంద్‌కుమార్ అన్నారు. ఏటా ఈ సాంప్రదాయాన్ని కొనసాగించాలని అన్నారు. ఈ తరహా ఉత్సవాలకు, వేడుకలకు తన సహకారం ఎల్లపుడూ ఉంటుందని అన్నారు. ఉత్సవాల నిర్వహణ జాతీయ సమైక్యతకు, సమగ్రతకు తోడ్పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆనంద్‌కుమార్‌ను గ్రామస్తులు ఘనంగా పౌరసత్కారం చేశారు. వేద పండితులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు బొంతు వెంకటరమణ, అంబళ్ల పరశురాం, దన్నాన రామ్మూర్తి, మత్స రమణ, చందక గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## సాలూరుకే ఈ అవార్డు రావడం గర్వకారణం



సాలూరు, అక్టోబర్ 4 ప్రభాతవార్త

జాతీయస్థాయిలో స్వచ్ఛ సర్వేక్షన్ 2022 ఏడాదికి సంబందించి సాలూరు పురపాలక సంఘంకు అవార్డు వచ్చిన సందర్భంగా మున్సిపల్ కౌన్సిల్‌హాల్‌ఓ కమిషనర్ హెచ్.శంకరరావు ఆధ్వర్యంలో సమావేశంలో ఏర్పాటు చేయగా డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో సాలూరు మున్సిపాలిటీకి పారిశుద్ధ్యంలో నెంబర్‌వన్ పరిశుభ్రత అవార్డు వచ్చిందని ఇప్పుడు స్వచ్ఛ సర్వేక్షన్ జాతీయ అవార్డు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ అవార్డు రావడానికి కారణమైన మున్సిపల్ అధికారులకు సిబ్బందికి శానిటరీ విభాగానికి పట్టణ ప్రజలకు అభినందనలు తెలియజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పువ్వల ఈశ్వరమ్మ, వైస్ చైర్మన వంగపండు అప్పలనాయుడు, జరజాపు సూరిబాబు, రాపాక మాధవరావు, గిరి రఘు, పప్పల లక్ష్మణ, మధు, గొల్లపల్లి వరప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాక్షసపాలన అంతమొందించాలి

మెంటాడ, అక్టోబర్ 4 ప్రభాతవార్త



వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి రాక్షసపాలనను అంతమొందించాలని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణి పేర్కొన్నారు. మంగళవారం ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును అక్రమంగా మార్చడాన్ని ఖండిస్తూ, యథావిధిగా ఎన్టీఆర్ పేరును కొనసాగించాలని నిరసిస్తూ రిలేనిరాహారదీక్షలు చేపట్టారు. ఈ నేపథ్యంలో మెంటాడలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు చలుమూరి వెంకటరావు అధ్యక్షతన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు వైఎస్సార్ పేరును హెల్త్ యూనివర్సిటీకి నామకరణం చేయడంపై టిడిపి వర్గీయులు, యావత్ తెలుగు ప్రజలందరూ జగన్‌పై విమర్శలు వెల్లివెత్తుతున్నాయి. అంతగా తండ్రిపై ప్రేమ ఉంటే ఎన్టీఆర్ యూనివర్సిటీ కొత్త పేరు పెట్టుకోవాలన్నారు. నవరత్నాల పేరిట పేదలు ప్రజలకు అన్యాయం జరుగుతుందని ఈ పథకాలు చంద్రబాబు నాయుడు హయాంలోనే సక్రమంగా అమలు చేయడం జరిగిందని, ఆ పథకాలకు పేర్లు మార్పు చేసి గారడీ చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలు పేరిట ప్రజలను ఇబ్బందులు ఇవ్వడంలో వివక్ష చూపుతున్నారని ఆమె పేర్కొన్నారు. మూడున్నరేళ్ళ తరువాత పెళ్ళి కానుక పథకం ఇవ్వడానికి అనేక సాధ్యం కాని నిబంధనలు పెట్టిన ఘనత జగన్ ప్రభుత్వానికే చెల్లుతుందని ఆమె విమర్శించారు. అభివృద్ధి, సంక్షేమం సమానంగా ఉండేవి టిడిపి ప్రభుత్వ అభివృద్ధి చెందుతుందని ఆమె అన్నారు. టిడిపి హయాంలో అభివృద్ధి పనులు చేస్తూనే సంక్షేమానికి కృషి చేయడం జరిగిందని ఆమె అన్నారు. 16 నెలలు జైలు జీవితం గడిపిన జగన్ రెడ్డి అయిన పేరు మీద చర్లపల్లి జగన్ జైలు, రాజముండ్రి జగన్ జైలు, విశాఖపట్నం జగన్ జైలు అని పేరు పెట్టుకోవాలని ఆమె ఎద్దేవా చేశారు. హెల్త్ యూనివర్సిటీకి యథావిధిగా ఎన్టీఆర్‌ను కొనసాగించాలని లేనిచో జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని, మీ పాలనను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని సమయం కోసం ఎదురు చూడటం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంటు పార్టీ ఉపాధ్యక్షుడు గెద్ద అన్నవరం, గొర్లె ముసలినాయుడు, పెదమేడపల్లి జి.పి.పేట ఎంపిటిసిలు రెడ్డి ఎర్రినాయుడు, సిద్ధల లక్ష్మి, మాజీ ఎంపిటిసిలు రెడ్డి పార్వతి, మణిపురి రామచంద్రుడు, పార్టీ సీనియర్ నేతలు కోరుపల్లి భాస్కరరావు, [illegible] ఆదినారాయణ, పొరివిరెడ్డి శ్రీను, మహంతి సత్యారావు, పి.రామలింగేశ్వరరావులతో పాటు పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనతో ప్రజలు విసిగిపోయారు

### తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు కర్రోతు నర్సింగరావు

విజయనగరం (ప్రభాతవార్త)



వైసీపీ పాలనతో ప్రజలు విసిగిపోయారని తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు కర్రోతు నర్సింగరావు ధ్వజమెత్తారు. బాదుడే బాదుడులో భాగంగా మంగళవారం 9వ డివిజన్‌లోని సుంకరి వీధిలో ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను వివరించారు. తెలుగుదేశం ప్రభుత్వంలోనే అభివృద్ధి, సంక్షేమం రెండో సమానంగా జరిగాయన్నారు. మూడున్నరేళ్ల వైసీపీ పాలనలో ప్రజల కష్టాలు రెట్టింపయ్యాయని ఆరోపించారు. తెలుగుదేశం ప్రభుత్వం వస్తేనే మళ్లీ అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షులు ప్రసాదుల ప్రసాద్, మైలపల్లి పైడిరాజు, రాజశేఖర్, షిద్దిక్, పలువురు మైనార్టీ నేతలు, తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బందులు లేకుండా అమ్మవారి దర్శనభాగ్యం కల్పించాలి

### సిరిమానోత్సవాన్ని శతశాతం విజయవంతం చేయాలి

### : డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం (ప్రభాతవార్త)



ఉత్తరాంధ్ర ప్రజల కల్పవల్లి, పైడితలమ్మ జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అమ్మవారి దర్శన భాగ్యాన్ని కల్పించాలని, సిరిమానోత్సవాన్ని శతశాతం విజయవంతంగా నిర్వహించాలని వివిధ శాఖల అధికారులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో పోలీస్, రెవెన్యూ, నగరపాలక సంస్థ, ఆర్ అండ్ బి, ఎలక్ట్రికల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఎక్కడ ఎటువంటి లోటుపాట్లు లేకుండా సిరిమానోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించాలన్నారు. అందువల్లనే క్షేత్రస్థాయిలో విరివిగా సమావేశాలు నిర్వహించి, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా వివరిస్తున్నామన్నారు. ఈ సంవత్సరం విఐపి పాసులను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా ఈనెల 8వ తేదీ కల్లా నగరంలో ఎక్కడా ఫ్లెక్సీలు ఉండకూడదని టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశించారు. కరోనా వల్ల గత రెండు సంవత్సరాలుగా సిరిమానోత్సవం జరిగినప్పటికీ భక్తులకు అనుమతిని ఇవ్వలేదన్నారు. అందువలన ఈ సంవత్సరం భక్తుల రద్దీ అధికంగా ఉండవచ్చన్న అంచనాను వేస్తున్నామన్నారు. వివిధ శాఖల సమన్వయంతో సిరిమానోత్సవం విజయవంతం చేయాలని చెప్పారు. హుకుంపేటలో ఉన్న పూజారి ఇంటి నుండి సిరిమానును వీలైనంత త్వరగా చదురుగుడి వద్దకు తీసుకురావాలని చెప్పారు. వాహనదారులకు ఇబ్బందులు లేకుండా అవసరమైన ప్రాంతాలలో పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. శిధిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి అటువంటి వాటిపై భక్తులను అనుమతించవద్దని చెప్పారు. పారిశుద్ధ్యపరంగా సిఫ్టులు వారీగా పారిశుద్ధ్య సిబ్బందిని ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులకు అవసరమైన తాగునీరు సౌకర్యం, బయో టాయిలెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేసే వ్యక్తులు, సంస్థలకు పోలీసులు సహకారం అందించాలన్నారు. పైడితల్లమ్మ ఉత్సవంతో పాటు విజయనగర ఉత్సవాలు కూడా నిర్వహిస్తున్న నేపథ్యంలో మరింత కృషి చేసి ఉత్సవాలను విజయవంతం చేసి అందరి మన్ననలను పొందాలని కోరారు. కమిషనర్ శ్రీరాములనాయుడు మాట్లాడుతూ నగరపాలక సంస్థ తరపున ప్రత్యేకించి 150 మంది అదనపు పారిశుద్ధ్య సిబ్బందిని నియమిస్తున్నట్లు చెప్పారు. అలాగే శానిటేషన్, లైటింగ్, వాటర్ సదుపాయాలు, బయోటాయిలెట్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆర్డీఓ సూర్యకళ మాట్లాడుతూ అందరి సహకారంతో సిరిమానోత్సవం, విజయనగర ఉత్సవాలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, రేవతిదేవి, ఫ్లోర్ లీడర్ ఎస్.వి.వి.రాజేష్, పైడితల్లమ్మ దేవస్థానం ఇఓ కిషోర్ కుమార్, డిఎస్పీలు త్రినాథ్, మోహన్‌రావు, సహాయ కమిషనర్ ప్రసాదరావు, వివిధ శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రం నిర్మాణ పనులు పరిశీలన



కురుపాం, అక్టోబర్ 4 ప్రభాతవార్త

కురుపాం సచివాలయం-2 పరిధిలో నిర్మాణంలో గల రైతుభరోసా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ పరిశీలించారు. మంగళవారం సివ్వననపేటలో గల రైతుభరోసా కేంద్రాన్ని పరిశీలించారు. నత్తనడకగా పనులు జరుగుతుండటంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. పారిశుద్ధ్యం పనులపై కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు.

## రామతీర్థంలో నేడు మూడు రాజధానులపై ప్రత్యేక పూజలు

### డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు



నెల్లిమర్ల, అక్టోబరు 4 ప్రభాతవార్త

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో మూడు రాజధానుల నినాదంతో ముందుకు వెళ్తున్న ప్రభుత్వ ఆలోచనకు ఎలాంటి విఘ్నాలు కలగకూడదని కోరుతూ విజయదశమి పర్వదినం వద్ద ప్రసిద్ద పుణ్యక్షేత్రం రామస్వామి వారి దేవస్థానం వద్ద ఉదయం పది గంటలకు కొబ్బరి కాయలు కొట్టే కార్యక్రమం జరుగుతుందని వైసిపి మండల కమిటి అధ్యక్షుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు వెల్లడించారు. మంగళవారం చనమల్లు స్వగృహం వద్ద ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో చనమల్లు, రేగాన మాట్లాడారు. రామతీర్థం దేవస్థానం వద్ద బుధవారం జరిగే కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు అదిక సంఖ్యలో హాజరు కావాలని వారు సూచించారు. రాష్ట్ర అభివృద్దిని తెలుగుదేశం పార్టీ నాయకులు అడ్డుకుంటున్నారని అన్నారు. విశాఖ పరిపాలన రాజధాని చేయడం వల్ల ఉత్తరాంధ్ర శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు.

### దివ్య దర్శనం బస్సు ప్రారంభం

మండలంలోని కుదిపి, నీలంరాజుపేట గ్రామాలకు చెందిన భక్తులు సమరసత సేవా సమితి సంస్థ అధ్వర్యంలో బుధవారం ప్రత్యేక బస్సులో తిరుమల తిరుపతి దర్శనానికి బయలు దేరి వెళ్లారు. ఈ బస్సును డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, తదితరులు లాంఛనంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సమరసత సేవా సమితి అధ్యక్షురాలు లక్ష్మి, ప్రతినిధులు సారిపల్లి శ్రీనివాసరావు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## పేదల పాలిట పెన్నిది జగనన్న



మెంటాడ, అక్టోబర్ 4 ప్రభాతవార్త

పేదలపాలిట పెన్నిది మన వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అని రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. మండలంలో కంటుభుక్తవలస పంచాయతీ వాటి మదుర గ్రామాలు వెంకంపేట, జీడివలసలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం రాజన్నదొర ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్ళి సంక్షేమ పథకాలు అమలుతీరును ఆయన అడిగి తెలుసుకున్నారు. నవరత్నాలు పేద ప్రజలకు సక్రమంగా అందించడమే జగన్మోహన్‌రెడ్డి ముఖ్య ఉద్దేశ్యమన్నారు. దేశంలోనే సంక్షేమ పథకాలు అమలు చేయడంలో జగన్‌కే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా రాజకీయాలకు అతీతంగా కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. అర్హతలు ఉన్నవారు ఉంటే సచివాలయ సిబ్బందిని సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి సన్యాసినాయుడు, జడ్పీటీసీ అదికార ప్రతినిధి లెంక రత్నాకర్ నాయుడు, మెంటాడ పిఎసిఎస్ అధ్యక్షుడు తాడ్డి రామచంద్రరావు, గ్రామ సర్పంచ్ కొరిపిల్లి బంగారమ్మ, మెంటాడ, పిట్టాడ, చింతలవలస గ్రామాల సర్పంచ్‌లు రేగిడి రాంబాబు, కాపారపు పైడిపునాయుడు, కలిశెట్టి సూర్యనారాయణ, ఎంపిడిఓ పాండ్రంకి త్రివిక్రమరావు, మండల తహశీల్దార్ ఆదిబాబు, గృహ నిర్మాణశాఖ ఎ.ఇ డేవిడ్ ప్రసన్నకుమార్, పార్టీనేతలు సిరిశెట్టి నారాయణరావు, డి.దేవుడు, రెడ్డి రాజప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఆయుధపూజ

బొబ్బిలి, అక్టోబర్ 4 ప్రభాతవార్త



బొబ్బిలిలో విజయధశమి ఉత్సవాలలో బాగంగా ఆయుధ పూజ అంగరంగవైభవంగా రాజవంశీయులు నిర్వహించారు. మంగళవారం వంద సంవత్సరాలుగా తమ పూర్వీకులు బొబ్బిలి యుద్దంలోవాడిన ఆయుదాలకు దసరా రోజున ఆయుధ పూజలు నిర్వహిస్తుండడం ఆనవాయితీగా వస్తుంది. ఇందులో బాగంగా ఆయుధాలును, అప్పటిలో ఆర్‌విజికె రంగారావు వాడిన కత్తులు, తనువాడిన బంగారు సింహాసనం, బంగారు కిరీటం తదితర బాకులు, డాళ్ళు, తుపాకులు మొదలగు ఆయుధ సామగ్రికి ఆయుధపూజ వేదమంత్రాలతో నిర్వహించారు. రాజవంశీయులగు ఆర్‌విఎస్ సుజయకృష్ణరంగారావు, సోదరులు ఆర్‌విఎస్ రామకృష్ణరంగారావు, ఆర్‌విఎస్‌కెకె రంగారావు(బేబినాయన) సుజయకృష్ణ రంగారావు కుమారుడు యువ రాజాఆఫ్ బొబ్బిలి ఆర్‌విఎస్ విశాల్‌తో బొబ్బిలి మొదట బంగారు సింహాసనం కోటనుంచి ధర్బార్ మహాలకు బోయలతో, వేధమంత్రాల ఉచ్చారణతో పరిచారికులతో బ్యాండ్‌వాయుద్యాలుతో సింహాసనాన్ని తోడ్కొనివచ్చారు. ఆనాటి మద్రస్ ఉమ్మడి రాష్ట్రాలకు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఆర్‌విఎస్‌కె రంగారావు బొబ్బిలి రాజవంశీయులు ఆఖరి పట్టాబి సిక్తులు చిత్రపటాన్ని బంగారు సిహాసనాన్ని ఆసీనులు కానిచ్చారు. వెండి సిహాసనాన్ని ఇప్పటి రాజవంశీయితండ్రిగారురావు వెంకటగోపాలకృష్ణ రంగారావు చిత్రపటాన్ని ఉంచి విశేషపూజులు చేశారు. అనంతరం మరో సముచిత స్థానం ఆస్థాన సిద్దాంతి చిన జీయార్ స్వామికి ఇచ్చారు. అభిమానులు, సహచరులు మద్య ఆయుధ పూజలు జరుపుకొవడం తరతరాలు గావస్తున్న ఆనవాయితీ అని ఆర్‌విసుజయ్‌కృష్ణ రంగారావు, తమ్ముడు ఆర్‌విఎస్‌కెకె రంగారావు(బేబినాయన) అన్నారు. ఆనాటి ఆచారాలు తూచా పత్పకుండా మాతరం చేసుకొవడం బాగ్యంగా భావిస్తున్నామన్నారు. ఈ ప్రాంత ప్రజలు మాఅభిమానులు ఎల్లవేళలా సుఖ సంతోషంలతో ఉండాలని కోరుకొంటున్నామని ఆదేవి వేడుకొన్నామని అన్నారు.

విజయనగరం వార్త 25 Glorious years

## ఈ-క్రాప్ ధృవీకరణ ప్రక్రియను త్వరితగతిన ముగించాలి

### రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించిన కలెక్టర్

విజయనగరం (ప్రభాతవార్త)



ఈ-క్రాప్‌లో నమోదైన వివరాల ధృవీకరణకు సంబంధించిన సాంకేతిక ప్రక్రియను సజావుగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయా గ్రామాల వీఆర్వోలు, గ్రామీణ వ్యవసాయ సహాయకులు సంబంధిత వివరాలను ఒకటికి రెండుసార్లు పరిశీలించి ధృవీకరించాలని సూచించారు. ఈ-అథెంటికేషన్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు తహశీల్దార్లు, వ్యవసాయ అధికారులు పర్యవేక్షణ బాధ్యతలు తీసుకోవాలని చెప్పారు. ఈ-క్రాప్ ధృవీకరణ ప్రక్రియ పరిశీలించే నిమిత్తం జిల్లా వ్యవసాయ ధికారితో ఆమె మంగళవారం గంట్యాడ మండలంలో పర్యటించారు. స్థానిక ఎంపీడిఓ కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం పంట రైతులు చేతికి వచ్చేసరికి న్ని రకాల సాంకేతిక ప్రక్రియలను పూర్తి చేసుకొని సన్నద్దంగా ఉండాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియ ప్రారంభమయ్యే నాటికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రణాళికాయుతంగా ఉండాలని చెప్పారు. ఈ క్రమంలో ఈ-క్రాప్ ధృవీకరణ ప్రక్రియ తక్కువగా నమోదైన ఆయా మండలాల అధికారులతో కలెక్టర్ స్వయంగా ఫోన్‌లో మాట్లాడి ఆదేశాలు జారీ చేశారు. అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

### ఈ-కేవైసీ చేసుకుంటేనే మద్దతు ధర

ఈ-క్రాప్‌లో నమోదైన వివరాల ధృవీకరణ అనంతరం సంబంధిత రైతుల నుంచి ఈ-కేవైసీ తీసుకొనేందుకు రెవెన్యూ, వ్యవసాయ శాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటిస్తారని వారికి రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని కలెక్టర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ-కేవైసీ చేయించుకోని యెడల ధాన్యం కొనుగోలు సమయంలో రైతులకు ప్రభుత్వ మద్దతు ధర లభించదని స్పష్టం చేశారు. కావున రైతులందరూ ఈ-కేవైసీ ప్రక్రియకు సహకరించాలని సంబంధిత వివరాలను పక్కాగా నమోదు చేయించుకోవాలని సూచించారు. పర్యటనలో ఆమె వెంట జిల్లా వ్యవసాయ అధికారి వి.టి.రామారావు, గంట్యాడ తహశీల్దార్ ప్రసన్న రాఘవ, ఇతర అధికారులు ఉన్నారు.

## వాహనాలు తనిఖీ

రామభద్రపురం, అక్టోబర్ 4 ప్రభాతవార్త

దసరాపండగను పురస్కరించుకుని స్థానిక మార్కెట్ పరిసర ప్రాంతాల్లో వాహనాలను తనిఖీలు ఎస్.ఐ బి.సురేంద్రనాయుడు, పోలీస్ సిబ్బంది నిర్వహించారు. అలాగే అక్రమంగా ఏవైనా తరలించినట్లయితే వెంటనే వారిపై చర్యలకు ఉపక్రమించేది లేదని ఆయన అన్నారు. అలాగే ప్రజలకు తగు సూచనలు చేశారు.

## మూడు రాజధానుల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారు : కిమిడి నాగార్జున



విజయనగరం (ప్రభాతవార్త)

అమరావతి రాజధానిగా రాష్ట్ర ప్రజలు కోరుకుంటుంటే వైసీపీ మంత్రులు, నాయకులు మూడు రాజధానుల పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని తెలుగుదేశం పార్టీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు కిమిడి నాగార్జున ధ్వజమెత్తారు. మూడు రాజధానులు అంశంపై పదేపదే వైసీపీ నాయకులు తెలుగుదేశం వైఖరి ఏమిటో చెప్పాలనడం శోచనీయమన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి, అమరావతి రాజధానిగా తెలుగుదేశం కోరుకుంటుందన్న విషయాన్ని పలు మార్లు చెప్పడం జరిగిందన్నారు. అయినప్పటికీ వైసీపీ నాయకులు ప్రాంతాల మధ్య, ప్రజల మధ్య చిచ్చు పెట్టేవిధంగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండించారు. అభివృద్ధికి, రాజధానికి సంబంధమేమిటన్నారు. తమకు అన్యాయం జరిగిందని రాజధాని ప్రాంత రైతులు పాదయాత్ర చేయడంలో తప్పేంటని ప్రశ్నించారు. వారికి కోర్టు అనుమతులు ఉన్నాయని, పాదయాత్ర చేస్తున్న రైతులను దండయాత్ర చేస్తున్నారని, ఏవేవో మాట్లాడుతున్నారని అవన్నీ కట్టిపెట్టాలని హితవుపలికారు. అభివృద్ధితో కూడిన అమరావతి రాజధాని కావాలని స్పష్టం చేశారు. అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ఏనాడూ అడ్డుపడదన్నారు. విశాఖపట్నాన్ని కాస్మొపాలిటన్ సిటీగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. విశాఖపట్నంలో ఇంతవరకు మూడేళ్లలో ఏమి అభివృద్ధి చేసారని ప్రశ్నించారు. ఒక్క ఇటుకైనా వేసారా అని నిలదీశారు. ఐటీ ఉద్యోగాలు ఏమయ్యాయని, ఎయిర్‌పోర్టు అభివృద్ధి ఎక్కడని, రోడ్లు అభివృద్ధి చేసారా, ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం ఉందా? ఇవేమీ మాట్లాడకుండా తెలుగుదేశం పార్టీ వల్లే అభివృద్ధి చేయలేకపోతున్నామనడం వారి చేతకానితనమన్నారు. దానిని కప్పిపుచ్చుకునేందుకు ఇటువంటి మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. విశాఖపట్నమే కాదు విజయనగరం, చీపురుపల్లి కూడా రాజధానిని చేయవచ్చున్నారు. కేవలం కొన్ని కార్యాలయాలు పెడితే అభివృద్ధి కాదన్నారు. సీఎం అక్కడ, అధికారులు ఇక్కడ, ఏది ఎక్కడుందో తెలియని అయోమయ పరిస్థితులు నెలకొంటాయన్నారు. అర్థం పర్థం లేని విమర్శలు చేయడం వైసీపీ నాయకులు మానుకోవాలని హితవు పలికారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రెండుసార్లు పాదయాత్ర చేసారని, ఒకసారి ప్రజలు నమ్మలేదు, రెండోసారి ఆయన మాటలు విని ప్రజల నమ్మారన్నారు. ఏం జరిగిందో ఇప్పుడు గమనిస్తున్నారన్నారు. రైతులు పాదయాత్రకు అడ్డు తగలడం సరైంది కాదన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు కర్రోతు నర్సింగరావు, కనకల మురళీమోహన్, కంది మురళీనాయుడు, ప్రసాదుల ప్రసాద్, ముద్దాడ చంద్రశేఖర్, గంటా పోలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అక్కచెల్లెమ్మల ఆర్ధిక స్వావలంబనే ప్రభుత్వ లక్ష్యం

జామి (ప్రభాతవార్త)



రాష్ట్రంలో నిరుపేద అక్కాచెల్లెమ్మల ఆర్థిక స్వాలంబన, సాధికారతే వైసీపీ ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ రఘురాజు అన్నారు. మంగళవారం జామి జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో జరిగిన వైఎస్ఆర్ చేయూత 3వ విడత ఆర్థిక సహాయం నిధులు విడుదల మండల స్థాయి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నో రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, స్కూల్ పిల్లల దగ్గరి నుంచి సీనియర్ సిటీజెన్స్ వరకు ఇలా ఒక్కో వర్గానికి ఒక్కో విధమైన పథకాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిందని అన్నారు. ఈ పథకాల్లో వైఎస్ఆర్ చేయూత కూడా ఒకటని అన్నారు. ప్రభుత్వం వైఎస్ఆర్ చేయూత పథకం కింద మరో ప్రయోజనం కూడా కల్పిస్తోందని, ఈ పథకంలో భాగంగా అర్హత కలిగిన వారికి కిరాణా షాపులు, గేదెలు, ఆవులు, మేకల యూనిట్లు కూడా ఏర్పాటు చేయిస్తూ, దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం అమూల్, రిలయన్స్, పీ అండ్ జీ, ఐటిసి వంటి పలు సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుందన్నారు. అనంతరం జామి మండలంలోని 4,437 మంది మహిళా లబ్ధిదారులకు రూ.8.32 కోట్లు విలువ గల చెక్కును అందజేశారు. ప్రభుత్వ సబ్సిడీపై ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్లకు లోన్ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జామి ఎంపిపి ఎస్.అరుణ, జెడ్పిటీసీ గొర్లె సరయు, డిసిసిబి డైరెక్టర్ పి.సంజీవ, గజపతినగరం ఎఎంసి చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చలుమూరి సత్యారావు, మండల పార్టీ అధ్యక్షులు గొర్లె రవికుమార్, స్థానిక సర్పంచ్ చిప్పాడ లక్ష్మి, నాయకులు సూరిబాబు రాజు, గుడివాడ రాజేశ్వరరావు, స్థానిక ఎంపిటిసిలు, మండలంలోని పలు ఇతర సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఇతర ముఖ్య నాయకులు, మండల స్థాయి అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గాడ్‌ఫాదర్‌ని ప్రేక్షకులు కచ్చితంగా ప్రేమిస్తారు

## కనీవినీ ఎరుగని విజయాన్ని అందిస్తారు: ప్రెస్‌మీట్‌లో చిత్ర యూనిట్



మెగాస్టార్ చిరంజీవి ఆల్‌టైమ్ బిగ్గెస్ట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ గాడ్ ఫాదర్ కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. భారతీయ చిత్ర పరిశ్రమలోని ఇద్దరు మెగాస్టార్‌లు చిరంజీవి, సల్మాన్ ఖాన్ కలిసి నటిస్తున్న గాడ్‌ఫాదర్ ఈ యేడాది మోస్ట్ అవైటేడ్ మూవీ. కొణిదెల సురేఖ సమర్పణలో కొణిదెల ప్రొడక్షన్స్, సూపర్ గుడ్ ఫిలింస్ బ్యానర్‌లపై ఆర్‌బి చౌదరి, ఎన్‌వి ప్రసాద్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. అక్టోబరు 5న దసరా కానుకగా ప్రపంచవ్యాప్తంగా తెలుగు, హిందీలో గ్రాండ్‌గా విడుదల కానున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించింది.

ఈ ప్రెస్‌మీట్‌లో మెగస్టార్ చిరంజీవి మాట్లాడుతూ, అందరికీ దసరా శుభాకాంక్షలు. అనంతపురంలో జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి వర్షంతో అంతరాయం ఏర్పడింది. అంత వర్షంలో అందరినీ ఉద్దేశించి మాట్లాడి అందరిలో సంతోషం నింపగలిగానని భావిస్తున్నాను.

దర్శకుడు మోహన్ రాజా మాట్లాడుతూ, నేను తమిళనాడులో పుట్టినా దర్శకుడిగా పుట్టింది మాత్రం తెలుగులోనే. ఇప్పుడు నా పదో సినిమాగా చిరంజీవి గారి గాడ్ ఫాదర్‌తో రావడం ఆనందంగా ఉంది. ఈ సినిమా కోసం నా పేరుని మొదట సూచించిన నిర్మాత ఎన్‌వి ప్రసాద్ గారికి కృతజ్ఞతలు.

సత్యదేవ్ మాట్లాడుతూ, అన్నయ్య అంటే చిన్నప్పటినుంచి ఇష్టం ప్రేమ. ఆయనపై ఉన్న ప్రేమతో ఇండస్ట్రీకివచ్చాను. ఆయనతో కలిసి నటించడం ఒక కల నెరవేరినట్లయింది. దర్శకుడు మోహన్‌రాజా ఈ ప్రాజెక్టుని హ్యాండిల్ చేసిన తీరు అద్భుతం. నిర్మాతలు ఆర్‌బి చౌదరి, ఎన్‌వి ప్రసాద్ గారికి కృతజ్ఞతలు అన్నారు.

నిర్మాత ఎన్‌వి ప్రసాద్ మాట్లాడుతూ నేను చిరంజీవిగారి ఇంట్లో ఒక కుటుంబసభ్యునిగానే ఉంటాను. ఆయనతో గొప్ప సాన్నిహిత్యం ఉంది. ఎప్పటినుంచో ఆయనతో సినిమా చేయాలని ఉండేది. ఇలాంటి సమయంలో ఓసారి చరణ్ బాబు ఫోన్ చేసి, లూసఫర్ సినిమా నాన్నకు బాగా నచ్చింది. కుదిరితే మీరు హక్కులు కొనుగోలు చేయండి అని చెప్పారన్నారు.

నిర్మాత ఆర్‌బి చౌదరి మాట్లాడుతూ, చిరంజీవి గారితో కలిసి మొదటిసారి వర్క్‌చేస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు.

రచయిత సత్యానంద్ మాట్లాడుతూ, చిరంజీవితో నాకు 40యేళ్ల అనుబంధం ఉంది. ఆయన నిరంతరం కష్టపడి పనిచేస్తుంటారు. కథ విషయంలో ఎంతో శ్రద్ధ వహిస్తారు, ప్రతి విషయాన్ని అడిగి తెలుసుకుంటారన్నారు. లూసిఫర్ రీమేక్ అనుకున్నప్పుడు ఏదో చిన్న వెలితి. కానీ మోహన్ రాజా చిన్న మార్పు చేప్పారు.

మాటల రచయిత లక్ష్మీ భూపాల మాట్లాడుతూ, నాకు చిరంజీవి గారంటే పిచ్చి, ఆయన సినిమాకి మాటలు రాయడం అదృష్టంవరం. ఆయన సెట్‌లో ఉన్న ప్రతిరోజు నేనుసెట్‌లో ఉన్నానన్నారు. రామజోగయ్య శాస్త్రీ, అనంతశ్రీరామ్ బ్రహ్మాజీ, గెటప్ శ్రీను, షఫీ, దివి, సమ్మెట గాంధీ, హారి, మహేష్, శ్రీనివాస్ తదితరులు ఈ ఈవెంట్‌లో పాల్గొన్నారు.

# కుటుంబమంతా కలిసి చూసే చిత్రం 'స్వాతిముత్యం'

## హీరో బెల్లంకొండ గణేష్



ఫార్చున్ ఫోర్ సినిమాస్‌తో కలిసి ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎం టర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో సూర్యదేవరనాగవంశీనిర్మించిన చిత్రం స్వాతిముత్యం'.

**స్వాతిముత్యం ఎలా మొదలైంది?**

నేను ఓమంచి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమవ్వాలని ఎదురుచూస్తున్న సమయంలో లక్ష్మణ్ ఈ కథ చెప్పారు. ఈ కథతో వస్తే తెలుగు ప్రేక్షకులు కచ్చితంగా ఆదరిస్తారని నమ్మి, లక్ష్మణ్ ఈకథ చెప్పారు. ఈ కథను సితార వారి దగ్గరకు తీసుకెళ్లగా నాగ వంశీ గారికి కూడా కథ నచ్చింది.

**మాస్ సినిమాతో కాకుండా ఇంత క్లాస్ సినిమాతో రావడానికి కారణం?**

సినిమా అంటే కచ్చితంగా పోరాట సన్నివేశాలు ఉండాలని నేను అనుకోను. సినిమా బాగుంటే ప్రేక్షకులు ఎలాంటి జోనర్ సినిమానైనా ఆదరిస్తారు.

మొదటి సినిమా కదా మీ అన్నయ్య ఏమైనా సలహాలు ఇచ్చారా?

ఏం ఇవ్వలేదండి. ఇంట్లో వాళ్లందరూ నేను చేయగలగని నమ్మారు.

మీ మొదటి సినిమాకి ఇలాంటి కథని ఎంచుకోవడానికి కారణమేంటి?

ప్రస్తుతం కథలో కొత్తదనం లేకపోతే ప్రేక్షకులు థియేటర్లకు రావడం లేదు. తర్వాత ఒటిటిలో చూడొచ్చులే అనుకుంటున్నారు. అందుకే నేను కొత్తదనం ఉన్న కథ కోసం వెతుకుతుండగా, లక్ష్మణ్ వచ్చి ఈ కథ చెప్పారు.

**హీరోగా సెట్‌లో అడుగుపెట్టడం ఎలా అనిపించింది?**

సినిమా రంగం, సినిమా సెట్ నాకు కొత్త కాదు. ప్రొడక్షన్ వ్యవహారాలు చేసుకున్న అనుభవం ఉంది. మొదటి నుంచిసినిమా రంగంలోనే ఉండాలి, ఇక్కడే ఏదొకటి చేయాలని అనుకునేవారిని.

'విక్కీ డోనార్' చిత్రానికి, మీ చిత్రానికి పోలికలు ఉన్నాయి అంటున్నారు?

రెండు చిత్రాల కథాంశం మాత్రమే ఒకటి. ఈ రెండు చిత్రాలకు ఎలాంటి సంబంధం లేదు. సినిమా చూశాక ఆ విషయం మీకే అర్థమవుతుంది.

**ఈ సినిమాలో వినోదం ఎలా ఉంటుంది?**

సందర్భానుసారం వచ్చే హాస్యమే తప్ప కావాలని ఇరికించినట్లు ఎక్కడా ఉండదు. ఈ సినిమా ప్రారంభంనుంచి చివరివరకూ వినోదాన్ని పంచుతుంది.

**సీనియర్ నటీనటులతో పని చేయడం ఎలా ఉంది?**

నా మొదటి సినిమాకే రావురమేష్ గారు, నరేష్ గారు, వెన్నెల కిషోర్ గారు, గోపరాజు గారు, సుబ్బరాజు గారు, ప్రగతి గారు, సురేఖా వాణి గారు ఇలా ఎంతో ప్రతిభ, అనుభవమున్న నటీనటులతో పనిచేయడం నా అదృష్టం.

ఈ సినిమా పట్ల మీ నాన్నగారి (బెల్లంకొండ సురేష్) అభిప్రాయమేంటి? **ఆయన మిమ్మల్ని లాంచ్ చేయాలి అనుకోలేదా?**

లక్ష్మణ్ వచ్చి నాకు ఈ కథ చెప్పగానే మొదట నాన్నగారికే చెప్పాను. ఆయ నకు కూడా కథ బాగా నచ్చింది. నేను నా మొదటి సినిమా బయట బ్యానర్‌లో చేయాలని ముందునుంచే అనుకున్నాను.

**మీకు ఏ జోనర్ సినిమాలు ఇష్టం?**

నాకు రొమాంటిక్ కామెడీ సినిమాలు చూడడం ఇష్టం. కానీ చేయడం మాత్రం అన్ని రకాల సినిమాలు చేయాలనుంది.

దీనికంటే ముందు ప్రారంభించిన మీ సినిమా ఆగిపోయింది కదా?

అవును పవన్ సాధినేని గారు దర్శకుడు. ఆ కథ కూడా చాలా బాగుంటుంది. అది అమెరికాలో కొన్ని రోజులు చిత్రీకరణ చేయాల్సి ఉంది. కానీ ఆ సమయంలోనే కరోనా రావడంతో అప్పుడు ఆ చిత్రాన్ని పక్కన పెట్టాల్సి వచ్చింది.

**మీ తదుపరి సినిమా గురించి చెప్పండి?**

నేను స్టూడెంట్ అనే ఒక థ్రిల్లర్ మూవీ చేస్తున్నాను. ఇప్పటికే చిత్రీకరణ కూడా పూర్తియింది.

**గాడ్ ఫాదర్,ది ఘోస్ట్ సినిమాలతో పాటు మీ చిత్రం విడుదల కావడం ఎలా ఉంది?**

అలాంటి పెద్ద సినిమాలతో పాటు విడుదల కావడం కొంచెం ఆందోళనగానే ఉంది. అదే సమయంలో చిరంజీవి గారు, నాగార్జున గారి పక్కన నా పోస్టర్ చూసుకోవచ్చు అనే ఆనందం కూడా ఉంది.

**సితార బ్యానర్ గురించి చెప్పండి?**

చాలా పెద్ద బ్యానర్. మంచి విలువలున్న బ్యానర్. అందరినీ చాలా బాగా చూసుకుంటారు. అందరికీ గౌరవం ఇస్తారు.

**మీ అన్నయ్యతో కలిసి నచించే అవకాశముందా?**

మంచి కథ. నటనకు ప్రాధాన్యమున్న పాత్రలు లభిస్తే కచ్చితంగా ఇద్దరు కలిసి నటిస్తాం.

**మీ డ్రీమ్ రోల్ ఏంటీ?**

అలా ప్రత్యేకంగా ఏం లేదు. అన్ని రకాల పాత్రలు చేయాలని ఉంది. కానీ రాజమౌళి గారి సినిమాలో నటించాలనుంది.

**మీ అభిమాన హీరో ఎవరు?**

వెంకటేష్ గారు. చిన్నప్పటి నుంచి నేను వెంకటేష్ గారి సినిమాలు ఎక్కువ చూసేవాడిని.

# కంప్లీట్ మాస్ యాక్షన్ మూవీ 'ది ఘోస్ట్'



కింగ్ అక్కినేని నాగార్జున, క్రియేటివ్ డైరెక్టర్ ప్రవీణ్ సత్తారుల భారీ అంచనాల యాక్షన్ థ్రిల్లర్ ది ఘోస్ట్'. పవర్ ఫుల్ ఇంటర్ పోల్ ఆఫీసర్‌గా ఈ చిత్రంలో కనిపించబో తున్నారు నాగార్జున. సోనాల్ చౌహాన్ కథా నాయిక. నారాయణ్ దాస్ నారంగ్ ఆశీస్సులతో శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ ఎల్‌పి, నార్త్ స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యాన ర్స్‌పై సునీల్ నారంగ్‌తో కలిసి పుస్కుర్ రామ్ మో హన్ రావు, శరత్ మరార్ ఈ చిత్రాన్ని నిర్మించారు. భారీఅంచనాలున్న ఈ చిత్రం దసరా కానుకగా అక్టోబరు 5న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానున్న నేపథ్యంలో నిర్మా తలు సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు విలేకరుల సమా వేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు.

**ది ఘోస్ట్ గురించి చెప్పండి?**

**నిర్మాత పుస్కుర్ రామ్ మోహన్ రావు:** దసరా కానుకగా అక్టోబరు 5న ది ఘోస్ట్ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నాం. ప్రవీణ్ సత్తారు గారి స్టయిలీష్ మేకింగ్‌లో నాగార్జున గారు ఇందులో మునుపెన్నడూ లేని సరికొత్త యాక్షన్ స్లీక్ లుక్‌లో కనిపిస్తారు. గ్రేట్ ఫ్యామిలీ ఎమోషన్ ఉన్న కంప్లీట్ మాస్ మూవీఇది. స్క్రీన్‌నుంచి ఒక్క సెకన్‌కూడా చూపుతిప్పుకోలేం అన్నారు.

**దసరా నాడే చిరంజీవి గారి గాడ్ ఫాదర్ కూడా ఉంది కదా, ఆ రోజు ది ఘోస్ట్ విడుదల చేయడానికి కారణం?**

**నిర్మాత పుస్కుర్ రామ్ మోహన్ రావు:** సంక్రాంతిలానే దసరా కూడా సినిమా పండుగ. రెండు పెద్ద సినిమాలు రావడం ప్రేక్షకులకు సినిమా పండుగలా ఉంటుంది. అలాగే నాగార్జునగారి ట్రెండ్ సెట్టర్ శివసినిమా కూడా అక్టోబర్ 5విడుదలైంది. ఆసెంటిమెంట్‌తోఅక్టోబర్ 5న విడుదల చేస్తున్నామన్నారు.

**మీ నాన్న గారికి ది ఘోస్ట్ సెంటిమెంట్ మూవీ కదా?**

**నిర్మాత సునీల్ నారంగ్:** అవును. నాన్న గారితో ఉన్న అనుబంధంతో నాగార్జున గారు కాల్‌షీట్‌లు ఇచ్చారు. అందుకు నాగార్జున గారికి కృతజ్ఞతలు. నాన్న గారి పుట్టిన రోజే ఈ సినిమాని అనౌన్స్ చేశాం. దర్శకుడు ప్రవీణ్ సత్తారు చాలా అద్భుతంగా తీశారన్నారు.

**రెండు సినిమాలు ఒకే రోజు రావడం వల్ల థియేటర్ల సమస్య వస్తుందా? గాడ్ ఫాదర్ కూడా మీరే రిలీజ్ చేస్తున్నారు కదా?**

**సునీల్ నారంగ్:** థియేటర్ల సమస్యరాదు. ఏ సినిమాకి ఎన్ని థియేటర్లు అవసరమో దాని ప్రకారం థియేటర్లు ఉంటాయి.

**ది ఘోస్ట్‌కి బడ్జెట్ ఎక్కువయిందని చెప్పారు..కారణం?**

**పుస్కుర్ రామ్ మోహన్ రావు:** కొవిడ్ ఒకకారణం. దీనితోపాటు సినిమా జరుగుతున్న క్రమంలోసినిమాకి ఇంకా ఎక్కువ ఖర్చుపెట్టాలని మాకే అని పించింది. థియేటర్ ప్రేక్షకులని అలరించేలా యాక్షన్ సీక్వెన్స్‌లని డిజైన్ చేశాం.

**టిక్కెట్ రేట్లు ఎలా ఉండబోతునాయి?**

**సునీల్ నారంగ్:** మల్టీప్లెక్స్‌లో రూ.200-250, సైడ్ థియేటర్లలో రూ.150గా పెట్టాం. ఎంబి తప్పితే ఎక్కడా 200 దాటి పెట్టలేదు. మిడిల్ క్లాస్ లేకపోతే సినిమా ఇండస్ట్రీ లేదు. మధ్యతరగతి ప్రేక్షకులే ఎనభైశాతం సినిమా చేస్తారనన్నారు.

**ప్రేక్షకులు థియేటర్‌కి రావడం తగ్గింది కదా..దీనికి కారణం ఏమని భావిస్తున్నారు?**

**సునీల్ నారంగ్:** ప్రేక్షకులు ఓటిటికి అలవాటు పడ్డారు. ఈ మధ్య వచ్చిన కృష్ణ బృంద విహారి చాలా బావుంది. నిజానికి యాభై రోజుల సినిమా అది. అయితే మరో వారం రోజుల్లో ఓటిటి వచ్చేస్తుందనే ఆలోచన ప్రేక్షకుల్లో వచ్చేస్తుంది. ఓటిటిని నియంత్రించాలనే చర్చలు జరుగుతున్నాయన్నారు.

**కొవిడ్ తర్వాత కథల విషయంలో ప్రేక్షకుల అభిరుచి మారిందని భావిస్తున్నారా?**

**పుస్కుర్ రామ్ మోహన్ రావు:** అవును. ఇప్పుడు ప్రేక్షకులు వలర్డ్ సినిమాకి అలవాటు పడ్డారు. అన్ని భాషల చిత్రాలు చూస్తున్నారు. కథ చెప్పే విధానమే మారిపోయిందిప్పుడు. హీరో అంటే ఒకప్పుడు మంచివాడు. కానీ ఇప్పుడు ఒక విలన్‌ని కూడా హీరోగా చూస్తున్నారు. పాత్రని అందులో ఉంటే వైవిధ్యాన్ని ఆస్వాదిస్తున్నారు. ఇప్పుడు మేము చేయబోయే కథలు కూడా ఇంతే వైవిధ్యంగా ఉండేలా చూసుకుంటున్నామన్నారు.

**కొత్త సినిమాల గురించి?**

ప్రిన్స్ సినిమా దీపావళికి విడుదలవుతుంది. సందీప్ కిషన్, సుధీర్ బాబు సినిమాలు ఉన్నాయి. శేఖర్ కమ్ముల ధనుష్ సినిమా త్వరలో సెట్స్‌పైకి తీసుకెళ్లడానికి సన్నాహాలు చేస్తున్నాం. అలాగే వెంకటేష్ గారితో ఒక సినిమా ఉంటుంది.

# 'అభిరామ్' చిత్రంలోని 'సైదులా సైదులా' పాటను బిగ్ హిట్ చేసిన ప్రేక్షకులకు దసరా శుభాకాంక్షలు: నిర్మాత జింకా శ్రీనివాసులు


లెజెండరీ ఎంటర్టైన్మెంట్ పతాకంపై యష్ రాజ్, నాంది సినిమా ఫేమ్ నవిమి గాయక్ జంటగా రామకృష్ణార్జున్ దర్శకత్వంలో జింకా శ్రీనివాసులు నిర్మించిన చిత్రం "ఎఅభిరామ్" అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రంనుండి ఈ మధ్యే యుట్యూబ్‌లో విడుదల చేసిన "సైదులో సైదులా ఆ నంగనాచి పిల్ల-ఓ సైదులో సైదు లా నా గుండె గుంజుకెళ్లె' లిరికల్ సాంగ్‌కు ఆడియన్స్ నుండి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చిన సందర్భంగా సంతోషం వ్యక్తం చేసి ప్రేక్షకులకు దసరా శుభాకాంలు తెలిపారు. ఈ చిత్రంఒలని పాటలను టిప్స్ ఆడియో ద్వారా విడుదల చేయడానికి ముందుకు వచ్చిన టిప్స్ మ్యూజిక్ వారికి ధన్యవాదాలు తెలిపారు చిత్ర మేకర్స్. చుట్టు చుట్టు పట్టి చీరను కట్టి-చుట్ట కట్టి గుండె కొంగున చుట్టి... ఈ లిరికల్ సాంగ్ చూస్తుంటే యూత్‌కు కిక్కెంచేలా చాలా హుషారుగా ఉన్న ఈ పాటకు సాగర్ నారాయణ లిరిక్స్ అందించగా మీనాక్షి భుజంగ్ అద్భుతమైన సంగీతం అందించారు. ఉమా నేహా, సింహాలు చాలా చక్కగా ఆలపించిన ఈ పాటకు డ్యాన్స్ మాస్టర్ చంద్రకిరణ్ హీరో హీరోయిన్స్‌తో చక్కటి నృత్యంచేయించారు. జగదీశ్ కొమరి సినిమాటోగ్రఫీ, మార్తాండ్ కె.వెంకటేష్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. టిప్స్ ఆడియో మ్యూజిక్ ద్వారా విడుదలైన పాటలు మ్యూజిక్ లవర్స్ అందరినీ కచ్చితంగా అలరిస్తాయి. లవ్ యాక్షన్ కామెడీ సెంటిమెంట్ కలయికతో ఒక వినూత్న కథాంశంతో తెరకెక్కిన ఈ చిత్రాన్ని త్వరలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం. ప్రేక్షకులందరికీ ఈ సినిమా కచ్చితంగా నచ్చుతుందనే



ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు మేకర్స్.యష్ రాజ్, నవిమిగాయక్, శివబాలాజీ, నవీన్‌రెడ్డి, బాహుబలి ప్రభాకర్, రఘు బాబు, కాదంబరి కిరణ్, అన్నపూర్ణమ్మ, తులసి, వై.విజయ, సుమన్‌శెట్టి, విజయ రంగానాత్, గౌతంరాజు, జబర్దస్త్ శేషు, కిశోర్‌దాస్ నటిస్తున్నారు.




# 'సీతారామపురంలో ఒక ప్రేమ జంట' ట్రైలర్ లాంచ్



శ్రీ ధనలక్ష్మీ మూవీస్ బ్యానర్‌పై వినయ్ బాబు దర్శకత్వంలో బీసు చందర్ గౌడ్ నిర్మించిన చిత్రం సీతారామపురంలో ఒక ప్రేమ జంట. రణదీర్, నందిని హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. త్వరలో విడుదల కానున్న ఈ చిత్రానికి సంబంధించి ట్రైలర్‌ను ప్రముఖ నిర్మాత దిల్ రాజు లాంచ్ చేశారు.

అనంతరం దిల్ రాజు మాట్లాడుతూ సీతారామపురంలో ఒక ప్రేమ జంట టైటిల్‌తో పాటు ట్రైలర్ కూడా చాలా బాగుంది. హీరో హీరోయిన్ల జంట చూడముచ్చటగా ఉంది. ట్రైలర్ చూస్తుంటే దర్శకుడి ప్రతిభ ఏంటో అర్థమైంది. ఈ చిత్రం ఘన విజయం సాధించి సినిమా కు పనిచేసిన ప్రతి ఒక్కరికీ మంచి పేరు రావాలని కోరు కుంటున్నా అన్నారు.

దర్శకుడు వినయ్ బాబు మాట్లాడుతూ, మా చిత్రం ట్రైలర్ దిల్ రాజు గారి చేతుల మీదుగా లాంచ్ కావడం ఎంతో ఆనందంగా ఉంది. ట్రైలర్ నచ్చి మా చిత్రం యూనిట్ ప్రశంసించారు. ఆదిత్య మూజిక్ ద్వారా ట్రైలర్ మార్కెట్‌లోకి వచ్చింది. త్వరలోనే సినిమా రిలీజ్‌కు ప్లాన్ చేస్తున్నాం. నిజాయితీగా ప్రేమించుకున్న ప్రతి యువతీ యువకులు చూడాల్సిన చిత్రమని అన్నారు.

నిర్మాత బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ చూడాల్సిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సీతారామపురంలో ఒక ప్రేమజంట. ఈచిత్రంతో రణధీర్ హీరోగా పరిచయం అవుతున్నాడు. నందిని హీరోయిన్‌గా నటించింది. మా చిత్రం ట్రైలర్ రిలీజ్ చేసిన దిల్‌రాజుగారికి ధన్యవాదాలు.

త్వరలో సినిమాను గ్రాండ్‌గా రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు.

సుమన్, సూర్య, అమిత్ తివారీ, చంద్రకాంత్, భాష, నిట్టల్, బిహెచ్‌ఇఎల్ ప్రసాద్, మిర్చి మాధవి, సంధ్యారాణి, సుష్మా, పరిమళ తదితరులు నటించిన ఈ చిత్రానికి డిఓపి: విజయ్ కుమార్, ఎడిటింగ్: నందమూరి హరి, ఎన్‌టిఆర్, ఫైట్స్: రామ్ సుంకర, పాటలు: సుద్దాల అశోక్ తేజ, డాడీ శ్రీనివాస్, అభినయ శ్రీనివాస్, సంగీతం: ఎస్‌ఎస్ నివాస్, కొరియోగ్రఫీ: అజయ్ శివ శంకర, గణేష్, మహేష్. పిఆర్‌వో: చందు రమేష్, నిర్మాత: బీసు చందర్ గౌడ్, రచన, దర్శకత్వం: వినయ్ బాబు.

# రొరి మూవీ టీజర్ విడుదల



భద్రం బీకేర్ ఫుల్ బ్రదర్ సినిమాతో అందరికి సుపరిచితుడైన చరణ్ హీరోగా కరిష్మా హీరోయిన్‌గా చరణ్ రొరి దర్శకత్వం చేస్తూ నిర్మిస్తున్న చిత్రం రొరి. ఈ చిత్రాన్ని సిటిఎఫ్ స్టూడియోస్ బ్యానర్‌పై నిర్తిస్తున్నారు. ఈ చిత్రంలో లెజెండ్ కొటి శ్రీనివా సరావు, జయప్రకాష్, దేవి ప్రసాద్ లాంటి ప్యాడింగ్ నటీనటులతో అత్యంత భారీగా తెరకెక్కించారు. భీమ్స్ సెసిరొలియో సంగీ తాన్ని అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని దర్శకత్వం చేస్తూ హీరోగా నటిస్తున్నారు చరణ్ రొరి. ఈ చిత్ర నిర్మాణ బాధ్యతలు కూడా చరణ్ చూసుకుంటున్నారు. రొరి చిత్రం యొక్క టీజర్ విడుదలయ్యింది. ఫుల్‌యాక్షన్ విజువల్స్‌తో రొమాంటిక్ ఎంటర్‌టై నర్‌గా ఆకట్టుకుంది. చరణ్ ఓ విభిన్న పాత్రలో నటిం చాడు. అంతేకాకుండా టీజర్‌లో ఓ ఇన్విస్టిగేషన్ చేసే ఇంట్రస్టింగ్ క్యారెక్టర్ అనిపించింది. గెటప్ కూడా కామన్ పర్స న్‌గా యాక్షన్ చేస్తూ ఇటీవల సీతారామం సినిమా చేసిన లొకేషన్స్‌లో యాక్షన్ సీన్స్ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చరణ్ రొరి మాట్లాడుతూ, ఈ చిత్రం మొదటి లుక్ టీజర్‌ని విడుదల చేశాము. మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ కథ విషయానికి వస్తే హైదరాబాద్ పొలిటికల్ బ్యాక్‌డ్రాప్ ఓ కుర్రాడి కథ, అనుకోని పరిస్థితుల్లో ఆ కుర్రాడు పాకిస్థాన్‌కి వెళ్లాల్సి వచ్చింది. అక్కడ కొంత మంది హిందువులని కలిసి వారి కష్టాలు తెలుసుకుని వారితో ఇండియాకి క్షేమంగా వచ్చాడా లేదా అనేది ఈ చిత్రం కథ. అసలు హైదరాబాద్‌కి, పాకిస్థాన్‌కి మధ్య ఏంటి సంబంధం అనేది ఈ చిత్రంలో ఇంట్రస్టింగ్‌పాయింట్. ఈ చిత్రకథనం ఆద్యంతం ఉత్కంఠభరింతం గా ఉంటుంది. త్వరలో విడుదల తేదీని తెలియచేస్తాము అని అన్నారు.

**నటీనటులు:** చరణ్ రొరి, కరిష్మా, కోటా శ్రీనివాసరావు, జయప్రకాష్; దేవి ప్ర సాద్, కాదంబరి కిరణ్ కుమార్, సూర్య, ముఖ్తార్ఖాన్, బ్యాంక్ సూర్య, చరణ్ దీప్, ఫణికాంత్, వేణుగోపాల్, ప్రసన్న, రవిప్రకాష్, ఆలీ రెజా, సమ్మెట గాం ధీ, రాజశేఖర్‌తదితరులు. మ్యూజిక్: భీమ్స్ సెసిరొలియో, ఫోటోగ్రఫీ: ధాశరది శివేంద్ర, ఎడిటర్: కార్తిక్ శ్రీనివాస్, ఆర్ట్: హారిక పొట్ట, నిర్మాత, దర్శకత్వం: చరణ్ రొరి.

## సిద్ధిదాత్రిగా స్వేచ్ఛావతి అమ్మవారు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 4 ప్రభాతవార్త



గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారు సిద్ధిదాత్రి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహర్నవమి నాడు సిద్ధిదాత్రి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అంతకు ముందు అమ్మవారికి మహానైవేద్యాలు సమర్పించారు. బాహుదానదికి వెళ్లే దారిలో కొలువుదీరిన నూకాలమ్మ ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ముత్యాలమ్మ ఆలయంలో నవరాత్రి పూజలు జరుగుతున్నాయి. కన్యకాపరమేశ్వరి ఆలయంలో కూడా నవరాత్రి పూజలు నిర్వహిస్తున్నారు. నీలాపువీధి గాయత్రిదేవి 32 వార్షిక నవరాత్రి ఉత్సవాలుఘనంగా నిర్వహిస్తున్నారు. సహస్ర కుంకుమార్చనలు, హోమాలు నిర్వహిస్తున్నారు. నవమి పూజలు సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు.

## క్విజ్ పోటీ విజేత నెల్లిమర్ల

ఇచ్ఛాపురం, అక్టోబర్ 4 ప్రభాతవార్త



స్థానిక బూర్జపాడు గ్రామంలో నిర్వహించిన రాష్ట్ర క్విజ్ పోటీ విజేతగా విజయనగరం జిల్లా నెల్లిమర్ల జట్టు ప్రథమస్థానం కైవసం చేసుకోగా సరస్వతి దేవి పంచరాత్రి మహోత్సవాలు సందర్భంగా పూర్వవిద్యార్థుల ఆధ్వర్యంలో క్విజ్‌పోటీలు నిర్వహించారు. ద్వితీయ స్థానం లండారిపుట్టుగ, తృతీయ స్థానం కవిటి జట్టు కైవసం చేసుకున్నాయి. సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు నర్తు నరేంద్రయాదవ్‌లు బహుమతులు అందజేశారు. క్విజ్ మాస్టారులుగా శ్రీనివాసరావు, భూషణ్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలోరాధాకృష్ణయువజన సంఘం అధ్యక్షులు దున్న శ్రీనివాసరావు, గ్రామ నాయుడు దున్న ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

ఇచ్ఛాపురం, అక్టోబర్ 4 ప్రభాతవార్త

స్థానిక కొండివీధికి చెందిన బచ్చు పరశురాం (22) అనే యువకుడు రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. ఎల్‌మ్యాక్స్ సమీపంలో ద్విచక్ర వాహనంపై వస్తూ ప్రమాదవశాత్తు గాయపడ్డాడు. తీవ్ర గాయాలపాలైన పరశురాంను ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి ప్రథమ చికిత్స నిర్వహించిన అనంతరం బరంపురం మెడికల్ కళాశాలకు తరలించారు. పరిస్థితి విషమించడంతో విశాఖపట్నం తీసుకు వెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. తండ్రి పాపారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టౌన్ ఎస్సై కె.గోవిందరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబీకులకు అప్పగించారు.

## ఉపాధ్యాయులు రమణమూర్తికి జాతీయ అవార్డు

రణస్థలం, అక్టోబరు 4 ప్రభాతవార్త



ట్యూటర్స్ ప్రైడ్ సంస్థ, ఐటిఎపి సంయుక్తంగా గత పదేళ్లుగా దేశ వ్యాప్తంగా మెరుగైన ఉపాధ్యాయులు ఎంపిక జరుపుతోంది. అందులో భాగంగా దేశవ్యాప్తంగా ఉపాధ్యాయుల నుంచి ధరఖాస్తులను ఆహ్వానించింది. సుమారు 15,500మంది ఉపాధ్యాయులు ధరఖాస్తు చేసుకోగా వారిలో 150మంది ఉపాధ్యాయులను ఎంపిక చేసింది. వాటిలో ఎస్‌జిటిమొదలు యూనివర్సిటీ ప్రొఫెసర్లు వరకు తమ ప్రధానమైన భోదనా బాధ్యతలకు అతీతంగా చేసిన కార్యక్రమాలకు గుర్తింపుగా జాతీయ అవార్డును ప్రకటించింది. ఈ అవార్డు మండల కేంద్రంలో జెఆర్‌పురం గ్రామానికి చెందిన ఆర్‌వి రమణమూర్తికిలభించింది. ఈయన ప్రస్తుతం జిల్లాలోని కోటబొమ్మాళి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆంగ్ల ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. గతంలో ఈయన జిల్లా, మండల రిసోర్స్‌పర్సన్‌గా ఉపాధ్యాయులకు వివిధ శిక్షణలు ఇవ్వడం వలన ఒండు సంవత్సరాలు జిల్లా విద్యాశిక్షణ సంస్థకు అద్యాపకునిగా సేవలందించారు. అంతేకాకుండా విద్యార్థులకు అనేకమైనపాఠ్యాంశాలపై వీడియో లెసన్స్ తయారు చేసినందుకు గాను ఈయనకు 2022సంవత్సరానికి ఈ అవార్డు దక్కింది. అవార్డును ఆయన కాకినాడ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో రాష్ట్ర వెనుబడిన తరగతులు మరియు సినిమాటోగ్రఫీ మంత్రెల్లబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ చేతుల మీదుగా గాంధీ జయంతి సందర్భంగా అందుకున్నారు. అవార్డు గ్రహీతకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పైడి పోలినాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, జెఆర్‌పురం గ్రామ ప్రజలు అభినందనలుతెలిపారు.

## అంబరాన్నంటిన లక్ష కుంకుమార్చన పూజలు

రేగిడి, అక్టోబర్ 4 ప్రభాతవార్త



దక్షిణాది ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అరసవిల్లి శ్రీసూర్యనారాయణస్వామి వారి దేవస్థాన సమీపంలో గల సత్యసాయి మందిరంలో శ్రీసత్యసాయి కమిటీ వారి ఆధ్వర్యంలో అరసవిల్లి గ్రామ పురోహితులు భాస్కరభట్ల చంద్రశేఖరశర్మ వారి సహోదరులు కృష్ణశర్మ పర్యవేక్షణలో నవరాత్రి పర్వంలో భాగంగా సుమారు 1000 మంది మహిళలతో లక్ష కుంకుమార్చన పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖరశర్మ, కృష్ణశర్మలు ప్రభాతవార్తతో మాట్లాడుతూ దేవీ నవరాత్రుల్లో భాగంగా లక్ష కుంకుమార్చన పూజలు మహిళలచే నిర్వహించడం జరిగిందని అలాగే నక్కవీధిలో కన్నెపిల్లలతో కుంకుమపూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. మహిళలు మాట్లాడుతూ సౌభాగ్యకరమైన మంగళప్రదమైన పూజలు మహిళలకు కుంకుమపూజలు అని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## శతబ్దాల చరిత్ర కలిగిన అమ్మతల్లి నీలమణి దుర్గమ్మ

పాతపట్నం, అక్టోబర్ 4 ప్రభాతవార్త



మహాశక్తి అమ్మ శ్రీనీలమణి దుర్గమ్మ, పాతపట్నం పుడమి నందు శతబ్దాల చరిత్ర కలిగిన అమ్మతల్లిగా వెలసిన అమ్మవారు 16వ శతాబ్దంలో ఒరిస్సాకు చెందిన గజపతిరాజులు పాలనలో అమ్మతల్లి పూజలు ప్రారంభం కాగా లోకమాతగా తెలిసింది. అప్పటి నుంచి వైశాఖ మాసం విజయదశమి ఆషాడ మాసంలో ప్రతి ఏటా పూజలు ఘనంగా జరుగుతున్నాయి. దసరా నాడు వాహనాలు పూజలు జరుపుకుంటున్నారు. పలు ప్రాంతాల నుంచి భక్తులు వందలాది మంది వస్తారు. నవ రాత్రులు, పసుపు, కుంకుమ, హోమం కార్యక్రమాలు దేవాదాయశాఖ అధికారులు, సిబ్బంది నిర్వహించడం జరుగుతుంది. అలాగే దేవాదాయశాఖ కార్యనిర్వాహణాధికారి వాసుదేవరావు నేతృత్వంలో విజయదశమి వేడుకలు సందర్భంగా నవరాత్రులు ప్రతిరోజు అమ్మవారి పసుపు కుంకుమ పూజలు, యజ్ఞ హోమాదులు, విద్యుత్ దీపాలంకరణ, భక్తుల సౌకర్యార్థం క్యూలైన్ గేట్లు, వాహనాల పూజ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు.

## అంబరాన్నంటిన మహారుద్రాభిషేకం

లావేరు, అక్టోబర్ 4 ప్రభాతవార్త



మండలం బొంతుపేట గ్రామంలో శ్రీరుద్ర భవాని కమిటీ ఆధ్వర్యంలో శ్రీవిద్యోపాసకులు అరవిల్లి రవిశర్మ పర్యవేక్షణలో రుత్విజులు సూర్యప్రసాద్ శర్మ, అరవిల్లి శ్రీనివాసశర్మలతో కలిసి మహారుద్రాభిషేకం, సహస్ర లింగార్చన, సహస్ర దీపారాధన, కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవి శర్మ ప్రభాతవార్తతో మాట్లాడుతూ విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, పరిషత్తు మండప పూజలు, వేద స్వస్తి వంటి పూజలతో ప్రారంభించి లోక కళ్యాణార్థం నమక, చమక పారాయణ నిర్వహించి సూర్య నమస్కారాలు అలాగే మహారుద్రాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. సుమారు 800 మంది మహిళలతో కలశంతో ఊరేగింపు చేపట్టడం జరిగిందని తెలిపారు. మహారుద్రాభిషేకం, సూర్య నమస్కారములు, తదితర కార్యక్రమ తీర్థ ప్రసాదములు భక్తులు స్వీకరించారు. అరసవిల్లి సూర్యనారాయణస్వామి దేవాలయ వేద పండితులు దర్భముళ్ల శ్రీనివాసశర్మ చేసిన సూర్య నమస్కారాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రుత్వికులు శ్రీరుద్రభవానీ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పసుపు సైనికులంతా పాలకపక్షంపై యుద్ధానికి సిద్ధం కండి


కొత్తూరు, అక్టోబర్ 4 ప్రభాతవార్త



ఆయుధపూజ రోజు నుండే పసుపు సైనికులంతా కలిసి పాలకపక్షంపై న్యాయ పోరాటానికి సిద్ధం కావాలని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకట రమణమూర్తి పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని మాతల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ముందుగా పాతపట్నం నియోజకవర్గ ప్రజలకు తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల పాలకవర్గం ఎన్‌టిఆర్ యూనివర్శిటీ పేరు మార్చిన సంగతి అందరికీ తెల్సిన విషయమే.ఇదే విషయమై రాష్ట్ర ప్రభుత్వ తీరుపై రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ చేపడుతున్న ఆందోళనలను ఆయన గుర్తు చేశారు. అదే మాదిరి పాతపట్నం నియోజకవర్గంలో కూడా న్యాయపోరాటాలు మరింత ఉధృతం చేసి పాలకవర్గం మెడలు వంచేలా పసుపు సైనికులంతా పోరాటాలకు సంసిద్ధంగా ఉండాలని ఆయన కోరారు.

## సచివాలయంలో ఆధార్ నమోదు వేగవంతం

వీరఘట్టం, అక్టోబర్ 4 ప్రభాతవార్త



వీరఘట్టం సచివాలయంలో ఆధార్ నమోదు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేశారు. కొత్తగా ఆధార్ నమోదుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీ ఇఓ రామచంద్రరావు పర్యవేక్షణలో ఆధార్ సేవలను మరింత విస్తృతం చేశారు. డిజిటల్ అసిస్టెంట్ పి.సింహాచలం నేతృత్వంలో ప్రత్యేక శ్రద్ధ కనబర్చి ఆధార్ సేవలను అందరికీ అనుకూలంగా సేవలను అందిస్తున్నారు. ఫోన్ నెంబర్లు, వేలిముద్రలు, ఫోటో, ఫేర్లును సరి చేయడం వంటి కార్యక్రమాలను సింహాచలం చకచకా చేసి అందరిచే శభాష్ అనిపించుకుంటున్నారు. వీరు చేస్తున్న సేవల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కబడ్డీ పోటీల విజేత సింగుపురం

సంతబొమ్మాళి, అక్టోబర్ 4 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం, యమలపేటలో సరస్వతిదేవి పూజలు సందర్భంగా జరిగిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో సింగుపురం జట్టు విజేతగా నిలిచింది. జిల్లా కబడ్డీ అసోసియేషన్ డ్రిల్ మాస్టర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ టోర్నమెంట్‌లో జిల్లా నలుమూలల నుంచి 64 టీంలు పాల్గొన్నాయి. ఒకటో తేదీ నుంచి 3వ తేదీ అర్ధరాత్రి వరకు జరిగిన ఈ పోటీల్లో చివరకు సింగుపురం టీమ్ విజేతగా నిలిచింది. ప్రథమ స్థానంలో ఉన్న సింగుపురం జట్టుకి జెడ్పీటిసి పాల వసంతరెడ్డి చేతుల మీదుగా 12వేల నగదు, మెమెంటో అందజేశారు. అలాగే ద్వితీయ స్థానంలో నిలిచిన మామిడిపల్లి జట్టుకి 10వేల రూపాయలు, తృతీయస్థానంలో నిలిచిన రాపాడ జట్టుకి 8వేల రూపాయలు నగదు బహుమతులను అందజేశారు. ఈ ముగింపు కార్యక్రమంలో యమాలపేట సర్పంచ్ ముదిలి సంజీవరావు, వైస్ ప్రెసిడెంట్ ముదిలి జగన్నాధరావు, అంగురు మధు, మాధవరావు, సాన యర్రయ్య, లోకేష్, కేశవులు, తులసీ, రామిరెడ్డి, లోపింటి వెంకటరావు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## సంతబొమ్మాళిలో దసరా ఉత్సవాలు

సంతబొమ్మాళి, అక్టోబర్ 4 ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళిలో (పత్రికొమ్మలు) దసరా ఉత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. ప్రతిఏటా రైతులు పెద్దఎత్తున స్థానిక బస్టాండ్ రహదారిపై చేరి పత్రికొమ్మలకు ముగ్గురాటుతో పూజలు నిర్వహిస్తారు. ఈ కొమ్మలను పంట పొలాలలో వేయడం వల్ల పంటలు చక్కగా పండి రైతులు ఆనందరంగా ఉంటారని ఆనవాయితీగా వస్తుంది. స్థానిక సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి, గ్రామపెద్దలు ఆధ్వర్యంలో రైతుల సంఘటితంగా స్థానిక గోదావరి పోలమ్మతల్లికి ముగ్గురాట్లు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు.

## పేదల పక్షపాతి జగన్


ఆమదాలవలస, అక్టోబర్ 4 ప్రభాతవార్త



నిరుపేదల ఆపద్బాంధవుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మంగళవారం స్థానిక 18వ వార్డు బొడ్డేపల్లిపేటలో జోరువానలోనూ వెనుకంజ వేయకుండా జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో హుషారుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేద పక్షపాతి అన్నారు. మధ్యవర్తిత్వం, దళారీతనం లేని సంక్షేమాన్ని నేరుగా పేదలకు చేరవేయడంలో జగన్ రాజనీతిజ్ఞత అమోఘమని ప్రశంసించారు. సంక్షేమ పథకాలను ప్రజల ముగింటకు చేరవ చేయడంలో లబ్ధిదారులకు, ప్రభుత్వానికి అనుసందాన వ్యవస్థగా గ్రామ, వార్డు సచివాలయం వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసి పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందింపజేశారని గుర్తు చేశారు. ఇటువంటి సమర్థవంతమైన నాయకత్వాన్ని ప్రజలు బలపర్చాలని విజ్ఞప్తి చేశారు. మున్ముందు సంక్షేమ పథకాలలో పేదలకు మరింత అండగా నిలవనున్నారని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని వెంకట శ్రీరామ చిరంజీవినాగ్, కమిషనర్ ఎం.రవిసుధాకర్, ఎఇ కె.అప్పలనాయుడు, టిపిఎస్ హెచ్‌వి సత్యన్నారాయణ, ఎలక్ట్రికల్, హౌసింగ్ ఎఇలు జి.రామారావు, డి.సన్యాసిరావు, నాయకులు ఎం.రమేష్, ప్రభాకరరావు, బి.రమేష్‌కుమార్, పి.శ్రీనివాసరావు, ఎ.ఉమామహేశ్వరరావు, డి.శ్యామలరావు, చిరంజీవి, బి.కోటేశ్వరరావు, బి.చంటి తదితరులు పాల్గొన్నారు.

## రాజధాని వికేంద్రీకరణతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం : సారిపల్లి

కొత్తూరు, అక్టోబర్ 4 ప్రభాతవార్త



రాజధాని వికేంద్రీకరణతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మండల వైకాపా అధ్యక్షులు బలద ఎంపిటిసి సారిపల్లి ప్రసాదరావు అన్నారు. మంగళవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ప్రతి ప్రాంతం అభివృద్ధి చెందాలంటే మూడు రాజధానులు ఉండాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు బాగా అభివృద్ధి చెందాలంటే మూడు రాజధానులు ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు సారిపల్లి అన్నారు. పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆదేశాలు మేరకు పత్రికా సమావేశం నిర్వహించిన ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మూడు రాజధానులు ప్రవేశపెట్టి మంచి నిర్ణయం తీసుకున్నారని, మూడు రాజధానులు అవసరం ప్రజలకు ఎంతైనా ఉందని ప్రతి ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ప్రజల బాగోగులు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకునే వికేంద్రీకరణ నిర్ణయాన్ని సిఎం తీసుకున్నారన్నారు. వికేంద్రీకరణనకుఅడ్డు చెబుతున్న పార్టీలకు, నాయకులకు భవిష్యత్తు ఉండదన్నారు. అటువంటి వారందరికి త్వరలో ప్రజలే బుద్ధిచెబుతారని ఈ సందర్భంగా తెలిపారు. సిఎం వైఎస్ జగన్ మూడు రాజధానులు వికేంద్రీకరణ నిర్ణయం పట్ల సారిపల్లి హర్షం వ్యక్తం చేశారు.

## ఆధ్యాత్మిక చింతనలో గణపతి

కోటబొమ్మాళి, అక్టోబర్ 4 ప్రభాతవార్త



మండలంలోని కన్నేవలస పంచాయతీ మాజీసర్పంచ్ దళిత నాయకుడు కాళ్ల గణపతి ఆధ్యాత్మిక చింతనలో ఉన్నారు. తన సొంత నిధులతో తన గ్రామం కన్నేవలసతో పాటు పంచాయతీ పరిధిలోని చుట్టుగుండం గ్రామాల్లో కొత్తమ్మ తల్లి ఆలయాలను నిర్మించారు. ఇటీవల కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి ఉత్సవాలు సమయంలో అదే తేదీల్లో తన గ్రామంలోను కొత్తమ్మ తల్లి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వందలాది మంది భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## రోడ్డు ప్రమాదంలో 13 మందికి గాయాలు

కోటబొమ్మాళి, అక్టోబర్ 4 ప్రభాతవార్త



మండలం జర్జంగి గ్రామం దరి జాతీయ రహదారిపైన గరీబులగెడ్డ వంతెన వద్ద మంగళవారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 13 మందికి గాయాలయ్యాయి. వీరందరూ టెక్కలి మండలంలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి విశాఖపట్నం వైపు టాటా ఏసీలో వెళ్తుండగా డ్రైవర్ నిద్రమత్తులో వంతెన గోడను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం సంభవించింది. తొలుత వీరందరికీ స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనంతరం వైద్యులసలహా మేరకు శ్రీకాకుళం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై షేక్ ఖాదర్‌భాషా తెలిపారు.

## ఆయురారోగ్యాలతో ఉండాలి

కోటబొమ్మాళి, అక్టోబర్ 4 ప్రభాతవార్త



మాతృస్వరూపిణి,శక్తి స్వరూపిణి సకల కోర్కెలు తీర్చే కల్పవల్లి దుర్గాదేవి శరన్నవరాత్రులు పర్వదినాలు సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయం నిమ్మాడ నుంచి ప్రకటన విడుదల చేశారు. ముందుగా టెక్కలి నియోజకవర్గం నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని అందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే తన స్వగ్రామం నిమ్మాడలో గ్రామదేవత వార్షికోత్సవాల్లో (పత్రికొమ్మలు) భాగంగా కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు వివిధ ప్రాంతాల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు అచ్చెన్నాయుడును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

## లంపీ వైరస్ వ్యాప్తిపై అప్రమత్తమైన యంత్రాంగం

సీతంపేట,ప్రభాతవార్త అక్టోబర్ 4



మన్యంలో లంపీ వైరస్ కళకళం సృష్టిస్తున్న నేపథ్యంలో వెటర్నరీ యంత్రాంగం అప్రమత్తమైంది.సీతంపేట ఏజెన్సీలోని కడగండి గ్రామంలో ఆవులకు లంపీ వైరస్ సోకిందని ప్రభాతవార్తలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు.మంగళవారం మండలంలోని సీతంపేట,కడగండి,పనుకువలస గ్రామాల్లోని 100కు పైగా పశువులకు లంపీ వైరస్ సోకకుండా వ్యాక్సిన్ వేసినట్లు పశు వైద్యశాఖాధికారి శ్రీనివాస్ చెప్పారు.వ్యాక్సినేషన్ ప్రక్రియలో ఎల్ఎస్ఏ కె భాస్కరరావు,పెద్దూరు ఏహెచ్ఏ దుర్గాప్రసాద్, దోనుబాయి,పుబ్బాడ ఏహెచ్ఏ ప్రశాంత్,భూషన్‌లు ఉన్నారు.

**ఆగని లంపీ వైరస్ వ్యాప్తి:** ఒక్క ప్రక్క మన్యం ప్రాంతంలో ఆవులకు లంపీ వైరస్ రాకుండా వ్యాక్సిన్ ప్రక్రియ ప్రారంభిస్తే,మరో ప్రక్క ఏ ప్రాంతంలోనైతే ఆవులకు ఈ వైరస్ సోకిందో ఆ కడగండి ప్రాంతంలో వైరస్ వ్యాప్తి కొనసాగుతునే ఉంది.ఆదివారం ఐదు ఆవులకు లంపీ వైరస్ లక్షణాలు బయటపడగా,అవి కాస్తా మంగళవారం నాటికి 20ఆవుల వరకు ఈ లంపీ వైరస్ వ్యాపించినట్లు తెలుస్తోంది.దీని పై పశు వైద్యశాఖాధికారి శ్రీనివాస్ వద్ద ప్రస్తావించగా లంపీ వైరస్ వ్యాప్తి జరగకుండా వ్యాక్సిన్‌లు వైస్తున్నామని,ఈ వైరస్‌ను అదుపు చేసేందుకు పక్కాగా మెడిసిన్ అంటు ఏమి లేదని సమాదానమిచ్చారు.ఈ వైరస్ వచ్చిన ఆవులను మందకు దూరంగా ఉంచాలని సూచించారు.

## పంచాయతీని అభివృద్ధి చేసుకోవాలి

ఈఓపిఆర్‌డి సత్యం

సీతంపేట,ప్రభాతవార్త అక్టోబర్ 4



పంచాయతీకి వచ్చే నిధులతో పంచాయతీని అభివృద్ధి చేసుకోవాలని ఈఓపిఆర్‌డి సత్యం సూచించారు. మంగళవారం పాతపనుకువలస గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీకి వచ్చే నిధులతో పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో చేపట్టాల్సిన పనుల గూర్చి వివరించారు. ఈ గ్రామసభలో సచివాలయ సిబ్బంది,గ్రామస్థులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## గ్రామాల అభివృద్ధి పనులు గుర్తింపునకు గ్రామసభలు

సంతబొమ్మాళి, అక్టోబర్ 4 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం పరిధిలోని పలు గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనులు గుర్తింపు కోసం మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. పంచాయతీల్లో సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామ పెద్దలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది గ్రామ అవసరాలకు సంబంధించి అత్యవసర పనులను గుర్తించి తీర్మానించారు. అలాగే గత ఏడాది పెండింగ్‌లో ఉన్న ఉపాధి పనులను కూడా పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆకాశ లక్కవరం సభలో ఎంపిడిఓ ఉమాసుందరి మాట్లాడుతూ గ్రామ సభ ఆమోదించిన పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తామన్నారు. అలాగే ఇజ్జువరం, భావనపాడు, ఆకాశలక్కవరం, అరికివలస, చెట్లతాండ్ర, చిన్నతుంగం, డీజిపురం పంచాయతీలలో సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామ సభలు జరిగాయి. ఈ సమావేశాల్లో ఇఓపిఆర్‌డి శశిభూషణరావు, వ్యవసాయాధికారి శ్రీలక్ష్మి, ఎంఇఓ చిన్నవాడు, ఇంజనీరింగ్ అధికారిణి విష్ణుప్రియ,ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సతీమణిని పరామర్శించిన 'బూర్లె'

కొత్తూరు, అక్టోబర్ 4 ప్రభాతవార్త



మండలంలోని పారాపురం గ్రామానికి చెందిన పాతపట్నం మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ తోట తులసీదాస్‌నాయుడు సతీమణి తోట స్వర్ణమ్మ ఇటీవల అనారోగ్యం పాలైన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ మండల ఉపాధ్యక్షులు లోతుగెడ్డ తులసీవరప్రసాదరావులతో పాటు పలువురు స్థానిక వైసిపి నాయకులు స్వర్ణమ్మతో పాటు ఆమె కుమారులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు నందకుమార్,కిరణ్‌కుమార్‌లను కలిసి పరామర్శించి ఆమె ఆరోగ్య క్షేమాలను అడిగి తెలుసుకున్న సంగతి అందరికీ తెల్సిన విషయమే. ఈ మేరకు విషయాన్ని తెలుసుకున్న మెట్టూరు బిట్ 1 వైకాపా నేత బూర్లె శ్రీనివాసరావు మంగళవారం తోట కుటుంబాన్ని కలిసి స్వర్ణమ్మ ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. స్వర్ణమ్మను కలిసిన వారిలో పారాపురం ఎంపిటిసి వనుము లక్ష్మినారాయణ, ఎంపిటిసి ప్రతినిధి బోర లక్ష్మణరావు, వైసిపి నాయకులు గుంట రమేష్ పాల్గొన్నార

## బాదుడే బాదుడుకి విశేష ఆదరణ

సంతకవిటి, అక్టోబర్ 4 ప్రభాతవార్త



మండలంలో వాల్లేరు, మింతన గ్రామంలో మంగళవారం బాదుడే బాదుడు కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మండల పార్టీ అధ్యక్షులు గట్టి భాను ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆ గ్రామం నుంచి పెద్దఎత్తున స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోలు, డీజిల్, గ్యాస్ వంటి వాటి ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు. అలాగే రహదారులు కూడా ఎక్కడకక్కడ గుమ్మిలు, గోతులతో నిండి ఉండాయని నా య కులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వల్లూరు గణేష్, గట్టి భాను, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వికేంద్రీకరణకు మద్ధతుగా విజయదశమి పూజలు

వంగర, అక్టోబర్ 4 ప్రభాతవార్త



రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి చెందాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆలోచనలకు అనుగుణంగా వికేంద్రీకరణకు మద్ధతుగా విజయదశమి రోజు ప్రత్యేక పూజలు చేయాలని వంగర ఎంపిపి సురేష్‌ముఖర్జీ మంగళవారం రుషింగి గ్రామంలో ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. మూడు రాజధానులు ఏర్పాటు చేయాలన్న సిఎం జగన్ సంకల్పానికి దేవుడి ఆశీర్వాదం కూడా తోడవ్వాలని కోరుతూ ఈ పూజలు చేయాలని అన్నారు. ఒక ప్రాంతం అభివృద్ధిని మాత్రమే కోరుకునే వారి మనసులు మార్చాలని అమ్మవారిని వేడుకుంటూ విజయాలకు నెలవైన విజయదశమి రోజున అన్ని దేవాలయాల్లో ప్రత్యేక పూజలతో పాటుకొబ్బరికాయలు కొట్టాలని పేర్కొన్నారు. వికేంద్రీకరణకు మద్ధతుగా స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాలు, విద్యార్థులను భాగస్వామ్యం చేసుకోవాలని సూచించారు. మండలంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు తమ పరిధిలో లీడ్ తీసుకుని అన్ని వర్గాల వారిని కలుపుకుని కార్యక్రమం జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సురేష్‌ముఖర్జీ, వైస్ ఎంపిపి కిమిడి ఉమామహేశ్వరరావులతో పాటు స్థానికసర్పంచ్ ప్రతినిధి యలకల శ్రీనివాసరావు, పిఎసిఎస్ అధ్యక్షులు యలకల అన్నంనాయుడు, ఎంపిటిసి కిమిడి తాతబాబు, ఎంపిటిసి గేదెల రామకృష్ణ, సర్పంచ్ చందక తాతబాబు, ఓని సర్పంచ్ కాంబోతుల శ్రీనివాసనాయుడు, మగ్గూరు సర్పంచ్ పోలిరెడ్డి రమేష్‌నాయుడు, కొండ చాకరాపల్లి వైస్ సర్పంచ్ బెవర మురళి, మద్దువలస సర్పంచ్ ప్రతినిధి బురాడ వెంకటరావు, సంగమ్ సంగమేశ్వరస్వామి దేవాలయ చైర్మన్ బోను ఆనంద్, సంగాం వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఉగిరి ముత్యాలరావు, ఎంపిటిసి ప్రతినిధి గవర నూకంనాయుడు, ఆవు చిన్న అప్పలనాయుడు, మండల సోషల్ మీడియా కన్వీనర్ పెంకి సందీప్, యలకల తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనీలమణి దుర్గమ్మ ఆశీస్సులతో విజయదశమి శుభాకాంక్షలు

కొత్తూరు, అక్టోబర్ 4 ప్రభాతవార్త



విజయదశమి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి యావత్ ప్రజానీకానికి పాతపట్నం నియోజకవర్గ ప్రజానీకానికి, నాయకులకు, కార్యకర్తలు, అభిమానులకు పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి మంగళవారం ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీనీలమణి దుర్గ పాతపట్నం అమ్మవారు ఆశీస్సులతో దసరా శుభాకాంక్షలు తెలిపారు. లోక కంఠకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు దుష్టశక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా ఈ పండుగ జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. జగన్మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖశాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, ప్రతి ఒక్క కుటుంబానికీ ఈ ఏడాదంతా విజయాలు కలిగేలా దుర్గామాత దీవెనలు, ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.







5-10Pg10exH:Layout 1 10/5/22 12:57 AM Page 1







# మూడో టి20 విక్టరీతో పరువునిలుపుకున్న సఫారీలు

**టీమిండియాలో కొట్టొచ్చిన సమష్టి వైఫల్యం**

**49 పరుగుల తేడాతో భారత్ ఓటమి**

**2:1 తేడాతో సిరీస్ చేజిక్కించుకున్న భారత్**

**ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా రిలీ రోసోవ్**

**ఇండోర్:** నామమాత్రంగాజరిగిన మూడో టి20లో దక్షిణాఫ్రికా విజయం సాధించి తన పరువు నిలబెట్టుకుంది. భారత్ జట్టు లైట్ తీసుకోవడంవల్లనే మూడో మ్యాచ్‌లో బోర్లాపడ్డారని తెలుస్తోంది. టి20 ప్రపంచకప్‌లో ఇలా అస్సలు చేయవద్దని ఫాన్స్‌నుంచి హెచ్చరికలు వెల్లువెత్తాయి.

ఇండోర్ వేదికగాజరిగిన ఈపోరులో టీమిండియాపై దక్షిణాఫ్రికా 49 పరుగుల తేడాతో నెగ్గింది. 228 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ 18.2 ఓవర్లలో 178 పరుగులకు ఆలౌట్ అయింది. మూడు మ్యాచ్‌ల టి20 సిరీస్‌ను భారత్ 2:1తో సొంతంచేసకుఉంది. లక్ష్యఛేదనలో దినేశ్‌కార్తీక్ 21 బంతుల్లో 46 పరుగులుచేసాడు. నాలుగుఫోర్లు నాలుగు సిక్స్‌ర్లు ధాటిగా ఆడినా అనవసర షాట్‌కువెళ్లి క్లీన్ బౌల్డ్ అయ్యాడు. చివరిలో దీపక్‌చాహర్ 18 బంతుల్లో 31 పరుగులుచేసాడు. రెండుఫోర్లు, మూడు సిక్స్‌ర్లు కూడా ఆతనిఖాతాలో ఉన్నాయి. మొత్తంగాచూస్తే మూడోమ్యాచ్‌లో భారత్‌జట్టు సమిష్టిగా విఫలం అయింది. బౌలర్లు తేలిపోయి ధారాళంగా పరుగులిచ్చేయగా బ్యాటర్లుకూడా వరుసగా వికెట్లు నష్టపోయారు. ఈనెల 16నుంచి టి20 ప్రపంచకప్ 2022 ప్రారంభం కానుండగా ఆ మెగా టోర్నీ ముంగిట ఆడిన చివరి టి20లో టీమిండియా పేలవంగా ఓడిపోవడం గమనార్హం. మ్యాచ్‌లోఫస్ట్ బ్యాటింగ్‌చేసిన దక్షిణాఫ్రికా 227 పరుగులుచేయగా ఛేదనలో భారత్ 18.3 ఓవర్లలో 178 పరుగులకే ఆలౌట్‌కావడం జట్టు సమిష్టివైఫల్యాన్ని సూచించింది.

కెప్టెన్ రోహిత్‌శర్మ డకౌట్‌కాగా శ్రేయస్ అయ్యర్ ఒకే ఒక్కపరుగు, సూర్యకుమార్‌యాదవ్ ఎనిమిది సింగిల్ డిజిట్ స్కోరుకే క్రీజును వీడారు. ఓపెనర్‌గా వచ్చిన రిషబ్‌పంత్ మాత్రం 14 బంతుల్లోమూడు ఫోర్లు రెండు సిక్స్‌లతో 27 పరుగులుచేసి పరువు దక్కించాడు. చాలా రోజుల తర్వాత నెంబర్‌ఫోర్‌లో ఆడిన దినేశ్‌కార్తీక్ 46 పరుగులుచేసాడు. ఆతడు తప్ప ఎవ్వరూ బ్యాటింగ్‌లోనిలదొక్కుకోలేకపోయారు.

మ్యాచ్‌కి కెఎల్‌రాహుల్, విరాట్‌కోహ్లీలు దూరంగా ఉన్నారు. దీనితో స్పెషలిస్టు బ్యాటర్లు లేకుండానే టీమిండియా బరిలోకి దిగింది. మిడిల్ ఓవర్లలో హర్షల్‌పటేల్ 17 పరుగులుచేసాడు. 12 బంతుల్లో రెండు ఫోర్లు, ఒకసిక్స్‌తో ఉంది. అక్షర్‌పటేల్ తొమ్మిదిపరుగులతో కాసేపు క్రీజులో నిలిచినా ఓవర్ వ్యవధిలోనే ఇద్దరూ పెవిలియన్‌కి చేరిపోయారు. ఆ వెంటనే అశ్విన్ రెండుపరుగులకే వారిని అనుసరించాడు. దాంతో 11.4 ఓవర్లు ముగిసే సమయానికి భారత్ జట్టు 114/7తో ఓటమిని తప్పించుకోలేకపోయింది. చివరిలో దీపక్‌చాహర్ 31పరుగులుచేసాడు.

ఉమేశ్‌యాదవ్ 20 పరుగులతో నాటౌట్‌గా నిలిచినా టీమిండియా ఓటమి అంతరాన్ని మాత్రమే తగ్గించగలిగాయి. దక్షిణాఫ్రికా బౌలర్లలో ప్రిటోరియస్ మూడు వికెట్లు, పార్నెల్, లుంగి ఎంగిడి, కేశవ్‌మహరాజ్‌లు తలో రెండు వికెట్లు, కగిసో రబాడ ఒక వికెట్ తీసారు. మ్యాచ్‌లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌చేసిన దక్షిణాఫ్రికా టీమ్‌లో రిలీ రొసా సెంచరీతో నాటౌట్‌గా నిలిచాడు. 48 బంతుల్లో ఏడుఫోర్లు, ఎనిమిది సిక్స్‌లతో మెరుపుసెంచరీచేసాడు. ఆతనితోపాటు క్లింటన్ డీకాక్ 68 పరుగులుచేసాడు. 43 బంతుల్లో ఆరుఫోర్లు, నాలుగుసిక్స్‌లు కూడా రాబట్టాడు. డేవిడ్‌మిల్లర్ ఐదు బంతులోల మూడు సిక్స్‌లతో 19 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. దక్షిణాఫ్రికా టీమ్ మొత్తంగా మూడు వికెట్లనష్టానికి 227 పరుగులుచేసింది. భారత బౌలర్లలో దీపక్ చాహర్, ఉమేశ్‌యాదవ్ చెరొక వికెట్‌తీసారు.



## ఆసియాకప్‌టోర్నీలో భారతమహిళల జట్టు జైత్రయాత్ర

**సిల్హెట్:** మహిళల ఆసియాకప్ టోర్నీలోభారత మహిళా క్రికెటర్ల జైత్ర యాత్ర కొనసాగుతోంది. హర్మన్‌ప్రీత్‌కౌర్ సారథ్యంలోని భారత మహిళలజట్టు వరుసగా మూడో విజయం నమోదుచేసింది. యుఎఇ మహిళలజట్టుతో మంగళవారంజరిగిన మ్యాచ్‌లో భారత అమ్మాయిలు సమిష్టిగా రాణించడంతో 104 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. ఈ విజయంలో పాయింట్స్ టేబుల్‌లోభారత్ తమ అగ్రస్థానం మరింతపదిలంచేసుకుంది. ముందుగా బ్యాటింగ్‌చేసిన భారత మహిళలు నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్లకు 178 పరుగులుచేసారు. జెమీమారోడ్రిగ్స్ 45 బంతుల్లో 11ఫోర్లతో 75 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది. అర్ధశతకం బాది అజేయంగా కొనసాగించింది. బ్యాటింగ్‌లో ప్రమోషన్ అందుకున్న దీప్తిశర్మ 49 బంతుల్లో ఐదుఫోర్లు, రెండు సిక్స్‌లతో 64 పరుగులుచేసి అర్ధసెంచరీకూడా నమోదుచేసింది. యుఎఇ బౌలర్లలో ఛాయ ముఘల్, మహికా గౌర్, ఇషా ఓజా, సురక్ష తలో వికెట్‌తీసారు. లక్ష్యఛేదనకు దిగిన యుఎఇ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లకు 74 పరుగులుమాత్రమేచేసింది. భారత బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్‌చేయడంతో పూర్తిగా డిఫెన్స్‌కే పరిమితం అయింది. కవిషా ఇగోడగే 54 బంతులోఓల మూడుఫోర్లతో 30 పరుగులు నాటౌట్‌గా నిలిచింది. ఖుషి శర్మ 50 బంతుల్లో 3 ఫోర్లతో 29 చేసింది. జిడ్డు బ్యాటింగ్ ఆలౌటవ్వకుండా జట్టుపరువును కాపాడారు. భారత బౌలర్లలో రాజేశ్వరి గైక్వాడ్ రెండు వికెట్లు తీయగా దయాలన్ హేమలత ఒక వికెట్‌తీసారు. భారత ఓపెనర్లు సబ్బినేని మేఘన 10, రిచాఘోష్ ఒక్కపరుగుకూడా లేకుండానే వెనుదిరిగారు. నాలుగో బ్యాటర్ హేమలత రెండుపరుగులకే ఔట్ అయి నిరాశపరిచింది. నాలుగో వికెట్‌కు 128 పరుగుల జోడించారు దీప్తిశర్మ, జెమీమారోడ్రిగ్స్. హర్మన్‌ప్రీత్‌కౌర్ రెస్ట్‌తీసుకోగా స్మృతి మంధాన జట్టును నడిపించింది. కానీ మంధాన బ్యాటింగ్‌చేయకుండా ఇతర బ్యాటర్లకు అవకాశం ఇచ్చింది. షెఫాలీవర్మకు కూడా ఈమ్యాచ్‌నుంచి రెస్ట్ ఇచ్చారు. తొలిమ్యాచ్‌లో శ్రీలంకను ఓడించిన భారత్ మలేసియాపై డక్‌వర్త్‌లూయిస్‌పద్ధతిలో గెలిచింది. ఇక మూడో మ్యాచ్‌యుఎఇపై గెలిచి తన సత్తాను చాటుకుంది.

## ఆసీస్ టి20కి ఎలైట్ అంపైర్ల ఎంపిక

**భారత్‌నుంచి ఒకే ఒక్కడు నితిన్‌మీనన్**

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా వేదికగా టి20 ప్రపంచకప్ సంగ్రామానికి కొద్దిరోజులే ఉంది. 16నుంచి ప్రారంభం అవుతునన ఈ మెగా ఈవెంట్ తొలిరౌండ్‌మ్యాచ్‌లు జరగుతాయి. తొలిమ్యాచ్‌లో 16న నమీబియాతో శ్రీలంకతలపడుతుంది. 22నుంచి సూపర్12 మ్యాచ్‌లు జరగుతాయి. సూపర్12 మొదటిమ్యాచ్‌లో ఆస్ట్రేలియాతో న్యూజిలాండ్ ఆడుతుంది. ఈ మెగా ఈవెంట్‌కోసం మ్యాచ్‌రిఫరీలు, అంపైర్లజాబితాను ఐసిసి మంగళవారం ప్రకటించింది. నలుగురు మ్యాచ్ రిఫరీలు, 16 మంది అంపైర్లు ఉన్నారు.

భారత్‌నుంచి ఐసిసి ఎలైట్ అంపైర్‌నితిన్‌మీనన్‌కు స్థానం లభించింది. యుఎఇ, ఒమన్ వేదికగా జరిగిన టి20 ప్రపంచకప్‌లో భాధ్యత వహించిన అదే 16 మంది అంపైర్లను ఐసిసి ఎంపికచేసింది. వారిలో నితిన్‌మీనన్, రిచర్డ్ కెటిల్‌బరో, కుమార ధర్మసేన,మరైస్ ఎరాస్మస్, ఆలీందార్ వంటి సీనియర్ అంపైర్లుఉన్నారు. మ్యాచ్ రిఫరీలుగా ఆండ్రూ పైక్రాఫ్ట్, క్రిస్టొపర్‌బ్రాడ్, డేవిడ్‌బూన్, రంజన్‌మడగుల్లెలు ఎంపికయ్యారు.



## ఐసిసి ర్యాంకుల్లో ముగ్గురు మహిళాక్రికెటర్లు

**న్యూఢిల్లీ:** భారత టాపార్డర్ బ్యాటర్ జెమీమారోడ్రిగ్స్ ప్రస్తుత ఆసియాకప్‌లో రాణిస్తుండటంతోఐసిసి మహిళల టి20 ర్యాంకింగ్స్‌లో టాప్‌పది ర్యాంకుల్లోకి చేరింది. బ్యాటర్లరాంకింగ్స్‌లో రోడ్రిగ్స్ నాలుగు స్థానాలు పెరిగి ఎనిమిదోస్థానానికి చేరింది. భారత జట్టు వైస్‌కెప్టెన్ స్మృతి మంధాన మూడో ర్యాంకులోను, షెఫాలివర్మ ఏడోర్యాంకులోను కొనసాగుతోంది. టాప్10లో మొత్తం ముగ్గురుభారత మహిళాక్రికెటర్లున్నారు. ఆసియా కప్‌లో భారత్ ఆడిన తొలిమ్యాచ్ సిల్హెట్‌లో శ్రీలంకతో జరిగింది. ఈ మ్యాచ్‌లో రోడ్రిగ్స్ 76 పరుగులుచేసింది. ఆస్ట్రేలియా ఓపెనర్ బెత్‌మూనీ బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచింది. ఆసీస్ కెప్టెన్ మెగ్‌లానింగ్ రెండోర్యాంకులో ఉంది. కామన్వెల్త్‌గేమ్స్‌లో ఆమెసారథ్యంలో ఆసీస్‌జట్టు గోల్డ్‌మెడల్‌సాధించింది. ఇక క్రికెట్‌కు కొంతకాలంగా విరామం ప్రకటిస్తున్నట్లు మెగ్‌లానింగ్‌నిర్ణయం తీసుకుంది. భారత కెప్టెన్ హార్మన్‌ప్రీత్‌కౌర్ ర్యాంకింగ్స్‌లో రెండుస్థానాలు ఎగబాకి 13వ స్థానంలో నిలిచింది. ఇక బౌలింగ్ ర్యాంకుల్లో ఆఫ్‌స్పిన్నర్ దీప్తివర్మ ఒకస్థానం దిగజారి ఆరోర్యాంకుకు పడిపోయింది. లార్డ్స్‌లోజరిగిన వన్డేమ్యాచ్‌లో ఇంగ్లండ్‌కు చెందిన చార్లీ డీన్‌ను నాన్‌స్ట్రైకర్ ఎండ్‌లో రనౌట్‌చేయడంతో దీప్తిశర్మ వెలుగులోకి వచ్చింది. చేతినుంచి బంతిని రిలీజ్‌చేయడానికి ముందే క్రీజును వదిలిన చార్లీ డీన్‌ను దీప్తిరనౌట్‌చేసింది. ఇక మహిళాక్రికెట్‌లో బౌలర్ల ర్యాంకుల్లో ఇంగ్లండ్ సోఫీ ఎక్లెస్టోన్ ఫస్ట్‌ప్లేస్‌లో ఉంది. ఆల్‌రౌండర్ల పరంగాచూస్తే న్యూజిలాండ్‌కెప్టెన్ సోఫీ డివైన్ అగ్రస్థానంలో ఉంది. ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్లఓ దీప్తిశర్మ ఎప్పటిలాగే నాలుగోర్యాంకులో ఉంది. భారత మహిళలజట్టు ప్రస్తుతం ఆసియకప్‌టోర్నీలో అదరగొట్టింది. అక్టోబరు ఒకటినుంచి అక్టోబరు 15వరకూ బంగ్లాదేశ్‌లోని సిల్హెట్‌వేదికగా ఈమ్యాచ్‌లు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. భారత్‌జట్టు మొత్తంమూడు మ్యాచ్‌లు గెలిచింది.



## బులియన్ మార్కెట్‌కు దసరా శోభ

**ముంబై, అక్టోబరు 4:** దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం ధరలు మంగళవారం భారీగా పెరిగాయి. మల్టీ కమోడిటీ ఎక్ఛేంజ్, గోల్డ్ ఫ్యూచర్ ట్రేడింగ్స్‌లో 22 క్యారెట్లు రూ.500, 24 క్యారెట్లు రూ.540 మేర పెరుగుదల చోటు చేసుకుంది. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.47,750, 24 క్యారెట్ల ధర రూ.52,100గా నమోదయ్యాయి. ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.47,350, 24 క్యారెట్ల ధర రూ.51,600, ఢిల్లీలో 22 క్యారెట్ల ధర రూ.47,500, 24 క్యారెట్ల ధర రూ.51,820గా నమోదయ్యాయి. కోల్‌కతాలో 22క్యారెట్ల ధర రూ.47,350, 24 క్యారెట్ల ధర రూ.51,600లుగా పలుకుతోంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.47,400, 24 క్యారెట్ల ధర రూ.51,710, హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.47,350, 24 క్యారెట్ల ధర రూ.51,660లుగా నమోదైంది. తిరువనంతపురంలో 22 క్యారెట్ల ధర రూ.47,350, 24 క్యారెట్ల ధర రూ.51,600గా ఉంది. పుణెలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.47,380, 24 క్యారెట్ల ధర రూ.51,690ల మేర పలుకుతోంది. లక్నోలో 22 క్యారెట్ల ధర రూ.47,500, 24 క్యారెట్ల ధర రూ.51,820లుగా ఉంది. కోయంబత్తూరులో 22 క్యారెట్ల ధర రూ.47,750, 24 క్యారెట్ల ధర రూ.52,100 మేర ఉంటోంది. విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.47,350, 24 క్యారెట్ల ధర రూ.51,660లుగా నమోదైంది. భువనేశ్వర్‌లో 22 క్యారెట్లు రూ.47,350, 24 క్యారెట్ల ధర రూ.51,660, మంగళూరులో



22 క్యారెట్ల ధర 47,400 రూపాయలు, 24 క్యారెట్ల ధర రూ.51,710, విశాఖపట్నంలో 22 క్యారెట్ల ధర రూ.47,350, 24 క్యారెట్ల ధర రూ.51,660లుగా నమోదయ్యాయి.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 4:** అంతర్జాతీయ మార్కెట్లోని బలమైన సంకేతాలు,రూపాయి పుంజుకోవడం వంటి అంశాలు మంగళవారం దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల ర్యాలీకి దోహదం చేశాయి. నిఫ్టీ మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు కూడా ఒకశాతానికిపైగా పెరిగాయి. ఈ నెల మొత్తం బుల్లిష్ సెంటిమెంట్ కొనసాగే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. గత దశాబ్ద కాలాన్ని పరిగణనలోకి తీసుకుంటే ఎనిమిది సంవత్సరాలు మార్కెట్లు ఈ నెలలో రాణించిన దాఖలాలు ఉన్నట్లు పేర్కొన్నారు. సెన్సెక్స్ ఉదయం 57,506.65 పాయింట్ల వద్ద భారీ లాభాలతో ప్రారంభమై, చివరికి 1276.66 పాయింట్లు పుంజుకొని 58,065.47 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ కూడా 386.95 పాయింట్లు పెరిగి 17,287.30 పాయింట్ల వద్ద నిలిచింది. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, డాక్టర్ రెడ్డీస్, సన్‌ఫార్మా వంటి షేర్లు నష్టపోయాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, టిసిఎస్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, టాటా స్టీల్, ఎల్‌అండ్‌టి, విప్రో, యాక్సిస్‌బ్యాంకు, ఐటిసి, ఇన్ఫోసిస్ వంటి షేర్లు పుంజుకున్నాయి. ఆసియా-పసిఫిక్ సూచీలు కూడా లాభపడ్డాయి. సంపన్నులపై పన్నును తొలగించాలన్న ప్రతిపాదనను ఉపసంహరించుకుంటున్నట్లు బ్రిటన్ ప్రభుత్వం ప్రకటించడమే ప్రపంచ మార్కెట్లు రాణించడానికి దోహదం చేసింది. గత కొన్నిరోజులుగా తీవ్రఒత్తిడి ఎదుర్కొంటున్న రూపాయి, సోమ, మంగళవారాల్లో గణనీయంగా పెరిగింది. మరోవైపు డాలర్ బలహీన పడడం కూడా ఇన్వెస్టర్ల సెంటిమెంటును పెంచింది.

### వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 118 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 140 |
| విత్ స్కిన్ | (with skin) | 203 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 231 |

## ఒక్క రోజులోనే అదానీకి వేల కోట్ల నష్టం

**ముంబై, అక్టోబరు 4:** లక్షల కోట్ల సంపదతో ప్రపంచ కుబేరులుగా పేరొందిన పలు వురిని స్టాక్ మార్కెట్లు భారీగా ముంచేస్తున్నాయి. ఒక్క రోజులోనే 2 లక్షల కోట్లకుపైగా సంపదను ఆవిరిచేశాయి. బ్లూమ్ బెర్గ్ ప్రపంచ కుబేరుల జాబితాలో రెండో స్థానంలో నిలిచిన అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ, టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్‌లు ఒక్క రోజులోనే సుమారు 25 మిలియన్ డాలర్ల సంపదను కోల్పోయారు. గౌతమ్ అదానీకి చెందిన అదానీ పవర్, అదానీ విల్మార్, అదానీ ఎంటర్ ప్రైజెస్, అదానీ పోర్ట్స్, అదానీ గ్రీన్ అండ్ అదానీ టోటల్ గ్యాస్ వంటి షేర్లు క్రాష్ అవడంతో ఒక్క రోజే సుమారు రూ.78,913 కోట్ల నష్టం వాటిల్లింది.



ఇండెక్స్ రిపోర్ట్ ప్రకారం ఎలాన్ మస్క్ సుమారు రూ.1.26 లక్షల కోట్లు నష్టపోయినట్లు తేలింది. టెస్లా షేర్ల పతనంతో కార్ల తయారీ సంస్థ మార్కెట్ విలువ 71 బిలియన్ డాలర్లు క్షీణించిందని రాయిటర్స్ నివేదించింది. భారీ నష్టాలు ఉన్నప్పటికీ, మస్క్ ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడుగా కొనసాగుతున్నాడు. ప్రస్తుతం అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్, లూయిస్ విట్టన్ చైర్మన్ అర్నాల్ట్, తర్వాత అదానీ ప్రపంచంలోనే 4వ కుబేరుడిగా కొనసాగుతున్నారు. 2022లో ఇప్పటి వరకు బిలియనీర్ల జాబితాలో తొలి 500 మంది కుబేరుల సంపద 2022లో తొలి అర్ధభాగంలో 1.4 లక్షల కోట్ల డాలర్లు ఆవిర యింది. కొవిడ్ సంక్షోభ సమయంలో ఆర్థిక వ్యవస్థకు దన్నుగా నిలిచేందుకు ప్రపంచ దేశాలు భారీగా ఉద్దీపన పథకాల్ని ప్రకటించగా, టెక్ సంస్థలు భారీగా లాభాల్ని ఆర్జించాయి. ఈ నేపథ్యంలో ఆయా సంస్థల అధినేతల సంపద పెరిగింది. తాజాగా కొవిడ్ సంక్షోభం తగ్గు తుండడంతో ప్రభుత్వాలు ఉద్దీపనల్ని వెనక్కి తీసుకుంటున్నాయి.

## రిలయన్స్-సన్మినా డీల్ పూర్తి

**న్యూఢిల్లీ, అక్టోబరు 4:** ఎలక్ట్రానిక్స్ తయారీలోకి రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎంట్రీ ఇవ్వబోతోంది. అమెరికాకు చెందిన సన్మినా కార్పొరేషన్‌తో గతంలో రిలయన్స్ అనుబంధ సంస్థ స్ట్రాటజిక్ బిజినెస్ వెంచర్స్ లిమిటెడ్ (ఆర్‌ఎస్‌బివిఎల్) కుదుర్చుకున్న ఒప్పందం తాజాగా పూర్తయింది. ఈ మేరకు రెండు సంస్థలు మంగళవారం ఓ సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. ఈరెండు సంస్థలూ సంయుక్తంగా నెలకొల్పబోయే సంస్థ విలువ రూ.49.9 శాతం వాటా ఉండనుంది. ఇప్పటికే ఉన్నసన్మినా కార్పొరేషన్ ఇండియా విభాగంలో ఆర్‌ఎస్‌బివిఎల్ రూ.1670 కోట్లు పెట్టుబడి పెట్టడంద్వారా యాజమాన్య హక్కులను పొందనుంది. ఈ జాయింట్ వెంచర్ రోజువారీ వ్యాపార కార్యకలాపాలను చెన్నైలోని సన్మినా యాజమాన్య బృందమే నిర్వహిస్తుంది. ఈ రంగంలో 4 దశాబ్దాల అనుభవం కలిగిన సన్మినా కార్పొరేషన్ భాగస్వామ్యంతో కలిసి ఏర్పాటు చేస్తున్న ఈ జాయింట్ వెంచర్, భారత్‌ను ఎలక్ట్రానిక్ మానుఫాక్చరింగ్ తయారీ కేంద్రంగా నిలుపుతుందని సంయుక్త ప్రకటనలో ఇరు కంపెనీలు పేర్కొన్నాయి.





## బజాజ్ ఎలక్ట్రానిక్స్ ఐపిఒ షురూ

**ముంబై, అక్టోబరు 4:** బజాజ్ ఎలక్ట్రానిక్స్ పేరిట ఎలక్ట్రానిక్స్ గృహోపకరణాల విక్రయశాలలను నిర్వహిస్తున్న ఎలక్ట్రానిక్స్ మార్ట్ ఇండియా లిమిటెడ్ ఐపిఒ మంగళవారం ప్రారంభమైంది. శుక్రవారం ముగియనుంది. ఈ పబ్లిక్ ఇష్యూ ద్వారా దాదాపు రూ.500 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇష్యూ ద్వారా వచ్చిన నిధుల్లో రూ.111.44 కోట్లు మూలధన వ్యయాలకు, రూ.220 కోట్లు వర్కింగ్ కేపిటల్ అవసరాలకు ఎలక్ట్రానిక్స్ మార్ట్ వినియోగించుకుంది. రూ.55 కోట్ల రుణభారాన్ని తగ్గించుకోనుంది. ఆనంద్ రాఠి అడ్వైజర్స్, ఐఐఎఫ్‌ఎల్ సెక్యూరిటీస్, జెఎం ఫైనాన్షియల్ ఈ ఐపిఒకు లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. ఎలక్ట్రానిక్స్ మార్ట్ ఇండియా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో బజాజ్ ఎలక్ట్రానిక్స్ పేరిట 112విక్రయశాలలను నిర్వహిస్తోంది. కిచెన్ స్టోరీస్ పేరిట మరో రెండుస్టోర్లు దీని యాజమాన్యంలో ఉన్నాయి. వీటిలో పూర్తిగా వంటగదికి సంబంధించిన వస్తువులను విక్రయిస్తుంటారు.

# వాణిజ్యం

## మీలో ఈ క్వాలిటీస్ ఉంటే ఆపిల్ ఉద్యోగం మీదే!

**ముంబై, అక్టోబరు 4:** ఆపిల్ సిఇఒ టిమ్ కుట్ ఇటీవల ఇటాలియన్ విశ్వవిద్యాలయం ప్రారంభోత్సవ వేడుకకు అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆపిల్ విజయం కంపెనీ సంస్కృతితో ముడిపడి ఉందని అన్నారు. కంపెనీ నియమించుకునే నిపుణుల గురించి కూడా మాట్లాడారు. నియామక సమయంలో నాలుగు క్వాలిటీలను గమనిసుతన్నట్లు టిమ్ కుక్ తెలిపారు. ఆపిల్ ఉద్యోగులను నియమించుకునేటప్పుడు మొదట సహకరించే సామర్థ్యాన్ని గుర్తిస్తామని అన్నారు. రెండోది ఆలోచనను పంచుకున్నప్పుడు దానిని మెరుగు పరిచేందుకు ఆలోచించడాన్ని పరిగణలోకి తీసుకుంటామని అన్నారు. ఆ తర్వాత ఉద్యోగిలోని క్రియేటివిటీ, క్యూరియాసిటీలకు ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. పాత ఆలోచనలను మెరుగు పరచడానికి, కొత్త ఆలోచనలతో ముందుకు రావడానికి ఉద్యోగికి సహకారం, సృజనాత్మకత, ఉత్సుకత చాలా అవసరమైన లక్షణాలని టిమ్ కుక్ అభిప్రాయపడ్డారు. చివరగా ఉద్యోగికి అవసరమైన నాలుగో లక్షణం నైపుణ్యం అని అన్నారు. సిబ్బందిలోని ఈ లక్షణాలు ప్రతిష్టాత్మకమైన, సపోర్టివ్ వర్క్ కల్చర్‌కు కీలకమన్నారు. ప్రపంచవ్యాప్తంగా చాలా మంది ఆపిల్ కంపెనీలో ఉద్యోగం చేయాలని ప్రయత్నిస్తుంటారు. అయితే అంతర్జాతీయ వృద్ధి మందగమనం కారణంగా ఇటీవలి కాలంలో కంపెనీ నియామకాలను తగ్గించింది. ఇతర టెక్ కంపెనీలు కూడా ఇదే పద్ధతిని పాటిస్తున్నాయి. తాజాగా ఆగస్టు నెలలో కంపెనీ చరాలా మంది కాంట్రాక్ట్ ఆధారిత రిక్రూటర్‌లను తొలగించింది.



## టవర్ల కోసం రూ.26వేల కోట్లు కేటాయింపు

**న్యూఢిల్లీ, అక్టోబరు 4:** దేశంలో టెలికం టవర్ల ఏర్పాటు కోసం రూ.26వేల కోట్ల విలువైన నిధులను కేటాయించినట్లు ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలిపింది. దీని ద్వారా రాబోయే 500 రోజుల్లో 25వేల టెలికం టవర్లు ఏర్పాటు కానున్నాయి. ఈ నిధులను యూనివర్శల్ సర్వీసెస్ ఆబ్లిగేషన్ ఫండ్ నుంచి ఇవ్వనున్నట్లు, ఈ ప్రక్రియను భార్ బ్రాడ్‌బ్యాండ్ నెట్‌వర్క్ చేపడుతుందని టెలికం శాఖ పేర్కొంది. ఈ నిధులతో దేశ వ్యాప్తంగా టెలికం కనెక్టివిటీ లభిస్తుందని కేంద్ర టెలికం మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. గతవారమే దేశ వ్యాప్తంగా 5జి సేవలు ప్రారంభమయ్యాయి. ముందుగా భారతీఎయిర్ టెల్ 8 కీలక నగరాల్లో 5జి నెట్‌వర్క్ సేవలను మొదలుపెట్టింది. రిలయన్స్ జియో కూడా దీపావళి నాటికి నాలుగు మెట్రో నగరాల్లో ప్రారంభించనున్నట్లు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే దేశంలో 5జి సేవల కోసం అవసరమైన మౌలిక సదుపాయాలను వీలైనంత వేగంగా ఏర్పాటు చేయాలని పరిశ్రమ నుంచి అభ్యర్థనలు వచ్చాయి. ఇందుకోసం భారీగా మూలధన పెట్టుబడులు కావాలని నిపుణులు పేర్కొన్నారు. కాగా ప్రభుత్వ బిఎస్ఎన్ఎల్ 2023, ఆగస్టు నాటికి 5జి సేవలను అందించనుందని, ఈ యేడాది నవంబర్ నుంచి 4జి సేవలను ప్రారంభిస్తుందని బిఎస్ఎన్ఎల్ సిఎండి ప్రవీణ్ కుమార్ వెల్లడించారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.